అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

శనివారం 25-01-2025 సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 11 సంచిక : 25 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 16 పేజీలు వెల : 6.50



ఎటు చూసినా అరుణకాంతులే

సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభలకు ముస్తాబైన సంగారెడ్డి

నేడు భారీ ర్యాలీ.. బహిరంగ సభ.. 26-28 తేదీల్లో ప్రతినిధుల సభ

హోర్డింగ్స్, ఎర్రజెండాలు, తోరణాల రెపరెపలతో ఎరుపెక్కిన పారిశ్రామిక ప్రాంతం

హాజరుకానున్న సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బృందాకరత్, బీవీ రాఘవులు

రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, పలువురు జాతీయ, రాష్ట్ర నాయకులు

పీఎస్ఆర్ గ్రౌండ్‌లో బహిరంగ సభ.. గోకుల్ గార్డెన్‌లో ప్రతినిధుల సభ

మహాసభల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి : చుక్క రాములు (ఆహ్వాన సంఘం చైర్మెన్)

వివరాలు 3లో

అదానీకి భారీ ఝలక్

శ్రీలంక విద్యుత్ ఒప్పందం రద్దు

లంచం ఆరోపణల దెబ్బ..



న్యూఢిల్లీ : అపార కుబేరుడు, ప్రధానీ మోడీకి అత్యంత సన్నిహితుడిగా గుర్తింపు పొందిన గౌతమ్ అదానీకి శ్రీలంక కొత్త ప్రభుత్వం ఊహించని భారీ షాక్ ఇచ్చింది. అవినీతి ఆరోపణల నేపథ్యంలో ...15లో

పతంజలి కారంలో కల్తీ

క్రిమిసంహారక మందుల అవశేషాలు బహిర్గతం

నాలుగు టన్నుల పొడి వెనక్కి

ఎఫ్ఎస్ఎస్ఏఐ ఆదేశాలు

వివరాలు 15లో





వక్ఫ్ జేపీసీ నుంచి పది మంది ప్రతిపక్ష సభ్యుల

సస్పెన్షన్

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

వక్ఫ్ బోర్డు చట్టంలోని 44 సెక్షన్‌లకు ప్రతిపాదిత మార్పులను అధ్యయనం చేస్తున్న జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) సమావేశం నుంచి పది మంది ప్రతిపక్ష ఎంపీలపై వేటువేశారు. కమిటీ చైర్మెన్, బీజేపీ ఎంపీ జగదాంబికా పాల్ ఈ నిర్ణయం తీసుకున్నారు. సస్పెండైన ప్రతిపక్ష ఎంపీలలో కళ్యాణ్ బెనర్జీ, ఎండి జవైద్, ఎ.రాజా, అసదుద్దీన్ ఒవైసి, నాసిర్ హుస్సేన్, మొహిబుల్లా, ఎం. అబ్దుల్లా, అరవింద్ సావంత్, నదిముల్ హక్, ఇమ్రాన్ మసూద్ ఉన్నారు. బీజేపీ సభ్యుడు నిషికాంత్ దూబే సస్పెన్షన్ తీర్మానాన్ని ప్రతిపాదించారు. గందరగోళం కారణంగా సమావేశాన్ని రెండుసార్లు వాయిదా వేయాల్సి వచ్చిందని జేపీసీ చైర్మెన్ జగదాంబికా పాల్ చెప్పారు. శుక్రవారం జరిగిన జేపీసీ సమావేశంలో గందరగోళం నెలకొన్నది. వక్ఫ్ చట్టాలకు సూచించిన మార్పులను అధ్యయనం చేసేందుకు తమకు తగినంత సమయం ఇవ్వడం లేదని ప్రతిపక్ష ఎంపీలు నినాదాలు చేశారు. ప్రతిపక్ష ఎంపీలు కమిటీలోని అధికార బీజేపీకి చెందిన సభ్యులను ఉద్దేశించి, వచ్చే నెలలో జరగనున్న ఢిల్లీ ఎన్నికల సమయంలో బిల్లును హడావిడిగా అమలు చేస్తారని ఆరోపించారు. టీఎంసీ ఎంపీ కళ్యాణ్ బెనర్జీ, కాంగ్రెస్ ఎంపీ నసీర్ హుస్సేన్‌లు.. కమిటీ, దాని కార్యకలాపాలు ఒక "ప్రహసనము"గా మారాయన్నారు. నిషికాంత్ దూబే ప్రతిపక్ష ఎంపీలను ఉద్దేశిస్తూ.. వారి వైఖరి "పార్లమెంటరీ విధానానికి విరుద్ధంగా" ఉన్నదనీ, వారు మెజారిటీని అణిచివేసేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. శని, ఆదివారాల్లో జేపీసీ మళ్లీ సమావేశమవుతుందని ప్రకటించినప్పటికీ, తర్వాత చైర్మెన్ ఏకపక్షంగా శుక్ర, సోమవారాలకు వాయిదా వేయడంతో ప్రతిపక్ష సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. అందరూ చర్చకు హాజరు కాలేరని, 25వ తేదీన సమావేశం ఉండదని తనకు ముందు రోజు సమాచారమందిందని కళ్యాణ్ బెనర్జీ అన్నారు. సమావేశాన్ని 30, 31 తేదీలకు మార్చాలని ప్రతిపక్షం లిఖితపూర్వకంగా అభ్యర్థించినప్పటికీ చైర్మెన్ పరిగణలోకి తీసుకోలేదు. చైర్మెన్ ఒక భూస్వామిలా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. ఢిల్లీ ఎన్నికలకు ముందే నివేదికను సమర్పించడానికి బీజేపీ తొందరపడుతోందనీ, జేపీసీలో ఏదీ సరిగ్గా జరగడం లేదని కాంగ్రెస్ సభ్యుడు ఇమ్రాన్ మసూద్ కూడా స్పందించారు. ఇంతలో, కళ్యాణ్ బెనర్జీ తనను అసభ్య పదజాలంతో అవమానించారనీ, సభ్యులు ఉద్దేశపూర్వకంగా గొడవ సృష్టించారని జగదంబికా పాల్ ఆరోపించారు. తీవ్ర గందరగోళం నడుమ జమ్మూకాశ్మీర్, లడఖ్, లేహ్, కార్గిల్‌లోని ముస్లిం వర్గాలకు ...15లో

20 లక్షల ఇండ్లు మంజూరు చేయండి

మెట్రో ఫేజ్-2ను జాయింట్‌వెంచర్‌గా చేపట్టాలి



మూసీకి రూ.10వేల కోట్లు ఇవ్వండి

హైదరాబాద్, వరంగల్ డ్రయినేజీ స్కీంలకు కూడా....

కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వినతి

పీఎం కుసుమ్ కింద లక్ష సోలార్ పంపులు కేటాయించండి :డిప్యూటీ సీఎం

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పీఎమ్ఏవై-అర్బన్) రెండో విడతలో రాష్ట్రానికి 20 లక్షల ఇండ్లను మంజూరు చేయాలని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి కేంద్ర గృహ నిర్మాణ, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు విజ్ఞప్తి చేశారు. దేశ పట్టణ జనాభాలో 8 శాతం ప్రజలు తెలంగాణలో ఉన్నారని గుర్తుచేశారు. శుక్రవారం హైదరాబాద్‌కు వచ్చిన కేంద్రమంత్రి రాష్ట్రంలో తమ శాఖకు సంబంధించిన పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. దీనిలో సీఎం రేవంత్‌రెడ్డి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అవసరాలను సీఎం కేంద్ర మంత్రికి వివరించారు. రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని కోరారు. పీఎమ్ఏవై రెండో దశలో రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర సమాచారం, ప్రణాళికతో సిద్ధంగా ఉన్నందున 20 లక్షల ఇండ్లు కేటాయించాలని కోరారు. దేశంలో మహానగరాలైన ఢిల్లీ, చెన్నై, బెంగళూరుతో పోలిస్తే హైదరాబాద్‌లో మెట్రోరైల్ కనెక్టివిటీ తక్కువగా ఉన్నదనీ, అందువల్ల మెట్రో ఫేజ్-2 కింద ఆరు కారిడార్లను గుర్తించామనీ, దీన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్య ప్రాజెక్టుగా గుర్తించాలని కోరారు. ఈ సందర్భంగా కారిడార్ల వివరాలను కేంద్రమంత్రికి వివరించారు. దీనికి సంబంధించిన డీపీఆర్‌లు కూడా పూర్తయ్యాయనీ, రూ.24,269 కోట్లు వ్యయమవుతుందని అంచనా వేశామన్నారు. అలాగే మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్‌కు చేయూతనివ్వాలనీ, మూసీలో మురుగునీరు చేరకుండా నదికి ఇరువైపులా 55 కిలోమీటర్ల (మొత్తంగా 110 కి.మీ.) కాలువలు, బాక్స్ డ్రెయిన్లు, ఎస్టీపీల నిర్మాణానికి రూ.10వేల కోట్ల నిధులు ఇవ్వాలని కోరారు. అలాగే హైదరాబాద్ నగరంతో పాటు సమీపంలోని 27 పట్టణ పురపాలక ...6లో

సీఎంకు కేంద్రమంత్రి అభినందనలు

దావోస్ ప్రపంచ వాణిజ్య సదస్సులో రాష్ట్రానికి రూ.1.78 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించినందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కేంద్రమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ అభినందించారు. దేశ ఆర్థిక వ్యవస్థను 5 ట్రిలియన్ డాలర్లకు చేర్చాలని ప్రధానమంత్రి లక్ష్యానికి అనుగుణంగా రాష్ట్రాన్ని 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా నిలపాలని లక్ష్యంగా పెట్టుకోవడం సంతోషంగా ఉందన్నారు. దానికోసం కేంద్రం నుంచి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు.

మహారాష్ట్రలో విషాదం

ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో భారీ పేలుడు



ఎనిమిది మంది మృతి..

మరో ఏడుగురికి గాయాలు

సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ దిగ్భ్రాంతి

ఐదు కి.మీ వరకు వినిపించిన శబ్దం

15లో

నిర్మాణ కార్మికులపై నిర్లక్ష్యం

రాష్ట్రాల వెల్ఫేర్ బోర్డుల తీరు

సంక్షేమానికి నిధులు ఖర్చుచేయని వైనం

ఆర్టీఐ సమాధానంగా కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖ వెల్లడి

ఉదాసీన వైఖరి అవలంబిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు : సీడబ్ల్యూఎఫ్ఐ కార్యదర్శి రాజ్‌పండిట్



దేశంలో భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమం విషయంలో ఆయా రాష్ట్ర ప్రభుత్వాల వెల్ఫేర్ బోర్డులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయి. కార్మికుల సంక్షేమం కోసం యజమానులు, సంస్థల నుంచి సెస్ రూపంలో వసూలైన రూ.70వేల కోట్లకు పైగా నిధులను అందుకోసం వినియోగించలేదు. సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) కింద దాఖలైన దరఖాస్తుకు కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖ ఈ విషయాన్ని వెల్లడించింది.

న్యూఢిల్లీ : నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం వారు పని చేసే యాజమాన్యాలు, సంస్థలు, కంపెనీల నుంచి సెస్ రూపంలో వసూలు చేస్తారు. ఇలా వసూలైన మొత్తాన్ని కార్మికుల సంక్షేమం కోసం ఉపయోగించాల్సి ఉంటుంది. ఈ విధంగా వసూలైన రూ.70,744.16 కోట్లను మాత్రం ఆయా రాష్ట్రాల సంక్షేమ బోర్డులు కార్మికుల సంక్షేమం కోసం వాడకపోవటం గమనార్హం. భవన, ఇతర నిర్మాణ కార్మికులు (రెగ్యులేషన్ ఆఫ్ ఎంప్లాయ్‌మెంట్ అండ్ కండీషన్స్ ఆఫ్ సర్వీస్) యాక్ట్ 2005లో అమలైనప్పటి నుంచి ఆయా రాష్ట్రాల సంక్షేమ బోర్డులు సెస్ రూపంలో ఎంప్లాయర్ల నుంచి రూ.1,17,507.22 కోట్లను వసూలు చేశాయి. ఇందులో రూ.67,669.92 కోట్లను కార్మికుల కోసం కేటాయించాయి. ఎంప్లాయర్ల నుంచి సెస్ వసూలు చేసే అధికారాన్ని కల్పించే ఈ చట్టం 1996లో ఆమోదం పొందింది. నిర్మాణరంగ కార్మికుల సంక్షేమ బోర్డులను ఆయా రాష్ట్రాలు ఏర్పాటు చేస్తాయి. గతేడాది సెప్టెంబర్ 30 నాటికి దేశవ్యాప్తంగా ఉన్న 36 రాష్ట్ర సంక్షేమ బోర్డులలో 5,73,723 మంది కార్మికులు తమ పేర్లను నమోదు చేసుకున్నారు. భవన, నిర్మాణరంగ కార్మికుల విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉదాసీన వైఖరిపై అనేక ఫిర్యాదులు ఉన్నాయి. ముఖ్యంగా, కరోనా మహమ్మారి విజృంభించిన సమయంలో వలసలతో కష్టాలను ఎదుర్కొన్న ఈ కార్మికులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహాయం అందించలేదన్న ఆరోపణలు వినిపించాయి. దీనిపై పలు కార్మిక సంఘాలు ఆగ్రహాన్ని వ్యక్తం చేశాయి.

'పెద్ద మొత్తంలో సెస్‌ను ఎగవేస్తున్న ఎంప్లాయర్లు'

భారత నిర్మాణరంగ కార్మికుల ఫెడరేషన్ (సీడబ్ల్యూఎఫ్ఐ)జాతీయ కార్యదర్శి అర్కా రాజ్‌పండిట్ ఈ ఆర్టీఐ చట్టం కింద ఈ దరఖాస్తును చేశారు. బిల్డర్లు, ఎంప్లాయర్లు భారీ మొత్తంలో సెస్‌ను ఎగవేస్తున్నారని ఆరోపించారు. కార్మికుల సంక్షేమం కోసం వసూలు చేసిన మొత్తం నుంచి కొంత మాత్రమే రాష్ట్రాలు ఖర్చు చేస్తున్నాయని ఆందోళనను వ్యక్తం చేశాడు. కార్మికులు తాము పొందాల్సిన ప్రయోజనాలను పొందలేకపోతున్నారని చెప్పారు.

చట్టం అమలులో కేరళ భేష్

గత 19 ఏండ్లలో మహారాష్ట్ర సెస్ రూపంలో వసూలు చేసిన మొత్తం నుంచి రూ.13,683 కోట్లను కార్మికుల సంక్షేమం కోసం ఖర్చు చేసింది. కర్నాటక (రూ.7,921.42 కోట్లు), యూపీ (రూ.7,826.66 కోట్లు)లు తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. దేశంలో ఒక్క కేరళ రాష్ట్రం మినహాయిస్తే, అనేక రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రపాలిత ప్రాంత(యూటీ) యంత్రాంగాలు చట్టాన్ని అమలు చేయటంలేదని రాజ్‌పండిట్ చెప్పారు. కార్మికులకు నిర్దేశించబడిన ప్రయోజనాలు తగ్గించబడ్డాయన్నారు. వామపక్ష కార్మిక సంఘాల ప్రతినిధులను మినహాయించాలన్న లక్ష్యంగా పలు రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ బోర్డులను తిరిగి ఏర్పాటు చేయటంలేదని తెలిపారు. బోర్డుల వద్ద అందుబాటులో ఉన్న డబ్బును రాష్ట్ర ఖజానాకు తీసుకెళ్లే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు.



సీఐడీకి కిడ్నీ రాకెట్ కేసు

మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశం

- కేసు పూర్వపరాలను సమీక్షించిన మంత్రి
- తమిళనాడు, కేరళ, కర్ణాటక ప్రభుత్వాలకు సమాచారం ఇవ్వాలని సూచన

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



హైదరాబాద్ అలకనంద ఆస్పత్రిలో జరిగిన వ్యవహారంపై పూర్తి స్థాయి విచారణకు కిడ్నీ రాకెట్ కేసును సీఐడీకి అప్పగించాలని వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. ఈ వ్యవహారంపై ఆయన శుక్రవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. డాక్టర్ల కమిటీ ఇచ్చిన ప్రాథమిక నివేదికను మంత్రి పరిశీలించారు. ఆ ఆస్పత్రికి ట్రాన్స్‌ప్లాంటేషన్ సర్జరీలకు ఎటువంటి అనుమతి లేదనీ, నిబంధనలకు విరుద్ధంగా సర్జరీలు జరిగాయని అధికారులు మంత్రికి వివరించారు. మన రాష్ట్రంతో పాటు తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన వ్యక్తులకు ఈ అక్రమ వ్యవహారంతో సంబంధం ఉందని చెప్పారు. అమాయకులు, అత్యంత నిరుపేదల ఆర్థిక దుస్థితిని ఆసరాగా తీసుకుని, వారిని మభ్యపెట్టి కిడ్నీల డొనేషన్‌కు ఒప్పిస్తున్నారని వివరించారు. తమిళనాడుకు చెందిన ఇద్దరు మహిళల నుంచి కిడ్నీలు తీసుకుని, కర్ణాటకకు చెందిన వారికి అమర్చారని అధికారులు తెలిపారు. ఆ హాస్పిటల్‌ను సీజ్ చేశామనీ, హాస్పిటల్ యజమానిని పోలీసులు అరెస్ట్ చేశారని మంత్రికి చెప్పారు. ఈ కేసులో లోతైన విచారణ చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలను సహించేది లేదని స్పష్టం చేశారు. ఈ వ్యవహారాన్ని చాలా సీరియస్‌గా పరిగణిస్తున్నామని తెలిపారు. కేసుతో సంబంధం ఉన్నవాళ్లందరిని కఠినంగా శిక్షించాలనీ, ఇందుకు అవసరమైన అన్ని ఆధారాలను సేకరించాలని సూచించారు. సీఐడీ విచారణకు సంబంధించిన ఉత్తర్వులను వెంటనే విడుదల చేయాలని వైద్యారోగ్యశాఖ కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా జడ్ చొంగ్తుకు మంత్రి సూచించారు. కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కేరళ రాష్ట్ర ప్రభుత్వాలకు ఈ వ్యవహారం గురించిన సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. గతంలో ఇలాంటి కేసు కేరళలో నమోదైన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. గతంలో జరిగిన వ్యవహారాలకు, ప్రస్తుత కేసుకు ఏమైనా సంబంధం ఉందా అన్నది ఆరా తీయాలని సూచించారు. ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ అక్రమాల్లో ప్రయివేటు అంబులెన్స్ డ్రైవర్ల పాత్ర ఉన్నట్టు గతంలో వచ్చిన ఆరోపణలను మంత్రి గుర్తు చేశారు. ఆ దిశగా కూడా ఎంక్వైరీ జరిపించాలని ఆదేశించారు. ప్రయివేట్, కార్పొరేట్ హాస్పిటళ్లలో జరుగుతున్న శస్త్ర చికిత్సలపై నిఘా ఉంచాలన్నారు. గర్భిణుల వివరాలను నమోదు చేస్తున్నట్టుగానే, ఇతర సర్జరీలకు సంబంధించిన వివరాలను నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

హాస్పిటళ్లకు అనుమతులు ఇచ్చేటప్పుడు, రిజిస్ట్రేషన్ రెన్యువల్ చేసేటప్పుడు అన్ని వివరాలను పూర్తి స్థాయిలో పరిశీలించాలని సూచించారు. అనుమతుల జారీలో నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రయివేటు ఆస్పత్రుల్లో జరుగుతున్న ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్లపై ఆడిట్ నిర్వహించాలని గతంలోనే మంత్రి ఆదేశాలు జారీ చేశారు.

డిమాండ్ బ్యాడ్జీలతో నిరసన తెలిపిన ఆర్టీసీ కార్మికులు



నేడు కూడా..

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారంతో పాటు విద్యుత్ బస్సుల విధానంలో మార్పులు చేసి నిధులు, సబ్సిడీలను ఆర్టీసీలకే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ డిమాండ్ బ్యాడ్జీలు ధరించి ఆర్టీసీ కార్మికులు విధులకు హాజరయ్యారు. టీజీఎస్‌ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్‌డబ్ల్యూఎఫ్), స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఎస్‌టీయూ) సంఘాల సంయుక్త పిలుపు మేరకు శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ కార్మికులు మొదటి షిఫ్ట్ నుంచి డిమాండ్ బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. బస్‌భవన్ దగ్గర ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీఎస్ రావుతో పాటు పలువురు ఉద్యోగులు డిమాండ్ బ్యాడ్జీలు ధరించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు లాభాలు గ్యారెంటీ చేసేందుకు ఆర్టీసీల్లో విద్యుత్ బస్సులను ప్రవేశ పెట్టిందనీ, ఆర్టీసీలు స్వయంగా వాటిని సమకూర్చుకునే వెసులుబాటును మాత్రం కల్పించలేదని తెలిపారు.

దీనికి తోడు ఆర్టీసీలోని డీజిల్ బస్సుల్ని ఎలక్ట్రిక్ బస్సులుగా మార్పు చేసేందుకు ప్రయివేటు కంపెనీలకు అప్పగించే దుర్మార్గ చర్యలకు పాల్పడుతున్నారని యూనియన్ నేతలు విమర్శించారు. శనివారం కూడా కార్మికులు ఇదే తరహాలో డిమాండ్ బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై, తమ నిరసన వ్యక్తంచేస్తారని తెలిపారు.

సంఘాలకు అతీతంగా కార్మికులు పెద్దఎత్తున ఈ నిరసనల్లో పాల్గొన్నందుకు ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీఎస్‌రావు, ఎస్‌డబ్ల్యూయూ ప్రధాన కార్యదర్శి కే రాజిరెడ్డి కార్మికులకు అభినందనలు తెలిపారు. శనివారం కూడా ఇదే చైతన్యాన్ని ప్రదర్శించాలని విజ్ఞప్తి చేశారు.

దావోస్‌లో తెలంగాణ ధమాకా

- పెట్టుబడులకు కేరాఫ్‌గా తెలంగాణ : టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్



కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పెట్టుబడులు సాధ్యమని దావోస్ వేదికగా మరోసారి రుజువైందని టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ తెలిపారు. తెలంగాణ పెవిలియన్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ప్రముఖ కంపెనీలు పెద్ద ఎత్తున క్యూ కట్టాయని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు నేతృత్వంలో భారీ ఎత్తున పెట్టుబడులకు కృషి తెలంగాణ బృందానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. పదేండ్ల బీఆర్‌ఎస్ పాలనలో వచ్చిన పెట్టుబడులు... ఏడాదిలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో వచ్చిన పెట్టుబడులపై చర్చించేందుకు బీఆర్‌ఎస్ సిద్ధమా? అని సవాలు విసిరారు. శుక్రవారం హైదరబాద్‌లోని గాంధీభవన్‌లో ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ బలమూరి వెంకట్, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, శాట్ చైర్మెన్ శివసేనారెడ్డి, మైనార్టీ విద్యా సంస్థల వైఎస్ చైర్మెన్ ఫహీం ఖురేషి, ప్రధాన కార్యదర్శి చరణ్ కౌశిక్, టీపీసీసీ అధికార ప్రతినిధి జ్ఞాన సుందర్‌తో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఐటీ, ఎనర్జీ, సోలార్, ఏయిర్‌స్పేస్, మౌలిక సదుపాయల కల్పన, ఫార్మా, హెల్త్ కేర్ రంగానికి చెందిన కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చారని తెలిపారు.రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు రావడంతో ఇక్కడ రియల్ ఎస్టేట్ 'భూం' వచ్చే అవకాశాలున్నాయన్నారు. దావోస్‌లో 16 సంస్థలతో రూ.1,64,050 కోట్ల ఒప్పందాలు కుదరడంతో యువతకు 50 వేలకు పైగా ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. గతేడాది దావోస్‌లో రాష్ట్రానికి రూ.40,232 కోట్ల పెట్టుబడులు రాగా, ఈసారి భారీగా వచ్చాయని చెప్పారు. గతేడాది దావోస్‌లో జరిగిన సమావేశంలో 14 కంపెనీలతో తెలంగాణ ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందాలకనుగుణంగా 18 ప్రాజెక్టుల ఏర్పాటుకు కంపెనీలు ముందుకు రావాలన్నారు. వాటిలో 17 పనులు ప్రారంభమై పురోగతిలో ఉన్నాయని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తుండటంతోపాటు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ కూడా ఏర్పాటు చేస్తుండటంతో పలు కంపెనీలు తెలంగాణపై ఆసక్తి చూపాయని తెలిపారు. ప్రభుత్వం ముందు చూపుతూ రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణం, నగరంలో మెట్రో విస్తరణకు అధిక ప్రాధాన్యత ఇచ్చాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంచుకున్న 'తెలంగాణ రైజింగ్ 2050 విజన్' రాష్ట్రానికి గేమ్ ఛేంజర్‌గా మారిందని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సరళతర పారిశ్రామిక విధానంతోపాటు ఇటీవల ప్రకటించిన క్లీన్ అండ్ గ్రీన్ పాలసీ ప్రపంచ పారిశ్రామిక వేత్తల దృష్టిని ఆకర్షించిందని గుర్తు చేశారు. పదేండ్ల బీఆర్‌ఎస్ పాలనలో రూ.25,750 కోట్ల పెట్టుబడులు రాగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రెండేండ్లలో రూ.2 లక్షలకుపైగా పెట్టుబడులు వచ్చాయన్నారు. అమెజాన్ వెబ్ సర్వీసెస్ రూ.60కోట్ల పెట్టుబడులతో ఆర్టిఫిషియల్ ఇంటలీజెన్స్, క్లౌడ్ సర్వీసెస్ అండ్ డేటా సెంటర్ ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చాయని తెలిపారు. సన్ పెట్రోల్ కెమికల్స్ రూ.45,500 కోట్లు పెట్టుబడులు పెడుతుండడంతో ఏడు వేల మందికి ప్రత్యక్షంగా ఉపాధి లభించే అవకాశం ఉందన్నారు. ఏజిలిటి కంపెనీ రూ.400 కోట్లు పెట్టుబడి పెట్టనుందని వివరించారు. ఇన్ఫోసిస్ రూ.750 కోట్లు పెట్టుబడులతో 17 వేల మందికి ఉద్యోగాలు రానున్నాయని చెప్పారు. విప్రో కంపెనీ పెట్టుబడులతో మరో 5వేల మందికి ఉపాధి రానుందని తెలిపారు. హెచ్‌సీఎల్ టెక్ సెంటర్ కూడా తెలంగాణలో పెట్టుబడులపై ఆసక్తి చూపుతున్నదన్నారు. ప్రముఖ కంపెనీలు తెలంగాణలో పెట్టుబడుల కోసం ముందుకు రావడం కాంగ్రెస్ ప్రభుత్వం సాధించిన విజయమని చెప్పారు.

బీఆర్‌ఎస్ నేతలకు ఈనో ప్యాకెట్లు పంపిస్తున్నాం : ఎమ్మెల్సీ బలమూరి వెంకట్ ఎద్దేవా

కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని బీఆర్‌ఎస్ నాయకులు తట్టుకోలేకపోతున్నారని ఎమ్మెల్సీ బలమూరి వెంకట్ విమర్శించారు. కేసీఆర్, కేటీఆర్‌తోపాటు బీఆర్‌ఎస్ నేతల కడుపు మంటను తగ్గించేందుకు వారికి ఈనో ప్యాకెట్లు కొరియర్ ద్వారా పంపిస్తున్నట్టు తెలిపారు. కాంగ్రెస్ కార్యకర్తలారా బీఆర్‌ఎస్ నాయకులకు ప్యాకెట్లు పంపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

కేసీఆర్ సోదరి కన్నుమూత

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో




(ఫైల్)

బీఆర్‌ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖరరావు (కేసీఆర్) సోదరి చీటీ సకలమ్మ మరణించారు. అల్వాల్‌లో నివాసం ఉంటున్న ఆమె కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మాజీ సీఎం కేసీఆర్‌కు ఆమె ఐదవ సహోదరి. ఆమె మరణవార్త తెలియగానే కేసీఆర్ కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది.

ఎల్గార్ పరిషత్ కేసు రోనా విల్సన్, సుధీర్ ధవాలే విడుదల

ముంబయి : ఎల్గార్ పరిషత్-మావోయిస్టులతో సంబంధాల కేసులో నిందితులుగా ఉన్న రోనా విల్సన్, హక్కుల కార్యకర్త సుధీర్ ధవాలే శుక్రవారం బెయిల్‌పై విడుదలయ్యారు. సమారు ఏడేళ్ల క్రితం అరెస్టయిన వీరు ఇప్పటి వరకూ నవీ ముంబయికి సమీపంలోని తలోజ జైల్లో ఉన్నారు. ఈ కేసును విచారించే ప్రత్యేక ఎన్‌ఐఎ కోర్టులో బెయిల్ ఫార్మాలిటీస్ పూర్తయిన తరువాత మధ్యాహ్నం 1:30 గంటలకు ఇద్దరూ జైలు నుంచి విడుదలయ్యారు. ఈ నెల 8నే ఇద్దరికీ బాంబే హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఉపా చట్టం కింద నమోదైన కేసులో అరెస్టయిన ఇద్దరూ 2018 నుంచి జైలులోనే ఉన్నారని, అయినా ఇంకా ఈ కేసులో విచారణ ప్రారంభం కాలేదని హైకోర్టు స్పష్టం చేసింది. అలాగే, 'ఈ కేసులో అభియోగాలు కూడా ఇంకా రూపొందించలేదు. ప్రాసిక్యూషన్ 300కు పైగా సాక్షులను ఉదహరించింది. కాబట్టి భవిష్యత్తులో కూడా విచారణ ముగిసే అవకాశం లేదు' అని వారికి బెయిల్ మంజూరు చేస్తూ హైకోర్టు వ్యాఖ్యానించింది. కాగా ఈ కేసులో విల్సన్, ధావలేతో పాటు మరో 14 మందిని అరెస్టు చేశారు. వీరిలో ఎనిమిది మంది వరవర రావు, సుధ భరద్వాజ్, అనంద్ తెల్తుంబ్డే, వెర్నాన్ గోంసల్వేస్, అరుణ ఫెరైయిరా, షోమా సేన్, గౌతమ్ నవ్లఖ, మహేష్ రౌత్‌లకు ఇప్ప టి వరకూ బెయిల్ లభిం చింది. మళ్లీ వీరిలో రౌత్ బెయిల్‌కు వ్యతిరేకంగా సుప్రీం కోర్టులో ఎన్‌ఐఎ పిటీషన్ వేసిన పిటిషన్ పెండింగ్‌లో ఉండటం తో ఆయన ఇంకా జైలు లోఉన్నారు .ఈ కేసులో మరొక నిందితుడు స్టాన్ స్వామి జ్యుడి షియ ల్ కస్టడీలో ఉండ గానే 2021లో మరణించారు.

ఎటు చూసినా అరుణకాంతులే...

సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభలకు ముస్తాబైన సంగారెడ్డి | నేడు భారీ ర్యాలీ.. బహిరంగ సభ | 26-28 తేదీల్లో ప్రతినిధుల సభ

హోర్డింగ్స్, ఎర్రజెండాలు, తోరణాల రెపరెపలతో ఎరుపెక్కిన పారిశ్రామిక ప్రాంతం

- హాజరుకానున్న సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బృందాకరత్, బీవీ రాఘవులు
- రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, పలువురు జాతీయ, రాష్ట్ర నాయకులు
- పీఎస్‌ఆర్ గ్రౌండ్‌లో బహిరంగ సభ గోకుల్ గార్డెన్‌లో ప్రతినిధుల సభ
- మహాసభల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి: చుక్క రాములు, ఆహ్వాన సంఘం చైర్మెన్

సంగారెడ్డి నుంచి మేకల కృష్ణయ్య

కామ్రేడ్ సీతారాం ఏచూరి నగర్, కామ్రేడ్ మల్లు స్వరాజ్యం ప్రాంగణంలో ఈ నెల 25-28 తేదీల్లో జరగనున్న సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభలకు సంగారెడ్డి ముస్తాబైంది. హోర్డింగ్స్, ఎర్రజెండాలు, తోరణాల అలంకరణతో పారిశ్రామిక ప్రాంతం ఎరుపెక్కి అరుణమయంగా మారింది. ఎటు చూసినా ఎర్రజెండాల తోరణాలు రెపరెపలాడుతున్నాయి. సంగారెడ్డి పట్టణం విరబూసిన ఎర్ర మందారంలా మెరుస్తోంది. సంగారెడ్డి ఉద్యమ చరిత్రలోనే తొలిసారిగా రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నందున అత్యంత విజయవంతంగా జరిపేందుకు ఆహ్వాన సంఘం అనేక ఏర్పాట్లు చేసింది. వినూత్న రీతిలో మహాసభల ప్రచార కార్యక్రమాలు చేపట్టింది. బహుముఖ కార్యక్రమాల ద్వారా ఎర్రజెండా విశిష్టతను ప్రజల్లోకి తీసుకెళ్లింది. 25న భారీ ప్రదర్శన, బహిరంగ సభ, 26-28 తేదీల్లో ప్రతినిధుల సభలు జరగనున్నాయి. బహిరంగ సభ, ప్రతినిధుల సభ కోసం అన్ని ఏర్పాట్లు చేశారు.

ఎర్రజెండాల రెపరెపలు

సంగారెడ్డి జిల్లా సరిహద్దు ప్రాంతమైన లింగంపల్లి చౌరస్తా నుంచి ముంబయి జాతీయ రహదారి వెంట ప్రతినిధుల సభలు జరిగే గోకుల్ గార్డెన్ వరకు ఎర్రజెండాలు, తోరణాలతో అలంకరించారు. ఎన్‌హెచ్ పొడవునా భారీ హోర్డింగ్స్ ఏర్పాటు చేశారు. పుచ్చలపల్లి సుందరయ్య, సీతారాం ఏచూరి, మల్లు స్వరాజ్యం ఫొటోలతో కూడిన హోర్డింగ్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సంగారెడ్డి పట్టణంలోని చౌరస్తా నుంచి ఎంఎన్‌ఆర్ మెడికల్ కళాశాల వరకు హోర్డింగ్స్, ఎర్రజెండాలు, తోరణాలతో అలంకరించారు. ఎటు చూసినా ఎర్రజెండా రెపరెపలే కనిపిస్తున్నాయి.

ప్రతినిధుల సభలో ప్రకాశ్‌కరత్ ప్రారంభోపన్యాసం..

నాలుగు రోజుల పాటు నిర్వహించనున్న రాష్ట్ర మహాసభలకు అవసరమైన ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఆహ్వాన సంఘం ఆధ్వర్యంలో బహిరంగ సభ, ప్రతినిధుల సభలు జరిగే ప్రాంతంలో ఎర్రజెండాలు, తోరణాలు, హోర్డింగ్స్, ఆర్చీలతో అలంకరించారు. మహాసభలకు ముఖ్య అతిథులుగా ఆపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రకాశ్‌కరత్, పొలిట్‌బ్యూరో సభ్యులు విజయరాఘవన్, బీవీ రాఘవులు హాజరుకానున్నారు. ప్రకాశ్‌కరత్ ప్రారంభ ఉపన్యాసం చేయనున్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు హాజరై సౌహార్థ సందేశం ఇవ్వనున్నారు. మిగతా వామపక్ష నేతలూ హాజరయ్యే అవకాశం ఉంది. మహాసభలకు 700 మంది ప్రతినిధులతో పాటు పరిశీలకులు, ఆహ్వానితులు హాజరుకానున్నారు. వీరికి కూడా నాలుగు రోజుల పాటు ఉండేందుకు వసతి, భోజన ఏర్పాట్లను ఆహ్వాన సంఘం చేసింది.



అద్భుతంగా ప్రతినిధుల ప్రాంగణం

మూడు రోజులు పాటు జరిగే ప్రతినిధుల సభకు స్థానిక గోకుల్ గార్డెన్‌ను అద్భుతంగా తీర్చిదిద్దారు. మహాసభల ముఖద్వారాన్ని భారీ హోర్డింగ్స్, ఆర్చీలు, జెండాలు, తోరణాలతో అలంకరించారు. కమ్యూనిస్టు మహనీయుల ఫొటోలతో భారీ ఫ్లెక్సీలు కట్టారు. జాతీయ, రాష్ట్ర నాయకులు, ప్రతినిధులకు స్వాగతం పలుకుతూ ఏర్పాటు చేసిన స్వాగత ప్రాంగణం ఎర్రకాంతుల్ని విరజిమ్ముతోంది. ప్రతినిధుల సభ వద్ద మీడియా పాయింట్, మెడికల్ క్యాంపు, పుస్తక ప్రదర్శన, ఫొటో ఎగ్జిబిషన్, అమరవీరుల స్మారక స్థూపం, పార్టీ జెండా దిమ్మె ప్రత్యేకార్షణగా నిలుస్తున్నాయి.

చారిత్రక నేపథ్యంలో మహాసభలు :చుక్క రాములు, ఆహ్వాన సంఘం చైర్మెన్

దేశం, రాష్ట్రంలో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల రీత్యా సంగారెడ్డిలో జరగనున్న సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలకు చారిత్రిక నేపథ్యముంది. దేశంలో తీవ్రమైన ఆర్థిక సంక్షోభంతో పాటు ప్రమాదకరమైన మతోన్మాద పోకడలు పెరిగాయి. వీటికి వ్యతిరేకంగా సమరశీలంగా పోరాడే వామపక్షాలు మరింత బలపడాల్సిన అవసరముంది. అందులో భాగంగా సీపీఐ(ఎం) తన సంస్థాగత నిర్మాణంలో భాగంగా రాష్ట్ర 4వ మహాసభల్ని సంగారెడ్డిలో నిర్వహిస్తోంది. ప్రజల సంపూర్ణ సహకారంతో మహాసభల్ని విజయవంతంగా నిర్వహించేందుకు శక్తివంచన లేకుండా కృషి జరుగుతోంది. బహిరంగ సభకు పార్టీ శ్రేణులతో పాటు కార్మికవర్గం, రైతులు, మహిళలు, సామాజిక శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపు నిచ్చాం.

పట్టణంలోని ప్రజా పోరాట కేంద్రాలుగా ఉన్న పుచ్చలపల్లి సుందరయ్య, కేవల్ కిషన్ భవన్‌లను మెర్క్యూర్ లైట్స్‌తో ముస్తాబు చేశారు. బహిరంగ సభ జరిగే పీఎస్‌ఆర్ గ్రౌండ్స్‌ను సీపీఐ(ఎం) మహనీయుల ఫొటోలతో కూడిన హోర్డింగ్స్, భారీ ఫ్లెక్సీలు, ఎత్తైన ఎర్రజెండాలు, తోరణాలతో అందంగా తీర్చిదిద్దారు. దారి పొడవునా సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభల ప్రచారానికి సంబంధించిన గోడరాతలు, పోస్టర్లతో జాతీయ రహదారి కాంతులీనుతోంది.

వినూత్న పద్ధతుల్లో ప్రచార కార్యక్రమాలు

ఏరియా కమిటీ స్థాయి నుంచి బలమైన ప్రజా ఉద్యమాలు నిర్వహించే స్థాయికి ఎదిగిన సంగారెడ్డి సీపీఐ(ఎం) జిల్లా కమిటీ వినూత్న పద్ధతుల్లో ప్రచార కార్యక్రమాలు నిర్వహించింది. ఇప్పటికే జీపుజాత ద్వారా ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా మహాసభల ప్రచారం చేశారు. మెడికల్, రక్తదాన శిబిరాలు, ముగ్గులు, ఇతర క్రీడా పోటీలు, సెమినార్స్, సదస్సులు, సమావేశాలు, జనకవనం, సాంస్కృతికోత్సవాలు, ఫొటో ఎగ్జిబిషన్, కోలాట, పాటల శిక్షణా కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లాలో పార్టీ చిన్నదే అయినప్పటికీ శక్తికి మించి బలమైన ఉద్యమ కేంద్రాలకు తీసిపోని రీతిలో మహాసభలకు ఏర్పాట్లు, ప్రచార కార్యక్రమాలు చేయడంతో సీపీఐ(ఎం).. అన్ని వర్గాల ప్రజల్ని ఆకర్షించగల్గుతోంది.

నేడు బహిరంగ సభ.. హాజరుకానున్న బృందాకరత్, బీవీఆర్, తమ్మినేని

సంగారెడ్డి చౌరస్తా సమీపంలోని పీఎస్‌ఆర్ గ్రౌండ్స్‌లో మధ్యాహ్నం 3 గంటలకు భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఈ సభకు సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బృందాకరత్, బీవీ రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, ఆహ్వాన సంఘం చైర్మెన్ చుక్కరాములు హాజరుకానున్నారు. వీరితో పాటు జాతీయ, రాష్ట్ర నాయకత్వం కూడా సభలో ప్రసంగిస్తారు. ముందుగా స్థానిక ఐబీ కార్యాలయం నుంచి మధ్యాహ్నం 2 గంటలకు భారీ ప్రదర్శన ప్రారంభంకానుంది. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా సీపీఐ(ఎం) నాయకులు, కార్యకర్తలు, పార్టీ సానుభూతి పరులు, కార్మికులు, రైతులు, కూలీలు, మహిళలు, దళితులు, గిరిజనులు, యువజనులు, కళాకారులు భారీగా తరలి వచ్చేందుకు సిద్ధమయ్యారు. పార్టీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బహిరంగ సభకు తరలి వచ్చేందుకు వాహనాలు సమకూర్చుకున్నారు. వివిధ వృత్తులకు చెందిన వాళ్లు మోకు ముస్తాదు, వలలు, డోలువాయిద్యాలతో కోలాట, డప్పు, నృత్య కళాకారులు, పీఎన్‌ఎం కళాకారులు ఆటా-పాటా-మాటలతో ప్రదర్శనలో పాల్గొననున్నారు. ర్యాలీలో భాగంగా జాతీయ స్థాయిలో రైతు ఉద్యమానికి మద్దతు తెలుపుతూ ట్రాక్టర్లతో ప్రదర్శన నిర్వహించబోతున్నారు.



మల్లు స్వరాజ్యం వారసత్వాన్ని కొనసాగిస్తాం

కమ్యూనిస్టుల ద్వారానే అసమానతలు లేని సమాజ నిర్మాణం : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు మల్లు స్వరాజ్యం స్మారకజ్యోతి ప్రారంభం

నవతెలంగాణ-తుంగతుర్తి

వీరతెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో మల్లు స్వరాజ్యం నిర్వహించిన పాత్ర మరువలేనిదని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. సీపీఐ(ఎం) పార్టీ రాష్ట్ర నాలుగో మహాసభ నేపథ్యంలో మల్లు స్వరాజ్యం స్వగ్రామమైన సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం కరివిరాల కొత్తగూడెం గ్రామంలో శుక్రవారం స్వరాజ్యం స్మారక జ్యోతిని ఆయన ప్రారంభించి మాట్లాడారు. నాటి వీరతెలంగాణ సాయుధ పోరాటం నుంచి నేటి వరకు ఆ పోరాట వారసత్వాన్ని ఈ ప్రాంత ప్రజలు కొనసాగిస్తున్నాం"న్నారు. దొరలు, భూస్వాములు, రజాకార్లకు వ్యతిరేకంగా ఈ ప్రాంతంలో అనేక ప్రజా పోరాటాలు జరిగాయన్నారు. ఆ పోరాటంలో కొత్తగూడెం గ్రామానికి చెందిన మల్లెపాక మైసయ్య అమరత్వం పొందారని గుర్తు చేశారు. ఎంతో మంది కమ్యూనిస్టు యోధులను తయారుచేసిన గడ్డ కరివిరాల కొత్తగూడెం అన్నారు. ఇది కామ్రేడ్ భీమ్‌రెడ్డి నరసింహారెడ్డి, మల్లు స్వరాజ్యం, మల్లెపాక మైసయ్య భీమ్‌రెడ్డి కుశవరెడ్డి, వర్ధెల్లి బుచ్చి రాములు లాంటి అనేకమంది కమ్యూనిస్టు యోధులు పుట్టిన గడ్డ అని చెప్పారు. దోపిడీ, వివక్ష అంతం కావాలంటే కమ్యూనిస్టులే అధికారంలోకి రావాలన్నారు. ఆర్థిక అసమానతలు లేని సమాజ నిర్మాణం కమ్యూనిస్టుల ద్వారానే సాధ్య మవుతుందన్నారు. ఈ ప్రాంతంలో ఒక్కో ఊరికి ఒక చరిత్ర ఉందని వివరించారు.

అమరవీరుల త్యాగాలు వృథా కానివ్వం సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మల్లు లక్ష్మి

అమరవీరులు చేసిన త్యాగాలను వృథా కానివ్వబోమని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మల్లు లక్ష్మి అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో 4500 మంది కమ్యూనిస్టు యోధులు చనిపోయారని గుర్తు చేశారు. దేశంలో 70 ఏండ్లుగా ధనస్వామ్య పార్టీలు అనుసరిస్తున్న విధానాలతో విసుగు చెందిన ప్రజలు కమ్యూనిస్టు పార్టీ వైపు ఆలోచిస్తున్నారన్నారు. అంతకుముందు కొత్తగూడెం గ్రామంలో మల్లెపాక మైసయ్య స్మారక స్థూపానికి నివాళి అర్పించి, తుంగతుర్తి వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, మట్టిపల్లి సైదులు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం, కందాల శంకర్ రెడ్డి, కొప్పుల రజిత, మద్దెల జ్యోతి, తిరుమలగిరి, మద్దిరాల, నాగారం మండల కార్యదర్శి గుమ్మడవెల్లి ఉప్పలయ్య, పోలోజు సైదులు, దేవరకొండ యాదగిరి నాయకులు పల్లా సుదర్శన్, తాటి విజయమ్మ ఓరుగంటి అంతయ్య, గడ్డం ఎల్లయ్య, దేవరాజ్, బోనాల వెంకన్న, పేర్ల పాపయ్య, మట్టపల్లి లింగయ్య, మిట్టగడుపుల లచ్చయ్య, జాజిగల్ల ముత్తయ్య, మడిపెద్ది యాదగిరి, ఎలగందుల విష్ణుమూర్తి పాల్గొన్నారు.

26న రాష్ట్రంలో ట్రాక్టర్ ర్యాలీలు, ప్రదర్శనలు

- కార్మిక కోడ్‌ల అమలు ఆలోచనను వెనక్కి తీసుకోవాలి
- రైతు వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకోవాలి
- 'ఉపాధి' చట్టానికి రూ.2.50 లక్షల కోట్ల బడ్జెట్ కేటాయించాలి: పోస్టరావిష్కరణలో పాలడుగు భాస్కర్, టి.సాగర్, ఆర్.వెంకట్రాములు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 26న రాష్ట్ర వ్యాప్తంగా ట్రాక్టర్ ర్యాలీలు, ప్రదర్శనలు చేపట్టనున్నట్టు సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు ప్రకటించారు. ఆ కార్యక్రమంలో కార్మికులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ర్యాలీలు, ప్రదర్శనలను జయప్రదం చేయాలని కోరుతూ ముద్రించిన పోస్టర్లను శుక్రవారం హైదరాబాద్‌లో వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మూడోసారి అధికారంలోకి రాగానే రైతాంగానికి గిట్టుబాటు ధరల చట్టాన్ని తెస్తామని రాతపూర్వక హామీనిచ్చి రైతులను మోడీ సర్కారు మోసం చేసిందనీ, దొడ్డిదారిన మార్కెటింగ్ సవరణల చట్టాన్ని అమలు చేయాలని చూస్తున్నదని విమర్శించారు. దాన్ని వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. కార్మిక కోడ్‌ల అమలు ఆలోచన విరమించుకోవాలనీ, గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి కేంద్ర బడ్జెట్‌లో రూ. 2.50 లక్షల కోట్లు కేటాయించాలని కోరారు. కార్పొరేట్లకు పెద్ద ఎత్తున సబ్సిడీలను ఇవ్వడంతోపాటు బ్యాంక్ రుణాలను మాఫీ చేస్తున్న కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి మాత్రం ఇన్‌పుట్ సబ్సిడీలను ఎత్తేసిందని విమర్శించారు. ఫలితంగా ఎరువులు, విత్తనాలు, ఇతర మందుల ధరలు పెద్ద ఎత్తున పెరిగాయని చెప్పారు. బ్యాంకులు వ్యవసాయ రుణాలు ఇవ్వకపోవడంతో పెట్టుబడి కోసం ప్రయివేటు వడ్డీ వ్యాపారుల దగ్గర అధిక వడ్డీలతో అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోయారు. మరోవైపు నిత్యావసర సరుకుల ధరలతోపాటు పెట్రోల్, డీజిల్ ధరలు నిరంతరం పెరగడం వల్ల బతుకు భారమై రైతాంగంతోపాటు వ్యవసాయ కూలీలు, కౌలు రైతులు కూడా పెద్ద ఎత్తున ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వాటిని నియంత్రించడానికి చర్యలు చేపట్టకపోగా జీఎస్టీ పేరుతో పెద్ద ఎత్తున పన్నులను పెంచి పేదల పొట్టను కొడుతున్నదని విమర్శించారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఉండాలని దేశ వ్యాప్తంగా కార్మిక సంఘాలు కోరుతుంటే వాటిని పెంచడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధపడటం లేదన్నారు.

భారత రాజ్యాంగం కల్పించిన జీవించే హక్కును హరించటానికి కుట్ర జరుగుతున్నదని వాపోయారు. కార్యక్రమంలో రైతు సంఘం సీనియర్ నాయకులు ప్రొఫెసర్ అరి బండి ప్రసాదరావు, రాష్ట్ర సహాయ కార్యదర్శి శోభన్, సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్వీ రమ, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి ప్రసాద్, మహిళా కూలీల రాష్ట్ర కన్వీనర్ బొప్పని పద్మ పాల్గొన్నారు.

వామ్మో..చలి

11 డిగ్రీలుగా కనిష్ట ఉష్ణోగ్రత, పలు రైళ్లు, విమానాలు ఆలస్యం

న్యూఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీని దట్టమైన పొగమంచు కమ్మేసింది. విజిబిలిటీ (దృశ్యమాన్యత) పడిపోవడంతో శుక్రవారం పలు విమానాలు, రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయి. ఢిల్లీలో కనిష్ట ఉష్ణోగ్రత 11 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైనట్టు భారత వాతావరణ శాఖ (ఐఎండీ) తెలిపింది. ఆదాయపు పన్ను కార్యాలయం (ఐటీఓ), ఇండియా గేట్, ధౌలాకువాన్ ,కర్తవ్యపాత్‌లో దట్టమైన పొగమంచు కారణంగా పరిసరాలు కనిపించడం లేదు. ఢిల్లీతో పాటు ఉత్తరప్రదేశ్‌లోని పలు నగరాలైన వారణాసి, అయోధ్యల చుట్టూ దట్టమైన పొగమంచు అలుముకున్నట్టు ఐఎండీ తెలిపింది. వారణాసి , అయోధ్య నగరాల్లో కనిష్ట ఉష్ణోగ్రత 10 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది.



దేశంలో మతసామరస్యాన్ని కాపాడుకోవాలి

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టీ.జ్యోతి

- ఉత్సాహంగా కొనసాగిన ప్రజానాట్యమండలి రాష్ట్ర సాంస్కృతికోత్సవాలు
- ఆకట్టుకున్న వీధి నాటకాలు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి


దేశంలో ప్రజల మధ్య కుల, మతాల పేరుతో వైషమ్యాలు సృష్టించి లబ్ధి పొందేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోన్నదని, వీటిని వ్యతిరేకిస్తూ దేశంలో మతసామరస్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని సీపీఐ(ఎం) పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి.జ్యోతి పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభల సందర్భంగా ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర సాంస్కృతిక ఉత్సవాలు రెండవ రోజైన శుక్రవారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలో కొనసాగాయి. సాంస్కృతిక కార్యక్రమాల అనంతరం పీఎన్‌ఎం రాష్ట్ర కార్యదర్శి కట్ట నర్సింహ అధ్యక్షతన నిర్వహించిన సభలో జ్యోతి మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడం లేదని విమర్శించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మత వైషమ్యాలను రెచ్చగొడుతూ భారత రాజ్యాంగాన్ని కాలరాస్తోందన్నారు. కార్పొరేట్లకు పెద్దపీట వేస్తూ ప్రజలకు ఉపాధి అవకాశాలను దూరం చేసి, ధరలు పెంచి జీఎస్టీ పేరుతో భారాలు మోపుతుందని ఆరోపించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను హరించే విధంగా కేంద్రం వ్యవహరిస్తుందన్నారు. 'ఒకే దేశం ఒకే ఎన్నిక' అంటూ ఫెడరల్ విధానానికి విఘాతం కల్పించేందుకు ప్రయత్ని స్తోందని తెలపారు. రాష్ట్రంలో ఆరు గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయడంలో విఫలమైంద న్నారు. ప్రజలకు అనుకూలమైన నిర్ణయాలు తీసుకోవా లని సీపీఐ(ఎం) రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందన్నారు. కళాకారులు సమాజాన్ని ప్రభావితం చేస్తారని, అందుకే ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను కళారూపాల ద్వారా ప్రజానాట్యమండలి వివరిస్తూ, ప్రజలను చైతన్యవంతం చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా హరే రామ హరే కృష్ణ, ప్రశ్నించండి, గొర్రెలు తిరగబడతాయి, రైతు నాటికలను ఆయా జిల్లాల కళాకారులు ప్రదర్శించారు. ఈ కళాబృందాలకు మెమోంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు రాజయ్య, ప్రజానాట్యమండలి రాష్ట్ర నాయకులు సదానంద, ఆశన్న, కళ్యాణ్, గౌతమి, ఆంజనేయులు, నక్క సైదులు, ఆయా జిల్లాల కళాకారులు పాల్గొన్నారు.

గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు భూ నిర్వాసితులకు భూమికి భూమి ఇవ్వాలి

- లేదా ఎకరాకు రూ.5కోట్లు ఇవ్వాలి
- న్యాయం జరిగే వరకూ పోరాటం : సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్‌వెస్లీ
- కందుకూరులో భూ బాధితుల సదస్సు

నవతెలంగాణ-కందుకూరు

ఔటర్ రోడ్డు నుంచి ఆకుతోటపల్లి వరకు రాష్ట్ర ప్రభుత్వం నిర్మించనున్న 330 ఫీట్ల గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు భూసేకరణలో.. భూ నిర్వాసితులకు భూమికి భూమి లేదా ఎకరాకు రూ.5 కోట్లు, 1000 గజాల స్థలం, ఇంటికో ఉద్యోగం ఇవ్వాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండల కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం ఆవరణలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పి.అంజయ్య అధ్యక్షతన గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు భూ బాధితుల సదస్సును శుక్రవారం నిర్వహించారు. అనంతరం ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జాన్‌వెస్లీ మాట్లాడుతూ.. రోజురోజుకూ భూసేకరణ అంశం వివాదాస్పదంగా మారుతుందని అన్నారు. నష్టపరిహారం తేల్చకుండా, కనీసం రైతులకు సమాచారం ఇవ్వకుండా ప్రభుత్వం ఏకపక్షంగా భూములను నోటిఫై చేసి సర్వే పనులు మొదలుపెట్టారని తెలిపారు. దాంతో పనులను రైతులు ఎక్కడికక్కడ అడ్డుకుంటున్నారని, అయినా అప్పకుండా పోలీసుల భద్రత మధ్య సర్వే పనులు చేపడుతున్నారన్నారు. ఔటర్ నుంచి ఆమనగల్లు సమీపంలోని ఆకుతోటపల్లి వరకు 41 కిలోమీటర్ల మేర రోడ్డు కోసం 4,725 రైతుల నుంచి ఎకరాలు 1004.22 సేకరిస్తున్నట్టు తెలిపారు. పరిహారం విషయంలో స్పష్టత లేకపోవడంతో భూములు ఇచ్చేందుకు రైతులు సిద్ధంగా లేరన్నారు. ఇబ్రహీంపట్నం, ఫిరోజ్‌గూడ, కొంగరకలాన్, కందుకూరు మండలంలోని వేమూరు, తిమ్మాపురం, రాచులూరు, గుమ్మడవల్లి, పంజాగూడ, మీర్‌ఖాన్‌పెట్, ఆమనగల్లు మండలం ఆకుతోటపల్లి, యాచారం మండలం కొరిమిద్ద, కడ్తాల్ మండలం ముద్విన్ గ్రామాల్లో భూ సేకరణ జరుగుతుందని తెలిపారు. రైతులకు పరిహారం తెల్చేవరకూ పోరాటం ఆగదని స్పష్టం చేశారు.



భూ పోరాట కమిటీ ఎన్నిక

ఈ సందర్భంగా భూ పోరాట కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీ కన్వీనర్‌గా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దుబ్బాక రాంచందర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుగా రైతులు.. వెంకటేష్‌గౌడ్ (రావిరాల), బాల్కం తిరుపతి (బేగంపేట), చంద్రయ్య, ఈ.లింగం (ఆకుతోటపల్లి), సురేష్ (పోతుబండా తండా), శాంతమ్మ (గాజుల బురుజు తండా)తో పాటు మండల కమిటీ సభ్యులు బుడ్డీరపు శ్రీనివాస్, శ్రీరాములు, సీపీఐ(ఎం) నాయకులు బాలరాజు, రఘు, శ్రీను, తలకొండపల్లి, ఆమనగల్ మండలానికి చెందిన పెంటయ్య, శివశంకర్, మహేశ్వరం నుంచి ఏర్పుల శేఖర్‌ను ఎన్నుకున్నారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి యాదయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జగన్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి మధుసూదన్ రెడ్డి, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బుట్టి బాల్‌రాజు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్, జిల్లా శ్రామిక మహిళా విభాగం కార్యదర్శి కవిత, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు రావుల జంగయ్య, కన్వీనర్ పెంటయ్య పాల్గొన్నారు.

ఫిబ్రవరి 5న టెట్ ఫలితాలు

ప్రాథమిక కీ విడుదల

27 వరకు అభ్యంతరాల స్వీకరణ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) రాతపరీక్షలకు సంబంధించిన ప్రాథమిక కీతోపాటు అభ్యర్థుల రెస్పాన్స్ షీట్లను పాఠశాల విద్యాశాఖ శుక్రవారం విడుదల చేసింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ సంచాలకులు, టెట్ చైర్మెన్ ఈవి నరసింహారెడ్డి శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. శనివారం నుంచి ఈనెల 27న సాయంత్రం ఐదు గంటల వరకు ప్రాథమిక కీపై అభ్యర్థుల నుంచి అభ్యంతరాలను ఆన్‌లైన్ ద్వారా స్వీకరిస్తామని తెలిపారు. వచ్చేనెల ఐదో తేదీన టెట్ ఫలితాలను విడుదల చేస్తామని పేర్కొన్నారు. ఇతర వివరాల కోసం **https://schooledu.telangana.gov.in** వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు. ఆన్‌లైన్‌లో కంప్యూటర్ ఆధారిత పరీక్ష విధానం (సీబీఆర్టీ)లో ఈనెల రెండు నుంచి 20 వరకు టెట్ పరీక్షలను నిర్వహించిన విషయం తెలిసిందే. రాష్ట్రవ్యాప్తంగా టెట్ పేపర్-1కు 94,327 మంది, పేపర్-2లో మ్యాథ్స్, సైన్స్‌కు 93,263 మంది, సోషల్ స్టడీస్‌కు 88,163 మంది కలిపి మొత్తం 2,75,753 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారు. వారిలో పేపర్-1కు 69,476 (73.65 శాతం) మంది, పేపర్-2లో మ్యాథ్స్, సైన్స్‌కు 69,390 (74.40 శాతం) మంది, సోషల్ స్టడీస్‌కు 66,412 (75.33 శాతం) మంది కలిపి మొత్తం 2,05,278 (74.44 శాతం) మంది హాజరయ్యారు.

ఉద్యమ ప్రస్థానం



"వర్తమాన వర్గ పోరాటంతో మాత్రమే చరిత్రను అధ్యయనం చేయాలి. ఇంకేవిధంగా అధ్యయనం చేసినా గెలుపొందినవారి ప్రభావానికి లోనుకాక తప్పదు."

సీపీఐ(ఎం)కు ఇది సంపూర్ణంగా నప్పుతుంది. ఏనాడూ గెలుపోటముల కోసం వెంపర్లాడలేదు. పాలకుల ప్రాపకం కోసం అది ఎన్నడూ పాకులాడలేదు. సీపీఐ(ఎం) నమ్ముకున్నది వర్గ పోరాటాన్ని. దాదాపు ఐదారు దశాబ్దాల సాపేక్ష 'శాంతి' కాలంలో ఎన్నికలే పార్టీల పెరుగుదలకు కొలబద్దగా మారాయి. వచ్చిన ఓట్లు, గెలిచిన సీట్లే పార్టీలకు గుర్తింపుగా మారింది. నాడు ఉమ్మడి రాష్ట్రంలో పదిహేను సీట్లు వచ్చినా పొంగిపోకుండా, నేడు తెలంగాణలో ఒక్క సీటూ రాకపోయినా కుంగిపోకుండా నాయకులను, కార్యకర్తలను రూపొందించుకోవడం ఆ పార్టీ ప్రత్యేకత. ప్రస్తుత పరిస్థితుల్లో ఇది కూడా ఏమంత సులభసాధ్యమైన పనికాదు.

'యుద్ధం గెలిచావా? ఓడావా? అనేది కాదు.

నువ్వు అసలు యుద్ధం చేశావా? లేదా? అనేదే ముఖ్యం' అనే 'చేని పట్టుకుని నడుస్తోంది సీపీఐ(ఎం). అందుకే దాన్ని తూచేరాళ్ళు వేరే ఉంటాయి.

చాలా జిల్లాల్తో పోలిస్తే సంగారెడ్డి జిల్లా ఉద్యమం చిన్నదే కావచ్చు. తెలంగాణ సాయుధ పోరాట వారసత్వముంది. మగ్దూమ్ మొహినుద్దీన్ సాంస్కృతిక పరంపర, కేవల్‌కిషన్ వంటి నేతల వారసత్వం ఉంది. దానికితోడు మార్క్సిజం, లెనినిజంపై అచంచల విశ్వాసమున్న వందలాది శ్రామికవర్గ కార్యకర్తలున్నారు. విప్లవోద్యమానికి పునాది అయిన కార్మికోద్యమం ఉందక్కడ. కార్మిక, కర్షక ఐక్యతకు పునాదులేసుకుంటూ మెల్లిగా ముందుకు సాగుతోంది. రైతాంగ, వ్యవసాయ కార్మిక సంఘం ఉద్యమాలకు ఆర్థికంగా చేయూతనిస్తూ, అంతకుముందు టి.యు. నుండే కార్యకర్తలను అందిస్తూ కాసుకున్న ఉద్యమం అది. ఏమైనా, ఈనాల్రోజుల మహాసభకు ఆతిథ్యమియ్యడానికి ముందుకొచ్చిన ఆ చిన్న ఉద్యమమైనా వారి స్థైర్యాన్ని మెచ్చుకోవాలి.

సీపీఐ(ఎం) పార్టీ కార్యక్రమం దేశంలోని అన్ని కమ్యూనిస్టు పార్టీల కార్యక్రమాల్లోనూ సరైనదిగా రుజువైంది. 21వ మహాసభలో తుది రూపమిచ్చిన ఎత్తుగడలు తరువాతి కాలంలో కొన్ని మార్పులు చేసుకోవాల్సి వచ్చింది. పెచ్చరిల్లిన మతోన్మాద ప్రమాదమే అందుకు ప్రధాన కారణం. ఇండియా బ్లాక్ తదనంతర పరిణామాలు మన కండ్లెదుటే ఉన్నాయి. 400+సీట్లని విర్రవీగిన మోడీ బృందాన్ని భారత ప్రజలు ఉలిపెట్టిచెక్కి 'సైజ్' చేశారు. 2014 తర్వాత మొట్టమొదటిసారి మిత్రులపై ఆధార పడిన కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సి వచ్చింది. వామపక్షాల నిరంతర క్యాంపెయిన్, ముఖ్యంగా సీపీఐ(ఎం), ప్రజాసంఘాల పాత్ర లేకుంటే ఇది అసాధ్యమైన ప్రక్రియే. మోడీకిది వ్యక్తిగత శృంగభంగం. ఎందుకంటే, గుజరాత్‌నైతే తన ఖాతాలోకి వేసుకోవచ్చుగాని, మహారాష్ట్ర నుండి ఈశాన్య భారతం వరకు, కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు రాష్ట్ర నాయకులను కాదు, తనను చూసి ఓటేయమని కదా మోడీ అడిగింది?! 300 సీట్లు దాటినపుడు మోడీ నామ సంకీర్తనమిన్నంటితే, 400+ అన్న మోడీ పిలుపునకు భారత ప్రజలు 240కే కుదిస్తే ముఖ్యనేతలే లోలోన తిట్టుకుంటున్న తీరు లాస్‌ఏంజిలిస్ దావానలమవుతుందా? మోడీ బృందం ఆపగలదా చూడాలి.

రాష్ట్రంలోని కాంగ్రెస్ పాలనపై వివిధ వర్గాల ప్రజల్లో అసంతృప్తి రాజుకుంటోంది. ఆరు గ్యారంటీల్లో ఒకటి రెండు మినహా మిగతావి అమల్లోకి రాలేదు. కోట్లాదిగా ఉన్న రైతులు, వ్యవసాయ కార్మికులు, కౌలు రైతులు, కార్మికుల సమస్యలు పరిష్కారం కావటంలేదు. నిరుద్యోగ యువతకు ఇచ్చిన వాగ్దానం అటకెక్కింది. ఇండ్లు, ఇండ్ల స్థలాలపై ఇచ్చిన మాట తప్పింది రేవంత్ సర్కార్. వామపక్ష ప్రజాతంత్ర శక్తులను, ఇతర సామాజిక శక్తులను ఐక్యంచేసి ఉద్యమ ప్రస్థానం సాగాలి. అందుకు ఈ నాలుగవ మహాసభ బాటలు వేస్తుందని ఆశిద్దాం.

400+ అన్న వారి కోరిక అసలు అర్థం నేడు భారత సమాజం అర్థం చేసుకుంటోంది. రాజ్యాంగాన్నే మార్చాలనే వారి కోరిక బహిరంగంగానే మోడీ అంతేవాసులు వెల్లడిస్తున్నారు. వాజ్‌పాయ్ పాలనా కాలంలో ఒక ప్రయత్నం చేసి సాధ్యం కాక వదిలేశారు. ప్రస్తుతం బరితెగించి 'ఒక దేశం - ఒకే ఎన్నిక' అంటూ పంచాయతీ నుండి పార్లమెంటు వరకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం కోసం ప్రభుత్వం చెప్పే వాదనలన్నీ తప్పులతడకలే. చివరికిది ఒకే వ్యక్తి చేతిలో అధికారం కేంద్రీకృతమయ్యేందుకు దారితీస్తుంది. ఆ విధంగా అధ్యక్ష తరహా పాలనకు దారితీస్తుంది. ఏమైనా ఇవన్నీ మధురైలో జరగబోయే అఖిల భారత మహాసభ చర్చనీయాంశాలని పార్టీ పోలిట్‌బ్యూరో కన్వీనర్ ప్రకాశ్ కరత్ తెలిపారు.

రాష్ట్రంలోని కాంగ్రెస్ పాలనపై వివిధ వర్గాల ప్రజల్లో అసంతృప్తి రాజుకుంటోంది. ఆరు గ్యారంటీల్లో ఒకటి రెండు మినహా మిగతావి అమల్లోకి రాలేదు. కోట్లాదిగా ఉన్న రైతులు, వ్యవసాయ కార్మికులు, కౌలు రైతులు, కార్మికుల సమస్యలు పరిష్కారం కావటంలేదు. నిరుద్యోగ యువతకు ఇచ్చిన వాగ్దానం అటకెక్కింది. ఇండ్లు, ఇండ్ల స్థలాలపై ఇచ్చిన మాట తప్పింది రేవంత్ సర్కార్. వామపక్ష ప్రజాతంత్ర శక్తులను, ఇతర సామాజిక శక్తులను ఐక్యంచేసి ఉద్యమ ప్రస్థానం సాగాలి. అందుకు ఈ నాలుగవ మహాసభ బాటలు వేస్తుందని ఆశిద్దాం.

సంపాదకీయం

ఎన్నికల్లో ఉన్నత లక్ష్యాల కోసం కమ్యూనిస్టులు కృషి చేసినప్పటికీ వారితో కలిసి పోటీ చేసిన ఇతర పార్టీలకు మాత్రం చిత్తశుద్ధి లేదు. స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం వామపక్షాల ప్రతిష్టను వాడుకోవడమే తప్ప పొత్తుధర్మం పాటించలేదు. ఇది వారి సహజ వర్గనైజం. వామపక్షాల బాధ్యతాయుత ఎత్తుగడలు, ఇతర పార్టీల బాధ్యతా రహిత కుయు క్తుల మధ్య ప్రజల్లో కొంత గందరగోళం నెలకొన్నది. ఆమేరకు వామపక్షాలకు నష్టం కూడా జరిగింది. సరళీకృత విధానాల నేపథ్యంలో ఓటు, సీటు, పదవి అన్నీ సరుకులుగా మారాయి. అవినీతి అన్ని రంగాలను ఆవహించింది. పార్టీ ఫిరాయింపులకు గౌరవస్థానం దక్కింది. వామపక్ష శ్రేణులకు ఈ పరిణామాలు కొత్త సవాలును విసురుతున్నాయి. ఎర్రజెండా పోరుబాట, సుందరయ్య స్ఫూర్తి వామపక్ష శ్రేణులకు కొత్త దారులు చూపుతున్నాయి.

బీఆర్ఎస్ పాలనలో దళితులకు మూడెకరాల భూమి, కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్య, ప్రభుత్వ శాఖల్లో ఖాళీ పోస్టుల భర్తీ, పోడు భూములపై హక్కులు, డబుల్ బెడ్‌రూం ఇండ్లు లాంటి వాగ్దానాలు అటకెక్కాయి. ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో కూడా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం మినహా ఆరు గ్యారంటీలలో మౌలికమైన వాగ్దానాలన్నీ మరుగున పడుతున్నాయి. ఖాళీ పోస్టుల భర్తీలు, ఇండ్లస్థలాలు, సాగుభూములు, కౌలురైతులు వంటి మాటలు పాలకుల నోట రావడంలేదు. బీఆర్ఎస్ పాలనలో పాలకులను అహంభావం ఆవరించింది. హక్కులంటే ఆగ్రహం కలిగించింది. ప్రజాస్వామ్య పునరుద్ధరణ తన ఏడవ గ్యారంటీగా చెప్పుకున్న కాంగ్రెస్ పాలకులు బీఆర్ఎస్ చెప్పుల్లోనే అడుగులు పెట్టారు.

అరుణోదయంవైపు అడుగులు...




ఎస్. వీరయ్య

చెట్టుమీద కాయకు, సముద్రంలో ఉప్పుకు సంబంధం ఉన్నట్టే ప్రపంచ పరిణామాలకు, రాష్ట్ర రాజకీయాలకు మధ్య బంధమేదో ముందుకొస్తున్నది. అభివృద్ధి చెందిన దేశమైన ఫ్రాన్స్ పార్లమెంటు ఎన్నికల్లో వామపక్ష గ్రూపు అతిపెద్ద సమూహంగా ఎన్నికైంది. భారతదేశం చుట్టూ కొత్తగాలి వీస్తోంది. బంగ్లాదేశ్‌లో ప్రజావ్యతిరేక పాలకులను ప్రజలు దేశం నుంచే తరిమేశారు. ఉద్యమాలతో అట్టుడికిన శ్రీలంక ఎర్రజెండాకు పట్టం కట్టింది. దశాబ్దకాలానికి పైగా నేపాల్‌లో కమ్యూనిస్టు ప్రభుత్వం నడుస్తున్నది. దక్షిణ అమెరికా పరిణామాలు తెలిసినవే. అంతర్జాతీయ వాణిజ్యంలో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా ఉన్న అమెరికాను దాటి చైనా మొదటి స్థానంలో నిలిచింది. ఈ గాలుల ప్రభావం భారత దేశం మీద పడకుండా ఉంటుందా? అనే ఆందోళన పాలకవర్గాల్లో మొదలైంది. అందుకేనేమో ప్రశ్నించే ప్రజల ఆందోళనల పట్ల అసహనం ప్రదర్శిస్తున్నారు. పదకొండేండ్లుగా కేంద్రంలో బీజేపీ పాలన చూస్తున్నారు జనం. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన చూసిన ప్రజలు ఏడాదిగా మరోసారి గమనిస్తున్నారు. తొమ్మిదిన్నరేండ్లు బీఆర్ఎస్ పాలనను రుచి చూశారు. జెండాల రంగులు, పార్టీల పేర్లు వేరైనా విధానాలొక్కటే కదా! తెలుగురాష్ట్రాల్లో ఎర్రజెండా వారసత్వం ఇంకా ప్రజలు మరచిపోలేదు. తొలి అసెంబ్లీ ఎన్నికల్లోనే అటు ఆంధ్ర ప్రాంతంలోగానీ, ఇటు తెలంగాణ అసెంబ్లీలో గానీ కమ్యూనిస్టులకు గణనీయమైన సంఖ్యలో పట్టంగట్టారు. అటు జాతీయోద్యమంలో కమ్యూనిస్టుల పాత్ర, ఇటు తెలంగాణలో దొరల పాలనకు, రాచరికానికి వ్యతిరేకంగా రైతాంగ తిరుగుబాటు ఇందుకు పునాదులు వేసింది. ఈ పోరాటాల్లో ఇరువైపులా సరిహద్దు జిల్లాల ప్రజల పరస్పర సహకారం చరిత్రలో మరవలేనిది. పాలకవర్గాలు కూడా ఇది మర్చిపోరు కదా. అందుకే వారి మదిలో ఏదో ఒక మూల ఆందోళన వెన్నాడుతూనే ఉన్నది. ఈ నేపథ్యంలోనే సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలు జరగబోతున్నాయి.

గత అర్ధ శతాబ్ద కాలంలో ఉమ్మడి రాష్ట్రంలో గానీ, ప్రస్తుత తెలంగాణలో గానీ ఆర్థిక, సామాజిక, రాజకీయ మార్పులు అనేకం జరి గాయి. పెట్టుబడిదారీ విధానం బలపడింది. వ్యాపార ధోరణులు విస్తరించాయి. సరళీకృత ఆర్థిక విధానాలు వీటిని మరింత వేగవంతం చేశాయి. ఫలితంగా సమాజంలో విలువల వలువలూడుతున్నాయి. వీటి ప్రభావం అన్ని రంగాలను ఆవహిస్తున్నది. కమ్యూనిస్టేతర పార్టీల ప్రభావాలు, పార్లమెంటరీ భ్రమలు ఎర్రజెండా శ్రేణుల మీద కూడా ఎంతోకొంత ప్రభావం చూపుతున్నాయి. అందుకే కమ్యూనిస్టు శ్రేణులు పోరాటాల్లో అగ్రభాగాన ఉన్నప్పటికీ రాజకీయ క్షేత్రంలో బలహీనపడ్డారు. ఎన్నికల్లో ఉన్నత లక్ష్యాల కోసం కమ్యూనిస్టులు కృషి చేసినప్పటికీ వారితో కలిసి పోటీ చేసిన ఇతర పార్టీలకు మాత్రం చిత్తశుద్ధి లేదు. స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం వామపక్షాల ప్రతిష్టను వాడుకోవడమే తప్ప పొత్తుధర్మం పాటించలేదు. ఇది వారి సహజ వర్గనైజం. వామపక్షాల బాధ్యతాయుత ఎత్తుగడలు, ఇతర పార్టీల బాధ్యతా రహిత కుయు క్తుల మధ్య ప్రజల్లో కొంత గందరగోళం నెలకొన్నది. ఆమేరకు వామపక్షాలకు నష్టం కూడా జరిగింది. సరళీకృత విధానాల నేపథ్యంలో ఓటు, సీటు, పదవి అన్నీ సరుకులుగా మారాయి. అవినీతి అన్ని రంగాలను ఆవహించింది. పార్టీ ఫిరాయింపులకు గౌరవస్థానం దక్కింది. వామపక్ష శ్రేణులకు ఈ పరిణామాలు కొత్త సవాలును విసురుతున్నాయి. ఎర్రజెండా పోరుబాట, సుందరయ్య స్ఫూర్తి వామపక్ష శ్రేణులకు కొత్త దారులు చూపుతున్నాయి.

కేంద్రంలో మోడీ సర్కార్ గానీ, రాష్ట్రంలో కాంగ్రెస్ గానీ, నిన్నటిదాకా పాలించిన బీఆర్ఎస్ గానీ అవకాశవాదంతో పోటీపడుతున్నారు. ఏడాది కాలంగా లిక్కర్ కేసు, కాళేశ్వరం, ఫోన్‌ట్యాపింగ్, ఫార్ములా ఇ-రేస్‌ల పేరుతో ఆరోపణలు, ప్రత్యారోపణలే తప్ప ప్రజాసమస్యలు వీరికి పట్టవు. మూసీప్రక్షాళన, హైడ్రా సమస్యలూ అంతే. వికారాబాద్‌లో రాడార్ ఏర్పాటు విషయంలో ఈ మూడు పార్టీలదీ ఒకే దారి. పర్యావరణానికి ప్రమాదం లేని ప్రాంతంలో ఏర్పాటు చేయాలన్న వామపక్షాలు, పర్యావరణవేత్తల సూచనలను ఈ మూడు పార్టీలూ ఖాతరు చేయలేదు. ప్రజా సమస్యలు వీరెవరికీ పట్టవు. వీరిమూలాలు ఒక్కటే కావటమే ఇందుకు కారణం. కంపెనీల్లో వీరికి నచ్చని మాట కనీస వేతనాలు. యజమానులకు ఇష్టం ఉండదు కదా. వ్యవసాయ కార్మికులు, కౌలురైతుల మాటలంటేనే వీరికి గిట్టదు. అసైన్డ్ భూములు వీరికి ఇష్టమైన భోజనం. వీరి దృష్టిలో కార్మిక చట్టాలు, శ్రామికుల హక్కులు అభివృద్ధికి ఆటంకాలు. సింగరేణి బొగ్గుబ్లాకులు, ఆర్టీసీలో విద్యుత్తు బస్సులు పెట్టుబడిదారులకు నైవేద్యం పెట్టగల ఇష్టమైన భక్తులు వీరు. పెట్టుబడి పాదాల దగ్గర పూజారి ఎవరన్నదే వీరి తగాదా. రాజకీయరంగంలో ఇది కుర్చీల కొట్లాట.

బడాబాబుల ప్రయోజనాలకు అంకితమైన ఈ పార్టీలు ఓట్లకోసం మాత్రం పేదలను మభ్యపెడుతున్నాయి. ఈ ప్రయత్నాల నుంచే ఓట్ల పథకాలు ఆవిర్భవిస్తున్నాయి. సంక్షేమ జపంలో పోటీ పడుతున్నాయి. పెరుగుతున్న ధరలు, మారుతున్న జీవితావసరాలతో సరిపడని ఆదాయం జనాల్ని సతమతం చేస్తున్నాయి. సంక్షేమ పథకాల పేరుతో విసిరిన ఓట్ల పథకాలు పేదలకు కొంత ఊరటనిస్తున్నాయి. అందుకే ఆకర్షితులవుతున్నారు. ఈ బలహీనతే బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ లాంటి పార్టీలకు బలం చేకూర్చుతున్నది. తక్షణం ఊరటనిచ్చే పథకాలను వెదజల్లి దీర్ఘకాలిక ప్రయోజనాలు చేకూర్చే వాగ్దానాలకు మాత్రం వీరు మొండిచేయి చూపుతున్నారు. బీఆర్ఎస్ పాలనలో దళితులకు మూడెకరాల భూమి, కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్య ప్రభుత్వ శాఖల్లో ఖాళీ పోస్టుల భర్తీ,



ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరుబాటలో ఉన్నది ఎర్రజెండా. ప్రజలను సమీకరించి ఉద్యమాలకు నాయకత్వం వహి స్తున్నది కమ్యూనిస్టులు. సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రత్యామ్నాయ విధానాలను ప్రజల ముందుంచుతున్నారు. విద్యా, వైద్యం వ్యాపారమయం కాకుండా ప్రజలకు అందుబాటులో ఉంచాలని కోరుతున్నారు. ధరాభారం నుంచి ప్రజలను కాపాడేందుకు మార్గం చూపుతున్నారు. వ్యవసాయ సమస్యల పరిష్కారానికి నిర్దిష్ట మార్గాలు పాలకుల ముందుంచుతున్నారు. కార్మికులు, వ్యవసాయ కార్మికులు, రైతాంగ సమస్యల పట్ల శాస్త్రీయ దృక్పథం ప్రదర్శిస్తున్నారు. సార్వత్రిక ప్రజాపంపిణీ వ్యవస్థ ప్రాధాన్యతను నొక్కి చెపుతున్నది కేవలం వామపక్షాలే. ఛిద్రమవుతున్న వృత్తిదారుల కుటుంబాలకు ప్రత్యామ్నాయం చూపించవల్సిన బాధ్యత పాలకులదేనని ఎర్రజెండా ఎలుగెత్తి చాటుతున్నది.

పోడు భూములపై హక్కులు, డబుల్ బెడ్‌రూం ఇండ్ల లాంటి వాగ్దానాలు అటకెక్కాయి. ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో కూడా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం మినహా ఆరు గ్యారంటీలలో మౌలికమైన వాగ్దానాలన్నీ మరుగున పడుతున్నాయి. ఖాళీ పోస్టుల భర్తీలు, ఇండ్లస్థలాలు, సాగుభూములు, కౌలురైతులు వంటి మాటలు పాలకుల నోట రావడంలేదు. బీఆర్ఎస్ పాలనలో పాలకులను అహంభావం ఆవరించింది. హక్కులంటే ఆగ్రహం కలిగించింది. ప్రజాస్వామ్య పునరుద్ధరణ తన ఏడవ గ్యారంటీగా చెప్పుకున్న కాంగ్రెస్ పాలకులు బీఆర్ఎస్ చెప్పుల్లోనే అడుగులు పెట్టారు. రాజదండం తెచ్చి పార్లమెంటులో పెట్టిన కేంద్ర పాలకులకు రాచరికాలంటే ముద్దు. ప్రజాస్వామ్యం వారి దృష్టిలో పెనుముప్పు. హక్కులడిగినవారంతా వారి భాషలో దేశద్రోహులు. జాతీయ పార్టీలు, ప్రాంతీయ పార్టీలన్న తేడాలేదు. కేంద్ర ప్రభుత్వమా, రాష్ట్ర ప్రభుత్వమా అన్న వ్యత్యాసం లేదు. పెట్టుబడిదారులు, ఫామ్‌హౌస్ యజ మానుల పట్ల ప్రేమ, ప్రజల హక్కుల పట్ల అసహనం ప్రదర్శిస్తున్నారు. ప్రజలకు అండగా నిలుస్తున్న వామపక్షాల పట్ల చిర్రుబుర్రులాడుతున్నారు. జనంలో పెరుగుతున్న అసంతృప్తిని పక్కదారులు పట్టించేందుకు దొడ్డిదారులు వెతుకుతున్నారు. ఇందులో బీజేపీది అందెవేసిన చెయ్యి. ఎన్నికలకు ముందు రజాకార్, కాశ్మీర్ ఫైల్స్, కేరళ స్టోరీ పేర్లతో సినిమాల ద్వారా ప్రజల మధ్య భావోద్వేగాలను రెచ్చగొట్టారు. రాముడిని, రామాలయాన్ని రాజకీయ ప్రయోజనాలకు వినియోగించుకున్నారు. మెజారిటీ మతస్తులను ఓటు బ్యాంకుగా మలుచుకునేందుకు ప్రయత్నించారు. తర్వాత కూడా సమ్మక్క సారలమ్మ జాతర, జైనూరు, ఉట్నూరు ఘటనలు, సికింద్రాబాద్ ఉప్పుగూడ సంఘటనలను కూడా ఇందుకోసమే వాడుకునేందుకు ప్రయత్నించారు. బక్రీద్ పండుగ రోజున మైనారిటీల మీద దాడులకు తెగబడ్డారు. ఇంత జరుగుతున్నా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గానీ, బీఆర్ఎస్ నాయకత్వం గానీ బీజేపీ కుయుక్తులను ఖండించలేదు. లౌకిక విలువల కోసం ప్రజలను సమాయత్తం చేయలేదు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం శాంతి భద్రతల సమస్యగా మాత్రమే పరిగణించింది. ఒకవైపు బీజేపీ, ఎంఐఎం లాంటి పార్టీలు మతాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటుంటే కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు మాత్రం అవకాశ వాదం ప్రదర్శిస్తున్నారు. ఇలాంటి కీలకమైన సందర్భాల్లో లౌకిక విలువల కోసం, ప్రజాస్వామ్యం కోసం నికరంగా నిలబడ్డది కేవలం వామపక్షాలే.

ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరుబాటలో ఉన్నది ఎర్రజెండా. ప్రజలను సమీకరించి ఉద్యమాలకు నాయకత్వం వహిస్తున్నది కమ్యూనిస్టులు. సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రత్యామ్నాయ విధానాలను ప్రజల ముందుంచుతున్నారు. విద్యా, వైద్యం వ్యాపారమయం కాకుండా ప్రజలకు అందుబాటులో ఉంచాలని కోరుతున్నారు. ధరాభారం నుంచి ప్రజలను కాపాడేందుకు మార్గం చూపుతున్నారు. వ్యవసాయ సమస్యల పరిష్కారానికి నిర్దిష్ట మార్గాలు పాలకుల ముందుంచుతున్నారు. కార్మికులు, వ్యవసాయ కార్మికులు, రైతాంగ సమస్యల పట్ల శాస్త్రీయ దృక్పథం ప్రదర్శిస్తున్నారు. సార్వత్రిక ప్రజాపంపిణీ వ్యవస్థ ప్రాధాన్యతను నొక్కి చెపుతున్నది కేవలం వామపక్షాలే. ఛిద్రమవుతున్న వృత్తిదారుల కుటుంబాలకు ప్రత్యామ్నాయం చూపించవల్సిన బాధ్యత పాలకులదేనని ఎర్రజెండా ఎలుగెత్తి చాటుతున్నది. విస్తరిస్తున్న గ్రామీణ వ్యవసాయేతర కార్మికులకు బతుకుబాట చూపించ వల్సిన బాధ్యత కూడా పాలకులదే. మహిళల మీద పెరుగుతున్న లైంగిక దాడులు, కుల దురహంకార దాడుల పట్ల ఆందోళన చెందుతున్నది ఎర్రజెండా శ్రేణులే. సామాజిక న్యాయం కోసం పరితపిస్తున్నదీ, ప్రత్యామ్నాయం ప్రతిపాదిస్తున్నదీ వామపక్షాలే. విభజన హామీల అమలు కోసం, తెలంగాణ ప్రజల ప్రయోజనాల కోసం కేంద్రంతో కలబడుతున్నది కమ్యూనిస్టులే. అందుకే మరోసారి తెలుగు ప్రజల దృష్టి కమ్యూనిస్టుల వైపు తిరుగుతున్నది. కమ్యూనిస్టుల కోసం తెలంగాణ ప్రజలు ఎదురుచూస్తున్నారు. తెలుగు ప్రజల రాజకీయ ముఖ చిత్రం మార్చగల సామర్థ్యం ఎర్రజెండా వెలుగులకే ఉన్నదని నమ్ముతున్నారు. సమస్యల పరిష్కారానికి ప్రజలను అక్కున చేర్చుకునే అరుణపతాకం అవసరమని మనసారా కోరుకుంటున్నారు. ప్రజల మనసెరిగి జనం బాట పట్టవలసిన బాధ్యత కమ్యూనిస్టులదే. శ్రామికుల ఆశలకనుగుణంగా అడుగులు వేయవలసిన బాధ్యత ఎర్రజెండా శ్రేణులదే. రాష్ట్ర రాజకీయాలు మూలమలుపులో ఉన్న దశలో సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలకు సంగారెడ్డి వేదిక కాబోతున్నది. ప్రజా ఉద్యమాలకు బాట చూపేవిధంగా కమ్యూనిస్టు శ్రేణులకు దిశానిర్దేశం చేయబోతున్నాయి. ■

రాజ్యాంగ రక్షణ - భారతీయుల బాధ్యత




పాకాల శంకర్ గౌడ్
9848377734

"ఒక రాజ్యాంగం ఎంత మంచిదైనా,గొప్పదైనా కావచ్చు కానీ దాన్ని అమలు చేసేవాళ్ళ చెడ్డవాళ్లయితే అది పనిచేయదు" అని రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆనాడే చెప్పారు.ఇప్పుడు దేశంలో ఆ పరిస్థితి కండ్లకు కట్టినట్టు కనిపిస్తోంది.రాజ్యాంగ విలువలు, లక్ష్యాలు, ఆదర్శాల్ని ఏలుతున్నవారే ధ్వంసం చేస్తుండటం ఆందోళన కలిగించే అంశం. స్వాతంత్ర్యం సిద్ధించి 77 ఏండ్లు, భారత రాజ్యాంగానికి 75 వసంతాలు నిండిన ఈ సందర్భంగా రాజ్యాంగ రక్షణ పట్ల విద్యావంతులు, మేధావులు చరించాల్సిన అవసరం ఆసన్నమైంది. ఎందుకంటే, కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన ఈ పదేండ్లలో రాజ్యాంగం అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. పాలకులు రాజ్యాంగానికి విరుద్ధమైన పాలనసాగిస్తూ ప్రజల్ని కులం,మతం,ప్రాంతం పేరుతో చిచ్చుపెట్టి రాజకీయ లబ్ది పొందుతున్నారు. ఇది రాజ్యాంగాన్ని అమలు చేయడం కాదు, పూర్తి విస్మరించడమే అవుతుంది.

దేశ ప్రజలందరూ ఇష్ట పూర్వకంగా ఒప్పుకుని ఆమోదించుకున్న నియమాలు, ప్రతిజ్ఞలు, హక్కులు బాధ్యతల సమాహారమే మన రాజ్యాంగం.ఇది ప్రపంచంలోనే అతిపెద్దదిగా కీర్తించబడుతున్నది. అలాంటప్పుడు దీన్ని అమలు చేసేవారు ఎంతబాధ్యతాయుతంగా ఉండాలి? కానీ ఆ పరిస్థితి నేడు దేశంలో లేదు. భారత రాజ్యాంగ పీఠికలోనే రాజ్యాంగ లక్ష్యాలను, ఆశయాలను వివరించారు.రాజ్యాంగ మౌలిక స్వరూపంలో సమాఖ్య విధానం,లౌకికవాదం, పార్లమెంటరీ ప్రజాస్వామ్యం,స్వతంత్ర న్యాయవ్యవస్థ, భావ ప్రకటన స్వేచ్ఛ, ప్రాథమిక హక్కులు ఉంటాయని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు స్పష్టంగా పేర్కొంది. కానీ న్యాయ ఆదేశాల్ని కూడా విస్మరిస్తూ, సమాధి చేస్తూ పాలన సాగిస్తుండటం నిజంగా రాజ్యాంగానికి పెద్ద సమస్య. రాజ్యాంగం సర్వోన్నతమైనది.దేశంలోని సర్వ వ్యవస్థలు, సంస్థలు భారత రాజ్యాంగ పరిధికి లోబడే పనిచేయాలి. కానీ దశాబ్దకాలంగా భారత రాజ్యాంగ మౌలిక స్వరూపాన్నే మార్చే విధంగా పాలకులు వ్యవహరిస్తున్న తీరు శోచనీయం. దేశంలో సాగుతున్న కార్పొరేట్ రాజకీయం, క్రోనీ క్యాపిటలిజం రాజ్యాంగ మౌలిక లక్ష్యాలకు పూర్తి విరుద్ధం. దేశంలో మౌలిక సదు పాయాలకు సంబంధించిన ఓడరేవులు, విమానాశ్రయాలు, టెలి కమ్యూనికేషన్ వ్యవస్థ, విద్యుత్ కంపెనీలు, బొగ్గుగనులు, భూగర్భం నుండి అంతరిక్షం దాకా, అన్నీ బడా కార్పొరేట్ కంపెనీలకు కేంద్ర సర్కార్ గుత్తాధిపత్యంగా కట్టబెట్టింది. ఇందులో ఎవరి అభిప్రాయాలకు, ఆలోచనలకు తావులేదు. అనేక ప్రభుత్వరంగ సంస్థలను కూడా ఏకపక్షంగా వారికి దాసోహం చేస్తోంది. నేడు ఆ పెట్టుబడిదారులే రాజకీయ రంగాన్ని నియంత్రిస్తూ వారి వ్యాపార(స్వ) ప్రయో జనాలను కాపాడుకుంటున్న పరిస్థితి. ఇది రాజ్యాంగాన్ని విస్మరించి పాలించడమే తప్ప వేరేకాదు.

పాలకులు భారత రాజ్యాంగ విలువలకు తిలోదకాలకిచ్చి, వారి మనువాద భావజాలన్ని ప్రజలపై రుద్దే ప్రయత్నం తీవ్రంగా చేస్తున్నది. ప్రజల్లో శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించాల్సిన వారే మూఢనమ్మకాలను ప్రోత్సహిస్తూ,శాస్త్రీయ వైఖరులకు విరుద్ధంగా ప్రవర్తిస్తుంటే ప్రజలు మరింతగా జాగరూకతతో మెలగాల్సిన అవసరం ఉంది.గ్లోబలైజేషన్ కాలంలో ప్రజల్లో సైంటిఫిక్ టెంపర్‌మెంట్ పెంపొందించాల్సిన బాధ్యత పెరిగింది. కానీ ఆదిశగా పాలకులు అడుగులు పడకపోవడం వెనుక ఆరెస్సెస్ భావజాలం దాగుంది. అంతేకాదు, ప్రస్తుతం దేశంలో పాలకులు ప్రశ్నించే గొంతులను నొక్కేస్తూ, చరిత్రను, చారిత్రక చిహ్నాలను ధ్వంసం చేస్తూ, ప్రజాశ్రేయస్సు మరిచి కార్పొరేట్ల వంతపాడుతున్న పరిస్థితి ఉన్నది. వారి అనైతిక భావజలాల్ని ప్రజలపై బలవంతంగా రుద్దుతూ రాజ్యాంగ స్ఫూర్తికి తీవ్ర విఘాతం కలిగిస్తున్నది. 'ఇందుకేనా మీకు ఓట్లేసి గెలిపించింది' అన్న భావన ఇప్పుడు ప్రజల హృదయాల్లో నుంచి వస్తున్నది. అత్యంత విలువలతో కూడుకున్న రాజ్యాంగం కుల,మత, భాష లింగ, ప్రాంత, జాతి మొదలైన తారతమ్యాలు లేకుండా అందరూ సమానమేనని పునరుద్ఘాటించింది.స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం, సమ న్యాయం, లౌకికవాదం, సమగ్రత మొదలైన అంశాలకు ప్రాధాన్యతనిచ్చింది. కానీ దాని మౌలిక స్వరూపాన్ని మార్చేందుకు కాషాయపు మూక ప్రయత్నిస్తోంది. భారత రాజ్యాంగం ప్రాథమిక హక్కులు, ప్రాథమిక విధులు, ఆదేశ సూత్రాలతో దేశ ప్రజలందరూ ఒక్కటేనని చాటి చెప్పింది. కానీ ఇప్పుడు దేశంలో గద్దెనెక్కినవారు హిందూ,ముస్లిం, మైనార్టీలను వేరుగా చూపిస్తోంది. లౌకికభావనతో కలిసున్న ప్రజల్ని మతం పేరుతో విడదీస్తోంది.








రాజ్యాంగం మనదేశానికి పార్లమెంటరీ తరహా ప్రజాస్వామ్యాన్ని అందించింది. ప్రజలే ప్రభువులుగా ఉంటే ప్రజాస్వామ్యం బాగుపడుతుందని భావించింది. ఇందులో రాజకీయ పార్టీలది కీలకపాత్ర. అయితే ఆ రాజకీయపార్టీలే రాజ్యాంగాన్ని విస్మరించడం తీవ్రంగా పరిగాణించాల్సిన అంశం. దేశంలో జమిలి ఎన్నికల పేరిట ప్రజాస్వామ్య, సమైక్య స్ఫూర్తికి విఘాతం కలిగించేలా మోడీ సర్కార్ పావులు కదుపుతున్నది. పరోక్షంగా పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని అధ్యక్ష తరహా పాలనగా రూపొందించాలని భావిస్తున్నది. తద్వారా ప్రాంతీయ పార్టీల ఆధిపత్య పాలనకు అడ్డుకట్ట వేయాలని ఆలోచిస్తున్నది. ఇది రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలిగించే విధానం. దీన్ని ప్రతిఒక్కరూ వ్యతిరేకించాల్సిన అవసం ఉన్నది.

రాజ్యాంగం మనదేశానికి పార్లమెంటరీ తరహా ప్రజాస్వామ్యాన్ని అందించింది. ప్రజలే ప్రభువులుగా ఉంటే ప్రజాస్వామ్యం బాగుపడుతుందని భావించింది. ఇందులో రాజకీయ పార్టీలది కీలకపాత్ర. అయితే ఆ రాజకీయపార్టీలే రాజ్యాంగాన్ని విస్మరించడం తీవ్రంగా పరిగాణించాల్సిన అంశం. దేశంలో జమిలి ఎన్నికల పేరిట ప్రజాస్వామ్య, సమైక్య స్ఫూర్తికి విఘాతం కలిగించేలా మోడీ సర్కార్ పావులు కదుపుతున్నది. పరోక్షంగా పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని అధ్యక్ష తరహా పాలనగా రూపొందించాలని భావిస్తున్నది. తద్వారా ప్రాంతీయ పార్టీల ఆధిపత్య పాలనకు అడ్డుకట్ట వేయాలని ఆలోచిస్తున్నది. ఇది రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలిగించే విధానం. దీన్ని ప్రతిఒక్కరూ వ్యతిరేకించాల్సిన అవసం ఉన్నది. దేశంలోని ప్రాంతీయ పార్టీలన్నీ వ్యక్తి కేంద్రీకృత రాజకీయ పార్టీలే. ఇవి సైద్ధాంతిక పునాదులకంటే కూడా వ్యక్తి ఆకర్షక అంశాలకే ప్రాధాన్యతనివ్వడం బాధాకరం. కొన్ని రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలు అధికారాన్ని చేపట్టి, జాతీయ ప్రయోజనాలకంటే ప్రాంతీయ ప్రయోజనాలకే అధిక ప్రాముఖ్యాన్ని ఇస్తుండటం ఈ మధ్యకాలంలో బాగా పెరిగింది. రాజకీయ పార్టీల్లోనూ కులం ఓటుబ్యాంక్‌గా మారింది. ఆయా కులాల, ఉపకులాల మధ్య చిచ్చుపెట్టి అధికారమే పరమావధిగా రాజకీయ పార్టీలు పబ్బం గడుపుకుంటున్నాయి. అధి కారాన్ని పొందేందుకు, పొందిన అధికారాన్ని నిలబెట్టుకునేందుకు పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నాయి. నైతిక విలువలకంటే రాజకీయాలకే ప్రాధాన్యమిస్తూ ప్రజాస్వామ్యస్ఫూర్తికి విఘాతం కలిగిస్తున్నాయి. ఎన్నికల సమయంలో మతాన్ని, డబ్బును, ఓటుబ్యాంకుగా వాడుకొని లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని సంస్థలను తమకు అనుకూలంగా వాడుకుంటూ రాష్ట్ర ప్రభుత్వాలను నియంత్రించడానికి కేంద్ర సర్కార్ ప్రయత్నిస్తున్నది. ఇది సమైక్య స్ఫూర్తికి గొడ్డలిపెట్టు. ప్రజాస్వామ్యం రక్షించబడాలంటే రాజ్యాంగాన్ని రక్షించుకోవడం భారతీయులుగా మన బాధ్యత. జనవరి 26 సందర్భంగా రాజ్యాంగ లక్ష్యాలు, ఆశయాలు, ఆదర్శాలు అమలు చేసేందుకు ప్రతిఒక్కరూ ప్రతిజ్ఞచేసి మరీ ముందుకు సాగాల్సిన అవసరం ఉన్నది. ■

ఓటరా... మేలుకో

నాయకగణాల
ఐదేళ్ల అజ్ఞాతానికి తెరపడి
ఓటరు జనాల
మరో ఐదేళ్ల అజ్ఞానానికి తెరలేస్తుంటే
రాజకీయ చదరంగం నిండా
చెదపురుగుల అడుగుజాడలే
ఆదిమధ్యాంతరాలు లేని



అవినీతి చరితలు అదేపనిగా
పాతముఖాల్లో కొత్తనవ్వులు పోకుండా
అద్దుకుని
పాతకథకు కొత్త మలుపులు లేకుండా
అద్దుకుని
ఎదురు మొలిచిన వేళ్లను
అరచేతిలో వైకుంఠం పెట్టి
సిరాతో తట్టి ఉరితీస్తుంటే
విచక్షణ తట్టిలేపి ఓటర్లే విస్ఫులింగాలై
విరుచుకుపడాలి
కొత్త భారతానికి కొన్ని అడుగులు పడ్డాలు..
పాతకథ అడ్డం తిరగడానికి
కొత్త కథ నిలువుగా దూసుకెళ్లడానికి..
తల వాల్చేసిన ప్రతివేలు తలెత్తి
కొత్త రాజకీయానికి తరలిరావాలి...

(నేడు జాతీయ ఓటరు దినోత్సవం)

- భీమవరపు పురుషోత్తమ్

ప్రజావాణికి 8,603 దరఖాస్తులు.. ఇండ్లకోసమే 8,100

- దరఖాస్తులను స్వీకరించిన ప్రజావాణి ఇన్‌చార్జి చిన్నారెడ్డి, నోడల్ అధికారి దివ్య



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 8, 603 దరఖాస్తులు అందాయి. అందులో సింహభాగంగా 8,100 దరఖాస్తులు ఇందిరమ్మ ఇండ్ల కోసమే వచ్చాయి.రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మెన్ డాక్టర్ జి.చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ అధికారి అధికారి దివ్య దరఖాస్తులను స్వీకరించారు. ప్రజాభవన్‌కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు 252, విద్యుత్ శాఖకు 110, రెవెన్యూ శాఖకు 51, ప్రవాసీ ప్రజావాణికి 5, ఇతర శాఖలకు 85 దరఖాస్తులు అందాయని అధికారులు తెలిపారు.

హౌసింగ్ బోర్డు భూముల వేలంపాటలో రసాభాస

- పలువురు బీఆర్ఎస్, జనసేన నేతల హౌస్ అరెస్ట్

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

హైకోర్టు సూచనతో హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డ్ భూముల వేలం పాట ప్రక్రియను శుక్రవారం అధికారులు చేపట్టారు. అయితే, తుది ప్రక్రియ అయినా కేటాయింపులు చేపట్టరాదని హైకోర్టు సూచించింది. దీంతో షరతులతో కూడిన వేలం పాటను అధికారులు చేపట్టారు. వేలంపాటను అడ్డుకుంటామని బీఆర్ఎస్, జనసేన నాయకులు చెప్పడంతో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ మందాడి శ్రీనివాసరావు, స్థానిక నాయకులు బిల్డర్ సాయిబాబా చౌదరి, జనసేన నాయకులు ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్‌ను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. హైకోర్టు సూచన మేరకు మధ్యాహ్నం 2:15 నిమిషాల వరకు వేలం పాట నిర్వహించలేదు. దాని తర్వాత విచారణ చేపట్టిన హైకోర్టు వేలం పాట నిర్వహించాలని తీర్పునిచ్చింది. ఏవైతే కేటాయింపులు ఉంటాయో వాటి వివరాలు మాత్రం ప్రస్తుతం ఆపాలని, వేలం పాట నిర్వహించుకోండి కానీ ఫైనల్‌గా ఎవరికి ప్లాట్లు కేటాయించారో అధికారికంగా ప్రకటింయొద్దని ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో అధికారులు వేలం పాటను కొనసాగించారు. ప్లాట్ ధర గజానికి కనిష్టంగా రూ.90,000 కాగా, గరిష్టంగా రూ.1,25,000గా నిర్ణయించారు. మొత్తం 28 ప్లాట్లకుగాను ఒక ప్లాటుపై కోర్టు స్టే ఉండటంతో 23 ప్లాట్లకు వేలం పాట నిర్వహించినట్టు అధికారులు తెలిపారు. వీటిలో చిన్న ప్లాట్ మొదలుకొని 250 గజాల ప్లాటు వరకు ఉన్నట్టు చెప్పారు. కేటాయింపుల వివరాలపై కోర్టు ఆదేశాల వల్ల వెల్లడించలేదు. అయితే, ఇది పూర్తిస్థాయిలో వివాదాస్పదంగా కనిపిస్తోందని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మొత్తం రోడ్డుకు సంబంధించి 200 ఫీట్లు ఉండాల్సి ఉండగా.. 80 ఫీట్లు రోడ్డు వరకే ఉందని హౌసింగ్ బోర్డు అధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఎవరైనా రోడ్డు ఫేసింగ్‌లో ప్లాటు కొంటె మిగిలిన 120 గజాల భూమి రోడ్డు కటింగ్‌లో వెళ్లిపోతుందని ఆరోపణలు వస్తున్నాయి. దాంతో కొందరు తమ డీడీలను వెనక్కి తీసుకున్నట్టు సమాచారం. వీటికి సంబంధించి కోర్టు కేసు కొనసాగుతుండగా.. గురువారం తుది తీర్పు వెలువడే అవకాశం ఉందని తెలుస్తోంది.

---

pnb Housing Finance Limited రిజిష్టర్ కార్యాలయం: 9వ అంతస్తు, అంతరిక్ష్ భవన్, 22, కెజి మార్గ్, న్యూ ఢిల్లీ-110001. **Ph.: 011-23357171, 23357172, 23705414, Web.: www.pnbhousing.com**

బ్రాంచ్ కార్యాలయం: ప్లాట్ నెం.39-3, రెండో అంతస్తు, ఎంజి రోడ్డు, కళాంజలి షోరూమ్ దగ్గర, విజయవాడ-500010, ఆంధ్రప్రదేశ్.

బ్రాంచ్ కార్యాలయం: షాపు నెం.17-18, రెండో అంతస్తు, రామ్ నగర్, హన్మకొండ, వరంగల్-506001.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2)తో పాటు చదవదగిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3(1) ప్రకారం డిమాండ్ నోటీసు

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా మేము అనగా పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇక్కడి నుండి దీన్ని పిఎన్‌బిహెచ్‌ఎఫ్‌ఎల్‌గా రిఫర్ చేయాలి) వారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2)లోని రూల్ 3 ప్రకారం డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది. మాయొక్క విజయవాడ కార్యాలయం చిరునామా: ప్లాట్ నెం.39-3, రెండో అంతస్తు, ఎంజి రోడ్డు, కళాంజలి షోరూమ్ దగ్గర, విజయవాడ-500010, ఆంధ్రప్రదేశ్. వరంగల్ కార్యాలయం యొక్క బ్రాంచ్ కార్యాలయం: షాపు నెం.17-18, రెండో అంతస్తు, రామ్ నగర్, హన్మకొండ, వరంగల్-506001. మా యొక్క అధీకృత అధికారి దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు/ సహ రుణగ్రహీతకు/ హామీదారులకు జారీ చేసిన సదరు డిమాండ్ నోటీసులో వివరాల ప్రకారం పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ సంస్థకు బకాయిని తిరిగి చెల్లించడంలో మీరంతా విఫలమైన కారణంగా [illegible] ... [illegible]

లోన్ అకౌంట్ నెంబర్/లు	రుణగ్రహీత & సహ రుణగ్రహీత యొక్క పేరు & చిరునామా	హామీదారు యొక్క పేరు & చిరునామా	తనఖాపెట్టిన ఆస్తి/లు	డిమాండ్ నోటీసు తేదీ	డిమాండ్ నోటీసు తేదీ నాటికి బకాయి ఉన్న మొత్తం
HOU/WRGL/0723/1142784 & NHL/WRGL/0823/1145255 బి.ఓ.: వరంగల్	శ్రీ కుందారపు శ్రీనివాస రావు, తండ్రి: శ్రీ యాదగిరి కుందారపు, డోర్ నెం.1 1 226/2/6, ప్లాట్ నెం.207, వైభవ్ ఆర్కేడ్స్, ప్రశాంత్ నగర్, తేజస్వి హై స్కూల్, హన్మకొండ, వరంగల్ జిల్లా, తెలంగాణ-506004. మరో చిరునామా: శ్రీనివాస కన్సల్టెన్సీ అండ్ సర్వీసెస్, ఇంటి నెం.2 6 936/1, హౌసింగ్ బోర్డు కాలనీ, సుబేదారి, హన్మకొండ, నర్సంపేట్ హౌస్ రోడ్డు, వరంగల్, తెలంగాణ-506002. శ్రీమతి శ్రీలత కుందారపు, భర్త: కుందారపు శ్రీనివాస రావు, డోర్ నెం.1 1 226/2/6, ప్లాట్ నెం.207, వైభవ్ ఆర్కేడ్స్, ప్రశాంత్ నగర్, తేజస్వి హై స్కూల్, హన్మకొండ, వరంగల్ జిల్లా, తెలంగాణ-506004. మెసర్స్ శ్రీనివాస కన్సల్టెన్సీ అండ్ సర్వీసెస్, సోల్ ప్రొప్రైయిటర్ షిప్ మేనేజర్ శ్రీ కె.శ్రీనివాస్, ఇంటి నెం.2 6 936/1, హౌసింగ్ బోర్డు కాలనీ, సుబేదారి, హన్మకొండ, నర్సంపేట్ హౌస్ రోడ్డు, వరంగల్, తెలంగాణ-506002. అందరి చిరునామా: ఫ్లాట్ నెం.7, రెండో అంతస్తు, వైభవ్ ఆర్కేడ్, వడ్డేపల్లి గ్రామం, హన్మకొండ మండలం, వరంగల్, తెలంగాణ-506370.	వర్తించదు	ఆస్తికి సంబంధించి మొత్తం/ప్రస్తుతమున్న ఖాళీ స్థలంతో పాటుగా అభివృద్ధిలో ఉన్న మొత్తం విస్తీర్ణం 2622.00 చ.గ. లేదా 2192.25చ.మీ. ... [illegible] ... ఓపెన్ టు స్కై మరియు ఫ్లాట్ నెం.9	09-Jan-2025	రూ.43,61,237.80/- (రూపాయలు నలభై మూడు లక్షల అరవై ఒకటి వేల రెండు వందల ముప్పై ఏడు మరియు ఎనభై పైసలు మాత్రమే) తేదీ: 09-01-2025 తేది నాటికి బకాయి
HOU/VJWD/0319/660349 బి.ఓ.: విజయవాడ	2) శ్రీ కాట్రగడ్డ సుధాకర్, తండ్రి: కాట్రగడ్డ రమణా రావు, ఫ్లాట్ నెం.303, శ్రీ బాలాజీ రెసిడెన్సీ, రాజేంద్ర నగర్ మండలం, తులిప్ గార్డెన్స్, పుప్పాలగూడ, హైదరాబాద్, తెలంగాణ-500089. శ్రీమతి టి.లోకేశ్వరి, భర్త: కాట్రగడ్డ సుధాకర్, ఫ్లాట్ నెం.303, శ్రీ బాలాజీ రెసిడెన్సీ, రాజేంద్ర నగర్ మండలం, తులిప్ గార్డెన్స్, పుప్పాలగూడ, హైదరాబాద్, తెలంగాణ-500089. మెసర్స్ 9669 ప్రొడక్షన్ హౌస్ ప్రైవేట్ లిమిటెడ్ పార్ట్‌నర్‌షిప్ ఫర్మ్ నిర్వహణ కాట్రగడ్డ సుధాకర్, ఫ్లాట్ నెం.303, శ్రీ బాలాజీ రెసిడెన్సీ, రాజేంద్ర నగర్ మండలం, తులిప్ గార్డెన్స్, పుప్పాలగూడ, హైదరాబాద్, తెలంగాణ-500089. అందరి చిరునామా: డోర్ నెం.136/ఎ, ఫ్లాట్ నెం.505, 4వ అంతస్తు, వసంత రెసిడెన్సీ, మంగళగిరి మున్సిపాలిటీ, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522503.	వర్తించదు	ఆస్తికి సంబంధించి విస్తీర్ణం 53.89చ.గ. (45.06చ.మీ.) అవిభాజ్యమైన స్థలం యొక్క విస్తీర్ణంలో వాటా 3,630చ.గ. (3,035.1 చ.మీ.) ఫ్లాట్‌తో పాటుగా సైట్ యొక్క ఫ్లాట్ నెం.505, నాలుగో అంతస్తు, వసంత రెసిడెన్సీ, నిర్మిత విస్తీర్ణం 1,26చ.అ. కామన్ ఏరియాస్ మరియు బాల్కనీ ఏరియాతో పాటుగా కారు పార్కింగ్ ఏరియా (120చ.అ.) డోర్ నెం.136/ఎ వద్దన ఉన్నది, మంగళగిరి గ్రామం నుంచి మున్సిపాలిటీ వరకు, సబ్-రిజిస్ట్రీ, గుంటూరు మరియు హద్దులు: సైట్ యొక్క హద్దులు: తూర్పు: కోట నాగభూషణం యొక్క ఆస్తి, దక్షిణం: ఇరిగేషన్ కెనాల్, పడమర: కొండవీటి నాగులు యొక్క ఆస్తి, ఉత్తరం: 60 అడుగుల వెడల్పు రోడ్డు. ఫ్లాట్ యొక్క హద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర: ఉమ్మడి దారి, ఉత్తరం: ఓపెన్ టు స్కై.	09-Jan-2025	రూ.38,72,426.79/- (రూపాయలు ముప్పై ఎనిమిది లక్షల డెబ్బై రెండు వేల నాలుగు వందల ఇరవై ఆరు మరియు డెబ్బై తొమ్మిది పైసలు మాత్రమే) తేదీ: 09-01-2025 తేది నాటికి బకాయి

ప్రదేశం: విజయవాడ, తేది:24-01-2025 — సం/- అధీకృత అధికారి,పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

Granules India Limited

Regd. Off: 2nd Floor, 3rd Block, My Home Hub, Madhapur, Hyderabad - 500081 (TG)
Phone: +91-40-69043500 Fax: +91-40-23115145 CIN: L24110TG1991PLC012471
E-mail: investorrelations@granulesindia.com URL: www.granulesindia.com

31 డిసెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం & తొమ్మిది నెలలకు ఆడిట్‌చేయని కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల సారాంశం

(రూ.మిలియన్లలో)

వివరాలు	ముగిసిన త్రైమాసికం 31.12.2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన తొమ్మిది నెలలకు 31.12.2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన సంబంధిత త్రైమాసికం 31.12.2023 ఆడిట్‌చేయనివి
ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	11,376.95	32,841.79	11,555.84
పన్నుకు ముందు నికర లాభం (మినహాయింపుగల ఐటంలు మరియు/ లేదా అసాధారణ ఐటంలకు ముందు)	1,527.91	4,626.14	1,700.95
పన్నుకు ముందు నికర లాభం (మినహాయింపుగల ఐటంలు మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	1,527.91	4,626.14	1,700.95
పన్ను తరువాత నికర లాభం (మినహాయింపుగల ఐటంలు మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	1,176.03	3,494.85	1,256.52
పూర్తి సమగ్ర ఆదాయం	1,279.62	3,659.14	1,211.17
ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ.1/-ల చొప్పున)	242.49	242.49	242.37
వాటా ఒక్కింటికి రాబడి (ముఖ విలువ రూ.1/-ల చొప్పున) (రూ.లలో)			
- బేసిక్	4.85	14.42	5.18
- డైల్యూటెడ్	4.85	14.41	5.18

గమనిక:

1. సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్చేంజీలతో దాఖలుచేయబడిన ముగిసిన త్రైమాసికం & తొమ్మిది నెలలకు ఆడిట్‌చేయని కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక నమూనాకు పై పేర్కొన్నవి సారాంశం. ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.granulesindia.com మరియు స్టాక్ ఎక్స్చేంజీ వెబ్‌సైట్లు అనగా NSE: www.nseindia.com & BSE: www.bseindia.com పై కూడా అందుబాటులో ఉన్నాయి.
2. పై పేర్కొన్న ఆడిట్‌చేయని కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాలు 24 జనవరి, 2025న ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 24 జనవరి, 2025న నిర్వహించబడిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ద్వారా ఆమోదించబడినవి.
3. ఇండియాలో సాధారణంగా ఆమోదించిన ఇతర అకౌంటింగ్ ప్రిన్సిపుల్స్ మరియు అందులో జారీచేయబడిన సంబంధిత రూల్స్‌తో చదవబడు కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 133 క్రింద నిర్దేశించినట్లుగా కంపెనీస్ (ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్) రూల్స్, 2015ను అనుసరించి పై పేర్కొన్న ఫలితాలు ఉన్నాయి.
4. స్టాండ్‌అలోన్ ఆర్థిక ఫలితాల యొక్క కీ సంబర్లు :-

(రూ.మిలియన్లలో)

వివరాలు	ముగిసిన త్రైమాసికం 31.12.2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన తొమ్మిది నెలలకు 31.12.2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన సంబంధిత త్రైమాసికం 31.12.2023 ఆడిట్‌చేయనివి
ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	8,421.96	22,621.37	9,844.85
పన్నుకు ముందు నికర లాభం	1,186.01	3,005.34	1,916.12
పన్ను తరువాత నికర లాభం	901.11	2,252.82	1,427.05

ప్రదేశం: హైదరాబాద్
తేదీ: 24 జనవరి, 2025

డా. క్రిష్ణ ప్రసాద్ చిగురుపాటి
చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్
DIN: 00020180

VIMTA LABS LIMITED

CIN: L24110TG1990PLC011977
Registered Office: 142, IDA Phase II, Cherlapally, Hyderabad – 500051, India
Tele - +91 4027264141; Fax: +91 4027263657
E-Mail: shares@vimta.com, Website: www.vimta.com

Vimta — Driven by Quality. Inspired by Science.

31 డిసెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలలకు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల నివేదిక

(మొత్తం ఐఎన్ఆర్ మిలియన్లలో, వాటా ఒక్కింటికి రాబడి మినహా)

క్ర. సం	వివరాలు	ముగిసిన త్రైమాసికం 31 Dec 24 (ఆడిట్‌చేయనివి)	30 Sep 24 (ఆడిట్‌చేయనివి)	31 Dec 23 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన తొమ్మిది నెలలకు 31 Dec 24 (ఆడిట్‌చేయనివి)	31 Dec 23 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన సంవత్సరం 31 Mar 24 (ఆడిట్‌చేసినవి)
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	899.23	847.42	745.82	2,495.41	2,158.62	2,885.95
2	కొనసాగుతున్న ఆపరేషన్ల నుండి కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	239.16	218.91	156.41	639.73	445.68	625.04
3	కొనసాగుతున్న ఆపరేషన్ల నుండి పన్నుకు ముందు కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం) (మినహాయింపుగలమరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	239.16	218.91	156.41	639.73	445.68	625.04
4	కొనసాగుతున్న ఆపరేషన్ల నుండి పన్ను తర్వాత కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం) (మినహాయింపుగలమరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	175.16	170.15	122.51	484.36	348.52	488.11
5	నిలిచిపోయిన ఆపరేషన్ల నుండి పన్ను తర్వాత కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం) (మినహాయింపుగలమరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	39.80	(17.68)	(21.19)	5.87	(61.94)	(78.02)
6	కొనసాగుతున్న & నిలిచిపోయిన ఆపరేషన్ల నుండి పన్ను తర్వాత కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం)	214.96	152.47	101.32	490.23	286.58	410.09
7	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధిలో కంప్రైసింగ్ లాభం/(నష్టం) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	214.90	152.41	101.26	490.05	286.40	407.76
8	ఈక్విటీ వాటా మూలధనం	44.43	44.34	44.33	44.43	44.33	44.34
9	గత సంవత్సరపు ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రిజర్వులు (రివ్యాల్యూవేషన్ రిజర్వు మినహాయించి)	-	-	-	-	-	3,152.62
10	వాటా ఒక్కింటికి రాబడి (రూ.2/- చొప్పున) (కొనసాగుతున్న మరియు నిలిచిపోయిన ఆపరేషన్ కొరకు)						
	1. బేసిక్ (ఐఎన్ఆర్)	9.65	6.88	4.57	22.07	12.93	18.51
	2. డైల్యూటెడ్ (ఐఎన్ఆర్)	9.56	6.76	4.50	21.78	12.73	18.24

గమనికలు:

1) సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్చేంజీలతో దాఖలుచేసిన త్రైమాసికపు ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్‌కుపై పేర్కొన్నవి సారాంశం. ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి వివరాలు కంపెనీ వెబ్‌సైట్: (www.vimta.com) నందు మరియు బిఎస్ఇ లిమిటెడ్: (www.bseindia.com) మరియు నేషనల్ స్టాక్ ఎక్స్చేంజీ ఆఫ్ ఇండియా లిమిటెడ్: (www.nseindia.com) వెబ్‌సైట్ల నందు అందుబాటులో ఉంటాయి. వాటిని దిగువపేర్కొన్న QR కోడ్ స్కాన్ చేయుట ద్వారా పొందవచ్చును.
2) 31 డిసెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికపు మరియు తొమ్మిది నెలలకు పై పేర్కొన్న ఆడిట్‌చేయని కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు సిఫారసు చేయబడినవి మరియు 24 జనవరి, 2025న నిర్వహించబడిన వీరి సమావేశంలో బోర్డు ద్వారా ఆమోదించబడినవి.
3) గత కాలవ్యవధుల అంకెలు అవసరమైనచోట రీగ్రూప్/ రీకాస్ట్/ రీక్లాసిఫైడ్ చేయబడినవి.

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల తరపున & కొరకు
Vimta Labs Limited
CIN: L24110TG1990PLC011977
సం/-
హరిత వాసిరెడ్డి
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 00242512

ప్రదేశం: హైదరాబాద్, ఇండియా
తేది: 24 జనవరి, 2025

VIMTA LABS LIMITED

CIN: L24110TG1990PLC011977
Registered Office: 142, IDA Phase II, Cherlapally, Hyderabad – 500051, India
Tele - +91 4027264141; Fax: +91 4027263657
E-Mail: shares@vimta.com, Website: www.vimta.com

Vimta — Driven by Quality. Inspired by Science.

31 డిసెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలలకు ఆడిట్‌చేయని స్టాండ్‌అలోన్ ఆర్థిక ఫలితాల నివేదిక

(మొత్తం ఐఎన్ఆర్ మిలియన్లలో, వాటా ఒక్కింటికి రాబడి మినహా)

క్ర. సం	వివరాలు	ముగిసిన త్రైమాసికం 31 Dec 24 (ఆడిట్‌చేయనివి)	30 Sep 24 (ఆడిట్‌చేయనివి)	31 Dec 23 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన తొమ్మిది నెలలకు 31 Dec 24 (ఆడిట్‌చేయనివి)	31 Dec 23 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన సంవత్సరం 31 Mar 24 (ఆడిట్‌చేసినవి)
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	885.18	831.44	730.02	2,449.81	2,118.42	2,832.24
2	కొనసాగుతున్న ఆపరేషన్ల నుండి కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	232.47	209.97	147.35	615.56	423.57	595.60
3	కొనసాగుతున్న ఆపరేషన్ల నుండి పన్నుకు ముందు కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం) (మినహాయింపుగలమరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	232.47	209.97	147.35	615.56	423.57	595.60
4	కొనసాగుతున్న ఆపరేషన్ల నుండి పన్ను తర్వాత కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం) (మినహాయింపుగలమరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	170.39	163.55	115.74	466.60	332.00	466.09
5	నిలిచిపోయిన ఆపరేషన్ల నుండి పన్ను తర్వాత కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం) (మినహాయింపుగలమరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	39.80	(17.68)	(21.19)	5.87	(61.94)	(78.02)
6	కొనసాగుతున్న & నిలిచిపోయిన ఆపరేషన్ల నుండి పన్ను తర్వాత కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం)	210.19	145.87	94.55	472.47	270.06	388.07
7	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధిలో కంప్రైసింగ్ లాభం/(నష్టం) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	210.13	145.81	94.49	472.29	269.88	385.76
8	ఈక్విటీ వాటా మూలధనం	44.43	44.34	44.33	44.43	44.33	44.34
9	గత సంవత్సరపు ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రిజర్వులు (రివ్యాల్యూవేషన్ రిజర్వు మినహాయించి)	-	-	-	-	-	3,118.57
10	వాటా ఒక్కింటికి రాబడి (రూ.2/- చొప్పున) (కొనసాగుతున్న మరియు నిలిచిపోయిన ఆపరేషన్ కొరకు)						
	1. బేసిక్ (ఐఎన్ఆర్)	9.44	6.58	4.26	21.27	12.18	17.52
	2. డైల్యూటెడ్ (ఐఎన్ఆర్)	9.35	6.47	4.20	20.99	12.00	17.26

గమనికలు:

1) సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్చేంజీలతో దాఖలుచేసిన త్రైమాసికపు ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్‌కుపై పేర్కొన్నవి సారాంశం. ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి వివరాలు కంపెనీ వెబ్‌సైట్: (www.vimta.com) నందు మరియు బిఎస్ఇ లిమిటెడ్: (www.bseindia.com) మరియు నేషనల్ స్టాక్ ఎక్స్చేంజీ ఆఫ్ ఇండియా లిమిటెడ్: (www.nseindia.com) వెబ్‌సైట్ల నందు అందుబాటులోఉంటాయి. వాటిని దిగువపేర్కొన్న QR కోడ్ స్కాన్ చేయుట ద్వారా పొందవచ్చును.
2) 31 డిసెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికపు మరియు తొమ్మిది నెలలకు పై పేర్కొన్న ఆడిట్‌చేయని స్టాండ్‌అలోన్ ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు సిఫారసు చేయబడినవి మరియు 24 జనవరి, 2025న నిర్వహించబడిన వీరి సమావేశంలో బోర్డు ద్వారా ఆమోదించబడినవి.
3) గత కాలవ్యవధుల అంకెలు అవసరమైనచోట రీగ్రూప్/ రీకాస్ట్/ రీక్లాసిఫైడ్ చేయబడినవి.

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల తరపున & కొరకు
Vimta Labs Limited
CIN: L24110TG1990PLC011977
సం/-
హరిత వాసిరెడ్డి
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 00242512

ప్రదేశం: హైదరాబాద్, ఇండియా
తేది: 24 జనవరి, 2025

SURANA SOLAR LIMITED

SURANA GROUP

(CIN: L45200TG2006PLC051566)
Regd. & Corp. Office: Plot No. 212/3 & 4, Phase II, IDA, Cherlapally, Hyderabad-500 051,
Ph:+9140 27845119, 27841198, e-mail: surana@surana.com, Website: www.suranasolar.com

31 డిసెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలల కాలానికి ఆడిట్‌చేయని స్టాండ్‌అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాలు యొక్క సారాంశం

(రూ.లక్షల్లో)

క్ర. సం	వివరాలు	స్టాండ్‌అలోన్: ముగిసిన త్రైమాసికం 31.12.2024 ఆడిట్‌చేయనివి	30.09.2024 ఆడిట్‌చేయనివి	31.12.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన తొమ్మిది నెలలకు 31.12.2024 ఆడిట్‌చేయనివి	31.12.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన సంవత్సరం 31.03.2024 ఆడిట్‌చేసినవి	కన్సాలిడేటెడ్: ముగిసిన తొమ్మిది నెలలకు 31.12.2024 ఆడిట్‌చేయనివి
1.	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం (నికర)	1,063.70	1,428.36	439.94	3,628.01	1,377.32	1,770.64	3,628.01
2.	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల ఐటంలకు ముందు)	22.20	48.45	32.90	102.77	(100.53)	(90.31)	102.29
3.	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల ఐటంల తరువాత)	22.20	48.45	32.90	102.77	(100.53)	(90.31)	102.29
4.	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల ఐటంల తరువాత)	16.72	32.69	10.64	77.19	(110.45)	(125.89)	76.71
5.	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత))	16.72	32.69	10.64	77.19	(110.45)	(125.89)	76.71
6.	ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ.1/- చొప్పున)	2460.33	2460.33	2460.33	2460.33	2460.33	2460.33	2460.33
7.	ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రిజర్వులు (రివ్యాల్యూవేషన్ రిజర్వు మినహాయించి)						3156.43	
8.	వాటా ఒక్కింటికి రాబడి (రూ.1/- చొప్పున) (కొనసాగుతున్న మరియు నిలిచిపోయిన ఆపరేషన్ కొరకు)							
	బేసిక్:	0.03	0.07	0.02	0.16	(0.22)	(0.26)	0.16
	డైల్యూటెడ్:	0.03	0.07	0.02	0.16	(0.22)	(0.26)	0.16

గమనికలు:

1) సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్చేంజీలతో దాఖలుచేసిన ఆడిట్‌చేయని త్రైమాసికం/అర్ధ సంవత్సరానికి ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్‌కుపై పేర్కొన్నవి సారాంశం. ఆడిట్‌చేయని త్రైమాసికం/అర్ధ సంవత్సరానికి ఆర్థిక ఫలితాలు మరియు పరిమిత సమీక్ష రిపోర్టుతోసహా సెగ్మెంట్ ఫలితాల యొక్క పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్చేంజ్ వెబ్‌సైట్లు అనగా www.bseindia.com & www.nseindia.com మరియు కంపెనీ 's వెబ్‌సైట్: www.suranatele.com పై అందుబాటులో ఉంటాయి.
2) పై పేర్కొన్న ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 24 జనవరి, 2025న నిర్వహించబడిన వారి సమావేశంలో కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ద్వారా ఆమోదించబడినవి.
3) సురానా సోలార్ లిమిటెడ్ ("కంపెనీ" లేదా "పేరెంట్ కంపెనీ") మరియు సురానా టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ ("పూర్తిగా స్వంతమైన సబ్సిడరీ) యొక్క ఫలితాలతోకలిపి కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాలు కలవు మరియు ఈ కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాలు మొదటిసారిగా తయారు చేయబడినందున, మునుపటి కాలానికి సంబంధించిన తులనాత్మక ఫలితాలను వెల్లడించలేదు.

బోర్డు ఉత్తర్వుల మేరకు
For SURANA SOLAR LIMITED
సం/-
నరేందర్ సురానా
చైర్మన్

తేది: 24-01-2025
ప్రదేశం: సికింద్రాబాద్

VISHNU CHEMICALS LIMITED

CIN: L85200TG1993PLC046359
Regd. Off: Plot No. C-23, Road No. 8, Film Nagar, Jubilee Hills, Hyderabad – 500 096
Tel: 040-23396817, 23327723/ 29; Fax: 040-23314158
Website: www.vishnuchemicals.com; Email id: investors@vishnuchemicals.com

31 డిసెంబర్, 2024తో ముగిసిన మూడో త్రైమాసికం మరియు తొమ్మిది నెలల కాల వ్యవధి కొరకు ఆడిట్‌చేయని స్టాండ్‌అలోన్ & కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల సారాంశం

(రూ.లక్షల్లో)

క్ర. సం	వివరాలు	స్టాండ్‌అలోన్: ముగిసిన త్రైమాసికం 31.12.2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన తొమ్మిది నెలలకు 31.12.2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 31.12.2023 ఆడిట్‌చేయనివి	కన్సాలిడేటెడ్: ముగిసిన త్రైమాసికం 31.12.2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన తొమ్మిది నెలలకు 31.12.2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 31.12.2023 ఆడిట్‌చేయనివి
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం (నికర)	27911.93	80017.57	25201.46	37020.29	105030.53	30327.19
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు అసాధారణ ఐటంలకు ముందు)	3011.04	8651.34	2761.58	4442.36	11495.85	2707.37
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు అసాధారణ ఐటంల తరువాత)	3011.04	8651.34	2761.58	4442.36	11495.85	2707.37
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు అసాధారణ ఐటంల తరువాత)	2234.47	6560.92	2222.74	3439.70	8770.38	2075.76
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత))	2230.73	6552.69	2219.75	3022.40	8986.46	2071.47
6	చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ము.వి.రూ.2/- చొప్పున)	1310.54	1310.54	1310.54	1310.54	1310.54	1310.54
7	వాటా ఒక్కింటికి రాబడి (రూ.2/- చొప్పున) (వార్షికం కానిది)						
	బేసిక్: (రూ.)	3.41	10.01	3.39	5.25	13.38	3.17
	డైల్యూటెడ్: (రూ.)	3.41	10.01	3.39	5.25	13.38	3.17

గమనికలు : సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్చేంజీలతో దాఖలుచేసిన 31, డిసెంబర్,2024తో ముగిసిన మూడో త్రైమాసికం మరియు తొమ్మిదినెలల కాలానికి ఆడిట్‌చేయని స్టాండ్‌అలోన్ & కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్‌కు పైన పేర్కొన్నవి సారాంశం. సదరు ఆడిట్‌చేయని స్టాండ్‌అలోన్ & కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 24 జనవరి, 2025 తేదీన నిర్వహించిన కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశంలో ఆమోదించబడినవి. వీటి పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్చేంజ్ వెబ్‌సైట్లు అనగా www.bseindia.com & www.nse-india.com మరియు కంపెనీ వెబ్‌సైట్: www.vishnuchemicals.com పై అందుబాటులో ఉంటాయి.

బోర్డు తరపున మరియు కొరకు
For Vishnu Chemicals Limited
సం/-
సిహెచ్. కృష్ణమూర్తి
చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్
DIN: 00030274

ప్రదేశం: హైదరాబాద్
తేది: 24 జనవరి, 2025



మైనారిటీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలు అమలు చేయాలి

- ఆవాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అబ్బాస్

నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్

కాంగ్రెస్ అధికారంలోకొచ్చి ఏడాదవుతున్నా మైనార్టీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలు ఎందుకు అమలు అమలు చేయటం లేదని అవాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎండీ అబ్బాస్ ప్రశ్నించారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆవాజ్ రాష్ట్ర కమిటీ రూపొందించిన 2025 క్యాలెండర్‌ను ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అజీజ్ అహమ్మద్ ఖాన్ (పాషా), రాష్ట్ర ట్రెజరర్ అబ్దుల్ సత్తార్ లతో కలిసి హైదరాబాద్‌లోని ఆవాజ్ రాష్ట్ర కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అబ్బాస్ మాట్లాడుతూ మైనార్టీ సంక్షేమానికి బడ్జెట్‌లో రూ. 4000 కోట్ల నిధుల కేటాయించి, సబ్ ప్లాన్ అమలు చేయనున్నట్టు కాంగ్రెస్ మైనార్టీలకిచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 98 శాతం ముస్లిం కుటుంబాలు స్ట్రీట్ వెండర్స్, ఫుట్ పాత్‌పై పూలు, పండ్లు, కూరగాయలు, చెప్పులు, బట్టలు, హరేక్ మాల్ లాంటివి అమ్మేవారు, మెకానిక్‌లు, పంచర్లువేసేవారు, ఆటోలు, ట్రాలీలు, టాక్సీలు నడుపుకుంటూ దుర్భర జీవితాలు కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హోటల్, బేకరీలలో పని చేసేవారిగా, చిన్న చిన్న చేతి వృత్తులు చేసుకునేవారుగా ఉన్నారనీ, వీరంతా అస్థిరమైన ఆదాయ వనరులు, అల్పాదాయంలో పేదరికంలో జీవిస్తున్నారని తెలిపారు. చిన్న వ్యాపారాలకు గిరాకీ లేక, పనులు దొరకక అర్ధాకలితో బ్రతుకుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రయివేట్ ఫైనాన్స్‌లో వాహనాలు తీసుకుని నడుపుకుంటూ బతుకుబండి లాగుతున్నారని పేర్కొన్నారు. వారు వాయిదాలు (కిస్తీలు) కట్టలేని కారణంగా వాహనాలను ఫైనాన్సియర్స్ లాక్కెళ్ళిపోతున్నారని తెలిపారు. ప్రయివేటు ఫైనాన్సియర్స్ వద్ద అప్పులు తెచ్చి వ్యాపారం చేసేవారికి అసలు, వడ్డీ కలిసి మోయలేని భారంగా మారి ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దుస్థితి నుండి వారిని బయటపడేసేటందుకు ఏడాదికి రూ. 1000 కోట్లు కేటాయించి చిన్న చిన్న వృత్తులు, వ్యాపారాలు చేసుకునే వారికి, నిరుద్యోగులకు మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా నేరుగా ఆర్థిక సహాయం అందించే పథకం రూపొందించి అమలు చేయాలని డిమాండ్ చేసారు. రానున్న బడ్జెట్ సమావేశాల్లో ఈ అంశంపై చర్చించాలని కోరారు.

ఉత్తర్‌ప్రదేశ్ వ్యవస్థాపక దినోత్సవ శుభాకాంక్షలు : గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

ఉత్తర్ ప్రదేశ్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రజల తరపున రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ రాజ్‌భవన్‌లో నిర్వహించిన యుపి వ్యవస్థాపక దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో నివసిస్తూ ఉత్తర్‌ప్రదేశ్ వాసులు అనేక మంది ఈ రాష్ట్ర ప్రగతిలో భాగస్వాములయ్యారని తెలిపారు. ఉత్తర్‌ప్రదేశ్ భారతదేశానికి గుండెకాయ లాంటిదనీ, అక్కడ ఉత్సాహభరిత సంస్కృతి ఉందని చెప్పారు. పురాతన సంప్రదాయాలు, రామజన్మ భూమి అయోధ్య, శ్రీకృష్ణుని జన్మస్థలం మథుర, వారణాసి, త్రివేణి సంగమం ఉన్నాయని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో టీజీపీఎస్సీ చైర్మెన్ బుర్రా వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

రూ.5 కోట్లతో ఉడాయించిన వ్యాపారి

- బాధితుల ఆందోళన



నవతెలంగాణ–యాదగిరిగుట్ట

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని జైభవాని పాన్ బ్రోకర్స్ యజమాని మార్వాడి వ్యాపారి జితేందర్ సుమారు రూ.5 కోట్లతో ఉడాయించాడు. అవసరం కోసం మార్వాడి వద్ద బంగారం కుదువ పెట్టి డబ్బులు తీసుకున్న వారు, అధిక వడ్డీకి ఆశపడిన ఆయనకు డబ్బులు ఇచ్చిన వారు లబోదిబోమంటున్నారు. ఈ ఘటన శుక్రవారం రాత్రి వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే.. రాజస్థాన్‌కు చెందిన మార్వాడి వ్యాపారులు కొన్ని సంవత్సరాల కిందట గుట్టకు వచ్చి మొదటగా పాన్ బ్రోకర్ వ్యాపారం మొదలు పెట్టారు. కొన్ని నెలల తర్వాత వాళ్లకు సంబంధించిన వారిని కూడా పట్టణానికి తీసుకొచ్చి మరి కొన్ని షాపులు తెరిపించారు. అందులో ఒకరైన జితేందర్ సింగ్ పట్టణ ప్రజలకు ఎక్కువ వడ్డీ ఆశ చూపడంతోపాటు బంగారం కుదవ పెట్టుకొనేవాడు. ఈ క్రమంలో సుమారు రూ.5 కోట్ల వరకు బకాయిలతో రాత్రికి రాత్రే ఉడాయించాడు. దాంతో బాధితులు శుక్రవారం రాత్రి షాప్ వద్ద ఆందోళన నిర్వహించారు. పోలీసులు జోక్యం చేసుకొని వ్యాపారీ ఆచూకీ తెలుసుకుంటామని, బాధితులంతా వివరాలతో తమను సంప్రదించాలని సూచించారు. ఇదిలా ఉండగా, ఆ వ్యాపారి బంధువులైన దుర్గా పాన్ బ్రోకర్స్‌పై బాధితులు దాడి చేయబోగా పోలీసులు నియంత్రించి యజమానులను అదుపులోకి తీసుకున్నారు.

14 మంది మావోయిస్టుల అరెస్టు



నవతెలంగాణ–చెర్ల

సరిహద్దు చత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలోని మల్లపెంట, నడపల్లి అడవుల్లో 14 మంది హార్డ్‌కోర్ మావోయిస్టులను పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. మావోయిస్టులు సంచరిస్తున్నారన్న సమాచారంతో మావోయిస్టు నిరోధక ఆపరేషన్‌లో ఉన్న టేక్‌మెట్ల, నడపల్లి, మల్లపెంట వైపు డీఆర్‌జీ బీజాపూర్, ఊసూర్, కోబ్రా 205, 210, సీఆర్‌పీయూ 196, 229 బెటాలియన్ల సంయుక్త బృందం అడవుల్లో గాలింపు చర్యలు చేపట్టగా.. వారు పట్టుపడ్డారు. పట్టుబడిన వారిలో ఎనిమిది మంది మావోయిస్టులపై రూ.36 లక్షల రివార్డు ఉన్నట్టు తెలుస్తోంది. అరెస్టయిన మావోయిస్టులంతా జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో చోటుచేసుకున్న తీవ్రమైన ఘటనల్లో పాల్గొన్నవారే. వారిని బీజాపూర్ కోర్టులో హాజరుపరిచారు.

అరెస్టయిన మావోయిస్టులు..

అరెస్టయిన మావోయిస్టుల్లో కమ్లి కోడెం అలియాస్ కోడం (సీఆర్‌సీ కంపెనీ నెం. 02 పీపీసీఎం) రూ. 8 లక్షల రివార్డు, చైతే సోది అలియాస్ రిలో (సీఆర్‌సీ కంపెనీ నెం.02 పీపీసీఎం) రూ. 8 లక్షలు, జోగి సోధి అలియాస్ టోకు (సీఆర్‌సీ కంపెనీ నెం. 02 పీపీసీఎం) రూ. 8 లక్షలు, రాజే సోధి అలియాస్ బొడ్డోపై రూ. 8 లక్షల రివార్డు ప్రకటించారు. అదే విధంగా దేవ మడకంపై రూ.1 లక్ష, కోస మాద్వి మిలీషియా ప్లాటూన్ కమాండర్‌పై రూ.1 లక్షలు, లింగ కుహ్రామి అలియాస్ గెల్లె లింగపై ఒక లక్ష, హంగా కుంజం (డీకేఎంఎస్ ప్రెసిడెంట్)పై రూ.1.00 లక్షలు రివార్డు ప్రకటించారు. వీరితో పాటు డీకేఎంఎస్ సభ్యులు జోగ మడ్కం, సంఘం సభ్యుడు హుర్రా మడ్కం, పామెడ్ ఏరియా కమిటీ సభ్యుడు సోమద మడ్కం, రామ మద్వి, హంగా మద్వి, సుక్క మద్వి ఉన్నారు.

20 లక్షల ఇండ్లు మంజూరు చేయండి

(మొదటిపేజీ తరువాయి)

సంస్థల పరిధిలో మురుగు నీటి నెట్‌వర్క్ నిర్మాణానికి రూ.17,212 కోట్లతో సమగ్ర మురుగునీటి మేజర్ ప్లాన్ (సీఎస్‌ఎంపీ) తయారు చేశామనీ, అమృత్ సిటీ ప్రాజెక్టుల్లో భాగంగా వాటికి కూడా ఆర్థిక సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో రెండో పెద్ద నగరమైన వరంగల్ సమగ్రాభివృద్ధి కోసం మాస్టర్‌ప్లాన్‌ను నోటిఫై చేశామనీ, ఇక్కడ రూ.41.70 కోట్లతో భూగర్భ డ్రయినేజీ నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు ఇవ్వాలని కోరారు.

సమీక్షా సమావేశంలో పాల్గొన్న డిప్యూటీ సీఎం, ఆర్థిక, విద్యుత్ శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ పీఎమ్ కుసుమ్ ప్రాజెక్ట్ కింద రాష్ట్రానికి లక్ష సౌర పంపుసెట్లు అందించాలని విజ్ఞప్తి చేశారు. గిరిజనుల



సాగుభూములకు ఇవి ఉపయోగపడతాయని చెప్పారు. అలాగే పీఎం కుసుమ్ –సీఎఫ్ఎల్ఎస్ కాంపొనెంట్ కింద 2,500 మెగావాట్లను కేటాయించాలని కూడా కోరారు. రూ.488 కోట్ల అంచనా వ్యయంతో తొమ్మిది ప్రాజెక్టులకు సంబంధించి విద్యుత్ సరఫరా, నెట్‌వర్క్ బలోపేతం కోసం కేంద్రానికి నివేదికలు పంపామనీ, వాటికి ఆమోదం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

అలాగే రీవాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టర్ స్కీం (ఆర్డీఎస్ఎస్)లో తెలంగాణ డిస్కమ్‌లను చేర్చాలన్నారు. రాష్ట్ర విద్యుత్ సంస్థలకు పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ (పీఎఫ్‌సీ), గ్రామీణ విద్యుదీకరణ కార్పొరేషన్ (ఆర్‌ఈసీ) ఇచ్చిన రుణాల వడ్డీ రేట్లను తగ్గించాలని కోరారు. రాష్ట్రంలో నూతన పునరుత్పాదక ఇంధన కేంద్రాల నిర్మాణానికి రెండేండ్లు సమయం పడుతుందనీ, అందువల్ల ఆర్‌పీపీఓ లక్ష్యాలు చేరలేదంటూ విధించే జరిమానాలను మాఫీ చేయాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రొటోకాల్, ప్రజాసంబంధాలు) హర్కార వేణుగోపాల్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (మౌలిక వసతులు) శ్రీనివాసరాజు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితోపాటు పలు శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డికి ఘనస్వాగతం

శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు పార్టీ శ్రేణులు

- దావోస్‌లో భారీ పెట్టుబడులపై పలువురి అభినందనలు



నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

దావోస్ పర్యటన ముగించుకుని హైదరాబాద్‌కు తిరిగి వచ్చిన ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డికి శుక్రవారం శంషాబాద్ ఎయిర్‌పోర్టులో పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికాయి. అలాగే హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో ఆయన్ను ప్రభుత్వ సలహాదారులు కే.కేశవరావు, వేం నరేందర్ రెడ్డి, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, భూపతిరెడ్డి, ప్రేమ్‌సాగర్ రావు కలిసి అభినందించారు. దావోస్ నుంచి హైదరాబాద్ చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డికి శంషాబాద్ విమానాశ్రయంలో ఎమ్మెల్యేలు, ఎంపీలు, పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. తెలంగాణకు రూ. 1,78,950 కోట్ల రికార్డు స్థాయి పెట్టుబడులు తీసుకు రావడంపై హర్షం వ్యక్తం చేశారు.

రాజకీయాలకు విజయసాయిరెడ్డి గుడ్ బై

- నేడు రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా
- సామాజిక మాధ్యమం ఎక్స్ ద్వారా వెల్లడి

అమరావతి: వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి సంచలన నిర్ణయం తీసుకున్నారు. తాను రాజకీయాల నుంచి తప్పుకొంటున్నట్టు వివరించారు. రాజ్యసభ సభ్యత్వానికి నేడు(25న) రాజీనామా చేస్తున్నట్టు ట్వీట్ ద్వారా తెలియజేశారు. తాను ఏ రాజకీయ పార్టీలో చేరనని స్పష్టం చేశారు. "వేరే పదవులు, ప్రయోజనాలు ఆశించి రాజీనామా చేయడం లేదు. ఈ నిర్ణయం పూర్తిగా నా వ్యక్తిగతం. ఎలాంటి ఒత్తిళ్లు లేవు. ఎవరూ ప్రభావితం చేయలేదు. నాలుగు దశాబ్దాలుగా, మూడు తరాలుగా నన్ను నమ్మి ఆదరించిన వైఎస్ కుటుంబానికి రుణపడి ఉన్నాను. రెండుసార్లు రాజ్యసభ సభ్యుడిగా అవకాశం ఇచ్చిన జగన్, నన్ను ఇంతటి ఉన్నతస్థాయికి తీసుకెళ్లిన భారతికి సదా కృతజ్ఞుడిని. జగన్‌కి మంచి జరగాలని కోరుకుంటున్నా. పార్లమెంటరీ పార్టీ నాయకుడిగా, రాజ్యసభలో ఫ్లోర్ లీడర్‌గా, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా.. పార్టీ, రాష్ట్ర ప్రయోజనాల కోసం చిత్తశుద్ధితో శక్తివంచన లేకుండా కృషి చేశా. కేంద్రానికి, రాష్ట్రానికి మధ్య వారధిలా పనిచేశా. దాదాపు తొమ్మిదేండ్ల పాటు ప్రోత్సహించి కొండంత బలాన్ని, మనోధైర్యాన్నిచ్చి తెలుగు రాష్ట్రాల్లో నాకు గుర్తింపునిచ్చిన ప్రధాని మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షాకు ప్రత్యేక ధన్యవాదాలు. టీడీపీతో రాజకీయంగా విభేదించా. చంద్రబాబు కుటుంబంతో వ్యక్తిగతంగా విభేదాలు లేవు. పవన్ కల్యాణ్‌తో చిరకాల స్నేహం ఉంది. నా భవిష్యత్తు వ్యవసాయం. సుదీర్ఘ రాజకీయ ప్రయాణంలో ఆదరించిన రాష్ట్ర ప్రజలు, మిత్రులు, సహచరులు, పార్టీ కార్యకర్తలకు.. ప్రతి ఒక్కరికీ పేరు పేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు" అని విజయసాయిరెడ్డి ట్వీట్ చేశారు. విజయసాయిరెడ్డి రాజ్యసభ పదవీకాలం 2028 జూన్ వరకు ఉంది. మరో మూడేండ్లు పదవీకాలం ఉండగానే ఆయన రాజీనామా ప్రకటన చేయడం వైసీపీలో కలకలం రేపింది. రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారి తీసింది.

సెటప్ అంతా బాత్‌రూంలోనే..

- ముక్కలుగా చేయడంపై అన్ని కోణాల్లో పోలీసుల విచారణ
- సంచలన విషయాలు వెలుగులోకి..
- మాంసాన్ని బాగా ఉడికించేందుకు పోటాషియం హైడ్రాక్సైడ్ వాడినట్టు అనుమానం?

నవతెలంగాణ–సిటీబ్యూరో

హైదరాబాద్ శివారు మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో భార్యను అతి కిరాతకంగా హత్యచేసి, ముక్కలు ముక్కలుగా నరికిన సంఘటన తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపింది. ఈ కేసు పోలీసులకు సవాల్‌గా మారగా.. ఆధారాల సేకరణకు తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నారు. మొదట మిస్సింగ్ కేసుగా నమోదు చేసిన పోలీసులు ఆ తర్వాత హత్య కేసుగా మార్చారు. ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పోలీసులు, క్లూస్ టీం బృందాలు అన్ని కోణాల్లోనూ విచారిస్తున్నాయి. ఈ క్రమంలో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. నిందితుడు తన భార్యను దారుణంగా హత్యచేయడం, శరీర భాగాలను ముక్కలు ముక్కలుగా చేసి ఉడికించడం, ఎముకలను పొడి చేయడం అంత సులువైన పనికాదని గుర్తించిన పోలీసులు.. అసలు నిందితుడు గతంలో ఏం చేసేవాడని ఆరా తీశారు. ఈ క్రమంలో గురుమూర్తి ఆర్మీలో మాసం కొట్టే పని చేసినట్టు పోలీసులు అనుమానపడుతున్నారు.

ఈనెల 16న తెల్లారిజామున గురుమూర్తికి, భార్య వెంకట మాధవి మధ్య గొడవ జరిగింది. ఆ గొడవ తీవ్రస్థాయికి చేరడంతో కోపంతో కొట్టాడు. దాంతో ఆమె తల గోడకు బలంగా తగలడంతో అక్కడికక్కడే మృతిచెందింది. పోలీసులకు ఆనవాళ్లు చిక్కకుండా పథకం వేశాడు. అయితే, మృతదేహాన్ని ముక్కలు చేయడంతోపాటు మాంసాన్ని కుక్కర్‌లో ఉడికించడం సాధ్యమయ్యే పనికాదని, గదుల్లో రక్తం మరకలు పడకుండా మృతదేహాన్ని బాత్‌రూంలోకి తీసుకెళ్లినట్టు తెలిసింది. ఎముకలను కాల్చేందుకు పెద్ద పొయ్యి(ఫంక్షన్స్‌లో వాడే స్టవ్)ని ఉపయోగించాడు. మృతదేహాన్ని ముక్కలుగా చేసి మందంగా ఉండే కలర్ బకెట్(గోడలకు కలర్స్ వేసే బకెట్)లో వేశాడు. బకెట్‌లోనే వాటర్ హీటర్ సహాయంతో బాగా ఉడికించాడు. ఎముకలను సింగిల్ స్టౌవ్‌పై పెట్టి పెద్దమంటలో ఎముకలను, పూర్తి నల్లగా మారే విధంగా బాగా కాల్చాడు. వాటిని ఓ రోల్‌పై చూరచూరగా దంచాడు. మధ్యమధ్యలో మద్యం చేవిస్తూ కొద్దికొద్దిగా చూరను బాత్‌రూంలో వేసి నీళ్లు పోశాడు. మిగిలిన చూరను బకెట్‌లో తీసుకెళ్లి సమీపంలోని చెరువులో వేశాడు. ఆ తర్వాత బాత్‌రూంను, ఇంటిని ఫినాయిల్‌తో శుభ్రం చేశాడు. అయితే, ఈ పనిని 16న ఉదయం 10 గంటల నుంచి రాత్రి దాదాపు 7గంటల వరకు చేసినట్టు పోలీసులు ప్రాథమిక అంచనాకు వచ్చారు. మాంసాన్ని ఉడికించేందుకు పోటాషియం హైడ్రాక్సైడ్ ఉపయోగించినట్టు అనుమానిస్తున్నారు.

కీలక ఆధారాలు సేకరణ

పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. నిందితుడు గురుమూర్తి ఇంటిని మరోసారీ క్లూస్‌టీమ్‌తో కలిసి తనిఖీ చేసినట్టు తెలిసింది. ఈ క్రమంలో కీలక ఆధారాలను పోలీసులు సేకరించారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో గోడపై పడిన రక్తపు నమోనాలు, శరీర (చిన్నచిన్న ముక్కలు) అవయవాలు కాల్చిన ఆనవాళ్లను సేకరించారు. హత్యకు ఉపయోగించిన వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. కాల్చిన ఆనవాళ్లలో డీఎన్‌ఏ సేకరించారు. దొరికిన డీఎన్‌ఏతో పాటు మృతురాలి పిల్లల డీఎన్‌ఏ, వెంట్రుకలను ఫోరెన్సిక్‌కు పంపించారు. పిల్లల స్టేట్‌మెంట్లను రికార్డు చేశారు. అయితే, గురుమూర్తికి మరో మహిళతో వివాహేతర సంబంధం ఉన్న అనుమానాల నేపథ్యంలో భార్యను వదిలించుకోవాలనే ప్రయత్నంలో భాగంగానే ఈ హత్య చేశాడని పోలీసులు ప్రాథమిక నిర్ధారణకు వచ్చినట్టు విశ్వసనీయ సమాచారం. గురుమూర్తి ఉంటున్న ఇంటి నుంచి అవశేషాలను పడేసినట్టుగా చెబుతున్న జిల్లెలగూడ చెరువు వరకు ఉన్న అన్ని సీసీ కెమెరాల డీవీఆర్‌లనూ స్వాధీనం చేసుకున్నారు. క్లూస్‌టీమ్‌లు సైతం పరిశీలిస్తున్నాయి. ఈ కేసుకు సంబంధించి పూర్తి వివరాలను శనివారం పోలీసులు అధికారికంగా వెల్లడించే అవకాశముంది.

కమలాపూర్‌లో గ్రామసభ రసాభాస

- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై కోడిగుడ్లు, టమోటాలతో దాడి
- ఎమ్మెల్యే కాన్వాయ్‌పై చెప్పులు విసిరేసిన కాంగ్రెస్ నాయకులు
- గ్రామసభలో తీవ్ర ఉద్రిక్తత



నవతెలంగాణ–కమలాపూర్

ప్రభుత్వ పథకాలకు లబ్దిదారులను ఎంపిక చేసేందుకు ఏర్పాటుచేసిన కమలాపూర్ గ్రామసభ రసాభాసగా మారింది. అధికార, ప్రతిపక్ష పార్టీలు ఒకరిపై ఒకరు పరస్పరం దాడులు చేసుకోవడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై కోడిగుడ్లు, టమోటాలు విసరడంతో అప్పటి వరకు ప్రశాంతంగా జరుగుతున్న గ్రామసభలో ఏం జరుగతుందో తెలియని పరిస్థితి నెలకొంది. వివరాల్లోకి వెళితే.. కమలాపూర్ మండల కేంద్రంలో నిర్వహించే గ్రామ సభకు హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హాజరయ్యారు. స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో గుండె బాబు ప్రభుత్వ పథకాల లబ్దిదారుల జాబితాను చదువుతుండగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అడ్డుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రైతు భరోసా రూ.15 వేలు ఇస్తామని చెప్పి సంవత్సరం గడుస్తున్నా ఇవ్వడంలేదని, సుమారు 1700 మందిలో 20 మందికి మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక ఎన్నికల్లో లబ్ది చేకూరడం కోసం ఇటువంటి ప్రయత్నాలు చేస్తున్నదని అన్నారు. దాంతో కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్రసంగానికి అడ్డు తగులుతూ వేదిక మీదికి దూసుకువెళ్లేందుకు ప్రయత్నించడంతో భారీగా మోహరించిన పోలీసులు అడ్డుకున్నారు. ఇదే సందర్భంలో ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి వేదిక నుంచి కిందికి దిగి గ్రామస్తుల వద్దకు వచ్చి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులూ ఎమ్మెల్యేపై ఎదురుదాడికి దిగారు. గత పదేండ్లలో బీఆర్ఎస్ ప్రజలను మోసం చేసిందని, నిరుద్యోగ భృతి, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, రేషన్ కార్డులు కూడా మంజూరు చేయలేదని విమర్శించారు. దాంతో ఇరు పార్టీల మధ్య తోపులాట జరిగింది. ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా కాంగ్రెస్ నాయకులు నినాదాలు చేయడంతో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కుర్చీలు పట్టుకొని కాంగ్రెస్ నాయకులపైకి వెళ్లడంతో పోలీసులు అడ్డుకున్నారు. ఇదే సమయంలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులు టమాటాలు, కోడిగుడ్లతో దాడులు చేశారు. దాంతో రసాభాసగా మారింది.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వాకౌట్ చేసి వెళ్లిపోతూ కాంగ్రెస్ పార్టీ నాయకులపై దుర్భాషలాడారు. 'నీ అబ్బ మీకు కొంచెం అన్న ఇజ్జత్ ఉండాలె, బీఆర్ఎస్ పార్టీ బీఫామ్‌పై గెలిచినోడు నా మోచేతి నీళ్లు తాగినోడు.. పూటకో పార్టీలు మారే మీరు మనుషులేనా.." అని తీవ్ర పదజాలంతో దూషించడంతో ఒక్కసారిగా ఉద్రిక్తత వాతావరణం నెలకొన్నది. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే కాన్వాయ్ వైపు పరుగులు తీసి చెప్పులు విసిరారు. పోలీసులు కాంగ్రెస్ పార్టీ నాయకులను నిలువరించారు. ఏసీపీ తిరుమల్ పర్యవేక్షణలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పార్టీలు మారిన చరిత్ర మర్చిపోయి మాట్లాడుతున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో తమకు నచ్చిన పార్టీలో చేరే స్వేచ్ఛ ఉన్నదని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి తెలియకపోవడం బాధాకరమని అన్నారు.

తెలంగాణకు ప్రాధాన్యత ఇవ్వండి

- 20 లక్షల ఇండ్లు మంజూరు చేయండి : కేంద్ర పట్టణాభివృద్ధి, హౌసింగ్ శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌కు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విజ్ఞప్తి

నవతెలంగాణ బ్యూరో –హైదరాబాద్



రాష్ట్రంలో ప్రజల ఆశలు ఆకాంక్షలకు అనుగుణంగా గడిచిన 10 సంవత్సరాలలో పేదల ఇండ్ల నిర్మాణం జరగలేదు. దీంతో ఇండ్ల నిర్మాణానికి ప్రజల నుంచి భారీ ఎత్తున డిమాండ్ ఉంది. దీనిని దృష్టిలో పెట్టుకొని తెలంగాణకు అవసరమైన ఇండ్లను మంజూరు చేయాలలని రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ఒక రోజు రాష్ట్ర పర్యటనకు వచ్చిన సందర్భంగా శుక్రవారం హైదరాబాద్ రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్‌లో మంత్రి పొంగులేటి ఆయనకు స్వాగతం పలికారు. అక్కడి నుంచి ఇద్దరు మంత్రులు కలిసి కరీంనగర్‌కు వెళ్లారు. కరీంనగర్ నుంచి హైదరాబాద్ వచ్చిన తర్వాత జరిగిన సమావేశంలో కూడా మంత్రి పొంగులేటి హౌసింగ్‌కు సంబంధించి పలు అంశాలను ప్రస్తావించారు. "గత ప్రభుత్వం గృహ నిర్మాణాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. హౌసింగ్ విభాగాన్ని నిర్వీర్యం చేసింది. ఉద్యోగులను ఇతర శాఖలలో సర్దుబాటు చేసింది. ఈ పరిస్థితుల్లో ఏడాది క్రితం అధికారంలోకి వచ్చిన తమ ప్రభుత్వం పేదల ఇండ్ల నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. వచ్చే నాలుగు సంవత్సరాల్లో 20 లక్షల ఇండ్లు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం గృహ నిర్మాణ శాఖను పునరుద్ధరించి, అవసరమైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేసుకున్నాం. సర్వే ప్రకారం రాష్ట్రంలో అర్హత పొందిన ఇల్లు లేని వ్యక్తులు సుమారు 44 లక్షల వరకు ఉన్నారు. లబ్దిదారుల అర్హత, జియో ట్యాగింగ్, వారి ప్రస్తుత నివాసం వంటి విషయాలను డాక్యుమెంటేషన్ కోసం ప్రత్యేక మొబైల్ యాప్‌ను రూపొందించాం. దీనితో ఇంటింటి సర్వే నిర్వహించాం. 360 డిగ్రీ టూల్‌తో డెస్క్ వెరిఫికేషన్ జరిగింది. తుది జాబితాల రూపకల్పన కోసం గ్రామసభలు నిర్వహించాం. తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలతో వేగవంతమైన పట్టణీకరణ జరుగుతుంది. 26 జిల్లాల్లోని 6,867 గ్రామాలను ఇటీవల యూడీఏ కిందికి తీసుకురావడం జరిగింది. వీటిని కేంద్ర ప్రభుత్వ పోర్టల్‌లో చేర్చాలి " అని మంత్రి విజ్ఞప్తి చేశారు. "ప్రధాన మంత్రి ఆవాస్ యోజన ఫేజ్ –1 ప్రకారం దేశ వ్యాప్తంగా రెండు కోట్ల ఇండ్లు మంజూరు కాగా తెలంగాణకు 1.58 లక్షల ఇండ్లు మాత్రమే మంజూరయ్యాయి. ఇది మొత్తం మంజూరులో 0.79 శాతం. భారతదేశ పట్టణ జనాభాలో తెలంగాణ 8 శాతం కలిగి ఉంది. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రం మరో 24 లక్షల ఇండ్లను పొందడానికి అర్హత కలిగి ఉంది. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన అర్బన్ పథకం (2.0) కింద కనీసం 20 లక్షల ఇండ్లను మంజూరు చేయాలి " అని మంత్రి పొంగులేటి కోరారు.

కొందరు తోసుకుంటూ రావడంతో అధికారులపై మంత్రుల ఆగ్రహం

కరీంనగర్ స్మార్ట్‌సిటీ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో భాగంగా కరీంనగర్‌లో పర్యటించిన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తుండగా వెనుక నుంచి కొందరు తోసుకుంటూ వచ్చారు. దీంతో ఆయన అసహనం వ్యక్తం చేశారు. 'వాట్ ఆర్ యూ డూయింగ్.. వాట్ ఈజ్ దిస్ నాన్ సెన్స్' అంటూ పక్కనే ఉన్న కలెక్టర్‌ను చూసుకుంటూ అసహనం వ్యక్తం చేశారు. అదే సమయంలోనే పక్కనే ఉన్న మరో మంత్రి పొన్నం ప్రభాకర్ సైతం కలగజేసుకుని.. ఇక్కడ కనీసం ఏసీపీ కూడా లేరని కోపంగా అన్నారు. దీంతో యాదృచ్ఛికంగా జరిగిన ఘటనపై ఒక్కసారిగా మంత్రులు సీరియస్ కావడంపై కలెక్టర్ కార్యక్రమం అయ్యేవరకూ ముభావంగానే ఉన్నారు.

పీఆర్టీయూటీఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థులకు పీఎంటీఏటీఎస్, సీపీఎస్‌టీఈఏ మద్దతు



నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

పీఆర్టీయూటీఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి, వంగ మహేందర్‌రెడ్డికి పీఎంటీఏటీఎస్, సీపీఎస్‌టీఈఏ సంఘాలు మద్దతు ప్రకటించాయి. శుక్రవారం హైదరాబాద్‌లో మద్దతు లేఖను ఆయా సంఘాలు అందజేశాయి. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూటీఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి, వంగ మహేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బి మోహన్‌రెడ్డి, పీఆర్టీయూటీఎస్ ప్రధాన కార్యదర్శి పుల్గం దామోదర్‌రెడ్డి, మాజీ అధ్యక్షులు పి వెంకట్‌రెడ్డి, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రు సురేష్, పీఎంటీఏటీఎస్ అధ్యక్షులు తరాల జగదీశ్, ప్రధాన కార్యదర్శి అనుముల పోచయ్య, సీపీఎస్‌టీఈఏ అధ్యక్షులు దాముక కమలాకర్, ప్రధాన కార్యదర్శి చీటి భూపతిరావు, వర్కింగ్ ప్రెసిడెంట్లు టివి ప్రసాద్, కె నాగేశ్వరరావు, సీపీఎస్ రాష్ట్ర బాధ్యులు విఠల్ యాదవ్, మైఖేల్ తదితరులు పాల్గొన్నారు.

రూ.50 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన సీఐ చౌహాన్



నవతెలంగాణ–ప్రత్యేక ప్రతినిధి : నగరంలో ఒక ఇన్‌స్పెక్టర్ భారీ మొత్తంలో లంచం డిమాండ్ చేసి తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) అధికారులకు పట్టుబడ్డాడు. ఏసీబీ డీజీ విజయ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. షాహినాయత్‌గంజ్ ఇన్‌స్పెక్టర్ బాలూ చౌహాన్ ఒక వ్యక్తిపై కేసు లేకుండా చేయటానికి లక్షన్నర రూపాయలను డిమాండ్ చేశాడు. ఒక మిస్సింగ్ కేసులో నిందితుడైన ఆ వ్యక్తి తాను అంతగా డబ్బులు చెల్లించుకోలేనని చెప్పటంతో చివరికి రూ.50 వేలు ఇచ్చేలా చౌహాన్.. ఆ వ్యక్తిని ఒప్పించాడు. ఈ విషయమై సమాచారమందుకున్న ఏసీబీ అధికారులు నిఘా వేసి చౌహాన్‌ను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అరెస్టు చేసిన ఇన్‌స్పెక్టర్‌ను హైదరాబాద్ ఏసీబీ కేసుల ప్రత్యేకకోర్టులో హాజరుపరిచి, జడ్జి ఆదేశాల మేరకు చంచల్‌గూడ జైలుకు తరలించారు. గతంలో కూడా చౌహాన్‌పై పలు అవినీతి ఆరోపణలు వచ్చాయి. కాగా, చౌహాన్‌ను ఏసీబీ అధికారులు పట్టుకోకముందే ఆ పోలీసు స్టేషన్ నుంచి నగర పోలీసు కమిషనర్ ఆయనను బదిలీ చేశారు.

ఆర్థిక–ఆరోగ్యంలో తెలంగాణది 8వ స్థానం

- ఏపీకి 17వ ర్యాంకు
- ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌లు భేష్
- పశ్చిమబెంగాల్, పంజాబ్‌లు ఆందోళనకరం : నిటి ఆయోగ్ ఎఫ్‌హెచ్‌ఐ నివేదిక

న్యూఢిల్లీ : దేశంలో 2022-23 ఆర్థిక సంవత్సరానికి గానూ వివిధ రాష్ట్రాలకు సంబంధించి నిటి ఆయోగ్ తొలి ఆర్థిక–ఆరోగ్య సూచిక(ఎఫ్‌హెచ్‌ఐ) నివేదిక విడుదలైంది. దీని ప్రకారం.. రాష్ట్రాల జాబితాలో తెలంగాణ 8వ స్థానంలో నిలిచింది. పొరుగురాష్ట్రం ఏపీ ఆర్థిక ఆరోగ్యం అత్యంత దయనీయంగా ఉన్నదని వెల్లడైంది. ఇది 17వ స్థానంలో ఉన్నది. రెవెన్యూ సమీకరణ, ఖర్చులు, అప్పులు, చెల్లించే సామర్థ్యంపై నిటి ఆయోగ్ ఈ అధ్యయనం చేసింది. దేశంలో ప్రత్యేక కేటగిరి కలిగి ఉన్న రాష్ట్రాలను మినహాయించి దేశంలోని 18 రాష్ట్రాలకు సంబంధించి దీనిని రూపొందించారు. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) సమాచారం ఆధారంగా ఇది తయారైంది. ఈ డేటాను 16వ ఆర్థిక సంఘం చైర్మెన్ అరవింద్ పనగారియా న్యూఢిల్లీలో విడుదల చేశారు. ఈ జాబితాలో అత్యధిక స్కోరుతో ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌లు చక్కటి ప్రదర్శనను కనబర్చాయి. పశ్చిమబెంగాల్, పంజాబ్ రాష్ట్రాల ప్రదర్శన దారుణంగా ఉన్నది.

భారత్‌లో పిల్లల ఆరోగ్యం,విద్యపై పర్యావరణ కాటు

కాలుష్యం..వేడిగాలుల ప్రభావం : యూనిసెఫ్ నివేదిక

వేడిగాలులు , కాలుష్యం వారి శారీరక ఆరోగ్యానికి తీవ్రమైన ప్రమాదాలను కలిగిస్తున్నాయి. తరచుగా వారి పాఠశాల విద్యకు అంతరాయం కలిగించేలా అనారోగ్యాలకు దారితీస్తున్నాయి.

న్యూఢిల్లీ: భారత్‌లోని పిల్లలు పర్యావరణ ఒత్తిళ్ల కారణంగా గణనీయమైన సవాళ్లను ఎదుర్కొంటున్నారని యూనిసెఫ్ వెల్లడించింది. వేడిగాలులు, వాయు కాలుష్యం చిన్నారుల ఆరోగ్యం, పాఠశాల హాజరు , మొత్తం అభ్యాస ఫలితాలను ప్రతికూలంగా ప్రభావితం చేస్తున్నాయని పేర్కొంది. నివేదిక ప్రకారం.. 2024లోనే భారతదేశంలో దాదాపు 54.8 మిలియన్ల మంది పిల్లలు వేడిగాలుల బారిన పడ్డారు. వరదలు, కొండచరియలు విరిగిపడటం, తుపానులు వంటి ఇతర ప్రకృతి వైపరీత్యాలతో కలిపి ఈ తీవ్రమైన వాతావరణ సంఘటనలు పిల్లల ఆరోగ్యానికి హాని కలిగించడమే కాకుండా దేశవ్యాప్తంగా పాఠశాలలకు విస్తృత విధ్వంసం కలిగించాయి.

"వరదలు, కొండచరియలు విరిగిపడటం , తుపానులు వంటి వేగవంతమైన ప్రమాదాలు పాఠశాలలకు పదేపదే విధ్వంసం కలిగిస్తున్నాయి, అయితే తీవ్రమైన వేడి , వాయు కాలుష్యం వంటి పర్యావరణ ఒత్తిళ్లు పిల్లల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయి . వారి పాఠశాల హాజరు , అభ్యాస ఫలితాలను అడ్డుకుంటున్నాయి" అని పేర్కొంది.

యూనిసెఫ్ పిల్లల వాతావరణ ప్రమాద సూచికలో 163 దేశాలలో 26వ స్థానంలో ఉన్న భారతదేశం వాతావరణ మార్పుల ప్రభావాలకు చాలా దుర్బలంగా ఉందని నివేదిక హైలైట్ చేసింది. వేడిగాలులు , ప్రకృతి వైపరీత్యాలు వంటి వేగవంతమైన ప్రమాదాలు తరచుగా, తీవ్రంగా మారుతున్నాయని, పిల్లలు సురక్షితమైన , అనుకూలమైన అభ్యాస వాతావరణాన్ని పొందడం కష్టతరం చేస్తుందని నివేదిక వెల్లడించింది.

దీనికి ప్రతిస్పందనగా.. వాతావరణ మార్పు విద్యను జాతీయ పాఠ్యాంశాల్లోకి చేర్చడానికి భారత ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నట్టు యూనిసెఫ్ పేర్కొంది. వాతావరణ సంబంధిత సవాళ్లను ఎదుర్కోవడానికి అవగాహన పెంచడం , విద్యార్థులను సిద్ధం చేయడం ఈ చొరవ లక్ష్యం.

ఈ ప్రయత్నంలో భాగంగా.. జాతీయ పాఠ్య ప్రణాళిక చట్రంలో ఇప్పుడు వాతావరణ మార్పు విద్య యొక్క అంశాలు ఉన్నాయి. ఇవి రాష్ట్ర పాఠ్యాంశాలు, పాఠ్యపుస్తకాలు , బోధనా పద్ధతుల అభివృద్ధికి మార్గనిర్దేశం చేస్తాయి.అంతేకాకుండా యూనిసెఫ్ 12 రాష్ట్రాలలో ప్రభుత్వం అమలు చేస్తున్న సమగ్ర పాఠశాల భద్రతా కార్యక్రమాల (సీఎస్ఎస్‌పీ)కు మద్దతు ఇస్తోంది. ఈ కార్యక్రమాలు సురక్షితమైన అభ్యాస వాతావరణాలను సృష్టించడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. అదే సమయంలో వాతావరణ సంబంధిత సమస్యలను పరిష్కరించడంలో మార్పుకు కారకులుగా మారడానికి పిల్లలను శక్తివంతం చేయడం కూడా లక్ష్యంగా పెట్టుకున్నాయి.



2024 నాటికి, వాతావరణ మార్పు , స్థితిస్థాపకతను బోధించడానికి వారిని బాగా సన్నద్ధం చేయడానికి చర్యలు తీసుకుంటున్నాయి. ఈ కార్యక్రమాల కింద 121,000 మందికి పైగా విద్యావేత్తలకు శిక్షణ ఇచ్చారు.

ప్రపంచవ్యాప్తంగా, 2024లో వేడిగాలులు అత్యంత ముఖ్యమైన వాతావరణ ప్రమాదంగా గుర్తించబడ్డాయి. ఇది ప్రపంచవ్యాప్తంగా 171 మిలియన్ల మంది విద్యార్థులను ప్రభావితం చేస్తుందని నివేదిక పేర్కొంది. వాతావరణ మార్పుల పెరుగుతున్న ప్రభావాల నుంచి పిల్లల ఆరోగ్యం , విద్యను రక్షించడానికి తక్షణ చర్య అవసరమని ఇది గుర్తు చేస్తున్నది.

ద.మ.రైల్వే పీసీఎస్టీఈగా బాధ్యతలు స్వీకరించిన మురళీకృష్ణ



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

దక్షిణమధ్య రైల్వే ప్రిన్సిపాల్ చీఫ్ సిగ్నల్ అండ్ టెలికాం ఇంజనీర్ (పీసీఎస్టీఈ)గా పీవీ మురళీకృష్ణ రైల్ నిలయంలో శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఇండియన్ రైల్వే సర్వీస్ ఆఫ్ సిగ్నల్ ఇంజనీర్స్ (ఐఆర్ఎస్ఎస్ఈ) 1990 బ్యాచ్‌కు చెందినవారు. 1994లో బెంగళూరు డివిజన్‌లోని దావణగెరెలో అసిస్టెంట్ సిగ్నల్ అండ్ టెలికాం ఇంజనీర్‌గా తొలి పోస్టింగ్ చేపట్టిన ఆయన దక్షిణ మధ్య రైల్వేలోని పలు విభాగాల్లో సేవల్ని అందించారు. ఆయన సేవలకు గుర్తుగా పలు అంతర్జాతీయ అవార్డులు లభించాయి. 2007లో దక్షిణ మధ్య రైల్వేలో రికార్డు స్థాయిలో 2వేల కి.మీ. పొడవున్న ఆప్టిక్ ఫైబర్ కేబుల్ (ఓఎఫ్‌సి) వేయడం ద్వారా అయన భారతీయ రైల్వేలో ప్రత్యేక గుర్తింపును పొందారు.

ఎన్‌పీఎఫ్ఏఎంను తిరస్కరిస్తూ రాష్ట్రాల అసెంబ్లీల్లో తీర్మానం ఆమోదించాలి

- ఎస్కేఎం నేతల డిమాండ్

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఎన్‌పీఎఫ్ఏఎంను తిరస్కరిస్తూ రాష్ట్రాల అసెంబ్లీల్లో తీర్మానం ఆమోదించాలని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులను సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్కేఎం) నేతలు డిమాండ్ చేశారు. శుక్రవారం నాడిక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్కేఎం నేతలు హన్నన్ మొల్లా, జోగిందర్ సింగ్ ఉగ్రహన్, రాకేశ్ టికాయత్, రావుల వెంకయ్య, సత్యవన్, సునీలం మాట్లాడారు. శంభు, ఖన్నౌరి సరిహద్దుల్లో నిరసనకు నాయకత్వం వహిస్తున్న రైతు సంఘాలు కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ మార్కెటింగ్ విధాన ఫ్రేమ్‌వర్క్‌పై స్పష్టమైన వైఖరి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

చారిత్రాత్మక రైతు ఉద్యమం తరువాత కేంద్రం ఉపసంహరించుకున్న మూడు నల్ల చట్టాలను కొత్త వ్యవసాయ మార్కెటింగ్ ముసాయిదాతో ఇప్పుడు తీసుకొస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర అసెంబ్లీలు ఈ విధానానికి వ్యతిరేకంగా తీర్మానాన్ని ఆమోదించి ప్రధానికి సమర్పించాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 8, 9 తేదీల్లో ఈ విధానానికి వ్యతిరేకంగా పార్లమెంటు సభ్యులందరి ఇండ్లు, కార్యాలయాల వద్ద ఆందోళన చేస్తామని తెలిపారు. ఈ విధానాన్ని ఉపసంహరించుకోవాలని కేంద్రంపై ఒత్తిడి తేవాలని కోరనున్నట్టు చెప్పారు. ఫిబ్రవరి 12న బీహార్ రాజధాని పాట్నాలో భారీ రైతు మహాపంచాయతీ నిర్వహిస్తామని అన్నారు.

బడ్జెట్‌లో ఏపీకి ప్రాధాన్యతనివ్వండి

- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు సీఎం చంద్రబాబు విజ్ఞప్తి
- మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌తో భేటీ



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

త్వరలో ప్రవేశపెట్టబోయే కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి తగిన ప్రాధాన్యతనివ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు. ఈ మేరకు శుక్రవారం నాడిక్కడ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను సీఎం చంద్రబాబు నాయుడు కలిశారు. ఈ సందర్భంగా కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి నిధులు ఇవ్వాలని కోరారు. అలాగే, పోలవరం, అమరావతి అంశాలపై చర్చించారు. ఇటీవలి వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌కు పునరుద్ధరణ ప్యాకేజీ ప్రకటించినందుకు ధన్యవాదాలు తెలిపారు. రానున్న బడ్జెట్ సమావేశాల్లో వికసిత ఆంధ్రప్రదేశ్ - 2047 కలని సాకారం చేసేలా, రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులకు (ముఖ్యంగా పోలవరం - అమరావతి) నిధులు కేటాయించాలని కోరారు. అలాగే మరిన్ని నూతన ప్రాజెక్టులను కేటాయించి, నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

రెవెన్యూలోటు పూడ్చడం, అలాగే విభజన హామీలు అమలకు నిధులు కేటాయించడం వంటి అంశాలపై చర్చించారు. అలాగే రాష్ట్ర అప్పులు, ఎఫ్ఆర్‌బీఎం పరిమితి గురించి కూడా చర్చ జరిగినట్టు తెలుస్తోంది. మరోవైపు జీఎస్టీ సెస్ 1 శాతం విధింపు వంటి అంశంపై చర్చించారు. నదుల అనుసంధానానికి నిధులు ఇవ్వాలని కోరినట్టు సమాచారం. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం నదుల అనుసంధానానికి కొన్ని కీలకమైన ప్రతిపాదనలు కేంద్రం ముందు ఉంచింది. వీటిపై మరోసారి సీఎం చంద్రబాబు నాయుడు లేవనెత్తారు. అలాగే విభజన హామీల్లో ప్రధానంగా వైజాగ్, విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టులు పెండింగ్‌లో ఉన్నాయి. వెనుకబడిన జిల్లాల నిధులు అంశం కూడా గత కొంతకాలంగా పెండింగ్‌లోనే ఉంది. ఈ అంశాలపై కూడా చర్చించినట్టు తెలుస్తోంది. అనంతరం మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌ను చంద్రబాబు నాయుడు కలిశారు. ఈ సందర్భంగా వివిధ అంశాలపై చర్చించారు. సీఎం చంద్రబాబు వెంట కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమ శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, టీడీపీ రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ తదితరులు ఉన్నారు.

నిఘా నీడలో దేశ రాజధాని

- రిపబ్లిక్ డే వేడుకలకు 15 వేల మంది పోలీసులతో భద్రత
- 70 కంపెనీలకు పైగా పారామిలటరీ బలగాలు
- డ్రోన్లు, సీసీటీవీలు, సైబర్ స్పెషలిస్టులతో పర్యవేక్షణ



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా దేశ రాజధాని నిఘా నీడలో ఉన్నది. దేశ రాజధాని రిపబ్లిక్‌డే వేడుకలకు ముస్తాబవుతున్న తరుణంలో ఎలాంటి భద్రతా లోపాలూ తలెత్తకుండా ఉండేందుకు 70 కంపెనీలకు పైగా పారామిలటరీ బలగాలు, 15,000 మందికి పైగా పోలీసులను మోహరించడంతో పాటు విస్తృత భద్రతా చర్యలు చేపట్టారు. సెక్యూరిటీ సిబ్బంది ఎక్కువగా ఉండటంతో పాటు డ్రోన్లు, సీసీటీవీ నిఘా, సైబర్ స్పెషలిస్టులతో నగర పర్యవేక్షణ ఉంటుంది. వేడుకలను సజావుగా నిర్వహించేందుకు ఆరు లేయర్ల తనిఖీలు, ఫ్రిస్కింగ్‌లతో బహుళస్థాయి భద్రతా ఏర్పాట్లు ఉంటాయి.ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్స్ (ఎఫ్ఆర్ఎస్)తో సహా వేలాది సీసీటీవీ కెమెరాలు, ప్రాంతాలను పర్యవేక్షించడానికి మొబైల్ ఎఫ్ఆర్ఎస్-అనుకూల వాహనాలను న్యూఢిల్లీలో ఏర్పాటు చేశారు. ఈ కెమెరాలు అనుమానాస్పద వ్యక్తులను వెంటనే గుర్తించడం కోసం క్రిమినల్ డేటాబేస్‌కు లింక్ చేయబడతాయి. పోలీసు బృందాలు పలు ఏజెన్సీలతో మాక్ డ్రిల్‌లు నిర్వహిస్తున్నాయి. అన్ని జిల్లాల డీసీపీలకు సమాచారమందించామనీ, ఎలాంటి అనుమానాస్పద కార్యకలాపాలు జరిగినా అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. "మేము ఇప్పటికే బహుళ లేయర్డ్ భద్రతా ఏర్పాట్లను చేశాం. మా వద్ద ఆరు పొరల తనిఖీ, ఫ్రిస్కింగ్ ఏర్పాట్లు ఉన్నాయి. ఇది కాకుండా, మేము బహుళ లేయర్డ్ బారికేడింగ్ ఏర్పాటు చేశాం. న్యూఢిల్లీ జిల్లాలో ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్స్‌తో సహా వేల సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేశాం" అని సీనియర్ పోలీసు అధికారి తెలిపారు. న్యూఢిల్లీ, ఉత్తర, మధ్య జిల్లాల్లో దాదాపు 4,000 రూఫ్‌టాప్ సెక్యూరిటీ పాయింట్లను గుర్తించారు. పరేడ్‌కు హాజరైనవారికి భద్రతా స్టిక్కర్‌లను అందిస్తారు. పరేడ్ మార్గం, పరిసర ప్రాంతాలలో ఎఫ్ఆర్ఎస్‌తో దాదాపు 500 అధిక రిజల్యూషన్ తో కూడిన ఏఐ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు ఢిల్లీ పోలీసులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. మూడు జిల్లాల డీసీపీలు రూట్ సర్వేలు, తనిఖీలు, రద్దీ ప్రాంతాల్లో నిఘా పెంచారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక మార్గాలు, డ్రోన్ పర్యవేక్షణ, సీసీటీవీ నిఘా ఉంటుందన్నారు. సంసిద్ధతను నిర్ధారించడానికి హెూటల్స్, మాల్స్ భద్రతా సిబ్బందితో ప్రత్యేక సమావేశం కూడా నిర్వహించామని చెప్పారు.

ఉద్యోగుల ఫైల్స్ వెంటనే క్లియర్ చేస్తాం




- పొరపాటు దొర్లితే సరిదిద్దుకోవాలి
- ఉద్దేశపూర్వకంగా తప్పు చేస్తే సస్పెండ్ చేస్తాం : పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆన్‌లైన్ గ్రీవెన్స్‌లో మంత్రి సీతక్క
- ఉద్యోగుల సమస్యలను శ్రద్ధగా విన్న ఉన్నతాధికారులు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలోని అధికారుల సర్వీసు సమస్యలు, పెండింగ్ ఫైల్స్‌ను వీలైనంత త్వరలో పరిష్కరిస్తామని ఆ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ(సీతక్క) హామీనిచ్చారు. విధి నిర్వహణలో పొరపాట్లు దొర్లితే సరిదిద్దుకోవాలని సూచించారు. ఉద్దేశపూర్వకంగా తప్పు చేసి ప్రభుత్వం మీద రుద్దాలని చూస్తే సస్పెండ్ చేస్తామనీ, అవసరమైతే సర్వీసు నుంచి తొలగిస్తామని హెచ్చరించారు. శుక్రవారం ఆన్‌లైన్‌లో మంత్రి సీతక్క పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులతో గ్రీవెన్స్‌డే నిర్వహించారు. సచివాలయం నుంచి సమావేశానికి హాజరు కావల్సి వున్నా.. ములుగులో గవర్నర్ పర్యటన నేపథ్యంలో ప్రయాణంలోనే ఆన్‌లైన్ ద్వారా రెండు గంటల పాటు ఉద్యోగుల సమస్యలను మంత్రి విన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..పీఆర్ఆర్‌డీ శాఖలో ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి వినూత్న పద్ధతిని అవలంబిస్తున్నామన్నారు. శాఖ స్థాయిలో తీసుకోవాల్సిన నిర్ణయాలు తక్షణం తీసుకుంటామనీ, మంత్రివర్గం, పై స్థాయిలో పరిష్కారం కావాల్సిన సమస్యలను నివేదించి పరిష్కారానికి కృషిచేస్తామని హామీనిచ్చారు. ఉద్యోగుల సర్వీస్ మ్యాటర్, సమస్యల ఫైళ్లను పెండింగ్‌లో పెట్టొద్దని ఉన్నతాధికారులను ఆదేశించారు. కొందరు అధికారులు అనాలోచితంగా వ్యవహరించడాన్ని తప్పుబట్టారు. మంచిర్యాలలో పింఛన్ కట్ చేయడం సరిగాదన్నారు. విచక్షణ మానవత్వం లేకుండా కొందరు సిబ్బంది పనిచేయడాన్ని తప్పుబట్టారు. ఇష్టమొచ్చినట్టు నిర్ణయాలు తీసుకుని ప్రభుత్వం మీద రుద్దితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమస్యలను మంత్రికి, ఉన్నతాధికారులకు నివేదించిన వారిలో పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఎంపీడీఓలు, డీపీఓలు, ఇంజినీర్లు, డీఆర్డీఓలు, అన్ని స్థాయిల అధికారులున్నారు. ఆన్‌లైన్ గ్రీవెన్స్‌లో సీతక్కతో పాటు ఆ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, డైరెక్టర్ సృజన, ఈఎన్సీలు కృపాకర్ రెడ్డి, కనకరత్నం ఉన్నారు.

తెలంగాణవారితో దావోస్‌లో ఒప్పందాలేంటి?

- వేధిస్తుండటంతోనే ఇతర రాష్ట్రాలకు పరిశ్రమలు : బీజేపీ డైరీ ఆవిష్కరణలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి
- బీజేపీ ఆఫీసులో కర్పూరి ఠాకూర్ జయంతి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణకు చెందిన పారిశ్రామికవేత్తలతో దావోస్‌లో ఒప్పందాలేంటి? దాని వెనుక ఉన్న మతలబు ఏంటి? అని సీఎం రేవంత్‌రెడ్డిని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వేధిస్తుండటంతో తట్టుకోలేక పారిశ్రామిక వేత్తలు తమ పెట్టుబడులను ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారని విమర్శించారు. పెట్టుబడులు పేపర్లకు మాత్రమే పరిమితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. శుక్రవారం భారతరత్న కర్పూరి ఠాకూర్ జయంతిలో ఆయన పాల్గొన్నారు. అనంతరం బీజేపీ డైరీని ఆవిష్కరించారు. తొలి డైరీని బీజేపీ రాష్ట్ర కార్యాలయం పీఆర్ఓ పరమేశ్‌కు అందజేశారు. ఆ కార్యక్రమాల్లో కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ నుంచి పారిశ్రామిక వేత్తలు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోతున్నారని చెప్పారు. వేధింపులు ఆపకుండా ఇతర దేశాలకు వెళ్ళి ఒప్పందాలు చేసుకోవడం సరికాదన్నారు. ముందు ఇల్లు సక్కబెట్టుకుని బయటకెళ్ళి ఒప్పందాలు చేసుకోవాలని సూచించారు. రాజ్యాంగంపైనా, రాజకీయాలపైనా రాహుల్‌గాంధీకి అవగాహన లేదని విమర్శించారు. ఆనాడు పటేల్‌ను పక్కనబెట్టి నెహ్రూ ప్రధాని అయ్యారని చెప్పారు. అంబేద్కర్ ఆలోచనలకు విరుద్ధంగా కాంగ్రెస్ పనిచేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ రాజ్యాంగాన్ని అడ్డం పెట్టుకొని ప్రజాప్రభుత్వాలను కూల్చింది..పత్రికా స్వేచ్ఛను హరించింది వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంపై తమకు రాహుల్ గాంధీ సర్టిఫికెట్ ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. భారతరత్న కర్పూరీ ఠాకూర్ సోషలిస్టు నాయకుడిగా అనేక విద్యార్థి ఉద్యమాలు చేపట్టారనీ, ఎస్సీ, ఎస్టీ, బీసీల అభ్యున్నతి కోసం ఉద్యమించారని వివరించారు. బీహార్‌కు ఆయన రెండుసార్లు సీఎంగా, విద్యాశాఖ మంత్రిగా సేవలందించారని గుర్తుచేశారు. విద్యారంగంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చారన్నారు. క్విట్ఇండియా ఉద్యమంలో పాల్గొని 25 నెలలు జైలు జీవితం గడిపారని గుర్తుచేశారు. ఇందిరాగాంధీ నియంతృత్వ పాలనకు, అధికార దుర్వినియోగానికి వ్యతిరేకంగా పోరాడారని చెప్పారు. 1970లోనే మొట్టమొదటిసారి బిహార్ రాష్ట్రంలో మద్యపాన నిషేధాన్ని ఠాకూర్ విధించారని గుర్తుచేశారు.

మంత్రి ఉత్తమ్ నిర్లక్ష్యంతో రాష్ట్రానికి తీవ్ర నష్టం

- ఏపీ, కర్నాటక రాష్ట్రాలు నీళ్లను తరలించే యత్నాలు : మాజీమంత్రి హరీశ్‌రావు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఆంధ్రప్రదేశ్, కర్నాటక రాష్ట్రాలు గోదావరి, తుంగభద్ర నదుల నుంచి నీటిని తరలించేందుకు పెద్ద ఎత్తున ప్రయత్నిస్తున్నా నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, అధికారులు అలసత్వంగా ఉన్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శిం చారు. శుక్రవారం హైదరాబాద్‌లో తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. గోదావరి నదీ జలాలను పెద్ద ఎత్తున తరలించేందుకు ఆంధ్రప్రదేశ్, తుంగభద్ర నదిపై ఏపీ, కర్నాటక రాష్ట్రాలు కొత్త ప్రాజెక్టులు నిర్మించి నీళ్ల తరలించే ప్రయత్నాలు చేస్తున్నాయని తెలిపారు. ఇప్పటికే పోలవరం రైట్ కెనాల్‌ను మూడింతలు పెంచిన ఏపీ ప్రభుత్వం 200 టీఎంసీల నీటిని బంకచర్ల ద్వారా పెన్నా బేసిన్‌కు తరలించే ప్రయత్నం చేస్తున్నదని చెప్పారు. ఇంత జరుగుతున్నా రాష్ట్ర ప్రభుత్వానికి చీమ కుట్టినట్టైనా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెండింగులో ఉన్న సీతారామ సాగర్, సమ్మక్క సాగర్, కాళేశ్వరంలో 3వ టీఎంసీ, అంబేద్కర్ వార్ధా ప్రాజెక్టులకు క్లియరెన్సులు సాధించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఏపీ ప్రభుత్వం ఏ అనుమతి లేకుండా గోదావరి -బనకచర్ల ప్రాజెక్టును తీసుకొనిపోతుంటే ... ముఖ్యమంత్రి, నీటిపారుదలశాఖ మంత్రి ఏం చేస్తున్నారు? ఆ ప్రాజెక్టులను ఆపండి అని కనీసం ఉత్తరం కూడా రాయలేదని విమర్శించారు. కొత్త ప్రాజెక్టులకు నిధులివ్వాలని ఏపీ సీఎం చంద్రబాబు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు లేఖలు రాస్తే, ఏడీబీ నుంచి రూ.40 వేల కోట్ల నిధులిప్పిస్తామని మాట కూడా ఇచ్చారని గుర్తుచేశారు. ఏపీ అక్రమ ప్రాజెక్టులకు కేంద్రం ఏ రకంగా సహకరిస్తుందో నిలదీయాలి గదా? అని ప్రశ్నించారు. పదేండ్లు బీఆర్ఎస్ తెలంగాణ నీటిని పరిరక్షించేందుకు పటిష్ట చర్యలు తీసుకుందని గుర్తుచేశారు. నీటి పరిరక్షణకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఆ రోజే లేఖను ఎందుకు విడుదల చేయలేదు?

తాను పత్రికా సమావేశం పెట్టిన తర్వాత జనవరి 22 నాటి తేదీతో రాసినట్టు ఒక లేఖను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విడుదల చేశారనీ, లేఖ రాసిందే నిజమైతే అదే రోజు ఎందుకు విడుదల చేయలేదని మాజీ మంత్రి హరీశ్ రావు ప్రశ్నించారు. శుక్రవారం సాయంత్రం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ట్రిబ్యునల్ సమావేశంలో మంత్రి హోదాలో గతంలో తాను, సీఎం హోదాలో కేసీఆర్ గతంలోనే హాజరైనట్టు గుర్తుచేశారు. తాము అనేక లేఖలను రాశామని వాటిని చూసుకోవాలని సూచించారు. ఇప్పటికీ రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు ఆగి ఉన్నాయంటే అది బీఆర్ఎస్ చేసిన కృషి వల్లనే అన్నది దాచేస్తే దాగని సత్యమన్నారు. తాను గోదావరి జలాల్లో జరుగుతున్న అన్యాయం గురించి అడిగితే దాని గురించి కాకుండా మంత్రి ఏదో మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. మరో పత్రికా సమావేశం పెట్టి మంత్రి అబద్ధపు ప్రచారాన్ని పటాపంచలు చేస్తానని హెచ్చరించారు.

బనకచర్లపై హరీశ్‌వన్నీ అబద్ధాలే

- మంత్రి ఉత్తమ్ విమర్శ



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

ఏపీ ప్రభుత్వం చేపట్టిన బనకచర్ల ప్రాజెక్టు విషయంలో చాలా అప్రమత్తంగా ఉన్నామని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. బనకచర్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు చేసిన ఆరోపణలను ఖండించారు. అవి పూర్తిగా అవాస్తవమన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు. బీఆర్ఎస్ హయాంలో నదీ జలాల విషయంలో చాలా నష్టం జరిగిందని వ్యాఖ్యానించారు. మేం అధికారంలోకి వచ్చాక నష్టం తగ్గించే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. బీఆర్ఎస్ పొరపాట్లను సరిదిద్దే ప్రయత్నం చేస్తున్నామని వివరించారు. బనకచర్ల విషయంలో అభ్యంతరాలు తెలుపుతూ ఇప్పటికే కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కి లేఖ రాశామని చెప్పారు. ఏపీ పునర్విభజన చట్టానికి ఇది విరుద్ధం, ఈ ప్రాజెక్టుకు నిధులు కేటాయించవద్దని విజ్ఞప్తి చేశాం' అని ఆయన చెప్పారు. బనకచర్లను అంగీకరించేది లేదని స్పష్టం చేశారు. కృష్ణా, గోదావరి నదీజలాలు, బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణంపై ప్రతిపక్ష బీఆర్ఎస్ చేస్తున్న విమర్శలను తప్పుబట్టారు. బీఆర్ఎస్ పదేండ్ల కాలంలో కృష్ణా జలాల విషయంలో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని చెప్పారు. కృష్ణా జలాల్లో 70 శాతం వాటా తెలంగాణకు ఇవ్వాలని 2015లో మేము కోరామనీ, బీఆర్ఎస్ నేతలు మాత్రం 299 టీఎంసీలు చాలని ఒప్పుకున్నారని గుర్తుచేశారు. హరీశ్‌రావు ఇష్టానుసారంగా ప్రభుత్వంపై విమర్శలు చేస్తే సహించేది లేదని విమర్శించారు. పాడి కౌశిక్‌రెడ్డి ప్రవర్తన సరిగ్గా లేదని వ్యాఖ్యానించారు. రాజకీయ భవిష్యత్తు ఉన్న నాయకుడు కరీంనగర్ సమావేశం లో ఇష్టానుసారం వ్యవహరించడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేగా హుందాగా వ్యవహరించాల్సిన వ్యక్తి అడ్డగోలుగా మాట్లాడటం, ప్రవర్తించడం భావ్యం అనిపించుకోదని అభిప్రాయపడ్డారు.

మంత్రి కాన్వాయ్‌లో కార్లకు ప్రమాదం

- దెబ్బతిన్న కాంగ్రెస్ నాయకుల కార్లు



నవతెలంగాణ-గరిడేపల్లి

సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలో శుక్రవారం భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి కాన్వాయ్‌లో ప్రమాదం జరిగింది. మంత్రి హుజూర్‌నగర్ నుంచి జాన్‌పహాడ్ ఉర్సుకు వెళ్తుండగా మధ్యలో గరిడేపల్లిలో స్థానిక నాయకులు, కార్యకర్తలు కనబడటంతో మంత్రి కారు ఆపారు. కానీ కాన్వాయ్ వెనుక వస్తున్న పలువురు కాంగ్రెస్ నాయకుల కార్లు సడన్ బ్రేక్ వేయడంతో ఒకదానికొకటి మొత్తం ఆరు కార్లు ఢీకొన్నాయి. ఈ ఘటనలో ఎవరికీ గాయాలు కాలేదు. కార్ల ముందు వెనక భాగాలు దెబ్బతిన్నాయి. కాన్వాయ్‌లోని అధికార వాహనాలకు మాత్రం ఎలాంటి ప్రమాదమూ జరగలేదు. ఈ సంఘటనతో కొద్దిసేపు మిర్యాలగూడ కోదాడ ప్రధాన రహదారిపై ట్రాఫిక్ నిలిచిపోయింది. వెంటనే మంత్రి కాన్వాయ్ అక్కడి నుంచి వెళ్లిపోవడంతో పోలీసులు ట్రాఫిక్‌ను చక్కదిద్దారు.

గ్రామ సభలో మాజీ సర్పంచ్ ఆత్మహత్యాయత్నం

- పెండింగ్ బిల్లులు చెల్లించడంలేదని ఆవేదన
- అడ్డుకుని పోలీసు స్టేషన్‌కు తరలింపు

నవతెలంగాణ-మల్లాపూర్

గ్రామ అభివృద్ధి కోసం రూ.18 లక్షలు అప్పులు తీసుకొచ్చి ఖర్చు చేశానని, పెండింగ్ బిల్లులు చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ మాజీ సర్పంచ్ గ్రామసభలో ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నం చేశాడు. ఈ ఘటన జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలంలోని మొగిలిపేట గ్రామంలో శుక్రవారం జరిగింది. మొగిలిపేటలో నిర్వహించిన గ్రామసభలో ఇందిరమ్మ భరోసా పథకం కింద అనర్హులను ఎంపిక చేశారని గ్రామస్తులు అధికారులను ప్రశ్నించగా.. మరోసారి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అనంతరం గ్రామసభ ముగిసినట్టు చెబుతుండగా.. మాజీ సర్పంచ్ నాగరాజు తన వెంట తెచ్చుకున్న పెట్రోల్ ఒంటిపై పోసుకొని నిప్పు పెట్టుకునేందుకు యత్నించాడు. స్థానికులు అడ్డుకోగా.. ఎస్ఐ రాజకుమార్ ఘటనా స్థలానికి చేరుకొని నాగరాజును స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. నాగరాజును స్థానిక బీఆర్ఎస్ నాయకులు, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ పరామర్శించారు.

దేశవ్యాప్తంగా ఈ ఏడాది కోటి ఇండ్ల నిర్మాణం

- తెలంగాణకు వాటాకంటే ఎక్కువే ఇండ్ల మంజూరు
- విద్యుత్ విషయంలో రాష్ట్రానికి సాయం చేసేందుకూ సిద్ధం : కరీంనగర్ సభలో కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్
- స్మార్ట్‌సిటీ డెవలప్‌మెంట్ వర్క్స్ ప్రారంభం



నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

'ఈ ఏడాదిలో దేశవ్యాప్తంగా కోటి ఇండ్లను నిర్మిస్తాం. తెలంగాణకు రావాల్సిన వాటా కంటే ఎక్కువే ఇండ్లు మంజూరు చేస్తాం. ఈ రాష్ట్రంపై కేంద్రం వివక్ష చూపుతోందన్న దుష్ప్రచారాన్ని ఖండిస్తున్నా. పదేండ్లలో కేంద్రం నుంచి రూ.లక్షల కోట్లు తెలంగాణకు కేటాయిస్తే సకాలంలో ఖర్చు చేయడంలో రాష్ట్ర సర్కారు విఫలమైంది. యుటిలైజేషన్ సర్టిఫికెట్ (యూసీ)ని సమర్పించడంలో జాప్యం వల్లే కేంద్రం నుంచి నిధులు ఆగిపోతున్నాయి' అని కేంద్ర పట్టణాభివృద్ధి, విద్యుత్, గృహ నిర్మాణ శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ అన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని స్మార్ట్‌సిటీ అభివృద్ధి పనులను ప్రారంభించిన ఆయన బహిరంగ సభలో ప్రసంగించారు. పదేండ్లలో రూ.10 లక్షల కోట్లకుపైగా నిధులను తెలంగాణాభివృద్ధి కోసం ఖర్చు చేశామన్నారు. పన్నుల రూపేణా రూ.2.3 లక్షల కోట్లు, వివిధ పథకాల కింద రూ. 6.2 లక్షల కోట్లు కేటాయించామని వివరించారు. గ్రాంట్స్ ఇన్ ఎయిడ్ కింద కూడా రాష్ట్రానికి రూ.లక్ష కోట్లు కేటాయించామని తెలిపారు. ఈ ఆర్థిక (2024-25) సంవత్సరంలోనే రూ.21వేల కోట్లు కేటాయించేలా బడ్జెట్ అంచనాలను రూపొందిం చినట్టు చెప్పారు. రాష్ట్రంలో రోడ్ల



నిర్మాణానికి రూ.లక్షా 20వేల కోట్లు, ధాన్యం 336 కోట్లు కేటాయించామంటూ కొనుగోళ్లకు రూ.లక్షా10వేల కోట్లు, రీజనల్ రింగ్ రోడ్డు కోసం రూ.26 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని చెప్పారు. రైల్వేలేన్, స్టేషన్ల అభివృద్ధికి పదేండ్లలో రూ.32 వేలా 946 కోట్లను కేటాయించి రాష్ట్రంలో రైల్వే రూపురేఖలే మారుస్తున్నామని తెలిపారు. ఈ ఒక్క ఆర్థిక (2024-25) సంవత్సరంలోనే రైల్వే బడ్జెట్‌లో తెలంగాణకు రూ.5 వేలా

వివరించారు. ఇలా అనేక సంక్షేమ పథకాల విషయంలో రాష్ట్రానికి అవసరమైన నిధులు సంపూర్ణంగా ఇస్తూ వస్తున్నా.. కేంద్రంపై అభాండాలు వేయడం సరికాదన్నారు.

పీఎం స్వనిధి అమలులో కరీంనగర్ రెండో స్థానం

కేంద్ర ప్రభుత్వం వీధి వ్యాపారుల కోసం పట్టణాల్లో అమలు చేస్తున్న పీఎం స్వనిధి పథకం విషయంలో కరీంనగర్ దేశంలో రెండో స్థానంలో నిలిచింది. ఇక్కడ దాదాపు 12వేల మంది వీధి వ్యాపారులకు కేంద్ర రుణసాయం అందుతోంది. ఈ స్కీం కింద దేశవ్యాప్తంగా 67 లక్షల 90 వేల మందికి లబ్ది చేకూరిస్తే.. ఒక్క తెలంగాణలోనే 4.25లక్షల మందికి లబ్ది చేకూరింది' అని కేంద్ర మంత్రి వివరించారు. పీఎం ముద్ర పేరిట దేశవ్యాప్తంగా రూ.30 లక్షల కోట్ల (కొలెటరాల్ ఫ్రీ లోన్స్) రుణాలను 50 కోట్ల మంది ఖాతాల్లో జమ చేశామని, తెలంగాణలో 73 లక్షల మంది ఖాతాల్లో రూ. 73 వేల కోట్లు జమ అయ్యాయని తెలిపారు.

కరీం'నగరం'లో స్మార్ట్‌సిటీ పనుల ప్రారంభం

కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఉదయం 10గంటలకు చేరుకున్న కేంద్ర మంత్రి ఖట్టర్ తొలుత తెలంగాణ చౌక్‌లోని రూ.8.2కోట్లతో నిర్మించిన మల్టీపర్పస్ పార్క్, అంబేద్కర్ స్టేడియంలోని రూ.22కోట్లతో నిర్మించిన స్పోర్ట్స్ కాంప్లెక్స్, అనుబంధ భవనాలను సహా కుమ్మరివాడీ హైస్కూల్‌లో స్మార్ట్ డిజిటల్ తరగతి గదులను ప్రారంభించారు. హౌసింగ్ బోర్డు పరిధిలోని 2660 ఇండ్లకు 24గంటల మంచినీటి సరఫరాను ప్రారంభించారు.

మూడు పార్టీల నేతలు

అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో కేంద్రంలోని బీజేపీ మంత్రి సహా అదే పార్టీకి చెందిన స్థానిక ఎంపీ, కేంద్ర సహాయ మంత్రి సంజయ్, బీఆర్ఎస్ స్థానిక ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మేయర్ సునీల్‌రావు, రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్, పొన్నం ప్రభాకర్ కలిసి పర్యటించడం గమనార్హం. అందులోనూ గతంలో కరీంనగర్‌కు ఒక్క రూపాయి తీసుకురాలేదని బీజేపీ ఎంపీ సంజయ్‌పై విమర్శలు చేసిన బీఆర్ఎస్‌కు చెందిన మేయర్ సునీల్‌రావు ఈ బహిరంగ సభలో మాత్రం ఎంపీ సంజయ్ చొరవతోనే రూ.428కోట్లు మంజూరు అయ్యాయని పొగుడుతూ మాట్లాడారు. అనంతరం స్థానిక బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ నగరవ్యాప్తంగా 24గంటల మంచినీటి సరఫరా కోసం రూ.300కోట్లు మంజూరు చేయాలని వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కలెక్టర్ సహా జిల్లా అధికారయం త్రాంగం, కరీంనగర్ మున్సిపాల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు, కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ శ్రేణులు పాల్గొన్నారు.

దరఖాస్తులు సరే.. ఎప్పుడిస్తారు?

- పథకాలపై గ్రామసభల్లో ప్రజల ఆవేదన
- జాబితాలో పేర్లు లేకపోవడంపై ఆగ్రహం
- పలుచోట్ల కాంగ్రెస్, బీఆర్ఎస్ ఘర్షణలు
- యాచారం ఫార్మాసిటీ గ్రామాల్లో పోలీసు బందోబస్తు

"ఇంకెన్నిసార్లు దరఖాస్తులు పెట్టాలి.. అర్హులకు సంక్షేమ పథకాలు ఎప్పుడిస్తారు.. అధికారులు ప్రకటిస్తున్న జాబితాల్లో అనర్హులే ఎక్కువగా ఉన్నారు.." అంటూ ప్రజాపాలన గ్రామసభల్లో ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం పలుచోట్ల కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు ఘర్షణ పడగా, సూర్యాపేట జిల్లా తుంగతుర్తిలో ఎమ్మెల్యే ప్రసంగాన్ని స్థానికులు అడ్డుకున్నారు.



నవతెలంగాణ- విలేకరులు

ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండల కేంద్ర గ్రామ పంచాయతీలో అర్హులైన అనేక మంది పేర్లు జాబితాలో లేకపోవడంపై నిలదీశారు. ఏడేండ్లుగా రేషన్ కార్డుల కోసం పలు దఫాలుగా దరఖాస్తులు చేసినప్పటికీ ఎందుకు మంజూరు కావడం లేదని ప్రశ్నించారు. నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం బోరిగామ్ గ్రామ అనుబంధ గ్రామం గోడిసర గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు రాకపోవడంతో నిరాశకు గురయ్యారు. జామ్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లపై గందరగోళం నెలకొంది. ఇండ్లు ఉన్నవారికే జాబితాలో పేర్లు వచ్చాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పెద్దషాపూర్‌లో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల విషయంలో కొంతమంది అభ్యంతర వ్యక్తం చేయడంతో గందరగోళం ఏర్పడింది. యాచారం మండంలోని ఫార్మాసిటీ బాధిత గ్రామాల్లో పోలీసుల బందోబస్తు నడుమ గ్రామసభలు జరిగాయి. రైతు భరోసా ఎప్పుడు ఇస్తారని రైతులు అధికారులను నిలదీశారు. భూముల క్రయవిక్రయాలు జరగకుండా నిషేధిత జాబితాలో పెట్టడంపై తహసీల్దార్ అయ్యప్పను ప్రశ్నించారు.

తుంగతుర్తిలో ఎమ్మెల్యే ప్రసంగం అడ్డగింత

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో గ్రామ సభ రసాభాసగా మారింది. ఎమ్మెల్యే మందుల సామేలు ప్రసంగాన్ని అడ్డుకున్న గ్రామస్తులు.. పథకాలలో లబ్దిదారుల పేర్లు చదివిన తర్వాత మాట్లాడాలని పట్టుబట్టారు. ఎమ్మెల్యే గోబ్యాక్ అంటూ నినాదాలు చేయడంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి ఎమ్మెల్యే కాన్వాయ్ బయటికి వెళ్లడానికి మార్గం సుగమం చేశారు. పలువురు రైతులు తమకు రైతు రుణమాఫీ కాలేదని ఎమ్మెల్యేను ప్రశ్నించారు. అధికారులు ప్రజలకు సమాధానం చెప్పలేక పోలీసుల సహకారంతో గ్రామసభ ముగించారు. ఆత్మకూర్(ఎం) మండల కేంద్రంలో గ్రామసభలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడి వెళ్తారని అధికారులు చెప్పడంతో లబ్దిదారుల జాబితా చదివి వినిపించే వరకు ఎమ్మెల్యే ఉండాలని ప్రతిపక్ష నాయకులు పట్టుబట్టారు. దీంతో అధికారపక్ష, ప్రతిపక్ష నాయకుల మధ్యన మాటల యుద్ధం నడిచింది. ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కలుగజేసుకొని.. ఇతర మండలాల గ్రామ సభల్లో పాల్గొనాల్సి ఉందని, చిన్న చిన్న పొరపాట్ల వల్ల ఎవరూ ఇబ్బంది పడొద్దని సర్ది చెప్పారు. యాదాద్రిభువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలంలోని మర్యాలలో నాలుగు పథకాల్లో తమ పేరు రాలేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వలిగొండ మండలంలోని అరూర్, వేములకొండ, వెల్వర్తి, పహిల్వాన్‌పురం గ్రామ సభలు ఉద్రిక్తంగా కొనసాగాయి. ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం కొర్లబోడు తండా గ్రామసభలో అధికారులు విడుదల చేసిన జాబితాలో తమ పేర్లు లేవని పలువురు ఆందోళన చేపట్టారు. భూములు, ఆస్తులు ఉన్న వారి పేర్లు జాబితాలో ఉన్నాయని, ఏమీ లేని మా పేర్లు ఎందుకు లేవని ప్రశ్నించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట సభలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పాల్గొని మాట్లాడారు. ఇది తుది జాబితా కాదని, ఎవరూ ఆందోళన చెందొద్దని చెప్పారు.

బండెనక బండి కట్టి.. కేస్లాపూర్‌కు పయనం

- ఇంద్రాదేవికి మెస్రం వంశీయుల పూజలు



నవతెలంగాణ-ఇంద్రవెల్లి

నాగోబా జలాభిషేకం కోసం పవిత్ర గంగాజలంతో తిరుగు పయనమైన మెస్రం వంశీయులు ఖటోడ కోసు, హన్మంతుల ఆధ్వర్యంలో శుక్రవారం ఇంద్రాదేవి ఆలయానికి చేరుకున్నారు. వారితోపాటు మెస్రం వంశీయుల కుటుంబ సభ్యులు బండెనక బండి కట్టి ఆలయానికి చేరుకున్నారు. ఆలయం వద్ద వారి ఆచార సంప్రదాయం ప్రకారం నవధాన్యాలతో కూడిన నైవేధ్యం సమర్పించారు. ఇంద్రాదేవికి పూజల అనంతరం ఆలయం ఆవరణలో ఉన్న పెర్సాపెన్‌కు ప్రత్యేక పూజలు చేశారు. మెస్రం మహిళలు ఇంద్రాదేవి ఆవరణలో ప్రత్యేక గారెలు చేశారు. ఈ గారెలతో ఇంద్రాదేవికు ప్రత్యేక పూజలు చేశారు. అక్కడే వంటలను చేసి సహపంక్తి భోజనాలు చేశారు. అనంతరం సాయంత్రం బండెనక బండి కట్టి కేస్లాపూర్‌కు పయనమయ్యారు. అక్కడ నాగోబా పూజకు తెచ్చిన కలశాన్ని చెట్టు మీద భద్రపరిచారు. నాగోబా పూజ అయ్యే వరకు మర్రి చెట్టు వద్దనే బస చేస్తారు.

అంగన్వాడీ భవనం పెచ్చులూడి చిన్నారులకు గాయాలు

- సంగారెడ్డి జిల్లా వెంకటాపూర్ గ్రామ అంగన్వాడీలో ఘటన : చిన్నారులకు ఎమ్మెల్యే, కలెక్టర్ పరామర్శ



నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

అంగన్వాడీ భవనం పెచ్చులూడి మీద పడటంతో ఐదుగురు చిన్నారులకు గాయాలయిన ఘటన సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం వెంకటాపూర్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం జరిగింది. గాయపడ్డ చిన్నారులను హుటాహుటినా ఏరియా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వెంకటాపూర్ అంగన్వాడీ కేంద్రంలో 15 మంది చిన్నారులు చదువుతున్నారు. అయితే శుక్రవారం అంగన్వాడీ భవనం పెచ్చులూడి ఒక్కసారిగా మీదపడటంతో.. వనిత, అభిలాష్, అంకిత, హారికతో పాటు మరో చిన్నారి మొత్తంగా ఐదుగురికి గాయాలయ్యాయి. దాంతో ఆ చిన్నారులను 108 అంబులెన్స్ ద్వారా నారాయణఖేడ్ ఏరియా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కాగా, విషయం తెలుసుకున్న కలెక్టర్ వల్లూరి క్రాంతి ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లి.. చిన్నారులు, వారి తల్లిదండ్రులను పరామర్శించారు. ఈ ఘటనకు బాధ్యులపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కాగా గాయపడిన వారిలో ముగ్గురుని డిశ్చార్జ్ చేయొచ్చని.. ఇద్దరిని 24 గంటలు అబ్జర్వేషన్‌లో పెట్టాలని వైద్యులు చెప్పారు.

చిన్నారులను పరామర్శించిన ఎమ్మెల్యే..

అంగన్వాడీ ప్రమాద ఘటన తెలియగానే నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి ఆస్పత్రికి వెళ్లి చిన్నారులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వలన అంగన్వాడీ భవనానికి సరిగ్గా మరమ్మతులు చేయించలేదని, దాంతో ఈ దుర్ఘటన జరిగిందన్నారు. ఇది పూర్తిగా గత ప్రభుత్వ నిర్లక్ష్యమేనని అన్నారు. చిన్నారులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. చిన్నారులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

ఓడీ సౌకర్యాన్ని రద్దు చేయాలి

- విద్యాశాఖ సంచాలకులకు ఎల్సీజీటీఏ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉపాధ్యాయ సంఘ నాయకులకు ఇచ్చిన అదనపు డ్యూటీ (ఓడీ) సౌకర్యాన్ని రద్దు చేయాలని లోకల్ క్యాడర్ గవర్నమెంట్ టీచర్స్ అసోసియేషన్ (ఎల్సీజీటీఏ) ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఈవి నరసింహారెడ్డిని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం వీరాచారి కలిసి వినతిపత్రం సమర్పించారు. విద్యాహక్కు చట్టం-2009 క్లాజ్ 27 ప్రకారం ప్రతి ఉపాధ్యాయుడు కేవలం బోధన మాత్రమే చేయాలని తెలిపారు. బోధనేతర పనుల్లో వినియోగించకూడదని పేర్కొన్నారు. సుప్రీం కోర్టు ఇదే విషయంపై స్పష్టమైన తీర్పును వెలువరించిందని వివరించారు. విద్యాహక్కు చట్టం, సుప్రీంకోర్టు తీర్పునకు విరుద్ధంగా ఉపాధ్యాయ సంఘ నాయకులకు ఓడీ సౌకర్యం కల్పించారని తెలిపారు.

విద్యుద్ఘాతానికి గురై కార్మికుడు మృతి

- నష్టపరిహారం చెల్లించాలని సీఐటీయూ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ ముందు ఆందోళన
- రంగారెడ్డి జిల్లా మైలార్‌దేవ్‌పల్లి పరిధిలో ఘటన



నవతెలంగాణ-రాజేంద్రనగర్

ఐరన్ స్టీల్ రాడ్లను లారీ నుంచి కిందికి దింపుతున్నప్పుడు కరెంట్ షాక్ తగిలి కార్మికుడు అక్కడికక్కడే మృతిచెందిన ఘటన రంగారెడ్డి జిల్లా మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కుంబాలపల్లి గ్రామానికి చెందిన రాధా, కొండయ్య భార్యాభర్తలు. వీరికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వీరు ఉపాధి కోసం సంతోష్‌నగర్ ప్రాంతానికి కొంతకాలం క్రితం వలస వచ్చారు. కొండయ్య హమాలీ పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. అయితే గురువారం లక్ష్మీగూడ ప్రాంతంలోని వరుణ్ స్టీల్ షాప్‌లో కొండయ్య లారీలో నుంచి స్టీల్ రాడ్స్‌ను కిందకు దింపుతున్న సమయంలో అక్కడే ఉన్న కరెంటు వైర్‌కు స్టీల్ రాడ్డు తగిలి కరెంటు షాక్‌కు గురై కొండయ్య కింద పడిపోయాడు. ఇది గమనించిన తోటి కార్మికులు వెంటనే కరెంట్ ఆఫ్ చేసి అతన్ని ఓవైసీ ఆస్పత్రికి తరలించారు. అప్పటికే కొండయ్య మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు.

మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన

స్టీల్ షాప్ యజమాని నిర్లక్ష్యం కారణంగా కొండయ్య మృతి చెందాడని, తగిన నష్టపరిహారం చెల్లించాలని సీఐటీయూ, ప్రజా సంఘాలు, కుటుంబ సభ్యులు మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ ఎదుట ప్రధాన రహదారిపై బైటాయించి ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో పెద్ద ఎత్తున స్థానికులు, కుటుంబ సభ్యులు కూడా పాల్గొనడంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. వెంటనే పోలీసులు యజమానితో చర్చించి నష్టపరిహారం ఇప్పిస్తామని చెప్పడంతో రోడ్డుపై ధర్నా చేస్తున్న వారంతా పోలీస్ స్టేషన్‌లో బైటాయించారు. సీఐటీయూ నాయకులు, ప్రజా సంఘాలు యజమానితో చర్చలు జరపడంతో కొండయ్య కుటుంబ సభ్యులకు రూ.8లక్షల నష్టపరిహారం ఇవ్వడానికి యజమాని ఒప్పుకున్నాడు. అందులో భాగంగా మొదట రూ.2 లక్షలు దాన సంస్కారాలకు, మిగతా రూ.6లక్షలు కుటుంబ సభ్యులకు బ్యాంకు ద్వారా నగదును బదిలీ చేస్తానని స్టీల్ షాప్ యజమాని రాతపూర్వకంగా రాసి ఇవ్వడం తో ఆందోళన విరమించారు. ఈ ధర్నాలో సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు రుద్రకుమార్, సీపీఐ(ఎం) ఎల్బీనగర్ సర్కిల్ కార్యదర్శి ఆలేటి ఎల్లయ్య, పొట్టపాక రామస్వామి, రాజేంద్రనగర్ మండలం భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి వెంకటయ్య, కాటేదాన్ క్లస్టర్ కోశాధికారి భాస్కర్, అదేవిధంగా కంబాలపల్లి గ్రామం నుంచి వచ్చిన వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

రైతుల ఆత్మహత్యలు ప్రభుత్వ హత్యలే

- కాంగ్రెస్ ప్రభుత్వం అన్నదాతలను మోసం చేసింది : రైతు ఆత్మహత్యల అధ్యయన వేదిక కమిటీ చైర్మెన్ నిరంజన్‌రెడ్డి
- బేల మండలంలో రైతు కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ- బేల, ఆదిలాబాద్ రూరల్

రైతులకు బూటకపు హామీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కిందని, రైతు ఆత్మహత్యలన్నీ ప్రభుత్వ హత్యలేనని రైతు ఆత్మహత్యల అధ్యయన వేదిక కమిటీ చైర్మెన్, మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. రుణమాఫీ, రైతుభరోసా అమలు చేయకపోవడంతో రైతులు అప్పుల భారంతో ప్రాణం తీసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల ఆత్మహత్యల నేపథ్యంలో క్షేత్రస్థాయిలో అన్నదాతల స్థితిగతులు, ప్రభుత్వ విధానాలు తెలుసుకునేందుకు బీఆర్ఎస్ వేసిన అధ్యయన కమిటీ శుక్రవారం ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించింది. ఇటీవల ఓ బ్యాంకులో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న బేల మండలం రేణిగూడకు జాదవ్ దేవురావు కుటుంబ సభ్యులను కమిటీ సభ్యులు మాజీ మంత్రులు జోగు రామన్న, సత్యవతి రాథోడ్, పువ్వాడ అజయ్, ఎమ్మెల్సీలు కోటిరెడ్డి, యాదవ రెడ్డి, బోథ్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్, మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, రసమయి బాలకిషన్, అంజయ్య యాదవ్‌తో కలిసి పరామర్శించారు. ఆత్మహత్యకు గల కారణాలు అడిగి తెలుసుకొని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులకు మాజీ మంత్రి జోగు రామన్న రూ.లక్ష సాయాన్ని అందించారు. అనంతరం ఆదిలాబాద్ రూరల్ మండలం రామాయిలో పంట పొలాలను పరిశీలించారు. రైతులను పంటల వివరాలు అడిగి తెలుసుకున్నారు. యాపల్‌గూడలో రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. అన్నదాతలు తాము ఎదుర్కొంటున్న సమస్యలను కమిటీకి తెలియజేశారు. ఈ సందర్భంగా కమిటి చైర్మెన్ నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ.. ఉద్యమాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో రైతులు సుభిక్షంగా ఉండాలని గత బీఆర్ ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిందని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ, రైతు భరోసా విషయంలో రైతులను మోసం చేసిందని ఆరోపించారు. బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు సైతం ప్రభుత్వానికి చేతకావడం లేదని, రైతులు పిట్టల్లా రాలిపోతున్న స్పందన లేదని అన్నారు.

నేడు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్న మంత్రి పొన్నం

నవతెలంగాణ-ఎల్బీనగర్

రాష్ట్ర రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చేన్నగారి లక్ష్మారెడ్డి, దేప భాస్కర్ రెడ్డిలు కలిసి నేడు (శనివారం) పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ భాస్కర్ రెడ్డి చొరవతో శ్రీ రామకృష్ణాపురం కాలనీలో సీనియర్ సిటిజన్ బిల్డింగు కోసం, హరిపురి కాలనీలో సీనియర్ సిటిజన్ బిల్డింగ్ కోసం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం సుమారు రూ.41 లక్షల విలువైన ఎస్‌డిఎఫ్ నిధులను విడుదల చేసింది. ఉదయం 9 గంటలకు శ్రీ రామకృష్ణాపురం కాలనీ రోడ్ నెంబర్ 2లో, హరిపురి కాలనీలో పార్క్ వద్ద శంకుస్థాపన కార్యక్రమం జరుగుతుంది. కావున మహేశ్వరం నియోజకవర్గం ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, కాలనీల సంక్షేమ, మరియు మీడియా ప్రతినిధులు సకాలంలో పాల్గొనవలసిందిగా డివిజన్ అధ్యక్షులు పున్న గణేష్ నేత కోరారు.

సీఎంకు ఘన స్వాగతం

నవతెలంగాణ - అబ్దుల్లాపూర్‌మెట్



దావోస్ పర్యటన ముగించుకొని శుక్రవారం ఉదయం హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డికి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, రాష్ట్ర రోడ్డు డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ మల్ రెడ్డి రాంరెడ్డి, గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ చిలుక మధుసూదన్ రెడ్డిలు స్వాగతం పలికారు. విదేశీ పర్యటనలో రాష్ట్రానికి రూ. 1,78,950 కోట్ల రికార్డు స్థాయి పెట్టుబడులు తీసుకురావడంపై హర్షం వ్యక్తం చేస్తూ వారు సీఎం బృందానికి ధన్యవాదములు తెలియజేశారు.

'నేటి నుంచి 28 వరకు సీపీఐ(ఎం) మహాసభలు'



నవతెలంగాణ-ఎల్బీనగర్

ఎన్టీఆర్ నగర్ సీపీఐ(ఎం) పార్టీ శాఖ ఆధ్వర్యంలో సీపీఐ(ఎం) పార్టీ 4వ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ఆర్కేపురం డివిజన్ ఎన్టీఆర్ నగర్‌లో శుక్రవారం ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సర్కిల్ కార్యదర్శి సిహెచ్ వెంకన్న, శాఖ కార్యదర్శి యం. గోపినాయక్, సరూర్‌నగర్ సర్కిల్ కార్యవర్గ సభ్యులు కట్ట శ్రీనివాస్‌లు మాట్లాడుతూ నిరంకుశంగా పరిపాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని తిరస్కరించి ఆరు గ్యారెంటీలు, అనేక వాగ్దానాలు నమ్మి ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపిస్తేనే ప్రభుత్వం మారిందన్నారు. కానీ ప్రజల సమస్యలు మాత్రం పరిష్కారం కావడంలేదన్నారు. పేదలు జానెడు జాగా లేక అల్లాడిపోతుంటే ఇండ్లు ఇండ్లస్థలాలు ఇవ్వలేకపోయారని విమర్శించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం చేస్తున్నది అన్నారు. అన్ని వర్గాల ప్రజల్లో క్రమంగా అసంతృప్తి పెరుగుతున్నది అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల్లో ఒకటి రెండు అమలు చేసి మిగతా సమస్యల గురించి మీనమీషాలు లెక్కిస్తున్నదని చెప్పారు. రైతులు, కార్మికులు, ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేయకుండా తాత్సారం చేస్తున్నది అన్నారు. ఆర్థిక విధానాల్లో మాత్రం బీజేపీ కాంగ్రెస్ పార్టీలకు తేడా కనపడడం లేదన్నారు. ప్రజలు ప్రజాతంత్రవాదులు, లౌకిక వాదులు, మేధావులు ప్రతి ఒక్కరూ సీపీఐ(ఎం) పార్టీకి అండగా ఉండాలని కోరారు. లౌకిక ప్రజాస్వామిక విలువల రక్షణకు పాటుపడాలని, ప్రజా ఉద్యమాలకు అండగా నిలవాలని సీపీఐ(ఎం) పార్టీ కోరుకుంటున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ నగర్ శాఖ సభ్యులు మారోజు పద్మ, పి రాంచందర్, పార్టీ సానుభూతి పరులు వినోద్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీని అభివృద్ధి చేసిందే కాంగ్రెస్

- ఏడాది కాలంలోనే రూ.250 కోట్లతో అభివృద్ధి
- ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

నవతెలంగాణ-తుర్కయంజాల్

తుర్కయాంజాల్ మున్సిపాలిటీ అభివృద్ధిలో నెంబర్ వన్‌గా నిలిచిందని, గత ప్రభుత్వ హయాంలో పురపాలక సంఘానికి అరకొర నిధులే వచ్చాయని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.250 కోట్ల రూపాయలకు పైగా నిధులు తెచ్చి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం పురపాలక సంఘం చివరి సమావేశాన్ని బ్రాహ్మణపల్లి రోడ్డులోని పరిణయ కన్వెన్షన్ హాల్‌లో చైర్ పర్సన్ అనురాధ రాంరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ గత బీఆర్ఎస్ హయాంలో నాలుగేళ్ల కాలంలో మున్సిపాలిటికీ కేవలం రూ.130కోట్లు కేటాయించారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఏడాది కాలంలోనే సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో రూ.250కోట్లు తీసుకొచ్చి అభివృద్ధి చేసిన ఘనత తమకే దక్కుతుందన్నారు. వచ్చే ఏడాది కాలంలో మరో రూ.100కోట్లతో అభివృద్ధి పనులు చేయిస్తామని తెలిపారు. ఇప్పటికే రూ.50కోట్ల పనులకు తీర్మానాలు చేశామన్నారు. ముఖ్యంగా సీసీ రోడ్లు, యూజీడీ పనులకు ప్రాధాన్యమిస్తున్నట్లు తెలిపారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాల పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని, కొందరు కావాలనే సర్కార్‌పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. అర్హులందరికీ సొంతింటి కల నెరవేరుస్తామని తెలిపారు. నియోజకవర్గంలో ఐదేళ్ల కాలంలో 20వేల ఇళ్ల ఇవ్వడమే లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ మల్‌రెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్ సహకారంతో మున్సిపాలిటీలో అనేక అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. ఐదేళ్ల కాలంలో మున్సిపాలిటీని అభివృద్ధిలో ముందుంచామన్నారు. ప్రతి వార్డుకు సరాసరిగా రూ.7కోట్ల పైచిలుకు నిధులు వెచ్చించామన్నారు. అలాగే హయత్‌నగర్ నుంచి మునగనూర్, తొర్రూర్ మీదుగా కోహెడ ఔటర్ రింగ్ రోడ్ వరకు 100 ఫీట్ల రహదారి నిర్మాణం త్వరలో ప్రారంభమవుతుందని తెలిపారు. తుర్కయంజాల్ నుంచి తొర్రూర్ వరకు, ఇంజాపూర్ నుంచి మునగనూర్ వరకు రోడ్ల పనులు త్వరలో ప్రారంభమవుతాయన్నారు. చైర్ పర్సన్ అనురాధ మాట్లాడుతూ తన హయాంలో తుర్కయంజాల్ మున్సిపాలిటీకి రెండుసార్లు అవార్డులు రావడం, రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకోవడం సంతోషాన్నిచ్చిందన్నారు. తుర్కయంజాల్‌ను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడంలో ప్రజల సహకారం మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ అమరేందర్‌రెడ్డి, టీశాట్ చైర్మెన్ వేణుగోపాల్‌రెడ్డి, వైస్ చైర్ పర్సన్ గుండ్లపల్లి హరితాధన్‌రాజ్‌గౌడ్, కౌన్సిల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కొశికె ఐలయ్య, బీజేపీ ఫ్లోర్ లీడర్ కరాడి శ్రీలత అనిల్‌కుమార్, కౌన్సిలర్లు కాకుమాను సునీల్, వేముల స్వాతి అమరేందర్‌రెడ్డి, పుల్లగుర్రం కీర్తనా విజయానంద్‌రెడ్డి, మర్రి మాధవి మహేందర్‌రెడ్డి, బొక్క శ్రీలత గౌతమ్‌రెడ్డి, బొక్క రవీందర్‌రెడ్డి, సిద్దాల జ్యోతి జంగయ్య, తాళ్లపల్లి సంగీతమోహన్‌గుప్తా, గుండా భాగ్యమ్మధన్‌రాజ్, రేవల్లె హరితాయాదగిరి, మేతరి అనురాధ దర్శన్, నక్క శివలింగంగౌడ్, నారని కవితాశేఖర్‌గౌడ్, కొండ్రు మల్లేశ్, కంబాలపల్లి ధన్‌రాజ్, నాయకులు కుంట గోపాల్‌రెడ్డి, సామ భీంరెడ్డి, వంగేటి గోపాల్‌రెడ్డి, కొంతం వెంకటరెడ్డి (జానీ), మున్సిపల్ డీఈ భిక్షపతి, ఏఈ చంద్రశేఖర్‌రెడ్డి, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్, ఎన్విరాన్‌మెంట్ ఇంజినీర్ హరీశ్ తదితరులు పాల్గొన్నారు.





ఆరోగ్యశాఖ ఉద్యోగుల కోసం కృషి చేస్తున్న

తెలంగాణ వైద్య ప్రజారోగ్య ఉద్యోగ సంఘం

రంగారెడ్డి జిల్లా వైద్య అధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు



నవతెలంగాణ-నాగోల్

ఆరోగ్యశాఖ ఉద్యోగుల రక్షణ కోసం తెలంగాణ వైద్య ప్రజారోగ్య ఉద్యోగ సంఘం నిర్విరామ కృషి చేస్తుందని రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు అన్నారు. తెలంగాణ మెడికల్ మరియు పబ్లిక్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలో నిర్వహించిన యూనియన్ డైరీ ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా డీఎంఎంహెచ్ఓ డాక్టర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఉద్యోగుల దినసరి డైరీ ఉద్యోగులకు భవిష్యత్‌కు మరియు వాళ్లకు దశ దిశ నిర్దేశకత్వం వహిస్తుందని ఆయన చెప్పారు. ఉద్యోగుల హక్కుల పరిరక్షణ కోసం తమ యూనియన్ అహర్నిశలు కృషి చేస్తుందని రాష్ట్ర అధ్యక్షులు కర్నాటి సాయి రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు రాజశేఖర్, రంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్ సత్యనారాయణ, ఏవో షఫీ, సూపరిటెండెంట్ ఈశ్వర్, హెల్త్ సూపర్‌వైజర్ శ్రీనివాస్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్, జిల్లా సెక్రటరీ మల్లయ్య వైస్ ప్రెసిడెంట్ సరోజ, ఆంజనేయులు, సల్మా, కోశాధికారి రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

శాంతి భద్రతలపై ఫ్లాగ్ మార్చ్



మలకపేట ఏసీపీ శ్యాంసుందర్

నవతెలంగాణ- చంపాపేట్

శాంతి భద్రతలపై ప్రజలకు భరోసా కల్పించేందుకే ఫ్లాగ్ మార్చ్‌ను నిర్వహిస్తున్నట్లు మలక్‌పేట్ ఏసీపీ శ్యాంసుందర్ తెలిపారు. సౌత్‌ఈస్ట్ జోన్ డీసీపీ, మలక్‌పేట్ ఏసీపీల ఆదేశాల మేరకు మలక్‌పేట్ ఇన్‌స్పెక్టర్ పిడమర్తి నరేశ్ ఆధ్వర్యంలో మలకపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని బీ బ్లాక్, ఆస్మాన్‌ఘడ్, దిల్‌సుఖ్‌నగర్, గడ్డిఅన్నారం, మూసారాంబాగ్, సలీంనగర్ ప్రాంతాల్లో ఏఆర్ఎఫ్ బాలగాలు స్థానిక పోలీసులతో కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలు పోలీసులకు అన్నివిధాల సహకరించాలన్నారు. ప్రజల సహకారంతోనే శాంతి భద్రతలు సాధ్యమని అన్నారు. మలక్‌పేట్ ప్రాంతంలో అన్నివర్గాల ప్రజలు నివసిస్తున్నారని, కాస్మోపాలిటన్ కల్చర్ ఇక్కడ కనిపిస్తుందని, ప్రజలంతా కలిసి మెలిసి ఉండాలన్నదే పోలీసుశాఖ ముఖ్యోద్దేశమని అన్నారు. శాంతి భద్రతలపై ప్రజలకు నమ్మకం కలిగించేందుకే ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు నవీన్, సంజీవరెడ్డి, సురేశ్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

చాదర్ ఘాట్ పోలీసుల ఆధ్వర్యంలో..

చాదర్‌ఘాట్ పోలీసుల ఆధ్వర్యంలో పీఎస్ పరిధిలోని ఓల్డ్ మలక్‌పేట డివిజన్‌లోని వాటర్ ట్యాంగ్, హౌజింగ్ బోర్డు కాలనీ, పోచమ్మ బస్తీ తదితర కాలనీల్లో ఏఆర్ఎఫ్ బలగాలతో కలిసి మలకపేట ఏసీపీ శ్యాంసుందర్, చాదర్ ఘాట్ ఇన్‌స్పెక్టర్ రాజు, డబీరురా ఇన్‌స్పెక్టర్ నాను నాయక్ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చాదర్‌ఘాట్ ఎస్ఐలు భరత్‌కుమార్, శ్రీనివాసులు, పర్వేజ్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-బడంగ్‌పేట్

రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తుందని రంగారెడ్డి జిల్లా యూటీఎఫ్ కార్యదర్శి కిషన్ చౌహాన్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న మామిడిపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు శిరీష ఆధ్వర్యంలో శుక్రవారం బాలాపూర్ మండల శాఖ 2025 సంవత్సరం యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం నూతన క్యాలెండర్‌ను రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కిషన్ చౌహాన్, బాలాపూర్ మండల అధ్యక్షులు ఇ.జోయల్, ప్రధాన కార్యదర్శి మాల్య నాయక్‌ల చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కిషన్ చౌహాన్ మాట్లాడుతూ టిఎస్‌యుటిఎఫ్ అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ అనే లక్ష్యాలతో ఏర్పడి విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి ,ఉపాధ్యాయుల శ్రేయస్సు కోసం అనునిత్యం పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కిషన్ చౌహాన్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శిరీష, బాలాపూర్ మండల శాఖ అధ్యక్షులు ఇ.జోయెల్, మండల ప్రధాన కారదర్శి ఆర్.మాల్య నాయక్, సీనియర్ నాయకులు ఎర్ర శ్రీరామ్, ప్రకాష్, విజయ్ కుమార్, స్వామి, సరూర్నగర్ మండల ప్రధాన కార్యదర్శి ఎల్. రాజు, మండల కోశాధికారి జగన్, ఆంజనేయులు, పుష్పలత, మహిళా ఉపాధ్యక్షురాలు జ్యోతి ఫిలోమిన, ఉపాధ్యక్షులు జంగయ్య,శ్రీశైలం,మండల నాయకులు శంకర్ నాయక్, కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

స్వయం ఉపాధితో యువత ఎదగాలి



- ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల

నవతెలంగాణ-చంపాపేట్

యువత ఉద్యోగుల కోసం నిరీక్షించకుండా స్వయం ఉపాధి రంగాలను ఎంచుకుని రాణించాలని ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల అన్నారు. మలక్‌పేట నియోజకవర్గం సైదాబాద్ డివిజన్ పరిధిలోని డీసీపీ కార్యాలయం వద్ద ప్రధాన రహదారిపై నూతనంగా ఏర్పాటు చేసిన హింద్ మార్ట్ షాపింగ్ మాల్‌ను శుక్రవారం డివిజన్ కార్పొరేటర్ అరుణ రవీందర్ రెడ్డి, ఖుర్షిత్ అహ్మద్, మున్వర్ అహ్మద్ నిర్వాహకులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన అన్ని రకాల ప్రత్యేకతలు ఉండాలని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన వెరైటీలను అందించి.. ప్రజల మన్ననలు పొందాలని నిర్వాహకులకు సూచించారు. పరిశుభ్రతతో కూడిన నాణ్యమైన జాగ్రత్త పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొత్త కాపు రవీందర్ రెడ్డి, మహిళా మోర్చా నాయకురాలు వనజ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ భవనం ప్రారంభం

నవతెలంగాణ-అబ్దుల్లాపూర్‌మెట్

పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీలోని 15వ వార్డులో పదిహేను లక్షల నిధులతో చేపట్టిన బీఆర్ అంబేద్కర్ యువజన సంఘం భవనాన్ని శుక్రవారం స్థానిక కౌన్సిలర్ పాశం అర్చనతో కలిసి చైర్ పర్సన్ పండుగుల జయశ్రీ రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా చేపట్టిన



బీఆర్ అంబేద్కర్ భవనం స్థానికులకు ఎంతో ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇక ముందు కూడా మరిపల్లి గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బ్రహ్మానందం రెడ్డి, స్థానికులు నల్ల ప్రసాద్, పాశం రాము, కాంట్రాక్టర్ విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

కుంభమేళాకు బయల్దేరిన గంగపుత్రులు

నవతెలంగాణ-సిటీబ్యూరో



సబ్జీమండి నుంచి గంగపుత్రులు ప్రయాగ్రాజ్ కుంభమేళాకు శుక్రవారం బయల్దేరి వెళ్లారు. గంగపుత్ర సంఘం మాజీ అధ్యక్షులు గుడుమని అశోక్ కుమార్ ప్రయోగరాజు యాత్రికులకు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కట్ట నర్సింగరావు, గంట నరేష్, చింత జయరాం, కట్ట శ్రీధర్, అనిల్ కుమార్, తత్తరి కృష్ణ గోపాల్, గిరి, సుబ్రహ్మణ్యం, దినేష, 35 మంది వెళ్లారు.

పాలమూరు ఎత్తిపోతలకు

జైపాల్ రెడ్డి పేరు..

- హర్షం వ్యక్తం చేసిన డాక్టర్ జగన్ నాయక్ విస్లావత్



నవతెలంగాణ - చంపాపేట్

పాలమూరు ఎత్తిపోతల పథకానికి ఎస్.జైపాల్ రెడ్డి పేరు నామకరణం చేయడాన్ని హర్షిస్తూ భారత్ గోర్ బంజారా సేవ సమితి రాష్ట్ర చైర్మెన్ డాక్టర్ జగన్ నాయక్ విస్లావత్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం గాంధీభవన్లో సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బొమ్మ మహేష్ గౌడ్, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వారిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాడుగుల జంగయ్య పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి అభినందనలు



నవతెలంగాణ-బడంగ్‌పేట్

మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అల్మాస్‌గూడ పరిధిలోని 5వ డివిజన్ పరిధిలోని నవారు యాదిరెడ్డి కాలనీ అసోసియేషన్ సభ్యులు శుక్రవారం కార్పొరేటర్ బోయపల్లి దీపిక శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎన్నికల ముందు నీటి త్రాగునీటి కొరత తీరుస్తానని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఇచ్చిన హామీ మేరకు 5వ డివిజన్లో తాగునీటి సమస్య లేకుండా మిషన్ భగీరథ అధికారులతో కలిసి మాట్లాడి నిరంతరం తాగునీటి వచ్చే విధంగా ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ గతంలో ఇచ్చిన హామీలన్నీ వరుస పెట్టి నెరవేరుస్తున్నానని చెప్పారు. మహేశ్వరం నియోజకవర్గంలో బడంగ్‌పేట్ కార్పొరేషన్ పరిధిలో అన్ని కాలనీలో తాగునీరు, అంతర్గత డ్రైనేజీలు, రహదారుల నిర్మాణానికి ప్రత్యేక నిధులు కేటాయించి పూర్తి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బోయపల్లి దీపిక శేఖర్ రెడ్డి, కాలనీ అసోసియేషన్ సభ్యులు కాలనీవాసులు తదితరులు అన్నారు.



వినియోగదారులకు మెరుగైన సేవలందించాలి

టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ ఉప్పల శ్రీనివాస గుప్తా



నవతెలంగాణ-నాగోల్

వినియోగదారులకు మెరుగైన సేవలు అందించి, మంచి పేరు తెచ్చుకొని వ్యాపారంలో రాణించాలని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కోకన్వీనర్, అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్యనిర్వాక అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస గుప్త అన్నారు. శుక్రవారం నాగోల్ డివిజన్లోని హనుమాన్ గార్డెన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆస్కార్ ఎలక్ట్రిక్ షోరూమ్ నిర్వాహకులతో కలిసి ఆస్కార్ ఎలక్ట్రిక్ షోరూమ్‌ను ఎమ్మెల్సీ బుగ్గారపు దయానంద్ గుప్తాతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస గుప్తా మాట్లాడుతూ ఎలక్ట్రిక్ బైక్‌ల వల్ల అనేక లాభాలు ఉన్నాయని, స్వంతగా వ్యాపార రంగంలో రాణించాలని తెలిపారు. ప్రస్తుత కాలంలో ఎలక్ట్రికల్ వాహనాలకు డిమాండ్ పెరిగిందని, పొల్యూషన్ కంట్రోల్ అవుతుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఎలక్ట్రికల్ బైక్ మీద టాక్స్ లేకుండా చేస్తున్నాడని తెలిపారు. అన్ని విధాలుగా ఈ బైక్ లు ఉపయోగపడుతున్నాయని, మనిషి ఆరోగ్యం కూడా బాగుంటుందని ఆయన అన్నారు. అనంతరం నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంక రాజేంద్ర ప్రసాద్, నగేష్, అనాఘ మోటార్స్ వంశీ తదితరులు పాల్గొన్నారు.

రూ.8లక్షలతో చిల్డ్రన్స్ పార్కు అభివృద్ధి

కార్పొరేటర్ మద్ది సబితా రాజశేఖర్ రెడ్డి

నవతెలంగాణ - మీర్‌పేట్

అభివృద్ధిలో భాగంగా మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 20వ డివిజన్ గాయత్రి నగర్‌లో రూ.8లక్షల నిధులతో చిల్డ్రన్స్ పార్కును అభివృద్ధి చేశామని కార్పొరేటర్ మద్ది సబితా రాజశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కాలనీలోని చిల్డ్రన్స్ పార్కును కాలనీవాసులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల అవసరాల కోసం రూ.8లక్షల నిధులు వెచ్చించి చిల్డ్రన్స్ పార్కు, సీనియర్ సిటిజన్స్ కోసం బాల్ బ్యాట్మెంటన్ కోర్టు ఏర్పాటు చేశామని తెలిపారు. గత 5సంవత్సరాలలో కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రావు, వీర రాజు, రామకృష్ణ, కోటేశ్వర్ రావు, నళిని, సునంద, మాలతీ, ప్రభాకర్ రెడ్డి, సత్యనారాయణ రావు పాల్గొన్నారు.



నవ తెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-మల్కాజిగిరి-ఉప్పల్
శనివారం | జనవరి 25, 2025 | www.navatelangana.com

ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన వజ్రేష్ యాదవ్

నవతెలంగాణ-బోడుప్పల్



రాష్ట్ర అభివృద్ధి కోసం పది రోజుల పాటు వివిధ దేశాల్లో పర్యటించి శుక్రవారం స్వదేశానికి తిరిగి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డికి టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ స్వాగతం పలికారు. ఈ మేరకు శుక్రవారం శంషాబాద్ విమానాశ్రయంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ శ్రేణులతో కలిసి వెళ్లి సీఎంకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రిగా తెలంగాణ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతూ తెలంగాణలో ఇతర దేశాల పెట్టుబడులు పెట్టేలా విదేశీ సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నారని తెలిపారు. దీంతో రాష్ట్రం రాబోయే కాలంలో దేశంలోనే అత్యంత అభివృద్ధి చెందిన రాష్ట్రంగా అవతరిస్తుందని దీమా వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలో పథకాల పంపిణీ నిరంతర ప్రక్రియ

మేయర్ శాంతి, కార్పొరేటర్ నవీన్ కుమార్



నవతెలంగాణ - జవహర్ నగర్

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లో సంక్షేమ పథకాల పంపిణీ నిరంతర ప్రక్రియ అని జవహర్ నగర్ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, కార్పొరేటర్ నవీన్ కుమార్ అన్నారు. శుక్రవారం జవహర్ నగర్ మున్సిపల్ పరిధిలోని 25వ డివిజన్ చైతన్యపురి కమిటీ హాల్‌లో నిర్వహించిన ప్రజా పాలనలోని వార్డు సభలో మున్సిపల్ కమిషనర్ డాకు నాయక్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ప్రజలందరికి సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. అర్హులైన వారి జాబితాను చదివి వినిపించారు. లిస్టులో మీ పేర్లు లేకపోతే మరల దరఖాస్తు చేసుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులన్నారు.

బాలిక విద్య కోసం కృషి చేసిన మహనీయుడు రాజా బహదూర్ వెంకట్రామిరెడ్డి



- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి
- మల్లాపూర్ ఎలిఫెంట్ చౌరస్తాలో రాజా బహదూర్ వెంకట్రామిరెడ్డి విగ్రహావిష్కరణ

నవతెలంగాణ - చర్లపల్లి

బాలికల విద్య కోసం కృషి చేసిన మహనీయుడు రాజా బహదూర్ వెంకట రామిరెడ్డి రెడ్డి అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం మల్లాపూర్ డివిజన్ ఎలిఫెంట్ సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన రాజా బహదూర్ వెంకట రామ్ రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ.. స్త్రీలకు పురుషులతో పాటు సమాన హక్కులుండాలని ఆకాంక్షించారని తెలిపారు. సమాజ వికాసానికి మూలం స్త్రీలను విద్యాధికులుగా చేయడమే లక్ష్యంగా వారి కోసం పలు విద్యాలయాలను, హాస్టళ్లను స్థాపించారని తెలిపారు. మద్యం నిషేధం కోసం విశేష కృషి చేశారని చెప్పారు.

ఆయన జీవితం అందరికీ ఆదర్శం : కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి

రాజా బహదూర్ వెంకట రామిరెడ్డి జీవితం అందరికీ అదర్శమని, ఆయన విగ్రహం బాలికల సంరక్షణ దినోత్సవం రోజు ఆవిష్కరించడం ఆనందంగా ఉందని కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి అన్నారు. విద్యాలయాలు, హస్టళ్లను స్థాపించి మహిళా సాధికారతకు బీజం వేసాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పావనీరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు నీలంరెడ్డి, రెడ్డి సంఘం అధ్యక్షుడు కాసం రాజీరెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు ధర్మారెడ్డి, రవీందర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, శైలిస్ రెడ్డి, రెడ్డి సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభించిన మల్లారెడ్డి



నవతెలంగాణ-ఘట్కేసర్

ఘట్కేసర్ మున్సిపాలిటీ ఎన్ఎఫ్‌సీ నగర్ రెండో వార్డు కౌన్సిలర్ కొమ్మగొని రమాదేవి మహిపాల్‌గౌడ్ ఆధ్వర్యంలో మున్సిపల్ ప్రత్యేక నిధులు రూ.20 లక్షలతో నిర్మాణం చేయనున్న సీసీ రోడ్డు పనులను ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ పలుగుల మాధవరెడ్డి, కమిషనర్ చంద్రశేఖర్, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షులు బండారి శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్స్ బండారి ఆంజనేయులు, బేతల నర్సింగ్, మాజీ వార్డు మెంబర్స్ వడ్లకొండ శివయ్య, విమల, బీఆర్ఎస్ ప్రెసిడెంట్ జనగామ యాదగిరి రావు, లింగస్వామి, విష్ణువర్ధన్ రెడ్డి, సిరాజ్, సల్ల శివ, ఆంజనేయులు గౌడ్, యాదయ్య, సురేష్, రాజు, కృష్ణ, ఎల్లప్ప, ఐలయ్య యాదవ్, సుబ్బారావు తదితరులున్నారు.

సురక్షితంగా గమ్యం చేరాలంటే డ్రైవర్ కీలకం



- ఘట్కేసర్ ఎస్సై జి.నరసింహ

నవతెలంగాణ-ఘట్కేసర్

ప్రయాణికులు సురక్షితంగా గమ్యం చేరాలంటే డ్రైవర్ పాత్రే కీలక మని ఘట్కేసర్ ఎస్సై జి. నర్సింహ తెలి పారు. శుక్రవారం ఘట్కేసర్ బస్‌స్టేషన్ ఆవరణలో చెంగిచెర్ల డిపో మేనేజర్ కే.కవిత ఆధ్వర్యంలో డ్రైవర్స్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం గా ఎస్సై మాట్లా డుతూ.. ఆర్టీసీ డ్రైవర్‌లు పూర్తిస్థాయిలో శిక్షణ పొంది ఉంటారని, ప్రమాద రహిత డ్రైవర్లు ఆర్టీసీ సంస్థలోనే ఎక్కువ శాతం ఉన్నట్లు తెలిపారు. నిర్లక్ష్యాన్ని వీడి ప్రతిక్షణం అప్రమత్తతతో విధులు నిర్వర్తిస్తే ఎలాంటి ప్రమాదాలు జరగవని ఆయ న తెలిపారు. సెల్ ఫోన్ డ్రైవింగ్, మద్యం తాగి డ్రైవింగ్ చేయటాన్ని పూర్తిగా విస్మరించాలని చెప్పారు. డిపో మేనేజర్ కవిత మాట్లాడుతూ.. వాహ నం ఎక్కిన ప్రతి ఒక్కరూ తమ ప్రాణాలను డ్రైవర్ చేతుల్లో పెడుతున్నట్లే భావిస్తారని, అలాంటి డ్రైవర్ల ప్రాధాన్యతను గుర్తించేందుకు ఏటా జనవరి 24న ఆర్టీసీ డ్రైవర్ల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఏండ్ల తరబడి ఎలాంటి ప్రమాదాలకు గురి కాకుండా బస్సుల ను నడిపిన ఐదుగురు డ్రైవర్లను సన్మానించా రు. రోడ్డు భద్రత వారోత్సవాలపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో అత్యుత్త మ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్(ట్రాఫిక్) చంద్రమౌళి, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్సాహభరితంగా వాలీబాల్ పోటీలు

- మేడిపల్లి మండల ప్రెస్‌క్లబ్ అధ్వర్యంలో జర్నలిస్టులకు ఆటల పోటీలు



నవతెలంగాణ-బోడుప్పల్

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించు కొని మేడిపల్లి మండల ప్రింట్ మీడియా ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం జర్నలిస్టుల కు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను సీనియర్ జర్నలిస్టు ప్రెస్‌క్లబ్ సలహాదారు వీఎస్ఎన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వీఎస్ఎన్ రెడ్డి మాట్లాడుతూ నిత్యం ప్రజా సమస్యలతో పాటు, ఇతర అంశాలపై వార్తా సేకరణలో బిజీగా ఉండే జర్నలిస్టులకు ఆటలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయన్నారు. ఇలాంటి ఆటల పోటీలు నిర్వహించడం మంచి పరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష,కార్యదర్శులు కల్యారి ఎల్లయ్య, చిర్ర శ్రీధర్ రెడ్డి, కోశాధికారి ఎస్.రాము యాదవ్ లతో పాటు క్లబ్ సభ్యులు, పాషా క్రికెట్ అకాడమీ నిర్వహకులు పాషా తదితరులు పాల్గొన్నారు.



దావుస్ పర్యటనను విజయవంతంగా ముగించుకొని రాష్ట్రానికి విచ్చేసిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో స్వాగతం పలికిన జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మాట్ల వినయ్ కుమార్, సేవాదళ్ అధ్యక్షులు గజ్వేల్ శంకర్, నాయకులు కే.రాజు యాదవ్, నాయకం భాస్కర్, సాయి కృష్ణ, బి. రమేష్ చారి తదితరులు ఉన్నారు. -నవ తెలంగాణ - జవహర్ నగర్

ఎవరికి దక్కేనో..?

- మేడ్చల్-మల్కాజిగిరి బీజేపీ రూరల్, అర్బన్ జిల్లా అధ్యక్ష పదవులపై తీవ్ర ఉత్కంఠ
- రేసులో పలువురు నాయకులు
- ఎవరికి వారు ముమ్మర ప్రయత్నాలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

స్థానిక ఎన్నికలకు ముందే బీజేపీ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా రూరల్, అర్బన్ జిల్లా అధ్యక్షులు రానున్నారు. మరో వారం రోజుల్లో పూర్తి స్థాయి అధ్యక్షులను నియమించేందుకు పార్టీ అధిష్టానం కసరత్తు మొదలు పెట్టింది. ఈ రెండు పదవులకు పోటీ ఎక్కువగా ఉండటంతో ఆశావహులు లిస్టును ఇప్పటికే పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జికి చేరింది. రూరల్‌కు ముగ్గురు, అర్బన్‌కు ముగ్గురి పేర్లను షార్ట్ లిస్ట్ తయారు చేశారు. సోమవారం తర్వాత ఏ క్షణమైనా అధ్యక్షుల పేర్లను ప్రకటించే అవకాశం కనిపిస్తుంది.

అధిష్టానంపైనే ఆశలు

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో ఇప్పటికే బీజేపీ మండల, డివిజన్, మున్సిపల్, కార్పొరేషన్ అధ్యక్షులను నియమించింది. ఇప్పుడు జిల్లా అధ్యక్షుల కోసం వేట మొదలు పెట్టింది. ఇందు కోసం సమర్థుడైన నాయకుడి కోసం పార్టీ అధిష్టానం అన్వేషిస్తోంది. ఈ పదవి కోసం చాలా మంది నాయకులు పోటీ పడుతున్నారు. ఎలాగైనా అధ్యక్ష పదవి దక్కించుకోవాలని ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతో ఈ పీఠం ఎవరికి దక్కుతుందో అనే ఉత్కంఠ నెలకొంది. రూరల్, అర్బన్ జిల్లాల అధ్యక్షులు ఎవరనే దానిపై పార్టీ హై కమాండ్ స్పష్టతకు వచ్చినట్టు సమాచారం. ఈ సారి అధ్యక్ష పీఠాన్ని దక్కించుకునేందుకు ఎవరికి వారు వారు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. పార్టీ కోసం పని చేసే వారితోపాటు సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్టు సమాచారం. ఇప్పటికే మండల, డివిజన్, మున్సిపల్, కార్పొరేషన్ అధ్యక్షులను నియమించుకున్న కాషాయం పార్టీ, ఇప్పుడు జిల్లా అధ్యక్షుల నియామకం కోసం సిద్ధమవుతుంది. అయితే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల తర్వాత కొం దరు బీజేపీలో చేరారు. ఎంపీ ఎన్నికల్లో కొత్త, పాత నాయకులు అంతా కలిసి మల్కాజిగిరి పార్లమెంట్ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఇటీవల సైతం కొందరు ముఖ్య నాయకులు సైతం బీజేపీలో చేరారు. ఇప్పటికే అభిప్రాయ సేకరణ పూర్తవగా.. జిల్లా రూరల్, అర్బన్ అధ్యక్ష పదువులు ఎవరికి కట్ట బెట్టాలి అనే విషయంపై పార్టీ అధిష్టానం తీవ్ర కసర్తు చేస్తున్నట్టు సమాచారం.

నేతల మధ్య తీవ్ర పోటీ

బీజేపీ రూరల్, అర్బన్ జిల్లా అధ్యక్ష పదవులపై సీనియర్లు కన్నేశారు. దాదాపు 10 మంది వరకు ఈ పదవులపై ఆశలు పెట్టుకున్నారు. పోటీ ఎక్కువగా ఉండటంతో ఎవరి వారు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. రూరల్ జిల్లా అధ్యక్ష పదవికి 11 మంది నాయకులు దరఖాస్తు చేసుకున్నారు. ప్రస్తుత అధ్యక్షుడు పటోళ్ల విక్రంరెడ్డి సహా జిల్లా నాయకులు, చీర్యాల మాజీ ఉప సర్పంచ్ జిల్లాల తిరుమల్‌రెడ్డి, బుద్ధి శ్రీనివాస్ పటేల్, బోగారం మాజీ ఎంపీటీసీ సింగిరెడ్డి వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ కొమ్మిడి శోభారెడ్డి, కూరపాటి విజయకుమార్ ప్రధానంగా పోటీ పడుతున్నారు. ఇక అర్బన్ అధ్యక్ష పదవికి నందనం దివాకర్, ఖాను ప్రకాష్, డాక్టర్ శిల్పారెడ్డి, అడ్వకేట్ ప్రసన్న శ్రీనివాస్ ముదిరాజ్ పోటీ పడుతున్నారు. జిల్లా ఆవిర్భావం తర్వాత ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలతో ఏర్పడిన బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా పని చేసిన కూకట్‌పల్లి అసెంబ్లీ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు కూడా రేసులో ఉన్నట్టు చర్చ జరుగుతోంది. కాగా జిల్లాకు ఎన్నికల అబ్జర్వర్‌గా కట్ట సుధాకర్, రిటర్నింగ్ అధికారిగా వి.మురళీధర్ వ్యవహరిస్తున్నారు.

శ్రీరామ్ స్పిన్నింగ్ మిల్ కంపెనీలో సీఐటీయూ విజయం



నవతెలంగాణ- మేడ్చల్

మేడ్చల్ మండల పరిధిలోని ఎల్లంపేట గ్రామంలో ఉన్న శ్రీరామ్ స్పిన్నింగ్ మిల్ కంపె నీలో శుక్రవారం జరిగిన యూనియన్ గుర్తింపు ఎన్నికల్లో బీఆర్టీయూపై సీఐటీయూ విజయం సాధించింది. ఈ సందర్భంగా యూనియన్, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎర్ర అశోక్ మాట్లా డుతూ.. ఎన్నికల్లో డబ్బును లెక్కచేయకుండా అత్యధిక మెజారిటీతో గెలిపించిన కార్మికులకు అభినందనలు తెలియజేశారు. గతంలో బీఆర్టీ యూ నాయకత్వం చేసిన కార్మికుల వేతన ఒప్పందం ద్వారా కార్మికులు నష్టపోయారని అన్నారు. అంతకుముందు సీఐటీయూ చేసిన వేతన ఒప్పందంలో ఉన్న అనేక అంశాలను తొలగించారని గుర్తు చేశారు. అగ్రిమెంట్‌ను తగ్గించడంతో కార్మికులు ఈ ఎన్నికల్లో బీఆర్టీయూ ఓడించి సీఐటీయూను గెలిపించా రని పేర్కొన్నారు. సీఐటీయూ ఆధ్వర్యంలో రాబోయే కాలంలో కార్మికుల పక్షాన నిలబడి వారి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. బీఆర్టీయూ నాయకత్వం డబ్బులు పంచి కార్మికులను బెదిరించి అనేక రకాల ప్రలోభాలకు గురిచేసిందని చెప్పారు. అనంతరం మేడ్చల్ ఆర్టీసీ డిపో నుండి అంబేద్కర్ విగ్రహం వరకు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమం లో సీఐటీయూ మండల అధ్యక్షులు నీరుడి దేవేందర్, నాయకులు సుధాకర్ రావు, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మందాపురం నరేష్, యూనియన్ నాయకులు నర్సింగ్ రావు, యాదగిరి, పద్మావతి, బేగం, నాగరాణి, దేవమ్మ, శ్యామ్ రావు, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

బోడుప్పల్‌లో అభివృద్ధిలో 15వ డివిజన్ నెం 1

- కార్పొరేటర్ కొత్త దుర్గమ్మ పాండు గౌడ్
- రూ. 4 కోట్ల నిధులతో నూతనంగా అభివృద్ధి పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-బోడుప్పల్

బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని 15వ డివిజన్ అభివృద్ధిలో నెంబరు వన్ స్థానంలో ఉంటుందని డివిజన్ కార్పొరేటర్ కొత్తదుర్గమ్మ పాండు గౌడ్ అన్నారు. శుక్రవారం కార్పొరేషన్ లో పలు అభివృద్ధి పనులకు మేయర్ తోటకూర అజయ్ యాదవ్, డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్, బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల నర్సింహారెడ్డి పాల్గొని శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కొత్త దుర్గమ్మ పాండు గౌడ్ మాట్లాడుతూ.. 15వ డివిజన్ ప్రజల ఆకాంక్షల మేరకు మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని తెలిపారు. మేయర్ తోటకూర అజయ్ యాదవ్ సారథ్యంలో సుమారు రూ. 4కోట్లకు పైగా నిధులతో డివిజన్ పరిధిలో ని అన్ని కాలనీలలో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రయినేజీలు, మంచినీటి పైప్లైన్లు ఏర్పాటు చేస్తున్నామని, త్వరలోనే పనులు పూర్తి చేస్తామ న్నారు. అనంతరం కొత్త కిషోర్ గౌడ్ మాట్లాడు తూ.. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో వచ్చే నాలుగున్నర ఏండ్లలో 15వ డివిజన్‌ను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. మేయర్‌కు, పాలకవర్గ సభ్యులకు, కాంగ్రెస్ శ్రేణులకు డివిజన్ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కొత్త చందర్ గౌడ్, కో ఆప్షన్ సభ్యులు బ్రహ్మన్న గౌడ్, మున్సిపల్ అధికారులు వివిధ డివిజన్ల అధ్యక్ష కార్యదర్శులు, నాయకులు, తదితరులున్నారు.

రోడ్డు ఆక్రమించి నిర్మించిన అక్రమ కట్టడాలను కూల్చేస్తాం



- హైడ్రా డీసీపీ రామ్ రెడ్డి
- చిన్మయ్ (మార్గ్) రోడ్డు ఆక్రమణలు పరిశీలించి, మార్కులను వేసిన హైడ్రా అధికారులు
- మార్కులపై అభ్యంతరం వ్యక్తం చేసిన ఇండ్ల బాధితులు

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

రోడ్డును ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన వాటిని కూల్చేస్తామని హైడ్రా డీసీపీ రామ్‌రెడ్డి అన్నారు. గౌతమ్ నగర్ డివిజన్ మిర్జాలగూ డలోని చిన్మయ్ మార్గ్ రోడ్డు ఆక్రమణలపై హైడ్రా అధికారులు శుక్రవారం రోడ్డు విస్తీర్ణాన్ని పరిశీలించి, మార్కులను ఏర్పాటు చేశారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కొందరు స్థానికులు హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు రోడ్డు ఆక్రమణలపై ఫిర్యాదు చేయడంతో హైడ్రా డీసీపీ రామిరెడ్డి, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆదిత్య గౌడ్‌లు మల్కాజిగిరి సర్కిల్ టీపీఓ సంగీత తో కలిసి రోడ్డు ఆక్రమణలపై చిన్మయి మార్గ్ రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా ఇండ్ల బాధితులు హైడ్రా అధికారులతో రోడ్డు మార్కు లపై అభ్యంతరం వ్యక్తం చేశారు. జీహెచ్ఎంసీ నిర్మాణ అనుమతులు తీసుకున్న ట్టు వాదించారు. అనంతరం డీసీపీ మాట్లాడు తూ మాస్టర్ ప్లాన్ ప్రకారం 60 ఫీట్ల రోడ్డుకు, సెట్ బ్యాక్ నిబంధన పాటించారా అని, బాధితుల ను ప్రశ్నించగా, అనుమతులు ఉన్నట్టు వారు సమాధానం ఇచ్చారు. 30 ఫీట్ల రోడ్డుతో నిర్మాణాలు చేశారా, ఇల్లు నిర్మించుకున్నారని మళ్లీ ప్రశ్నించారు. ఆ విషయంతో మాకు సంబంధం లేదని, కమిషనర్ రంగనాథ్ ఆదేశాల మేరకు రోడ్డు ఆక్రమణకు గురైందా లేదా, అనేది మాత్రం పరిశీలిస్తామన్నారు. 30 ఫీట్ల రోడ్డుకు పర్మిషన్ ఇచ్చిన జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులను ప్రశ్నించాలని ఇండ్ల బాధితులకు సూచించారు. రోడ్డు ఆక్రములకు గురైన ప్రాంతాల్లోని ఐదు బిల్డింగుల గురించి మొత్తం తెలుసునని, వాటికి సంబంధించిన అన్ని రికార్డులు తమ దగ్గర ఉన్నట్లు బాధితులకు వివరించారు. మాస్టర్ ప్లాన్ ప్రకారం ఇంటి పర్మిషన్లు, కోర్టు అంశాలకు సంబంధించిన పత్రాలు ఉన్నట్టు, కొత్తగా వాటి గురించి మాకేం చెప్పొద్దని, భవనాలు నిర్మించుకునెందుకు, అనుమతులు తీసుకునే ముందు మాస్టర్ ప్లాన్ 60 ఫీట్లు రోడ్డు గురించి, ఇతర నిబంధనల గురించి ఎందుకు తెలుసు కోలేదన్నారు. ఆక్రమణలకు సంబంధించిన అన్ని వివరాలు, ఫోటోలు తీసుకోవాలని టీపీఓ సంగీతకు ఆదేశించారు. రోడ్డు మధ్యలో నుంచి మీటర్ పెట్టి 60 ఫీట్ల రోడ్డు ఉందా లేదా.. ఎంత మేరకు ఆక్రమణకు జరిగాయని నిర్ధారణ కోసం కొలతలు తీశారు. మాస్టర్ ప్లాన్ ప్రకారం 60 ఫీట్ల రోడ్డు ఆక్రమణలకు సంబంధించి అక్రమ చేసిన ప్రాంతంలో షెడ్లు, ప్రహరీ గోడలు, తదితర నిర్మాణాలు ఏమి ఉన్నాయో, నమోదు చేసుకోవాలని టీపీఓకు సూచించారు.

గణతంత్ర దినోత్సవం రోజున ప్రతి చోటా అంబేద్కర్ ఫోటో పెట్టాలి

నవతెలంగాణ-కీసర



జనవరి 26న గణతంత్ర్య దినోత్సవం రోజున జాతీయ జెండా ఎగుర వేసే ప్రతీ చోట అంబేద్కర్ ఫోటో పెట్టాలని కీసర తహశీల్దార్ అశోక్ కుమార్‌కు కీసర మండల మాదిగ రిజర్వేషన్ పోరాట సమతి, కీసర మండల అంబేద్కర్ సంఘాలు నాయకులు వినతిపత్రం అందజేశారు. కీసర మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలల్లో, పాఠశాలల్లో, స్వచ్ఛంద సంస్థల్లో, అన్ని గ్రామాల్లో అంబేద్కర్ చిత్రపటం (ఫోటో) ఉంచి జెండా అవిష్కరణ చేయలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఎమ్మార్పీఎస్ ,అంబేద్కర్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు దుస్తులు పంపిణీ



నవతెలంగాణ - పోచారం

పోచారం మున్సిపల్ పరిధిలోని ప్రతాప సింగారం, కచావని సింగారం, చౌదరిగూడ, వెంకటాపురం, కొర్రెముల గ్రామాల్లో 210 మంది మున్సిపల్ కార్మికులకు మున్సిపల్ చైర్మెన్‌బోయపల్లి కొండల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వీరారెడ్డితో కలిసి శుక్రవారం దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈ మహిపాల్, శానిటర్ ఇన్‌స్పెక్టర్ వాణి, నాయకులు అకిటి బాల్‌రెడ్డి, మున్సిపల్ సిబ్బంది, సాయితేజ, సూపర్‌వైజర్లు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ధీరావత్ శ్రీను నాయక్‌కు సన్మానం



నవతెలంగాణ-కాప్రా

ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ మేడ్చల్,మల్కాజ్గిరి జిల్లా నూతన అధ్యక్షులు ధీరావత్ శ్రీను నాయక్‌ను పలువురు నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు ఇస్లావత్ హరి నాయక్, ఫకీర నాయక్, భీమా నాయక్, లింగం నాయక్, రెడ్యా నాయక్, మీటీయ నాయక్, కిషన్ నాయక్, సురేష్ నాయక్, రాజు నాయక్, తదితరులున్నారు.

బ్రహ్మోత్సవాలకు రావాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి ఆహ్వానం



నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ మంగాపురం శ్రీశ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో జరిగే బ్రహ్మోత్సవాలకు రావాలని ఆలయ కమిటీ సభ్యులు, ఈవో రవీందర్‌రెడ్డి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్‌ల ను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. కార్యక్రమంలో సుధాకర్ గుప్తా, మురళి చారి తదితరులున్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



- నెమలి అనిల్ కుమార్

నవతెలంగాణ - చర్లపల్లి

ప్రజా ప్రభుత్వంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యమని నెమలి అనిల్ కుమార్ అన్నారు. శుక్రవారం ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల జారీ ప్రక్రియ కోసం చేపట్టిన సర్వేలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వంలో పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. ప్రతి పేదింటి కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డు అందుతుందని భరోసా కల్పించారు. రేషన్‌కార్డుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, ప్రజలు ఆందోళన చెందకుండా వార్డు సభల్లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్
శనివారం | జనవరి 25, 2025 | www.navatelangana.com

రాష్ట్రస్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్‌లో స్పందనకు ద్వితీయ ర్యాంక్..



- అభినందించిన డీఈఓ ఐ.విజయకుమారి

నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్ర స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్‌లో జీడిమెట్ల జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న డి.స్పందన ద్వితీయ ర్యాంక్ సాధించారు. ఈ సందర్భంగా శుక్రవారం గైడ్ టీచర్ ఎస్.అరుణ జ్యోతి, సోషల్ ఫోరమ్ జిల్లా గౌరవాధ్యక్షులు మదన్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బి.మరియా రాణి మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా విద్యాశాఖ అధికారి ఐ.విజయ కుమారిని గౌరవ పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీఈఓ విద్యార్థిని అభినందించారు.

హిందూ ముస్లింలు సోదర భావంతో మెలగాలి



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

హిందూ ముస్లింలు సోదర భావంతో మెలగాలని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి సొంటిరెడ్డి పునారెడ్డి అన్నారు. శుక్రవారం గాజులరామారం డివిజన్ పరిధి సుభాష్ చంద్రబోస్ నగర్‌లో మైనారిటీ నాయ కులు సయ్యద్ సలాం ఏర్పాటు చేసినటువంటి 10వ సంధల్ గంధోత్సవం వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై ముస్లింలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీధర్ వర్మ,అహ్మద్, అబీద్, బలరాం, వాసిం, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినీని వేధించిన మల్లారెడ్డి కళాశాల లెక్చరర్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

ఎంబీఏ చదువుతున్న విద్యార్థికి చదువు చెప్తున్న లెక్చరర్ అసభ్యకరమైన మెసేజ్‌లు పెడుతూ లైంగికంగా వేధిస్తున్న ఘటనపై పేట్ బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితురాలు మైసమ్మ గూడ మల్లారెడ్డి మేనేజ్‌మెంట్ కళాశాలలో చదువుతూ.. కళాశాలకు చెందిన ఉమెన్స్ హాస్టల్‌లో ఉంటుంది. ఆమెకు ఎంబీఏ ఫ్యాకల్టీగా వ్యవహరిస్తున్న స్వామి అనే లెక్చరర్ ఈనెల 21న రాత్రి సమయంలో అసభ్యకరమైన వాట్సాప్ మెసేజ్‌లు పెట్టి వేధించాడు. ఈ విషయాన్ని సదరు విద్యార్థిని మేనేజ్‌మెంట్ దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోవడంతో.. పేట్ బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. వాట్సాప్ మెసేజ్‌ల ద్వారా సెక్సువల్ సంక్షిప్త మెసేజ్‌లు పెట్టి వేధిస్తున్న లెక్చరర్‌పై కళాశాల మేనేజ్‌మెంట్ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నదని పేర్కొంటూ. విద్యార్థిని లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్టుగా తెలుస్తోంది. ఇటీవలనే సీఎంఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఉమెన్స్ హాస్టల్‌లో ఉన్న బాత్రూంలలో విద్యార్థుల వీడియోలు తీసిన ఘటన మరువకముందే మల్లారెడ్డి మేనేజ్‌మెంట్ కళాశాలలో ఏకంగా ఓ లెక్చరర్ విద్యార్థినిని వేధించడం కలకలం రేగుతోంది.

మానవాళి మనుగడకు మొక్కే శ్రీరామ రక్ష



- కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

నవతెలంగాణ-కూకట్‌పల్లి

మానవాళి మనుగడకు మొక్కే శ్రీరామ రక్ష, సమస్త జీవ కోటికి ప్రాణ ధారం మొక్కలు అని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. శుక్రవారం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఉషముళ్ళపూడి ప్రధాన రహదారిలో, ఉన్న డివైడర్‌పై మొక్కలు నాటుతున్న కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మానవాళి మనుగడకు మొక్కే శ్రీరామ రక్ష అని, సమస్త జీవ కోటికి ప్రాణధారం మొక్కలు అన్నారు. అడవుల శాతం పెంచే లక్ష్యం మేరకు మొక్కలు నాటాలి-వాటిని కాపాడాలని తెలిపారు. ఖాళీ స్థలాలు, రోడ్లకు ఇరువైపులా, అన్ని రకాల అనువైన ప్రదేశాలను గుర్తించి మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అన్నారు. మన భావితరాలు బాగుండాలంటే, ప్రకృతిని కాపాడి పచ్చదనాన్ని వారికి బహుమతిగా అందించాలని తెలియచేసారు. ప్రతిఒక్కరూ మొక్కలు నాటడంతో పాటు సంరక్షణ బాధ్యతలు తీసుకోవాలని సూచించారు. భవిష్యత్ తరాలకు మంచి వాతావరణాన్ని అందించాలని తెలియచేసారు. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మా రెడ్డి, శివరాజ్ గౌడ్, పోశెట్టిగౌడ్, రవీందర్, యుబిడి సూపర్వైజర్ నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

కేపీటీ టెస్ట్‌లో శ్రీ చైతన్య విజయకేతనం



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి వివేకానంద నగర్‌లోని, శ్రీ చైతన్య పాఠశాలలో జరిగిన నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్ (కేపీటి) లెవెల్ 2లో మొత్తం 86 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అందులో విద్యార్థులందరూ ఉత్తీర్ణత సాధించగా.. వారిలో 20 మంది విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతి రావడం జరిగింది. ఈ సందర్భంగా.. పాఠశాల ప్రిన్సిపాల్ సూర్యకళ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడంతో పాటు వారు భవిష్యత్లోనూ, ఏదైనా సాధించగలమనే ఆత్మస్థైర్యం వారికి కలుగుతుందని అన్నారు. విద్యార్థులలోని సృజనాత్మకతను ప్రతిభను విద్యార్థి దశలోనే వెలికి తీయడం ద్వారా వారు జీవితంలో ఏదైనా సాధించగలరు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం శివరామకృష్ణ, ఆర్‌పి.పద్మజ, కో-ఆర్డినేటర్ మురళీ కృష్ణ, సీఏఎం బ్యాచ్ ఇన్‌చార్జి శ్రీకాంత్, డీన్ రామకృష్ణ, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులను అభినందించారు.

మున్సిపల్ కార్పొరేషన్ పాలకవర్గ చివరి సమావేశం



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజా ప్రతినిధుల పదవీకాలం ముగియనున్న నేపథ్యంలో శుక్రవారం పాలకవర్గ సాధారణ సర్వసభ్య సమావేశం మేయర్ గోపాల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఎల్ఏ కేపీ వివేకానంద గౌడ్ హాజరు కాగా, మేయర్‌తో పాటు నీల గోపాల్ రెడ్డి, డిప్యూటీ మేయర్, ధనరాజ్ యాదవ్ ,కమీషనర్ సాబేర్ అలీ, ప్రజాప్రతినిధులు అధికారులతో కలిసి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కార్పొరేషన్ పాలక వర్గం ఆఖరి సాధారణ సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ 33 డివిజన్‌లో నిర్మించిన అభివృద్ధి పనులు, కావల్సిన మౌలిక సదుపాయాలు, వసతులు, వాటి బడ్జెట్ కేటాయింపులు, పెండింగ్‌లో ఉన్న పలు అభివృద్ధి పనులు, వాటి పూర్తి,అదే విధంగా నెలకొన్న పలు సమస్యలు వాటి పరిష్కారం, వంటి పలు కీలక అంశాలపై ప్రజాప్రతినిధుల సలహాలు సూచనలతో కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎన్ఎంసీ కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, ఆయా విభాగాల అధికారులు, పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రొడక్షన్ హౌస్, వీఎఫ్ఎక్స్ యానిమేషన్ స్టూడియో ప్రారంభం



నవతెలంగాణ-సిటీబ్యూరో

గచ్చిబౌలిలో కొత్త ప్రొడక్షన్ హౌస్, వీఎఫ్ఎక్స్ యానిమేషన్ స్టూడియోను 'ఫన్ మోజీ' టీం ఏర్పాటు చేయగా, సినీనటుడు అబ్బవరం మన్వంతర మోషన్ పిక్చర్స్, డెమీగాడ్ క్రియేటివ్స్‌ను ప్రారంభించారు. 'ఫన్ మోజీ' అంటూ యూ ట్యూబ్‌లో అందరినీ నవ్వించే టీం ఇకపై సినిమాలతో ప్రేక్షకుల్ని మెప్పించేందుకు రెడీ అయ్యింది. మన్వంతర మోషన్ పిక్చర్స్ మీద కొత్త ప్రాజెక్టులను ప్రారంభించబోతోన్నారు. అంతే కాకుండా డెమీ గాడ్ క్రియేటివ్స్ అంటూ వీఎఫ్ఎక్స్ సంస్థను కూడా ప్రారంభించనున్నారు. మన్వంతర మోషన్ పిక్చర్స్ అనే ఈ కొత్త ప్రొడక్షన్ హౌస్‌లో ఆల్రెడీ ఓ సినిమాను ప్రారంభించినట్టు టీం తెలిపింది. ఈ క్రమంలో ఫన్ మోజీ టీం మీడియా ముందుకొచ్చింది. ఈ సందర్భంగా నిర్వాహకులు సుశాంత్ మహన్, హరీష్, సంతోష్, సుధాకర్‌రెడ్డి, సాత్విక్ మీడియాతో ముచ్చటించారు. సుశాంత్ మహన్ మాట్లాడుతూ 'యూట్యూబ్‌లో మా ఫన్ మోజీకి మిలియన్ల సబ్ స్క్రైబర్లు, బిలియన్ల వ్యూస్ వచ్చాయి. మా అందరినీ ఎంతగానో ఆదరించారు. ఇక ఇప్పుడు మేం సినిమా ప్రొడక్షన్‌లోకి కూడా రాబోతోన్నాం. దాంతో పాటుగా వీఎఫ్ఎక్స్ సంస్థను కూడా లాంచ్ చేయబోతోన్నాం. ఆల్రెడీ మా వీఎఫ్ఎక్స్ సంస్థ డెమీ గాడ్ క్రియేటివ్స్ కిరణ్ అబ్బవరం దిల్ రూబా సినిమా కోసం పని చేస్తోంది. మేం ముగ్గురిగా ప్రారంభించిన ఈ సంస్థలో ఇప్పుడు 40 మందికి పైగా ఉన్నాం. యూ ట్యూబ్‌లో మా అందరినీ ఆదరించినట్టుగానే సినిమాల్లోనూ మా అందరినీ ఎంకరేజ్ చేయాలని కోరుతున్నాం. వీఎఫ్ఎక్స్ విషయంలో మన టాలీవుడ్ స్టాండర్డ్స్‌ని పెంచాలని అనుకుంటున్నాం. ముమ్మందు ఇతర సంస్థలతోనూ కలిసి పని చేయాలని అనుకుంటున్నాం' అని అన్నారు.

పట్టుదలతో చదివితే బంగారు భవిష్యత్తు



- కార్పొరేటర్ కొలుకుల జగన్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

విద్యార్థులు చిన్ననాటి నుంచే కష్టపడి చదివితే బంగారు భవిష్యత్తు ఉంటుందని జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ సూచించారు. శుక్రవారం డివిజన్ పరిధి శ్రీనివాస్ నగర్‌లో గల నవోదయ ఉన్నత పాఠశాల వార్షికోత్సవ వేడుకలు విద్యార్థుల కేరింతల నడుమ ఉల్లాసంగా ఉత్సాహంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ట్రస్మా జిల్లా ప్రతినిధి పి.శివయ్య, పాఠశాల చైర్మెన్ కరస్పాండెంట్ కాసర్ల గిరితో జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్య తోపాటు క్రీడల్లో రాణిస్తూ దేశ ప్రతిష్ట ఇనుమడింపజేయాలని ఆకాంక్షించారు. విద్యార్థుల మనోభావాలకనుగుణంగా తల్లిదండ్రులు అన్ని విధాలుగా ప్రోత్సహించాలన్నారు.మేడ్చల్ జిల్లా ట్రస్మా ప్రతినిధి పి.శివయ్య మాట్లాడుతూ విద్యార్థి తలుచుకుంటే అసాధ్యాన్ని సుసాధ్యం చేయగలరని ఆ దిశగా వారు ముందడుగు వేయాలన్నారు. పాఠశాల చైర్మెన్ కరస్పాండెంట్ కాసర్ల గిరి మాట్లాడుతూ గత మూడున్నర దశాబ్దాలుగా పేద మధ్యతరగతి విద్యార్థులకు ఫీజులలో ప్రత్యేక రాయితీలు కల్పిస్తూ వారిలోని దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీస్తూ ఉజ్వల భవితకు బాటలు వేస్తున్నామన్నారు.అనంతరం విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులని అలరించాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, పలు పాఠశాలల కరస్పాండెంట్లు, అధ్యాపక బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

'టీవీఆర్ సత్యవాణి విద్యానికేతన్'లో వెజిటేబుల్ డే..



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

"టీవీఆర్ సత్యవాణి విద్యానికేతన్" ఎస్.ఆర్. నాయక్ నగర్ స్కూల్‌లో టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ అకాడమిక్ డైరెక్టర్ శ్రీమతి దీప్తి రెడ్డి ఆధ్వర్యంలో.. శుక్రవారం "వెజిటేబుల్ డే "ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తమ పాఠశాలలో కూరగాయల పోషక విలువల గురించి సరదాగా తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులు కూరగాయలపై రైమ్స్ పఠించారు. కూరగాయల ప్రాముఖ్యత గురించి వారు చక్కగా చెప్పారు. నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ చిన్నారులు కూరగాయల వేషధారణతో వాటి ప్రత్యేకతలను వివరిస్తూ.. ఏ కూరగాయలలో ఎటువంటి విటమిన్స్, ప్రోటీన్స్ ఉంటాయో తెలుపుతూ చూపర్లను ఎంతగానో ఆకట్టుకున్నారు. తిలకించడానికి వచ్చిన తల్లిదండ్రులు గర్వంతో ఉప్పొంగిపోయారు. తమ పిల్లలలో దాగి వున్న నైపుణ్యతను వెలికి తీసిన అధ్యాపకులకు కృతజ్ఞత భావాన్ని తెలిపారు. టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ కరస్పాండెం ట్ శ్రీమతి టి.అరుణ కుమారి మాట్లాడుతూ.. పిల్లలకు కూరగాయలు అందించడం చాలా ముఖ్యం. విటమిన్ - ఎ, విటమిన్ - బి, విటమిక్ - సి , విటమిన్ - డి వంటి వెజిటేబుల్స్‌ని చిన్ననాటి నుంచి తమ పిల్లల కు అందించాలని తల్లిదండ్రులకు సూచించారు. కూరగాయలు పోషకాలతో నిండి ఉంటాయి, పెరుగుదలకు అభివృద్ధికి సహాయపడతాయి. కూరగాయలను పిల్లల ఆహారంలో చేర్చడం వల్ల వారి రోగ నిరోధక శక్తి పెరిగి ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు చిన్నారులు పాల్గొన్నారు. చక్కటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన చిన్నారులను ఉపాధ్యాయులను టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ టి. వంశీకృష్ణ రెడ్డి, టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మెన్ టి కోటి రెడ్డి అభినందించారు.

ప్రయివేటు ఆస్పత్రుల దోపిడీకి అడ్డుకట్ట వెయ్యాలి



- సీపీఐ నియోజకవర్గం కార్యదర్శి ఈ.ఉమామహేష్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

మహానగరంలోని సరూర్ నగర్, కొత్తపేట్ ప్రాంతంలోని అల్కానందా హాస్పిటల్‌లో వెలుగు చూసిన కిడ్నీ రాకెట్ దోపిడీ ఇది వైద్యవృత్తికే తీరని కలంకమని సీపీఐ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కార్యదర్శి ఈ.ఉమామహేష్ విమర్శించారు. ఈ ఘటన నిరసిస్తూ శుక్రవారం సీపీఐ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో ఐడీపీఎల్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో,నగరంలో ప్రయివేటు, కార్పొరేట్ ఆస్పత్రులు ప్రభుత్వాన్ని గాని, ప్రజలను కానీ లెక్కచేయకుండా ప్రతి చిన్న జబ్బుకు కూడా లక్షల రూపాయలు వసూలు చేసుకుంటూ.. ప్రజలను ఆర్థికంగా దోపిడీ చేస్తున్న సందర్భాలు నిత్యం మన ముందు కనిపిస్తూనే ఉన్నాయన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వము, ప్రభుత్వ అధికారులు, ఆయా ఆస్పత్రి యాజమాన్యాలపై ప్రేమను చూపిస్తూ.. మోసపోయిన ప్రజలను పట్టించుకోవట్లేదని కార్పొరేట్ మోసాలపై పైమండిపడ్డారు. దాని పర్యావసరమే సరూర్ నగర్, కొత్తపేట్ అలకానంద హాస్పిటల్లో కిడ్నీ దందాల వ్యవహారం వెలుగు చూసిందన్నారు. దీనికి ప్రధాన కారణం వైద్యాధికారుల పర్యవేక్షణ లేకపోవడమేనని అధికా రుల తీరుపై మండిపడ్డారు. కావున అన్ని ఆస్పత్రులను ప్రభుత్వం నియంత్రణలోకి తీసుకోవాలని సీపీఐగా డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో అన్ని ప్రాంతాలలో ప్రయివేట్ ఆస్పత్రిలో చేస్తున్నటువంటి దోపిడీపై సీపీఐ నేతృత్వంలో పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు స్వామి, వి.హరినాథ్, నరసయ్య, ఎమ్మెస్ రెడ్డి, ఇమామ్, వంశీ, సామెల్, యాదగిరి, మహేష్, మజ్జగిరి, కృష్ణ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్రం క్రీడలకు అత్యంత ప్రాధాన్యతనిస్తుంది



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య తర్వాత క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హరి వర్ధన్ రెడ్డి, కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్ పేర్కొన్నారు. కేపీహెచ్‌బీ కల్చరల్ వెల్ఫేర్ అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి వాలీబాల్ టోర్నమెంట్ కేపీహెచ్‌బీ లోని రమ్య గ్రౌండ్‌లో శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హరివర్ధన్ రెడ్డి, బండి రమేష్ హాజరై టోర్నమెంట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక వికాసంతో పాటు శారీరక దృఢత్వానికి కూడా తోడ్పడతాయని అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో ఇలాంటి టోర్నమెంట్లు జరగాలని ఆకాంక్షించారు. క్రీడాకారులను పరిచయం చేసుకొని అభినందించారు.

వైద్యాధికారులతో డీఎంహెచ్ఓ సమీక్ష



నవతెలంగాణ-సిటీబ్యూరో

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ టి.రఘునాథస్వామి మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని అన్ని బస్తీ దవాఖానల్లోని వైద్య అధికారులతో కలెక్టరేట్‌లోని డీఎంహెచ్ఓ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బస్తీ దవాఖానాల రోజువారీ ఔట్ పేషెంట్ లెక్క, ప్రస్తుతం ఉన్న హైపర్‌టెన్షన్, డయాబెటిస్ మెల్లిటస్ కేసుల సంఖ్య, ఫాలో అప్ కేసుల సంఖ్య, బస్తీ దవాఖానలో పరీక్షించిన నమూనాల సేకరణల సంఖ్య, టీ హబ్‌కు పంపిన నమూనాల సంఖ్య, మందుల నిల్వల వివరాలు, ఈసీజీ యంత్రాలు, వైద్యాధికారుల పనితీరు, సమస్య పాలన ప్రజలకు అన్ని సేవలు అందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డివిజన్ ఉప జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శోభారాణి, అధికారులు, జిల్లా కార్యక్రమ అధికారులు డాక్టర్ శ్రీదేవి, జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమం అధికారి డాక్టర్ గీతా ప్రసాద్, ఏఎం డాక్టర్ పద్మావతి, తెలంగాణ డయాగ్నోస్టిక్స్ మినీ హబ్స్ డాక్టర్ కౌశిక్ - ఏపీఓ, ఎన్సీడీ పాల్గొన్నారు.

మాధవిని సన్మానించిన మాజీ ఎమ్మెల్యే..



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్‌లో మాజీ ఎమ్మె ల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నివాసం వద్ద కొంపల్లి మున్సిపల్ పట్టణ నూతన మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు చల్ల మాధవి గోపాల్ రెడ్డిని శాలువాతో సన్మానించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ రోజువారి కార్యక్రమంలో భాగంగా.. తన నివాసం వద్దకు వచ్చిన ప్రజల సమస్యలు విని వాటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లేబర్ సెల్ ప్రెసిడెంట్ కందడి సుదర్శన్ రెడ్డి, కొంపెల్లి పట్టణ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బి.ప్రశాంత్ గౌడ్, మాజీ సర్పంచ్ జీమ్మీ దేవేందర్, గోపాల్ రెడ్డి, గుంజ శ్రీనివాస్, బండి శ్రీనివాస్ గౌడ్, ఐలయ్య గౌడ్, కావలి గోపాల్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో క్రియాశీల నాయకుడు పరిటాల రవి..

దుండిగల్: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని నిజాం పేట్‌లో పరిటాల రవి 20వ వర్ధంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై పరిటాల రవి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పరిటాల రవి మంత్రిగా ఉన్న సమయంలో వారు ప్రజలకు చేసిన సేవలు గొప్పవని కొనియాడారు. అలాగే పేద ప్రజలకు అండగా నిలిచిన ప్రజా నాయకుడు పరిటాల రవి అన్నారు. వారి సేవలు ఎల్లప్పుడూ ప్రజల మధ్యలో మెదులుతాయి పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ జెట్టి కుసుం కుమార్, టీపీసీసీ జనరల్ సెక్రటరీ నర్సిరెడ్డి భూపతిరెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజవర్గం ఇన్‌చార్జి హనుమంత్ రెడ్డి, కూకట్‌పల్లి నియోజవర్గం ఇన్‌చార్జి బండి రమేష్, బండి శ్రీనివాస్ గౌడ్, పులి సందీప్, మోతి శ్రీనివాస్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



"ఐరిస్ ఫ్లోరెట్స్ వరల్డ్ స్కూల్" 10వ వార్షికోత్సవం



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

ఎంతోమంది విద్యార్థులను " ఐరిస్ ఫ్లోరెట్స్ వరల్డ్ స్కూల్ "ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దిందని సంస్థ చైర్మెన్ శ్రీ శిరీష్ తుర్లపాటి అన్నారు. శుక్రవారం సూరారం ఐరిస్ ఫ్లోరెట్స్ వరల్డ్ స్కూల్‌లో 10వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంస్థ చైర్మెన్ శ్రీ శిరీష్ తుర్లపాటి విచ్చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు సంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. సంస్థ 10 ఏండ్ల ప్రస్థానాన్ని ఒక ప్రత్యేక డాక్యుమెంటరీను ప్రదర్శన ద్వారా వివరించారు. ఇందులో స్కూల్ విజయాలను, ఆవిర్భావం నుండి ఇప్పటి వరకు సాధించిన ప్రగతిని తెలియజేసింది. ఈ సందర్భంగా చైర్మెన్ శిరీష్ తుర్లపాటి మాట్లా డుతూ.. ఈ 10వ వార్షికోత్సవం జరుపుకోవడం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యా యులతో విద్యార్థులకు మెరుగైన, నాణ్యమైన విద్యను అందించి ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తు న్నామని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువును కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలని సూచించారు. విద్యార్థులు చిన్ననాటి నుంచి ప్రణాళిక బద్ధంగా చదివితే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుతారన్నారు. ఈ విజయంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థుల పాత్ర అమూల్యం" అని పేర్కొన్నారు. డైరెక్టర్ రాధిక తుర్లపాటి, ప్రిన్సిపాల్ తులసి కుమారి నంద, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

బిక్స్ డిపార్ట్‌మెంట్‌లో అవినీతిపై విచారణ జరపాలి



- స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం సభ్యులు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

బిక్స్ డిపార్ట్‌మెంట్లో జరుగుతున్న అవినీతిపై పూర్తిస్థాయి సమగ్ర విచారణ జరపాలని స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం సభ్యులు డిమాండ్ చేశారు. శుక్రవారం స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం, జేఎన్‌టీయూహెచ్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో.. పరిపాలన భవనం ముందు బిక్స్ డిపార్ట్‌మెంట్‌లో జరుగుతున్న అవినీతిపై, నిన్న వాటాలు పంచుకుంటున్న సమయంలో జరిగిన గొడవకు సంబంధించిన ఆడియో రికార్డింగ్ లపై పూర్తి స్థాయి సమగ్ర విచారణ జరపాలన్నారు. ఆర్ఎస్ క్యూ 1 నీ వెంటనే బాయ్స్ హాస్టల్‌గా కన్వర్ట్ చేసి అర్హులైన ప్రతి విద్యార్థికి హాస్టల్ సదుపాయం కల్పించాలని, హౌస్ కీపింగ్ ఉద్యోగుల జీతాలను పెంచాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. తదనంతరం చర్చలకు ధర్నా వద్దకు వచ్చిన అధికార బృందానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు రాహుల్ నాయక్, శివకృష్ణ మాట్లాడుతూ బిక్స్ డిపార్ట్‌మెంట్‌లో గత ఆరు నెలలుగా పర్సంటేజీల వారిగా ముడుపులు తీసుకుంటు, పని చేస్తున్నారని విశ్వవిద్యాలయమంతా కోడై కూస్తున్నదని, ఆయా వాటాలు పంచుకునే క్రమంలో బయటపడ్డ ఆడియో రికార్డింగ్‌లపైన విచారణ జరపాలన్నారు. ఆయా ముడుపుల్లో కొంత వాటా ఒక ప్రొఫెసర్ సహాయంతో గతంలో ఇన్‌చార్జి వైస్ ఛాన్సలర్‌గా పని చేసినటువంటి ఐఏఎస్ అధికారికి సైతం అందాయని వస్తున్న ఆరోపణలపై సైతం న్యాయ విచారణ జరపాలన్నారు. ప్రతి పనిలో కూడా అవినీతికి పాల్పడుతున్నారని, తమకు నచ్చిన పర్సంటేజ్ ఇచ్చిన వారి యొక్క సంస్థలను మాత్రమే టెండర్లలో సైతం టెక్నికల్‌గా అప్రూవ్ చేస్తున్నారన్నారు. వారికి ముందస్తు సమాచారాన్ని ఇచ్చి, టెండర్ ఎంతకూ వేయాలో తగిన బిడ్ అమౌంట్ వారికి చెప్పి వేయిస్తున్నారని, విశ్వవిద్యాలయమంతా కోడై కూస్తున్నదని కావున వెంటనే బిక్స్ డిపార్ట్‌మెంట్‌లో జరుగుతున్న అవినీతిపై పూర్తిస్థాయి విచారణ జరపాలన్నారు. బిక్స్ డిపార్ట్‌మెంట్ అధికారుల సహాయంతోనే కొంతమంది కోర్సులు ముగిసినటువంటి, డిగ్రీలు పొందినటువంటి వ్యక్తులు సైతం ఆర్ఎస్ క్యూ1 లోనే తిష్ట వేసి ఉంటున్నారని, వెంటనే వారిని ఖాళీ చేయించాలని, అందులోని కొంత మందికి ఇప్పటికీ కూడా ఒక్కొక్క వ్యక్తికి 50 వేల నుంచి 70 వేల వరకు ఫీజులు చెల్లించకుండా ఉంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే ఆర్ ఎస్ క్యూ వన్ ని ఖాళీ చేయించి వెంటనే దాన్ని బాలుర వసతి గృహం గా కన్వర్ట్ చేసి అర్హులైన గ్రామీణ విద్యార్థులకు వసతి గృహ సదుపాయాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. హౌస్ కీపింగ్ ఉద్యోగులకు సైతం జీతాలను పెంచాలని పదేపదే విన్నవించినప్పటికీ, ఆ పరిస్థితిపై ఎటువంటి చర్యలు ప్రారంభించలేదు అని, వీడీఏ పాయింట్ల ద్వారానే జీతాలను పెంచగలమని నియమ నిబంధనలను చెప్పి దాటవేస్తున్నారని, చాలీచాలని జీతాలకు పనిచేస్తున్న హౌస్ కీపింగ్ ఉద్యోగులను దృష్టిలో పెట్టుకొని మానవతా దృక్పథంతో పెరిగిన ధరలకు అనుగుణంగా హౌస్ కీపింగ్ ఉద్యోగుల జీతాలను పెంచాలని డిమాండ్ చేశారు. లేని యెడల రానున్న రోజుల్లో విశ్వ విద్యాలయంలో జరుగుతున్న అవినీతిపై ఉద్యమం చేసి ప్రక్షాళన చేస్తామని, అవసరం ఐతే తరగతులను బహిష్కరించి, విశ్వ విద్యాలయ బంద్ ను సైతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు సిద్ధార్థ, బ్రహ్మం గౌడ్, సాయి కుమార్, రాథోడ్, అర్జున్ కుమార్, ప్రఫుల్, కాశి, ధనుంజయ్ హేమంత్, సాగర్ సాత్విక్ పాల్గొన్నారు.



కాంగ్రెస్ సనత్ నగర్ ఇన్‌చార్జి డాక్టర్ కోట నీలిమ తన నివాసంలో క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సనత్ నగర్ నియోజకవర్గం "ఏ" బ్లాక్ ప్రెసిడెంట్ త్రికాల మనోజ్ కుమార్ ముదిరాజ్, పెరమల చందు, నాగరాజ్, యాసీన్, రాజు, సమ్మి, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-బేగంపేట

తుర్రె బాజ్ వర్ధంతి..



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

బ్రిటీష్ పాలనపై తిరుగుబాటు చేసిన మొనగాడు, హైదరాబాద్ గడ్డపై ఎగసీ పడిన ధిక్కార కెరటం తుర్రేబాజ్ ఖాన్ వర్ధంతి ఎస్ఆర్ఆర్ పురం సైట్ -1 లొగల కమ్యూనిటీ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. అనంతరం తుర్రేబాజ్ ఖాన్ చిత్రపటానికి కార్పొరేటర్ బాబా ఫసియుద్దిన్ సతీమణి హబీబా సుల్తాన ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో సత్తార్, సుందరయ్య విజ్ఞానవేదిక ప్రతినిధి సాంబశివ రావు, సీపీఐ(ఎం) నాయకులు శేషగిరిరావు, కాసుల మహెష్, చెట్టి దేవెందర్, అనంద్ కుమార్, బాలరాజ్ గౌడ్, సుభాని, రజి, రజాక్, మున్న, శ్రవణ్, హిదయత్, యూసుఫ్, నయీమ్ పటెల్, అబ్దుల్ రహీం, మున్ని బేగం, షన్ను బేగం, కమలేశ్వరి, పద్మ శ్రీ, తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని హాస్పిటల్స్‌పై చర్యలు

- మొదటి విడత రూ. 50 వేల ఫైన్‌తో పాటు చట్టరీత్య చర్యలు
- క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్‌పై అవగాహన కల్పించాలి
- హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ జిల్లాలో అర్హత, అనుమతి, రిజిస్ట్రేషన్ లేకుండా నిర్వహిస్తున్న ప్రయివేటు హాస్పిటల్స్ చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఉన్న అన్ని ప్రయివేటు హాస్పిటల్స్, క్లినిక్స్, వెల్‌నెస్ సెంటర్లు, ఫిజియోథెరపీ సెంటర్లు, డెంటల్ క్లినిక్‌లు, ఎక్స్‌రే క్లినిక్స్, అల్లోపతి, ఆయూష్ క్లినిక్‌లు తప్పనిసరిగా, విధిగా జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో రిజిస్టర్ చేయించుకోవాలని సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్లినికల్ ఎస్టాబ్లిషమెంట్ యాక్ట్ సమావేశంలో చైర్మెన్ హెూదాలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. ప్రయివేటు క్లినిక్‌లు, పాలీ క్లినిక్‌లు, హాస్పిటల్స్, ఫిజియోథెరపీ సెంటర్లు, డెంటల్ క్లినిక్స్, ఎక్స్‌రే క్లినిక్‌లు నడిపే వారు తప్పనిసరిగా నియమ నిబంధనలు పాటించేలా చూడాలని జిల్లాస్థాయి క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ కమిటీ సమావేశంలో ముఖ్య నిర్ణయాలు తీసుకున్నట్టు తెలిపారు. అన్నింటికీ రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని తెలిపారు. జిల్లాలోని ఆయుర్వేద, యునాని, హెూమియెూ, సిద్ధ, యోగా, నేచురోపతి వంటి అన్ని హాస్పిటల్స్, క్లినిక్‌లు కూడా తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలనీ, లేదంటే పెనాలిటీ, సీజ్ చేయడం, చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనుమతి, రిజిస్ట్రేషన్ లేకుండా నిర్వహిస్తున్న ప్రయివేటు హాస్పిటల్స్‌కు మొదటి విడతగా రూ.50 వేల జరిమానా విధించి చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. అర్హత, అనుమతి లేకుండా నిర్వహిస్తున్న ప్రయివేటు హాస్పిటల్స్‌ను సీనియర్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్లు తమ పరిధిలో ప్రత్యేక సర్వే క్షేత్రస్థాయిలో నిర్వహించి అన్ని ప్రయివేటు హాస్పిటల్స్ చేయించుకునేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని ప్రయివేటు హాస్పిటల్స్ యజమాన్యాలకు క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టంపై అవగాహన, శిక్షణ కల్పించాలన్నారు. అన్ని ప్రయివేటు హాస్పిటల్స్ పేషెంట్ల వివరాలు, అందించిన వ్యాధుల చికిత్స, అందిస్తున్న అన్ని సేవలు, డాక్టర్లు, నర్సులు, పారామెడికల్ సిబ్బంది వివరాలు హెచ్ఎమ్ఐఎస్ పోర్టల్‌లో ప్రతినెల నమోదు చేయాలన్నారు. అన్ని ప్రయివేటు హాస్పిటల్స్ నమోదు, పని చేస్తున్న మానవ వనరుల వివరాలు ఏబీడీఎం ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ లో నమోదు చేయాలని సూచించారు. జిల్లాలో రిజిస్ట్రేషన్ గడువు అయిపోయిన 28 ప్రయివేటు హాస్పిటల్స్‌కు షో కాజ్ నోటీసులు ఇచ్చి రిజిస్ట్రేషన్ రద్దు చేయాలన్నారు. అన్ని ప్రయివేటు హాస్పిటల్స్ విధిగా రోగులకు వసతులు, సౌకర్యాలు కల్పించాలన్నారు. రోగుల నుంచి అధిక రేట్లు వసూలు చేయరాదనీ, అర్హత గల డాక్టర్లు మాత్రమే విధులు నిర్వహించాలనీ, నిబంధనలు ఉల్లంఘించిన వెంటనే హాస్పిటల్ అనుమతిని రద్దు చేస్తామని హెచ్చరించారు. అనంతరం వైద్య, ఆరోగ్యశాఖ క్యాలెండర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ కదిరివన్, అడిషనల్ డీసీపీ మనోహర్, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జె.వెంకట్, ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ శ్రీరంగ్ అబ్కారీ, జిల్లా ప్రోగ్రామ్ అధికారులు, సీనియర్ పబ్లిక్ హెల్త్ అధికారులు, మాస్ మీడియా అధికారి జక్కుల రాములు, డిప్యూటీ డెమో అంజయ్య, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.



ఆర్టిజెన్స్‌ను కన్వర్షన్ చేయండి



- ఫిబ్రవరి 3 నుంచి 13 వరకు జిల్లాల పర్యటనను జయప్రదం చేయండి
- ఫిబ్రవరి 20న 'చలో విద్యుత్ సౌధ'లో వేలాదిగా పాల్గొనండి
- టీవీఏసీ జేఏసీ

నవతెలంగాణ- జూబ్లీహిల్స్

తెలంగాణ ట్రాన్స్కో జెన్‌కో డిస్కాంట్‌లలో ఉన్న 20వేల మంది ఆర్టిజన్స్‌ను విద్యార్హతలను బట్టి కన్వర్షన్ చేయాలని టీవీ ఏసీ- జేఏసీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. వారి ఆధ్వర్యంలో నిరసన తెలుపుతూ జనవరి 20 నుండి 25 వరకు (ఐదు రోజులు) ఎస్ఈ, సీఈ, ఆఫీసుల ముందు రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారు. శుక్రవారం వెంగళరావు నగర్ డివిజన్ ట్రాన్స్‌కో జెన్కో ప్రధాన కార్యాలయం వద్ద శుక్రవారం నాలుగవ రోజు నిరసనలో పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ కన్వర్షన్ చేయడం వలన విద్యుత్ సంస్థలపై పెద్దగా ఆర్థిక భారం పడదని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన మోసాన్ని సవరించి కన్వర్షన్ ఇచ్చి ,కార్మికుల కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా కార్మికులను ప్రత్యక్షంగా కలిసి కన్వర్షన్ సాధన కోసం ప్రత్యక్ష పోరాటానికైనా సిద్ధంగా ఉండాలని, సందేశం ఇవ్వటానికి రాష్ట్ర జేఏసీ నాయకులు మీ జిల్లా టూర్ కి వస్తున్నారని, జేఏసీ నాయకులు వస్తున్నప్పుడు ఉమ్మడి జిల్లా ప్రాతిపదికపై సమావేశాలు ఏర్పాటు చేయాలని జిల్లా జేఏసీ నాయకులకు విజ్ఞప్తి చేశారు. మన జేఏసీ నిర్ణయించిన ఈ కార్యక్రమాలలో ప్రతి ఆర్టిజన్ కార్మికుడు పాల్గొనాలని, అలా పాల్గొన్నప్పుడే కన్వర్షన్ సాధ్యం అవుతుందన్నారు. కొంతమంది నిజాయితీగా చేసే పోరాటం వలన కన్వర్షన్ వస్తే దానిని అందరం అనుభవించొచ్చు అనే ఆలోచన సరైంది కాదని, అందరం కలిసి ఐక్యంగా పోరాడి కన్వర్షన్ సాధిస్తామని ఆలోచన ప్రతి ఒక్క ఆర్టిజన్ కార్మికులకు ఉండాలని అన్నారు. దీక్షలో చైర్మెన్ వెంకన్న, బసవరాజ్, మహేందర్, మహేష్, పుల్లయ్య పరశురాం, రూప్ల నాయక్, ఇంకా అనేక మంది కార్మికులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు పలువురు పరామర్శ

నవతెలంగాణ-ఓయూ

ఇటీవల గుండెపోటుకు చికిత్స పొంది కోలుకున్న ఎమ్మెల్యే పద్మారావు గౌడ్‌ను శుక్రవారం మోండా మార్కెట్‌లోని ఆయన నివాసంలో పలువురు ప్రముఖులు కలిసి పరామర్శించారు. ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే బీ.లక్ష్మా రెడ్డి, ప్రణాళికా బోర్డు మాజీ చైర్మెన్ బోయినపల్లి వినోద్ కుమార్, మాజీ చైర్మెన్‌లు రాకేశ్ కుమార్, వాసుదేవ రెడ్డి, ప్రముఖ సినీ నటులు సుమన్, లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షులు గుర్రం పవన్ కుమార్ గౌడ్ లతో పాటు కార్పొరేటర్ లింగాల ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్, పలువురు నేతలు, కార్యకర్తలు పద్మారావును పరామర్శించారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.



అడ్డగుట్ట డివిజన్‌లో సీసీ రోడ్లకు శంకుస్థాపన

నవతెలంగాణ-ఓయూ

సికింద్రాబాద్ అడ్డగుట్ట డివిజన్ వెంకట్ నగర్ చౌరస్తా నుంచి మారేడ్‌పల్లి తాసిల్దార్ కార్యాలయం శాస్త్రి నగర్ రోడ్డు వరకు కాంగ్రెస్ సికింద్రాబాద్ ఇన్‌చార్జి ఆదం సంతోష్ కుమార్ ఆదేశంతో జీహెచ్ఎంసీ డివిజన్ ఏఈ అసిస్ తివారి, డివిజన్ నాయకులతో కలిసి రూ. 30 లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శుక్రవారం శంకుస్థాపన చేశారు. కేకేసీ సికింద్రాబాద్ డీసీసీ జిల్లా చైర్మెన్ గంట రాజు సాగర్, పార్టీ డివిజన్ అధ్యక్షులు గణేష్ యాదవ్, సీనియర్ నాయ కులు జాఫర్, కొమరమ్మ, సికింద్రాబాద్ అడ్డగుట్ట యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అనంత కృష్ణారావు, సాయిచందర్, మంద సురేష్, అంజయ్య యాదవ్, భూపతి హరి, మంద ప్రభాకర్, శివకుమార్, శ్యామ్, గోక రమేష్, నిస్సార్, లక్ష్మీ యాదవ్, చంద్రకళ, సులోచన, వరలక్ష్మి, సేవాదళ్ రామ్ లీలా వారి బృందం, జగదీష్, అరుణ్, యువజన కాంగ్రెస్ అనిల్ పాల్గొన్నారు.

వీధి వ్యాపారుల సమస్యలపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలి

- ప్రత్యామ్నాయం చూపించకుండా వీధి వ్యాపారులను తొలగించొద్దు
- జీహెచ్ఎంసీ మేయర్‌కు సీపీఐ(ఎం) నగర కమిటీ విజ్ఞప్తి

నవతెలంగాణ-సిటీబ్యూరో

వీధి వ్యాపారుల సమస్యలపై చర్చించడానికి అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని, ప్రత్యామ్నాయం చూపిం చకుండా వీధి వ్యాపారులను తొలగించొద్దంటూ సీపీఐ(ఎం) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి ఎం.వెంకటేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు పార్టీ నగర కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నగర మేయర్‌కు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. నగరంలో గత కొన్ని వారాలుగా మున్సిపల్ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు వీధి వ్యాపా రాలను అడ్డగోలుగా తొలగిస్తున్నారని తెలిపారు. కనీస సమాచారం, వ్యవధి ఇవ్వకుండా ఎలాంటి ప్రత్యామ్నాయం చూపించకుండా పోలీస్ బలగాలతో వీధి వ్యాపారులను రోడ్డుపాలు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. నగరంలోని వీధి వ్యాపారులకు జీహెచ్ఎంసీ గుర్తింపు కార్డులను గతం లోనే జారీ చేసిందని, హాకర్స్ పాలసీ ప్రకారం వీరికి కొన్ని హక్కులు కల్పించిందని గుర్తు చేశారు. సర్కిల్స్ వారీగా హాకర్స్ కమిటీలు ఏర్పాటు చేసి, వీధి వ్యాపారాన్ని పర్యవేక్షించాలని ఆదేశాలున్నప్పటికీ ఇవేమీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రత్యామ్నాయం చూపించకుండా వీధి వ్యాపారులను తొలగించొద్దని ప్రభుత్వ పాలసీలు, కోర్టుల ఆదేశాలున్నప్పటికీ పోలీసు యంత్రాంగం అడ్డగోలుగా వీరిని తొలగిస్తోందన్నారు. ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి 'ఆపరేషన్ రోప్' పేరుతో నగర పోలీసు యంత్రాంగం వీధి వ్యాపారులను తొలగించే ప్రక్రియ చేపట్టిందన్నారు. హాకర్స్ కమిటీ సమావేశాలు ఏర్పాటు చేయడం గానీ, ప్రజా ప్రతినిధులతో చర్చించడం గాని చేయకుండా ఏకపక్షంగా చర్యలు చేపట్టడం ఏరకంగా సమంజసమని ప్రశ్నించారు. నగర జీవితంలో వీధి వ్యాపారం కూడా ఒక భాగమేన్నారు. లక్షలాదిమంది తమ బతుకుదెరువు కోసం వీధి వ్యాపారం చేస్తున్నారని తెలిపారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా వీధి వ్యాపారాన్ని సజావుగా జరుపుకునేలా ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరించాలన్నారు. నగరంలో వీధి వ్యాపారుల సమస్యలు, తొలగింపులపై చర్చించడానికి తక్షణమే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలన్నారు.


నేడు జాతీయ ఓటరు దినోత్సవం

- విధిగా ఓటర్ల ప్రతిజ్ఞ చేపట్టాలి : జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

నవతెలంగాణ - సిటీబ్యూరో

జనవరి 25న జాతీయ ఓటరు దినోత్సవం ను పురస్కరించుకొని జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ ఓటర్స్ డే ప్రతిజ్ఞ చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఒక ప్రకటనలో తెలిపారు.జాతీయ ఓటర్ డే సందర్భంగా జిల్లా అధికారులు తమ తమ కార్యాలయాల్లో సిబ్బందిచే ఓటరు ప్రతిజ్ఞ చేయించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

'నూరేండ్ల నా ఊరు'కు 28న గాయనీ గాయకుల ఎంపిక



నవతెలంగాణ - బంజారాహిల్స్...

తెలంగాణ పల్లె మాధుర్యాన్ని వివరిస్తూ రచించిన 'నూరేండ్ల నా ఊరు' గేయాన్ని పాడేందుకు గాయని గాయకుల ఎంపికను రవీంద్రభారతిలో ఈనెల 28న నిర్వహిస్తున్నట్టు గేయ రచయిత శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం సోమజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్‌తో కలిసి ఆయన మాట్లాడారు. భవిష్యత్ తరాలకు వందేండ్ల క్రితం తెలంగాణ జీవన విధానం ఎలా ఉందో వివరిస్తూ రూపొందించిందే నూరేళ్ల నా ఊరు గేయమని తెలిపారు. సుమారు నాలుగు గంటల నిడివి గల ఈ పాటను పాడేందుకు 460 మంది గాయకులను ఎంపిక చేస్తున్నట్టు చెప్పారు. ఇప్పటికే తెలంగాణలోని అన్ని జిల్లాలలో పర్యటించి కొంతమందిని ఎంపిక చేసినట్టు తెలిపారు. పూర్తిస్థాయి గాయని గాయకులతో పాటు కళాకారులను ఎంపిక చేయడం లక్ష్యంగా రవీంద్రభారతిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఆసక్తిగల గాయని గాయకులు కళాకారులు పాల్గొనాలని కోరారు. యావత్తు తెలంగాణ చరిత్రను వివరిస్తూ రచించిన శ్రీనివాసును గుర్తించి ప్రభుత్వం ప్రోత్సహించాలని జాజుల శ్రీనివాస్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.

నేటీ నుంచి ప్రఖ్యాత మెజీషియన్ దయా మ్యాజిక్ షో

నవతెలంగాణ-బేగంపేట



ఈ నెల 25, 26వ తేదీల్లో సికింద్రాబాద్‌లోని హరి హర కళాభవన్‌లో ప్రపంచ ప్రఖ్యాత మెజీషియన్ దయానిధి మ్యాజిక్ షోను నిర్వహిస్తున్నట్టు ప్రియా కల్చరల్ అకాడమీ వ్యవస్థాపకులు కార్తికేయన్ తెలిపారు. శుక్రవారం మెజీషియన్ దయానిధితో కలిసి హరిహర కళాభవన్‌లో విలేకరుల సమావే శంలో ఆయన మాట్లా డారు. మొట్ట మొదటి భారత దేశానికి చెందిన వరల్డ్ చాంపియన్ విన్నర్ దయానిధి మోడ్రన్ మ్యాజిక్‌తో ప్రతి రోజూ సాయంత్రం 4 గంటలకు, 7 గం టలకు రెండు రోజుల పాటు అలరించను న్నారని తెలిపారు. లాస్ వేగాస్‌లో నిర్వహించే ప్రపంచ ప్రఖ్యాత మ్యాజిక్ షోను తలదన్నేలా ఈ షో ఉంటుందని చెప్పారు. తాను 8వ ఏట నుంచి మ్యాజిక్ అంటే ఎంతో ఇష్టంతో నేర్చుకుని అప్పటి నుంచి ఇప్పటి వరకు సుమారు 30 వేల షోలు ప్రపంచం లోని పలు దేశాలతో పాటు మన దేశంలోను ఇచ్చినట్టు మెజీషియన్ దయానిధి చెప్పారు. మ్యాజిక్ ద్వారా విద్యార్థులు, యువత గ్యాంబ్లింగ్ లాంటి మోసాల బారిన పడకుండా ఒక మెసేజ్ అందిస్తామని చెప్పారు. మోడ్రన్ మ్యాజిక్‌తో పాటు కామెడీ, ప్రమాదకరమైన విన్యాసాల తో మ్యాజిక్ కొనసాగుతుందన్నారు. విద్యార్థులకు టికెట్‌లో 50 శాతం డిస్కౌంట్ అందిస్తున్నట్టు చెప్పారు. ఆన్‌లైన్‌లో బుక్ మై షో, పేటీఎం ద్వారా హరిహర కళాభవన్‌లోని బుకింగ్ కౌంటర్‌లో అలాగే 8977448874 నంబర్‌కు ఫోన్ చేసి బుక్ చేసుకోవచ్చని వివరించారు. ఈ సందర్భంగా కొద్దిసేపు చేసిన మ్యాజిక్ అబ్బురపరిచింది.

SUMMONS FOR SETTLEMENT FOR ISSUES
(Or. V, R. 1 and 5 C.P.C.)
IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE AT: VEMULAWADA.
O.S NO 52 OF 2024

BETWEEN:-
Vanga Premala @ Bathini Lavanya ...Plaintiff
And
Vanga Narayana & others ...Defendants.

To,
1. **Vanga Srinivas** S/o. Rajaiah, aged 52 years, Occ: Private Employee, R/o H.No. 8-3-228/289/1, Rahamath Nagar, Yousuf Guda, Hyderabad. (Def. no.3)
2. **Vanga Rajendhar** S/o. Rajaiah, aged 40 years, Occ: Contract Employee in Railway, R/o H.No. 8-3-228/289/1, Rahamath Nagar, Yousuf Guda, Hyderabad. (Def. no.4)

Take summons that the above named plaintiff is filed above suit for declaration title and that the said O.S **is posted on: 03-02-2025 at 10-30 A.M** for appearance you.

So, you are hereby appear personally or through advocate on said date and time before the above court and file written statement if any failing which, the case will be decided in your absence as per law.

"By order of the court "
Sd/-
K. PURUSHOTHAM
K. SANGEETHA
ADVOCATES
VEMULAWADA-505 302,
Dist: Rajanna Siricilla

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జిగారి కోర్టు యందు సూర్యాపేట - సూర్యాపేట జిల్లా .
I.A No. 271 OF 2024
IN
O.S No. 236 OF 2012.

మధ్యన :
కందుకూరి కిషోర్ రెడ్డి (మరణించినందున) వారి తరపున మైనర్ కుమారుడు కందుకూరి హన్విక్ గారి తరపున వారి తల్లి గారు, గార్డియన్ కందుకూరి సునంద భర్త లేట్ కిషోర్ రెడ్డి.
... దరఖాస్తుదారులు/వాదులు.
మరియు
కందుకూరి నాగి రెడ్డి (మరణించినందున) వారి తరపున వారి వారసులు కందుకూరి రాహుల్ రెడ్డి మరియు ఇతరులు
.... ప్రతివాదులు/ప్రతివాదులు .

To,
మల్లవరపు సునిల్ కుమార్ తండ్రి రాయన్న వయసు: 55 సంవత్సరాలు, వృత్తి: తెలియదు, నివాసం: ఫ్లాట్ నంబర్: 2412, బ్లాక్ నంబర్ - బి, లోధా మెరిడాన్, 4TH ఫేస్, కె.పి.హెచ్.బి. కాలనీ, కూకట్ పల్లి, హైదరాబాద్.
...రెస్పాండెంట్/ప్రతిపాదిత ప్రతివాది నం.7.

ఇందు మూలముగా పై రెస్పాండెంట్/ప్రతిపాదిత ప్రతివాది నం.7 గారికి తెలియజేయునది ఏమనగా! పై దరఖాసుదారులు/వాదులు పై కోర్టు వారి ఎదుట పార్టీషన్ దావా వేసియున్నారు. ఇట్టి దావాలో ప్రేతివాది నం.4 గారు, మీ తల్లి గారు అయిన మల్లవరపు జానకమ్మ గారు మరణించినందున వారి వారసులు అయిన మిమ్ములను ప్రతివాదులుగా పై దావాలో రికార్డు యందు తీసుకొనిరావడం కొరకు పై కోర్ట్ వారి యెదుట పిటీషన్ దాఖలు చేసి యున్నారు. ఇట్టి పిటిషన్ యందు పై కోర్టు ద్వారా మీకు పలుమార్లు నోటీసులు పంపినప్పటికి మీకు ముట్టనందున కోర్టు వారి అనుమతితో ఇట్టి ప్రకటన జారీ చేయనైనది. కావున ఇట్టి ప్రకటనను కోర్టు నోటీసుగా భావించి పై రెస్పాండెంట్/ప్రతిపాదిత ప్రతివాది నం.7 గారు ది.03-02-2025 నాడు ఉదయం గం॥ 10:30 ని॥ లకు పై కోర్టువారి ఎదుట స్వయంగా గాని లేదా వకీలుగారి ద్వారా గాని హాజరై ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనగలరు. లేని పక్షంలో కోర్టు వారు మీకు పరోక్షముగా తీర్మాణించెదరు.
(కోర్ట్ వారి అనుమతితో)

తేది: 24-01-2025
స్థలం: సూర్యాపేట

ఇట్లు
ఎస్. రామరాజు,
అడ్వకేటు, నోటరి.
ఇంటి.నం.2-7-28,
సీతారాంపురం బజార్,
సూర్యాపేట్ టౌన్ మరియు జిల్లా.
సెల్: 9848683759, 7386076395.

IN THE COURT OF THE HON'BLE VII th JUNIOR CIVIL JUDGE, CITYCIVIL COURT AT: HYDERABAD
O.S.NO.3986 OF 2021

BETWEEN:
Smt. K. Vijaya Lakshmi ...Plaintiff
AND
M/s Parameswari Wines & Others ...Defendants

To,
Sri G.Sudharshan, S/o G.Madhav, Age.50 Years, Occ:Business, R/o Sri Sai Wines, Indira Nagar X Roads, Yousufguda, HYDERABAD/ ...Defendant No.4

Whereas the Plaintiffs named above have filed the suit to be dissolved the partnership firm and reduction of accounts and the Hon'ble Court has issued Summons to you and posted the matter to 29-01-2025 for your appearance. You are hereby directed to appear in the aforementioned matter at 10:30AM on 29-01-2025 either in person or through Counsel, failing which the matter will be decided on merits in your absence, as per law.

-BY ORDER OF THE COURT-
G. RAM BABU
Advocate
Flat No. 14, Ist Floor, Madhukunj ApartmentsS.P. Road, Secunderabad-03
Cell:98664 70246

IN THE COURT OF THE HON'BLE II ADDL.DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT. AT L.B.NAGAR
E.A.NO. 37 405 OF 2024
IN
E.P.NO. OF 2016

Between:-
Smt.M.Amrutha ..Petitioner/Decree-Holder
And
M/s.Mani Agencies, Rep.by its Proprietor Smt.K.Mani Kumari And 2 others ..Respondents/Judgment Debtors

To,
M/s. Mani Agencies. Rep.by its Proprietor Smt. K.Mani Kumari, Wholesale Kerosene Dealer, 7-51/1, Ibrahimpatan Village and Mandal, R.R.District ..Respondent No.1/JDr.No.1

Take notice that in the above case the Petitioner/Decree-Holder filed the above E.A.No.37/2024 in E.P.No. 405/2016 seeking permission to withdraw an amount of Rs.8.73.286/- (Rupees Eight Lakhs Seventy Three Thousands Two Hundred and Eighty Six only) against the Respondents/J.Drs and the said E.A.No.37/2024 in E.P.No.406/2016 is stands posted to **31/01/2025** for your appearance and counter if any. Hence, you are hereby directed to appear before the above court either in person or through an Advocate, failing which the matter will be decided basing on the documents available on record.

(T.Surya Sathish)
(Deekonda Ravinder)
Advocates, Hyd.
Counsel for the Petitioner/Decree-Holder

IN THE COURT OF THE HON'BLE II ADDL. DISTRICT JUDGE, AT: SANGAREDDY
IA No.97 OF 2021
IN
OS.No.110 OF 2021

Between:
Smt.MandadaSunitha and Others ...Petitioners/Plaintiffs
And
Mandada.Bharatamma and Others ...Respondents/Defendants

To,
1.Kotakonda.Mrudula W/o K.Vikrambabu,Aged 34 years, Occ: House wife,R/o Meenakshi sky lounge Apartments, Flat No.303, Wing-A, Polaris, Kothaguda,Hyd - 5000825 ......Resp/Def' No. 6
2.Maryadas Ruben Francis S/o Late Mryadas Francis, Aged: 51 years, Occ: Business,R/o H.No.1-1-385/10, P&T Colony, Gandhi Nagar, Hyd- 500020 .....Resp/Def' No. 10
3.Yedugani.Krishna S/o Late Y.Chandraiah, Aged: 69 years, Occ: Business,R/o H.No.4-8-312, Gowliguda, Behind V.V. Kanya Shala, Hyderabad. ...Respondent/Def' No. 11

Where as the above named Petitioners/Plaintiffs has made an application before the Hon'bleIN THE COURT OF THE IInd ADDL.DISTRICT JUDGE AT SANGAREDDY, IA.No.97 of 2021 IN OS.No. 110 of 2021, you are here by directed to appear in the court in person or through advocate on 7th day of February 2025 at 10:30 A.M. to show cause against the application. Take notice that in default of appearance on the above mentioned date the matter will be heard and determined Exparte.

//By order the Court//
M/S C.VINOD REDDY
G.BALAKRISHNA
P.CHANDU
Advocates,
Off: D.No.101, C.G.R. Manjeera Hotel, P.R.Pally X Road, Sangareddy.

IN THE COURT OF THE HON'BLE VI ADDITIONAL JUNIOR CIVIL JUDGE MEDCHAL MALKAJGIRI AT: L.B NAGAR
O.S.No.293 OF 2024

BETWEEN:
Chirra Mallesh ...Petitioner/Plaintiff
AND
Gorukanti Prakesh ...Respondent/Defendant

NOTICE TO DEFENDANT

By name Gorukanti Prakesh, S/o Late G. Laxman, Age:38, Occ:Pvt Employee, R/o: 5-86, Ankushapur (V), Ghatkesar(M), Medchal-Malkajgiri Dist.

Please take Notice that the Hon'ble court was pleased to ordered to issue notice to you in the above case, as the plaintiff herein filed a suit for eviction and recovery of possession of house bearing No 5-86 in survey No199 admeasuring 220 square yards situated at Ankushapur(V) of Ghatkesar(M), Medchal-Malkajgiri Dist. The said Matter is stands posted on 24-02-2024 at 10:30 am for your appearance of by person or through advocate. Failing which the matter will be decided in favour of plaintiff.

BY ORDER VI ADDITIONAL JUNIOR CIVIL JUDGE MEDCHAL MALKAJGIRI DIST AT:L.B NAGAR JUDGES QUARTARS

IN THE COURT OF THE DISTRICT JUDGE MEDCHAL-MALKAJGIRI DISTRICT AT: KUSHAIGUDA
AS.No.31 OF 2024

BETWEEN:-
D.Santosh Kumar ...APPELLANT
AND
Smt. Jothi and another ...RESPONDENTS

To
1.Smt. Jothi wife of Radha Krishna, aged about 53 years, Occ: Principle,
2.Mr.Rathnakar Rama Subha Raju son of Katam Raju, aged about 54 years, Occ. Business, Both are Resident of Flat No. 102 Balaji Residency, PNT Colony, Medipally village, Ghatkesar Mandal, Ranga Reddy District, presently Medchal-Malkajgiri Dist

Sir/Madam,

Take notice being aggrieved by the Judgment and decree passed in OS.No.281 of 2022 (new), OS.No.173 of 2017 (Old), dated 13-02-2024 on the file of the Principal Civil Judge cum IV Additional Metropolitan Magistrate Medchal-Malkajgiri, Uppal at L.B. Nagar, Appellant preferred an appeal in A.S.No.31 of 2024 on the file of the Hon'ble District Judge, Medchal Malkajgiri at: Kushaiguda and posted the same for your appearance on 11-02-2025. Please make it convenient to attend the Hon'ble District Court on 11-02-2025 at about 10-30 AM, personally or through your advocate, failing which the matter will be heard and decided as per law.

//BY ORDER OF THE COURT//
Suneel Reddy A.G
Syed Sarvar Ali
Advocates
Office:H.No.2-7-55/6 Macha Bollaram, Secunderabad-10
Cell No:9440747430

IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL SENIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT, AT::L.B.NAGAR.
I.A.NO.173 OF 2024
IN
O.S.NO.422 OF 2024

BETWEEN:
J.V.RAJESH AND ANOTHER ...PETITIONERS/PLAINTIFFS
AND
A.JANAKIBAI & OTHERS ...RESPONDENTS /DEFENDANTS

To
Ambure Anuradha W/o. A.Arun Kumar, Age:50 yrs, Occ: House wife, R/o. H.No.18-82/11, Flat No.207, Road No.6, Hanumanpet, Medchal-Malkajgiri District, State of Telangana.

Please take Notice that the above named Petitioners/Plaintiffs filed the above said I.A.No.173 of 2024 in O.S.No.422 of 2024 for Interim injunction, wherein you have been arrayed as Respondent No.7. The said I.A. stands posted on 03-02-2024 at 10:30A.M before the Hon'ble Court for your appearance, to appear either in person or through your duly instructed Counsel, otherwise the above matter will be heard and determined in you absence the Hon'ble Court.

// BY ORDER OF THE HON'BLE COURT//
G. KRISHNA,
ADVOCATE
#4-1-834/1, Attapur Village, Hyderguda, Rajendernagar, Ranga Reddy District.
Ph:8096632471.

IN THE COURT OF THE CHAIRMAN: MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL-CUM-XXVII ADDITIONAL CHIEF JUDGE: CITY CIVIL COURT AT: SECUNDERABAD
M V O P NO: 262 of 2024

Between:
Rita Kumari and Others ...Petitioner
AND
M/s Nusrath metals Pvt Ltd and Others ...Respondents

To,
1.M/s Nusrath metals Pvt Ltd Rep by Mehdi Hussain Aged Major , Occ.Business R/o .8-5-86/Part , P.No: 28, Road No: 3, Mallikarjuna Nagar, Kompally , Medchel-Malkajgiri Dt-500014

Please take notice that the above named Petitioner filed a MV OP for Compensation against you and the said case stands posted to 06-03-2025 for your appearance.

Therefore you are hereby directed to appear before The HON'BLE XXVII ADDL CHIEF JUDGE, CITY CIVIL COURT, SECUNDERABAD on dated: 06-03-2025 at 10.30 AM either in person or through an Advocate failing which the matter will be decided Exparty .

(By the Order of the Court)
M/S.CH T V L NARASIMHA REDDY
M SUMALATHA
Advocates
H.No.10-1-5/5-001, Prathinav Residency, Nehru Nagar, West MarredPally Secundrabad-500026 Ph.9550055937, COUNSEL FOR THE PETITIONER

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE-CUM-VIII ADDL.JUDICIAL MAGISTRATE OF FIRST CLASS : RANGA REDDY DISTRICT : AT KUKATPALLY
O.S.No.839 of 2024

Between:
1.Mudineni Krishna Kumari W/o.Late Mudineni Venkanna, aged 52 years, Occ: Housewife, R/o Plot No. 1078,Venkataramana Colony, Gokul plots Kukatpally, Rangareddy district - 500072,
2.Vaddi Anitha W/o.Raghavendra Rao D/o.Late Mudineni Venkanna aged 33 years, Occ: Housewife, R/o. H.No.2-97, Vemulamada village Movva mandal, Krishna district, A.P.
3.Mudineni Lakshmi W/o.K.Kanti Krishna D/o.Late Mudineni Venkanna, aged 32 years, Occ: Housewife, R/o. H.No.1-60/18, Anjaiah Nagar Gachibowli, Serilingampally mandal, Rangareddy district
4.Mudineni Kondal Rao S/o.Late Mudineni Venkanna, aged 28 yrs, Occ: Pvt.service, R/o Plot No.1078, Venkataramana Colony, Gokul plots Kukatpally, Rangareddy district dist - 500072, ...Plaintiffs
AND
1.The Tahasildar Serilingampally Mandal, Rangareddy District
2.TO ALL CONCERNED ...Defendants

The above named plaintiffs have filed suit O.S.No. 839 of 2024 before the Hon'ble Principal Junior Civil Judge-cum-VIII Addl.Judicial Magistrate of First Class, Ranga Reddy District at Kukatpally to declare the plaintiffs 1 to 4 are the legal heirs of deceased Sri. Late Mudineni Venkanna who expired on 13-10-2023.

Therefore, If any person or persons having any objection, claim or interest, may appear in the court in person or by a pleader duly instructed on 27-02-2025 at 10.30 a.m. Otherwise the matter will be heard and determined exparte.

(By order of the court)
M.PHANI KUMAR
P.Prasanna Rani
-Advocates,
6-3-609/31, Anandnagar colony Khairatabad, Hyderabad-04
Ph:9848450989



దొంగనోట్లను ముద్రిస్తున్న నిందితుడి అరెస్ట్

- నకిలీ కోట్లు, పేపర్స్, కెమికల్స్ స్వాధీనం చేసుకున్న పోలీసులు

నవతెలంగాణ-సిటీబ్యూరో

రాచకొండ కమిషనరేట్ పరిధిలో దొంగనోట్లను ముద్రిస్తున్న నిందితుడిని ఎల్‌బీనగర్ ఎస్‌వోటీ, మహేశ్వరం జోన్ ఎస్‌వోటీ, పహాడీషరీఫ్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడి నుంచి రూ.5 లక్షల విలువగల (నకిలీ రూ.500)నోట్లతోపాటు నోట్ల తయారీకి ఉపయోగించే పేపర్, ఇతర సామగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. రాచకొండ పోలీస్ కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీపీ సుధీర్‌బాబు తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన కే.నవీన్‌కుమార్ మల్టీమీడియా, గ్రాఫిక్ డిజైన్ కోర్సుచదివాడు. ఉద్యోగం కోసం గాలించిన నిందితుడు 2023లో ఊబర్, ర్యాపిడో డ్రైవర్‌గా పనిచేశాడు. అయితే అందులో ఆశించినంత సంపాదన లేకపోవడంతో తన అనుభవంతో దొంగనోట్లు తయారు చేయాలని పథకం వేశాడు. నకిలీనోట్లు తయారు చేసేందుకు కావాల్సి పేపర్, కెమికల్స్, కలర్స్ ఎక్కడు లభిస్తాయో వెబ్‌సైట్‌లో సెర్చ్‌చేశాడు. కర్నూల్‌లో ఓ స్నేహితున్ని సంప్రదించిన నిందితుడు నకిలీనోట్ల తయారు చేసేందుకు ఒప్పించాడు. అతని నుంచి కంప్యూటర్, కలర్ ప్రింటర్ తీసుకున్నాడు. కోల్‌కత్తాకు వెళ్లి పేపర్స్, కలర్స్‌ను కొనుగోలు చేశాడు. వాటి సహాయంతో నకిలీనోట్లను తయారు చేస్తున్న నిందితులు మార్కెట్‌లో సరఫరా ఛెలామని చేస్తున్నారు. సమాచారం అందుకున్న ఎస్‌వోటీ బృందాలు నిందితుడిపై ప్రత్యేక నిఘా వేశారు. తక్కుగూడ సమీపంలో నకిలీ నోట్లు మార్చేందుకు ప్రయత్నిస్తున్న నిందితున్ని పోలీసులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని కేసు నమోదు చేశారు. ఈ సమావేశంలో డీసీపీ కే.మురళీధర్, ఎస్‌వోటీ బృందాలు, పహాడీషరీఫ్ పోలీసులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
HMDA
13
శనివారం | జనవరి 25, 2025 | www.navatelangana.com

ప్రముఖ ఆర్థోపెడిక్ డాక్టర్ అరుణ్ పుట్టినరోజు వేడుకలు



నవతెలంగాణ- జూబ్లీహిల్స్.

ఎల్లారెడ్డిగూడ సుశీల నర్సింగ్ హెూమ్ చైర్మెన్, ప్రముఖ ఆర్థోపెడిక్ డాక్టర్ అరుణ్ పుట్టినరోజు వేడుకలను హాస్పటల్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. బీజేపీ నాయకులు రూప, మాజీ కార్పొరేటర్ కిలారి మనోహర్, ఎంఎంసీసీ సత్యనారాయణ, టీ దయానంద్, లక్ష్మణ్, గణేష్, రజిని, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు. డాక్టర్ దంపతులను గజమాలతో

సుల్తాన్ బజార్‌లో ఇందిరమ్మ ఇండ్ల సర్వే..



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందని గోషామహల్ నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆర్‌పి వినోద్ కుమార్ అన్నారు. శుక్రవారం సుల్తాన్ బజార్‌లో ఇందిరమ్మ ఇండ్ల సర్వే కొన సాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ సర్వే కార్యక్రమంలో సుల్తాన్ బజార్ ఏరియా జీహెచ్ఎంసీ బిల్ కలెక్టర్ శ్రావణ్ కుమార్, ఆర్ పి సంగీతా, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భారతరత్న కర్పూరి ఠాగూర్ జయంతి వేడుకలు



నవతెలంగాణ-ముషీరాబాద్

అంగరంగ వైభవంగా భారత రత్న కర్పూరి ఠాగూర్ జయంతి వేడుకలు ముషీరాబాద్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయీ బ్రాహ్మణ చైతన్య సమితి అధ్యక్షులు రాకేష్ చేర్యాల మాట్లాడుతూ 1970 బీహార్‌లో ఉప ముఖ్యమంత్రిగా పని చేసాడు. అతను బీహార్‌లో సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని కూడా అమలు చేశారని తెలిపారు. అతని హయాంలో బీహార్‌లోని వెనుకబడిన ప్రాంతాలలో అతని పేరు మీద అనేక పాఠశాలలు, కళాశాలలు స్థాపించబడాయన్నారు. సంయుక్త సోషలిస్ట్ పార్టీ అధ్యక్షుడిగా పనిచేసాడు. ఈ కార్యక్రమంలో ప్రభు, మనోహర్, డైమండ్ శ్రీనివాస్, శివ, రాము, దేశాయ్ శ్రీనివాస్, విజయ్, శ్రీధర్ పాల్గొన్నారు.

ప్రజల పక్షాన పోరాడేదే సీపీఐ(ఎం)..

రాష్ట్ర 4వ మహాసభలు విజయవంతం చేయాలి : సీపీఐ(ఎం) నాయకులు



నవతెలంగాణ-ధూల్‌పేట్

ప్రజల పక్షాన పోరాడేదే సీపీఐ(ఎం) అని చాంద్రాయణగుట్ట జోన్ సీపీఐ(ఎం) కార్యదర్శి ఎస్.కిషన్, ఎం. లక్ష్మమ్మ, వి. రాంకుమార్‌లు అన్నారు. సీపీఐ(ఎం) చాంద్రాయణగుట్ట జోన్ కమిటీ ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణంలో జరిగే సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలు విజయవంతం చేయాలని చాంద్రాయణగుట్ట జోన్ కార్యాలయం ముందు గోడ పత్రిక విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజా సమస్యలపై నిక్కజంగా పోరాటం సీపీఐ(ఎం) ఒక్కటే అన్నారు. పార్టీ చరిత్ర చూస్తే పోరాటాలు, ఉద్యమాలు చేసిన ఘనత ఉందన్నారు. ఉద్యమాల పార్టీ, ప్రజా పోరాటాల వారధి అన్నారు. సంగారెడ్డి సిటీలో నేడు బహిరంగ సభ పిఎస్ ఆర్ గ్రౌండ్ లో జరగబోతున్నా పార్టీ రాష్ట్ర 4వ మహా సభలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ బహిరంగ సభలో సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బృందాకరత్, బీవీ రాఘవులు, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, జి. నాగయ్య, చేరుపల్లి సీతారాములు, జూలకంటి రంగారెడ్డి, ఎస్.వీరయ్యలు ముఖ్య అతిథులుగా పాల్గొంటున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సుజాత, దొలి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

లక్డీకపూల్‌లో లారీ బోల్తా భారీగా ట్రాఫిక్ జామ్..

నవతెలంగాణ మెహిదీపట్నం

కంటైనర్‌తో వెళ్తున్న లారీ బోల్తా పడటంతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వివరాల్లోకి వెళ్తే.. మూసాపేట్ నుంచి కాటేదాన్ వెళ్తున్న లారీ లక్డీకపూల్ టర్నింగ్ వద్దకు రాగానే బోల్తా పడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్, క్లీనర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. ఉదయం 4:30 ప్రాంతంలో ఈ సంఘటన చోటు చేసుకుంది. ప్రమాద సమయంలో రోడ్డు పై రద్దీ లేకపోవడంతో వాహనదారులకు పెను ప్రమాదం తప్పింది. కంటెనైర్ బోల్తా పడటంతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. భారీ వాహనం రోడ్డుకు అడ్డుగా ఉండటంతో మెహిదీపట్నం వెళ్లే మార్గంలో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. ట్రాఫిక్ పోలీసులు భారీ క్రేన్ సహాయంతో



కంటైనర్‌ను పక్కకు తొలగించి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.

'వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలి'



- ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు బి.ఎన్.రమేష్ కుమార్ మాదిగ

నవతెలంగాణ-హిమాయత్ నగర్

రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ బిల్లును రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అసెంబ్లీలో ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని జాతీయ మాదిగ రాజకీయ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు బి.ఎస్.రమేష్ కుమార్ మాదిగ కోరారు. శుక్రవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఏబీసీడీ వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 7న ట్యాంక్ బండ్ పై తలపెట్టనున్న 'లక్ష డప్పులు-వేల గొంతుకలు' కార్యక్రమానికి మాదిగ రాజకీయ పోరాట సమితి, మహాజన పోరాట సమితి సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు పి.సంపత్, గద్దల కుమార్, ఈరెల్లి శ్రీనివాస్, చిన్న అంజనీ, మల్లెపాక చంద్రమౌళి, ఆర్.బాగయ్య మాదిగ, చిట్యాల సాయన్న, రవి, మల్లికార్జున్, ప్రసాద్, అలివేలమ్మ, నేరెళ్ల కుశాల్ కుమార్, కట్ట్యారి శ్రీనివాస్, అనిల్ కుమార్, బి.నవీన్, సుంకశాల సంపత్ మాదిగ, అరుణ్ కుమార్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఒత్తిడికి గురికావొద్దు



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

పదవ తరగతి విద్యార్థులు పరీక్షల సమయంలో ఎలాంటి ఒత్తిడికి గురి కావొద్దని గాడికాన బస్తీదవాఖాన మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రత్యూష అన్నారు. శుక్రవారం ఇసామియా బజార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని వైద్య శాఖ ఆధ్వర్యంలో ఇసామియ బజార్ ప్రభుత్వ పాఠశాల, గోషామహల్ ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ఒత్తిడి ఎలా అధిగమించాలనే అంశంపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రత్యూష విద్యార్థులతో మాట్లాడుతూ.. విద్యార్థులు ఒత్తిడికి లోను కాకుండా సమతుల్యమైన ఆహారం తీసుకోవాలని సూచించారు. సమయానికి నిద్రపోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, సమయం ప్రకారం సబ్జెక్టులు చదవాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను జాగ్రత్తగా చూసుకుంటూ ఎలాంటి ఆందోళనకు విద్యార్థులను గురి చేయవద్దని కోరారు. పరీక్షలో అత్యధిక మార్కులు సాధించేందుకు ప్రశాంతంగా చదివినప్పుడే లక్ష్యాలను చేరుకుంటారన్నారు. తల్లిదండ్రులు పిల్లలపైన ఒత్తిడి తేవద్దని వారిని, పరీక్షలు పూర్తయ్యే వరకు విద్యార్థులకు ప్రతి విషయంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇసామియా బజార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్నేహక, పీహెచ్ఎన్ విజయమ్మ ఏఎన్ఎంలు శ్యామల, సరిత, ఇసామియా బజార్ ప్రభుత్వ పాఠశాల ఇన్‌చార్జి హెచ్ఎం రాంబాబు, గోషామహల్ ప్రభుత్వ పాఠశాల హిందీ ఉపాధ్యాయురాలు కవిత, ఇంగ్లీషు ఉపాధ్యాయురాలు అనిత, ఆశా వర్కర్లు స్వప్న, భానుప్రియ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

'పదోన్నతిని అడ్డుకుంటున్న అధికారిపై చర్యలు తీసుకోవాలి'

- కలెక్టర్‌కు వికలాంగుడు, ఎస్జీటీ టీచర్ బూర శ్రీనివాస్ విజ్ఞప్తి

నవతెలంగాణ-హిమాయత్‌నగర్



తనకు పదోన్నతి దక్కనీయకుండా సస్పెండ్ చేసేందు కు కుట్ర పన్నుతున్న అధికారిపై తగు చర్యలు తీసుకోవాల ని ఒక వికలాంగ ఉపాధ్యాయుడు రాష్ట్ర విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ లకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం హైదర్ గూడ ఎన్ఎస్ఎస్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆసీఫ్ నగర్, సీసీనగర్ లో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్న సెకండరీ గ్రేడ్ టీచర్ బూర శ్రీనివాస్ మాట్లాడు తూ ఈ నెల 23వ తేదీ గురువారం నాడు తాను పాఠశా లకు వెళ్ళి సమీపంలో ఉన్న ఆసీఫ్ నగర్-1 మండలి కార్యాలయం లోకి వేతనం బిల్లు కోసం వెళ్ళడం జరిగింద న్నారు. కాగా ఇంతలోనే ఆ కార్యాల యంలోని మండలి విద్యాశాఖాధికారి ఎండి. ముస్తాఫ స్కూల్లోకి వచ్చి అటెండె న్స్ రిజిస్టర్ లో తాను పాఠశాలకు హాజరు కాలేదని రిమార్క్ వేయడం జరిగింద న్నారు. ఆయన తనపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతూ పదోన్నతి రాకుండా కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. వెంటనే ఆ అధికారిపై జిల్లా కలెక్టర్ చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సమ్మయ్య గౌడ్ పాల్గొన్నారు.

దేశాభివృద్ధికి టూరిజం ఇంధనం..

- ఇండియా టూరిస్ట్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్



నవతెలంగాణ-ధూల్‌పేట్

భారతదేశ అభివృద్ధికి టూరిజం ఇంధనం వంటిదని భారత పర్యటక మంత్రిత్వ శాఖ ఇండియా టూరిస్టు ఆఫీసర్‌గా సేవలందిస్తున్న ప్రవీణ్ కుమార్ అన్నారు. సిటీ కళాశాల కామర్స్ మేనేజ్మెంట్ విభాగం టూరిజం విద్యార్థులకు నిర్వహించిన 'టూరిస్ట్ ఫెలిసిటేటర్' కార్యక్రమంలో అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. దేశంలో టూరిజం చారిత్రక, భౌగోళిక, పకృతిక సుందర ప్రదేశాలు పర్యటక కేంద్రాలుగానే కాక, జ్ఞాన కేంద్రాలుగా పర్యటకులను ఆకర్షిస్తాయన్నారు. హైదరాబాద్ నగరం దేశంలోనే అత్యంత ఆకర్షణీయనగరమన్నారు. తెలంగాణ రాష్ట్రం వారసత్వ కట్టడాలతో, వైవిధ్యమైన పర్యాటక ప్రదేశాలతో ప్రత్యేకతను సంతరించుకుందన్నారు. పర్యాటక రంగంలో విస్తృత ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనకు అవకాశం కల్పిస్తుందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా టూరిజం రంగంలో వివిధ విభాగాలలో ఉన్న ఇంటర్న్‌షిప్పులు, ప్లేస్‌మెంట్ అవకాశాలను వివరించారు. భారతదేశంలో పెరుగుతున్న పర్యటక రంగాన్ని విద్యార్థులు ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ సమావేశానికి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి. బాలభాస్కర్ అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ.. పరిశ్రమకు అనుగుణంగా కోర్సులను అందించటంలో తదనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దడంలో కళాశాల కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు. డాక్టర్.రవీంద్ర బాబు సమన్వయం చేసిన ఈ కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్.కె. మల్లికార్జున రావు, డాక్టర్.ఝాన్సీ రాణి, ఇఫత్ ఉన్నీసా, లలిత, డాక్టర్.శిరీష, ఫ్లోరెన్స్ తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆశాలకు రూ.18వేల ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలి

- పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలి
- ఏఎన్‌సీ, పీఎన్‌సీ టార్గెట్స్‌ను రద్దు చేయాలి
- కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి
- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి ఎం.వెంకటేష్
- సెంట్రల్ సిటీ, సౌత్ సిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వరకు పాదయాత్ర
- కలెక్టర్‌కు సీఐటీయూ ప్రతినిధుల బృందం వినతి పత్రం అందజేత





నవతెలంగాణ-సిటీబ్యూరో

ఫిబ్రవరి నెలలో జరగనున్న అసెంబ్లీ సమావేశాల్లో ఆశా వర్కర్లకు రూ.18వేల ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలని, గతేడాది డిసెంబర్ 10న ఇచ్చిన హామీ మేరకు ఏఎన్‌సీ, పీఎన్‌సీ తదితర టార్గెట్స్‌ను రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) డిమాండ్ చేసింది. శుక్రవారం గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ, సౌత్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో సైఫాబాద్ టెలిఫోన్ భవన్ బస్‌స్టాప్ నుంచి లక్డీకాపూల్‌లోని హైదరాబాద్ కలెక్టరేట్ వరకు ఆశా వర్కర్స్, సీఐటీయూ నాయకులు పాదయాత్రగా వెళ్లి.. కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ అధ్యక్షురాలు టి.యాదమ్మ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి ఎం.వెంకటేష్, గ్రేటర్ హైదరాబాద్ సౌత్ సిటీ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఎం.మీనా, ఎం. శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ఏఎన్ఎం ట్రైనింగ్ పూర్తి చేసిన ఆశాలకు, ఏఎన్ఎం పోస్టుల్లో ప్రమోషన్ సౌకర్యం కల్పించాలనీ, వెయిటేజీ మార్కులు వెంటనే నిర్ణయించాలన్నారు. గత 15 రోజుల సమ్మె హామీలు, కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో పొందుపర్చిన హామీలు, గతేడాది ఫిబ్రవరి 9న, జూలై 30న డిసెంబర్ 10న ఆరోగ్య శాఖ కమిషనర్ ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలన్నారు. గతం లో ఇచ్చిన హామీ ప్రకారం ఆశాలకు ఇన్సూరెన్స్ రూ.50 లక్షలు, మట్టి ఖర్చులు రూ.50 వేలు చెల్లిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని వారు డిమాండ్ చేశారు. డిసెంబర్ 10న ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి ఆదివారం, పండుగలకు సెలవులు నిర్ణయిస్తూ వెంటనే ఉత్తర్వులు జారీ చేయాల న్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5లక్షలు చెల్లించాలనీ, ఇస్తున్న పారితోషికాల్లో సగం పెన్షన్ నిర్ణయించాలన్నారు. ఆశాలకు ప్రతి ఏడాది 20 రోజులు వేతనంతో కూడిన క్యాజువల్ సెలవులు ఇవ్వాలనీ, 6 నెలలు మెడికల్ సెలవులివ్వాలన్నారు. గత ప్రభుత్వ హామీ ప్రకారం ప్రసూతి సెలవులు కల్పిస్తూ వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలనీ, ఆశాలకు పూనమ్ క్లాత్‌తో కూడిన క్వాలిటీ యూనిఫామ్, ఎండాకాలంలో కాటన్ యూనిఫామ్ ఇవ్వాలన్నారు. ఆశాలు చేస్తున్న పారితోషికం లేని పనులన్నింటినీ రాష్ట్ర ప్రభు త్వం పరిగణలోకి తీసుకోవాలన్నారు. 2021 జూలై నుంచి డిసెంబర్ వరకు 6 నెలల పీఆర్సీ ఎరియర్స్ వెంటనే చెల్లించాలనీ, 2022, 2023, 2024 సంవత్సరాల లెప్రసీ సర్వే పెండింగ్ డబ్బులు వెంటనే చెల్లించాలన్నారు. 2024 మార్చి 3-5 వరకు 3 రోజుల పల్స్ పోలియో డబ్బులు చెల్లించాలన్నారు. ఇప్పటివరకు లేని ఆస్పత్రుల్లో వెంటనే ఆశాలకు రెస్ట్ రూం ఏర్పాటు చేయాలనీ, ఇప్పటికే కేటాయించిన ప్రాంతాల్లో ఇతరులకు ప్రవేశం ఉండకూడదని ఆదేశాలు జారీ చేయాలన్నారు. ఆశాలకు పని భారం తగ్గించాలనీ, పారితోషికం లేని పనులు చేయించకూడదన్నారు. ఇతర సమస్యలన్నీ వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని సీఐటీయూ ప్రతినిధుల బృందం కలిసి వినతి పత్రం అందించింది. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ.. ఆశా వర్కర్లు ప్రజలకు మంచి సేవ చేస్తున్నారనీ, వారి న్యాయమైన సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చేయడానికి ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చినట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి ఎం. అనిత, సీఐటీయూ నగర నాయకులు ఆర్.అశోక్, కిషన్, ఆశా యూనియన్ నాయకులు భాగ్యలక్ష్మి, సారా, రీటా, రమా, శ్రీదేవి, మల్లేశ్వరి, రాధిక, వహీదా తదితరులు పాల్గొన్నారు.

యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకుల సమస్యలపై సీఎం స్పందించాలి

- ప్రొఫెసర్ జి.హరగోపాల్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

రాష్ట్రంలో 12 యూనివర్సిటీలలో బోధన చేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల సమస్యలపై రాష్ట్ర సీఎం ఎ.రేవంత్‌రెడ్డి వెంటనే స్పందించాలని ప్రొఫెసర్ జి.హరగోపాల్, ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ ఎం.కోదండరాం కోరారు. తెలంగాణ స్టేట్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్స్ జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో విశ్వవిద్యాలయాల్లో విద్యా ప్రమాణాలు-ఒప్పంద అధ్యాపకుల పాత్రపై సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ జి.హరగోపాల్, ఎమ్మెల్సీ ఎం. కోదండరాం హాజరై మాట్లాడారు. ఆర్థిక సరళీకరణల మూలంగా ఉన్నత విద్యా రంగంలో కాంట్రాక్ట్ అధ్యాపక వ్యవస్థ నెలకొందని, కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో కాంట్రాక్ట్ అధ్యాపక వ్యవస్థను కొనసాగించడం సరైంది కాదన్నారు. రాష్ట్రంలో విద్యా ప్రమాణాలను యూనివర్సిటీలలో పని చేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు చాలా కాలంగా కాపాడుతున్నారని, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని, వెంటనే యూజీసీ పే-స్కేల్ ను అమలు చేయాలని వారు కోరారు. అనంతరం విద్యా కమిషన్ సభ్యులు, ప్రొఫెసర్ పి.ఎల్.విశ్వేశ్వరరావు, డా.చారుకొండ వెంకటేష్, మాజీ ఉస్మానియా యూనివర్సిటీ వైస్-చాన్సులర్, ప్రొఫెసర్ సత్యనారాయణలు మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం వివిధ యూనివర్సిటీలలో పని చేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లను వన్ టైం సెటిల్మెంట్ కింద వారి సర్వీసులను క్రమబద్ధీకరించవచ్చునని, కేంద్ర ప్రభుత్వం 2020లోనే పేర్కొన్న ఒక ఉత్తర్వు ప్రకారం సమాన పనికి సమాన వేతనం కల్పించవచ్చునని, రాష్ట్ర ప్రభుత్వం ఆ వైపుగా అడుగులు వేస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ అధ్యక్షులు డా.ఉపేందర్, ప్రధాన కార్యదర్శి డా.వేల్పుల కుమార్, సభ్యులు డా.విజయేందర్ రెడ్డి, డా.తాళ్లపల్లె వెంకటేష్, రేష్మా రెడ్డి, కేయూ పాలక మండలి సభ్యులు డా.చిర్ర రాజు, డా.సాదు రాజేష్, డా.దత్తాత్రేయ, డా.గంగ కిషన్, డా.స్వప్న, డా.రజని, కృష్ణవేణి, డా.సూర్యం, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ తెచ్చింది, గద్దెనెక్కించింది కళాకారులే

- తెలంగాణ ప్రజా సంస్కృతి కేంద్రం రాష్ట్ర అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-ముషీరాబాద్

తెలంగాణ తెచ్చింది.. గద్దెనెక్కించింది కళాకారులే అటువంటి కళాకారులను ప్రభుత్వాలు యజమానులుగా కాకుండా యాచకులుగా చూస్తున్నారని తెలంగాణ ప్రజా సంస్కృతి కేంద్రం రాష్ట్ర అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సకల కళా వేదిక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి భూపతి వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూ సినిమా టీవీ జానపద కళాకారుల కేంద్రంగా వరంగల్‌ను చిత్ర పరిశ్రమగా అభివృద్ధి చేయాలని తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ నుండి జానపద అకాడమిని ప్రత్యేకంగా ఏర్పాటు చేసి విధులు నిధులు జానపద కళాకారుల సంక్షేమం కోసం రూ.500 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. 11 ఏండ్ల తెలంగాణలో కళాకారులకు ఒక్క సంక్షేమ పథకమైన ప్రవేశపెట్టారని ప్రశ్నించారు. 9న వరంగల్ తెలంగాణ జానపద జాతర తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించేందుకు వేదిక సిద్ధమైందన్నారు. దీనికి సన్నహకంగా ఒక 12 మందితో జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పడిందని సంకె రాజేషు, రజితా రెడ్డి వేణుగోపాలరావు, నడిమిట్టి శ్రీనివాసు, గడ్డం సుధాకర్, సాదు శ్యాంప్రసాద్, జంగయ్య, వై.శ్రీనివాసరావు, సుంకర సత్యనారాయణ, సమన్వయకర్తగా మురళీధర్ దేశ్ పాండేను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.

మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలి



- దళిత జన సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొజ్జ రమేష్

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

జీహెచ్ఎంసీ మున్సిపల్ కార్మికులందరికి కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని దళిత జన సమితి (డీజేఎస్) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, దళిత జన కార్మిక విభాగం (డీజేకేవీ) రాష్ట్ర అధ్యక్షులు బొజ్జ రమేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం 6వ డివిజన్ లో మున్సిపల్ కార్మికుల సమస్యలపై ఆయన మాట్లాడుతూ జీహెచ్ఎంసీ పరిధిలో 100 కార్పొరేషన్ డివిజన్లలో 20 వేల మంది మున్సిపల్ కార్మిక సిబ్బంది కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్, ఎస్ఎంఆర్ పద్ధతుల్లో ఉద్యోగులు, కార్మికులు పని చేస్తున్నారన్నారు. ఏండ్ల తరబడి విధులు నిర్వహిస్తున్న వారిని పర్మినెంట్ చేయడం లేదని, కనీస వేతనాలు అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇండ్లు లేని కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలన్నారు. ప్రమాదాల్లో మరణిస్తున్న కార్మికులకు రూ.25 లక్షల ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రవేశపెట్టాలని, దహన సంస్కారాలకు రూ.30 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్వచ్ఛ ఆటో కార్మికులను మున్సి పల్ కార్మికులుగా గుర్తించి వారి సేవలను కొనసాగించాలని, వారికి ఆరోగ్య సంక్షేమ సౌకర్యాలు కల్పించాలన్నారు. ఆదివారాలు, పండుగ సెలవులు ఇవ్వాలని, ఏడాదికి 15 రోజులు క్యాజువల్స్ సెలవులను కచ్చితంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

కాంగ్రెస్‌కి వెన్నుముక లాంటిది యువజన కాంగ్రెస్



నవతెలంగాణ-ధూల్‌పేట్

కాంగ్రెస్‌కి యువజన కాంగ్రెస్ వెన్నుముక్క లాంటిదని బహదూర్‌పుర, చార్మినార్, చాంద్రాయణగుట్ట, యాకత్‌పూర నియోజకవర్గాల ఇన్‌చార్జీలు పులిపాటి రాజేశ్ కుమార్, ముజీబ్ ఉల్లాహ్ షరీఫ్, బోయ నగేష్, కే.రవి రాజ్‌లు అన్నారు. రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి శశియాదవ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ నాయకుల భేటీ అయ్యారు. ఈ సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా పాల్గొని నూతనంగా ఎన్నికైన యువజన కాంగ్రెస్ నాయకులకి దిశా నిర్దేశం చేశారు. యువజన కాంగ్రెస్ విభాగం కాంగ్రెస్‌కు వెన్నుముక్క లాంటిదని, ప్రజ సమస్యలతో యువజన కాంగ్రెస్ నాయకులూ చురుగ్గా పాల్గొని పని చేస్తారన్నారు. ప్రజల్లోకి వెళ్లి వారి సమస్యలు తెలుసుకుంటూ, పరిష్కరించేందుకు కీలక పాత్ర పోషిస్తారని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కాంగ్రెస్ భవిష్యత్తు యువజన కాంగ్రెస్ నాయకులపైనే ఉందన్నారు. ముందుగా నూతనంగా ఎన్నికైన యువజన కాంగ్రెస్ నాయకులకి శాలువాతో సన్మానించి, అభినందించారు. ఈ సమావేశంలో యువజన కాంగ్రెస్ నాయకులు రాహుల్ సుతారం, చార్మినార్ నియోజకవర్గం అధ్యక్షులు అబ్దుల్ ఫైయజ్, బహదూర్‌పుర నియోజకవర్గం అధ్యక్షులు సాయి యాదవ్, యకుత్‌పుర నియోజక వర్గం అధ్యక్షులు మజీద్ పశ, జిల్లా ఉపాధ్యక్షుడు జిల్లా ప్రధాన కార్యదర్శులు పవన్ కళ్యాణ్ యాదవ్, ఇబ్రహీం, రాహుల్ గౌడ్, మనోహర్ చారి, లడ్డు పటేల్, నియోజక వర్గం ఉపాధ్యక్షులు భాను యాదవ్, నర్సింహా, శ్యామ్ సింగ్, కార్తీక్, సందీప్, దినేష్, శివానంద, సయెద్ అక్బర్ హుస్సేన్, సాయి కిరణ్ జిల్లా ఎన్ఎస్‌యుఐ ప్రధాన కార్యదర్శులున్నారు.

మంగళ్ హాట్‌లో ఫ్లాగ్ మార్చ్..



నవతెలంగాణ-ధూల్‌పేట్

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళ్ హాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. గోషామహల్ డివిజన్ ఏసీపీ ఆధ్వర్యంలో ఇన్‌స్పెక్టర్ మహేష్ సిబ్బంది, ఆర్ఏఎఫ్ బృందం అయా ప్రాంతాలలో ఫ్లాగ్ మార్చ్ చేశారు.

ప్రముఖ విద్యావేత్త డా. అచ్యుతా దేవికి జాతీయ ఐక్యత అవార్డు



నవతెలంగాణ-అంబర్‌పేట

ప్రముఖ విద్యావేత్త రాజా బహదూర్ వెంకట్రాంరెడ్డి మహిళా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.అచ్యుతా దేవికి స్వామి వివేకానంద 162వ జయంతి ముగింపు ఉత్సవాలను పురస్కరించుకొని జాతీయ ఐక్యత అవార్డు 2025 ను ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ ఎం.కుమార్ ప్రధానం చేశారు. గత 32 సంవత్సరాలుగా విద్యారంగంలో విద్యార్థుల విద్యాభివృద్ధి సంక్షేమం కొరకు నిరంతరం వినలేని కృషి చేస్తున్నందుకు ఈ అవార్డు ప్రదానం చేశారని తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టీ పీఎస్ నారాయణ, తెలంగాణ సాహిత్య అకాడమీ భాష, సాంస్కృతిక శాఖ కార్యదర్శి డాక్టర్ ఎన్.బాలచారి, జాతీయ పర్యావరణం పరిరక్షణ, అభివృద్ధి కౌన్సిల్ అడ్వైజర్ విద్యావేత్త డాక్టర్ లయన్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, లయన్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సమర్పన్ లయన్ ప్రేమ్చంద్ జైన్,డాక్టర్ రవితేజ ,శ్రీమతి ఇట్టా ఉదయ్ శ్రీ రెడ్డి, తదితరులు పాల్గొని డాక్టర్ అచ్యుత దేవికి శాలువా , జ్ఞాపిక, పూలమాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్



బీహార్ మాజీ ముఖ్యమంత్రి, భారతరత్న అవార్డు గ్రహీత కర్పూరి ఠాకూర్ 101వ జయంతిని బీజేపీ రాష్ట్ర కార్యాల యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాని కి పూలమాలవేసి నివాళులర్పించిన బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయి బ్రాహ్మణ సెల్ రాష్ట్ర కన్వీనర్ జి.ఆనంద్ కుమార్, రాష్ట్ర కో -కన్వీనర్ (జగిత్యాల) గర్షకుర్తి రమేష్ తదితరులు

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

గాంధీ భవన్‌లో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను కలిసిన దేవాదాయశాఖ జేఏసీ అధ్యక్షులు కాందూరి కృష్ణమాచారి తాను గీసిన మహేష్ కుమార్ గౌడ్ చిత్రపటాన్ని అందించారు.



ఉన్నత కుటుంబంలో పుట్టినా నిరుపేదల కోసం అహర్నిశలూ శ్రమించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మహిళా ఉద్యమాన్ని నిర్మించడంలో కీలకపాత్ర పోషించారు. దీని కోసం ఎన్నో కష్టాలు అనుభవించారు. త్యాగాలు చేశారు. తన బిడ్డలనే కాక మరెందరినో అమ్మలా అక్కున చేర్చుకున్నారు. బాధిత మహిళలకు అండగా నిలబడ్డారు. తెలంగాణ సాయుధ పోరాటంలోనూ భర్తతో కలిసి తన వంతు పాత్ర పోషించారు. ఆమే మహిళా ఉద్యమనేత కొండపల్లి దుర్గాదేవి. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) ఖమ్మం జిల్లా మొదటి అధ్యక్షురాలిగా, కార్యదర్శిగా, రాష్ట్ర నాయకురాలిగా వివిధ బాధ్యతలు నిర్వహించి భావి తరానికి స్ఫూర్తిగా నిలిచారు. నేటి నుండి సంగారెడ్డిలో సీపీఐ(ఎం) పార్టీ రాష్ట్ర నాల్గవ మహాసభలు జరుగుతున్న తరుణంలో ఆ స్ఫూర్తిప్రధాత పరిచయం నేటి మానవిలో...



అలుపెరుగని పోరాట యోధురాలు దుర్గాదేవి

దుర్గాదేవి 1933లో ఇల్లందు దగ్గరి కారేపల్లి గ్రామంలో పుట్టారు. తల్లి నేదునూరి రంగమ్మ, తండ్రి నేదునూరి వీరరాఘవరావు. ఇద్దరూ కమ్యూనిస్టులు కావడంతో వీరి పెంపకంలో దుర్గాదేవి కూడా పార్టీపై అభిమానాన్ని పెంచుకున్నారు. ఈమె మాత్రమే ఆ కుటుంబం మొత్తం కమ్యూనిస్టు కార్యకర్తలుగా తయారయ్యారు. దుర్గాదేవి పినతండ్రి నేదునూరి జగన్నాథరావు ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీలో కార్యదర్శివర్గ సభ్యులుగా పని చేశారు. వీరందరి ప్రభావం దుర్గాదేవిపై ఉండేది. 1940లో వీరి ఇంట్లోనే పార్టీ శిక్షణా తరగతులు జరిగాయి. ఎనిమిదేండ్ల దుర్గాదేవిపై వీటి ప్రభావం పడింది. అలాగే శేషగిరిగారి ప్రభావం కూడా ఈమెపై ఉండేది. ఇలాంటి వాతావరణంలో పెరిగిన దుర్గాదేవికి పదహారేండ్ల వయసులో కేఎల్ నరసింహారావుతో దండల పెండ్లి జరిగింది. విజయవాడలో జరిగిన ఈ పెండ్లికి ముఖ్యులైన ఏడుగురు మాత్రమే హాజరయ్యారు.



ఖమ్మంలో జరిగిన వ్య.కా.స. రాష్ట్ర మహాసభలో గోదావరి పర్లేకర్‌తో దుర్గాదేవి

తెలంగాణ సాయుధపోరాటంలో...

అప్పట్లో కేఎల్ నాగపూర్, బొంబయి వెళ్ళి ఆయుధాలు తీసుకొచ్చి తెలంగాణ సాయుధపోరాటంలో పాల్గొనే ఉద్యమ కారులకు సరఫరా చేసేవారు. ఈ పనిలో దుర్గాదేవి భర్తకు సహకరించేది. ఇది అత్యంత సాహసోపేతమైన పని. అయినా ఎలాంటి భయం లేకుండా సాయుధపోరాటంలో ఆమె తన వంతు పాత్ర పోషించారు. ఇలా దుర్గాదేవి ఉద్యమంలో భర్తకు అన్ని విధాలుగా సహకరించేవారు. తెలంగాణ సాయుధపోరాటం ముగిసిన తర్వాత కేఎల్, ఆరుట్ల కమలాదేవి కలిసి ఆ ఉద్యమంలో భర్తలను పోగొట్టుకున్న భార్యాలకు, వారి పిల్లలకు చదువు చెప్పించేవారు. వితంతువులకు తిరిగి వివాహాలు చేసి కొత్త జీవితం ఇచ్చేవారు. ఈ పనిలో దుర్గాదేవి పాత్ర ఎంతో ఉంది.

అమ్మలా ఆదరించి...

అహర్నిశలూ పేదలు, మహిళల కోసమే ఆమె కృషి చేశారు. సుమారు 300 మంది చదువుకొని వారి సహకారంతో ఉద్యోగాలు సంపాదించుకున్నారు. ధనవంతుల కుటుంబంలో పుట్టినా నమ్మిన సిద్ధాంతం కోసం ఎన్నో కష్టాలు, కన్నీళ్లను అనుభవించిన త్యాగజీవి దుర్గాదేవి. చదువుకునే వారిని తన ఇంట్లోనే పెట్టుకొని వారి అవసరాలన్నీ తీర్చేవారు. అందరూ తనని చదువుకోమన్నా తాను చదువుకోవడం కన్నా పేద పిల్లలు, వితంతువుల చదువే ముఖ్యమని భావించేవారు. తెలంగాణ రాష్ట్రంలో గొప్ప రచయితగా గుర్తింపు తెచ్చుకున్న కవి యాకుబ్ ఆమె ఆలనాపాలనలో ఎదిగిన వారే. ఇలా ఎంతో మందికి అమ్మగా మారి అక్కున చేర్చుకున్నారు. వారి భావిజీవితానికి పునాదులు వేయడంలో ప్రముఖ పాత్ర పోషించారు. అప్పుడు చదువుకున్న వారంతా ఏదో ఒక రూపంలో సమాజం కోసం, పార్టీకోసం పని చేయాలని ఆమె తపించేవారు. భర్త ఎమ్మెల్యేగా ఉన్నా తన ముగ్గురు పిల్లల్ని అత్యంత సాధారణంగా పెంచారు. తెలంగాణ సాయుధపోరాట గాధలు, పార్టీ నాయకుల జీవిత చరిత్రలు, స్వాతంత్రోద్యమ చరిత్ర గురించి తన పిల్లలకు చెప్పి వారిని కూడా పార్టీ అభిమానులుగా మలిచారు. కుటుంబ పోషణ కోసం కూరగాయలు, ఆకుకూరలు, కోళ్లను పెంచి అమ్మేవారు. పాలను మాత్రం పిల్లలకు ఉచితంగా ఇచ్చేవారు. తనను కించపరిచిన వారిని సైతం ఉద్యమంలో ఇముడ్చుకున్న గొప్ప వ్యక్తి ఆమె.

> ఏ సమస్య తీసుకున్నా దానిపై అనర్గళంగా మాట్లాడే శక్తి ఆమె సొంతం. నిరంతరం అధ్యయనం చేయడం వల్లనే ఈమెకు ఇది సాధ్యమయింది.

ఐద్వా పునఃనిర్మాణంలో...

అప్పట్లో బయ్యారం గ్రామంలో ఐదురోజుల పాటు మహిళా శిక్షణా తరగతులు ఐదు రోజుల పాటు సుమారు 300 మందితో జరిగాయి. వీటికి దుర్గాదేవిగారే నాయకత్వం వహించారు. వీటికి ఉదయం హనుమంతరావు, ఉదయం, మానికొండ సూర్యావతి, మల్లు స్వరాజ్యం వంటి వారు పాల్గొని క్లాసులు బోధించారు. అలాగే 1974లో ఆంధ్రప్రదేశ్ మహిళాసంఘం (పునఃనిర్మాణం) రాష్ట్ర మహాసభలు ఖమ్మంలో జరిగాయి. ఈ సభలు దుర్గమ్మ నాయకత్వంలోనే జరిగాయి. ఈ సభలోనే ఖమ్మం జిల్లా కమిటీ ఏర్పాటు చేసారు. ఖమ్మం జిల్లా అధ్యక్షురాలిగా ఏలూరి జయమ్మ కార్యదర్శిగా కొండపల్లి దుర్గాదేవితో పాటు 15మందితో మొదటి జిల్లా కమిటీ ఏర్పడింది. ఆనాటి నుండి వారివురు ఇల్లందు నియోజకవర్గంలో గ్రామగ్రామం తిరుగుతూ మహిళా సమస్యలపై పనిచేసి బలమైన మహిళా ఉద్యమాన్ని నిర్మించారు. ఎమర్జెన్సీ కాలంలో కూడా ఖమ్మం జిల్లావ్యాప్తంగా వామపక్ష కుటుంబాల మహిళలని చైతన్యం చేస్తూ కదిలించారు. ఆ విధంగా 1980 నాటికి ఖమ్మం జిల్లా 8 నియోజకవర్గాలలో మహిళా కమిటీలు ఏర్పడి ఒక బలమైన జిల్లా కమిటీ ఏర్పడి వారిద్దరి నాయకత్వంలో ఉద్యమం అభివృద్ధి చెందింది.



ఎక్కడ అన్యాయం జరిగినా...

మహిళల సమస్యలపై ఆమె అలుపెరుగక పోరాడారు. దీనికి ఎన్నో ఉదాహరణలున్నాయి. ఖమ్మం జిల్లా వాజేడు మండలం వరకు చాలా విస్తారమైన అడవులతో నిండిన జిల్లా. ఈ జిల్లా అంతా ఎక్కడ మహిళలపై అన్యాయం జరిగినా ఆ ఘటనని ఖండించేవారు. అంతేకాదు వెంటనే ఆ ప్రాంతానికి వెళ్ళి వారిని వ్యక్తిగతంగా కలిసి, విచారణ జరిపి దోషులపై చర్య తీసుకునే వరకూ పోరాటం చేసేవారు. 1990 ప్రాంతంలో పాల్వంచలో వనమా రాఘవేంద్ర ఒక మైనార్టీ మహిళను అడవిలోకి తీసుకెళ్ళి ఆమెపై లైంగిక దాడికి పాల్పడి హత్య చేశాడు. ఈ విషయం తెలిసి దుర్గాదేవి నాయకత్వంలో ఐద్వా కార్యకర్తలు ఆ ప్రాంతానికి వెళ్ళి పర్యవేక్షించి ముద్దాయిని అరెస్టు చేయించాము. ఇటువంటి ఎన్నో ఘటనలు ఉన్నాయి.

కార్మికవర్గ దృక్పథంతో...

జిల్లాలో జరిగిన వ్యవసాయ కూలీ మహిళల హక్కుల కోసం దుర్గాదేవి ఆధ్వరంలో నిరంతరం పోరాటాలు జరిగాయి. భూస్వామ్య కుటుంబంలో పుట్టి కూడా కార్మికవర్గ దృక్పథంతో పనిచేసేవారు. అందరితో కలిసిపోయేవారు. కోయగూడేలు, ఎస్‌సి పేటల్లో ఉంటూ వారు ఏం పెడితే అది తినేవారు. జిల్లా ముఖ్యమైన సమావేశాలు ఎక్కువగా దుర్గాదేవి ఇంట్లోనే జరిగేవి. అందరికీ ఆమే స్వయంగా వంటచేసి పెట్టేవారు.

నిరంతర అధ్యయనశీలి

మహిళా ఉద్యమానికి కావలసిన నిధులు సమకూర్చడంలో గానీ, ఉద్యమాలు, క్లాసులు నిర్వహించడంలో గానీ... ఇలా ప్రతి కార్యక్రమంలో దుర్గాదేవి ముందుండి టీంని ప్రోత్సహించేవారు. ఎంత చిన్న కార్యక్రమమైనా బాగా ఆలోచించి ప్లాన్ చేసేవారు. అంతేకాదు ఏ సమస్య తీసుకున్నా దానిపై అనర్గళంగా మాట్లాడే శక్తి ఆమె సొంతం. నిరంతరం అధ్యయనం చేయడం వల్లనే ఈమెకు ఇది సాధ్యమయింది. రాష్ట్ర నాయకురాలిగా ఆమె వరంగల్ జిల్లాను చాలాకాలం గైడ్ చేసారు. 45 ఏండ్ల పాటు సుదీర్ఘ కాలం పోరాటాలు సాగించారు. ఇంట్లో జారిపడి కాళ్ళకి, గుండెకి కూడా మేజర్ ఆపరేషన్ అయిన రెండు నెలలు తిరగకుండానే ఆఫీస్‌కు వచ్చి మీటింగ్‌లో పాల్గొనేవారు. 80 ఏండ్ల వయసు వరకు అలుపు లేకుండా పనిచేసిన ఆ పోరాట యోధురాలు 2021, ఏప్రిల్ 19న తన తుదిశ్వాస విడిచారు. ■

మహారాష్ట్రలో విషాదం

ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో భారీ పేలుడు

ఎనిమిది మంది మృతి..మరో ఏడుగురికి గాయాలు

సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ దిగ్భ్రాంతి

ఐదు కి.మీ వరకు వినిపించిన శబ్దం

ముంబయి: మహారాష్ట్రలో ఘోర ప్రమాదం జరిగింది. భండారా జిల్లాలోని ఓ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో శుక్రవారం భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో ఇప్పటివరకు ఎనిమిది మంది మృతి చెందారు. మరో ఏడుగురు గాయపడినట్టు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ వెల్లడించారు. శుక్రవారం ఉదయం 10.30 గంటల సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్టు కలెక్టర్ సంజయ్ కోల్తే తెలిపారు. పేలుడు తీవ్రతకు ఫ్యాక్టరీ పైకప్పు కూలిపోయింది. ఈ శబ్దం ఐదు కిలోమీటర్ల వరకు వినిపించినట్టు స్థానికులు చెబుతున్నారు. ఘటన జరిగిన ప్రాంతంలో దట్టమైన పొగ కమ్ముకుంది. అక్కడ సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. కూలిన పైకప్పు శిథిలాల కింద పలువురు చిక్కుకుని ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. వారి కోసం గాలింపు చేపట్టారు. క్షతగాత్రుల్లో కొంతమంది పరిస్థితి విషమంగా ఉన్నట్టు వైద్యవర్గాలు తెలిపాయి. దీంతో మృతుల సంఖ్య పెరిగే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఘటనపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధితులకు తక్షణ వైద్య సాయం అందిస్తున్నట్టు తెలిపారు. రెండ్రోజుల వ్యవధిలోనే రైలు ప్రమాదం, తాజాగా ఆర్డినెన్స్‌లో విషాద ఘటనలు జరగటంతో తమకు దిక్కెవరంటూ..మృతుల కుటుంబాలు రోదిస్తున్నాయి.

వక్ఫ్ జేపీసీ నుంచి పది మంది ప్రతిపక్ష సభ్యుల సస్పెన్షన్

మొదటిపేజి తరువాయి)

ప్రాతినిధ్యం వహిస్తున్న ముత్తహిదా మజ్లిస్-ఎ-ఉలేమా చీఫ్ మీర్వాయిజ్ ఉమర్ ఫరూక్ జేపీసీ ముందు హాజరయ్యారు. మీర్వాయిజ్ ఈ సవరణను తీవ్రంగా వ్యతిరేకించారు. బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. జేపీసీ తదుపరి సమావేశం జనవరి 27న ఉదయం 11 గంటలకు ఉంటుంది. ఇక్కడ కమిటీ సభ్యులు సమావేశమై క్లాజులను ఒక్కొక్కటిగా చర్చిస్తారు. వక్ఫ్ (సవరణ) బిల్లుపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ బడ్జెట్ సెషన్‌లో తన నివేదికను సమర్పించనుంది. పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా కమిటీ పదవీకాలాన్ని పొడిగించారు. ముఖ్యంగా, పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు జనవరి 31న ప్రారంభమై ఏప్రిల్ 4 వరకు కొనసాగుతాయి. ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. వక్ఫ్ సవరణ బిల్లు ముస్లిమేతర (కనీసం ఇద్దరు), ఒక మహిళా సభ్యులను నామినేట్ చేయడంతో సహా వక్ఫ్ బోర్డుల నిర్వహణలో అనేక మార్పులను ప్రతిపాదించింది.

సరైన పత్రాలు లేని..500మందికి పైగా ఇమ్మిగ్రెంట్ల అరెస్టు

వాషింగ్టన్ : చట్ట ప్రకారం సరైన పత్రాలు లేకుండా అమెరికాలో నివసిస్తున్న 538మంది ఇమ్మిగ్రెంట్లను అమెరికా అధికారులు అరెస్టు చేశారు. ట్రంప్ అధికారంలోకి వచ్చిన రోజుల వ్యవధిలోనే పెద్ద ఎత్తున అధికారులు చేపడుతున్న చర్యల్లో భాగంగా ఇటువంటి వారిని గుర్తించి, పంపించి వేసేందుకు చర్యలు చేపట్టినట్టు ట్రంప్ ప్రెస్ కార్యదర్శి గురువారం పొద్దుపోయిన తర్వాత చెప్పారు. మిలటరీ విమానం ద్వారా వందలాదిమందిని తరలించినట్టు కరోలిన్ లెవిట్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. చరిత్రలోనే అతిపెద్ద తరలింపు ప్రక్రియ జరుగుతోంది. ఇచ్చిన వాగ్దానాలను అమలు చేస్తున్నామని ఆమె పేర్కొన్నారు. చట్టవిరుద్ధంగా అమెరికాలో నివసించే వారిపై చర్యలు తీసుకుంటామంటూ ఎన్నికల ప్రచారంలోనే ట్రంప్ హామీ ఇచ్చారు. ఇమ్మిగ్రేషన్, కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఐసీఈ) ఏజెంట్లు స్థానిక కార్యాలయంపై వారంటు లేకుండానే దాడి చేశారు. సరైన పత్రాలు లేకుండా నివసిస్తున్నవారిని అదుపులోకి తీసుకున్నారని న్యూయార్క్ సిటీ మేయర్ రాస్ బారాకా ఒక ప్రకటనలో తెలిపారు. అదుపులోకి తీసుకునన వారిలో ఒకరు అమెరికా మిలటరీ వెటరన్ అని చెప్పారు. ఇటువంటి చర్యలు అమెరికా రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తాయన్నారు.

పతంజలి కారంలో కల్తీ

న్యూఢిల్లీ : ప్రముఖ కార్పొరేట్ వ్యాపారి, యోగా గురు రామ్‌దేవ్ బాబాకు చెందిన పతంజలి గ్రూపు విక్రయిస్తోన్న కారం పొడిలో క్రిమిసంహారకమందుల అవశేషాలు బయటపడ్డాయి. ఆహార భద్రతా ప్రమాణాలకు విరుద్ధంగా ఉన్న నాలుగు టన్నుల కారం పొడిని వెనక్కి తీసుకోవాలని.. విక్రయించడానికి వీలు లేదని అహార భద్రత ప్రమాణాల రెగ్యులేటర్ అయినా ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఏఐ) ఆదేశాలు జారీ చేసింది. పతంజలి తయారు చేసిన కారంపొడిలో కలుషితాలు, టాక్సిన్స్, ఇతర అవశేషాలు ఉన్నట్టు గుర్తించామని ఆ కంపెనీకి జారీ చేసిన నోటీసుల్లో తెలిపింది. ఇది 2011 నాటి ఫుడ్ సేఫ్టీ నిబంధనల ఉల్లంఘన కిందకు వస్తుందని పేర్కొంది. కాబట్టి నిబంధనలకనుగుణంగా లేని, తయారైన కారం పొడిని తక్షణం రీకాల్ చేయాలని ఆదేశాలు జారీ చేసింది. కారానికి పురుగు పట్టకుండా అందులో కలిపే మందును తాము నిర్దేశించిన పరిమితికి మించి కలిపినట్టు నమూనాలను పరీక్షిస్తున్న సమయంలో ఎఫ్ఎస్ఎస్ఏఐ గుర్తించిందని పతంజలి సంస్థ స్టాక్ మార్కెట్లకు ఇచ్చిన సమాచారంలో అంగీకరించింది.

దీంతో 200 గ్రాముల చొప్పున ప్యాకింగ్ చేసిన బ్యాచ్ నంబర్ ఏజేడీ 2400012 కలిగిన కారం పొట్లాలను వెనక్కి తీసుకోవాలని పతాంజలి ఫుడ్స్ నిర్ణయించింది. "మేం మార్కెట్ నుంచి 200 గ్రాముల కారం పొడి ప్యాకెట్లను వెనక్కి తీసుకుంటున్నాం. మొత్తంగా 4000 కిలోల కారం పొడిని రీకాల్ చేసుకుంటున్నాం. ఆ కారం పొడిని ఎఫ్ఎస్ఎస్ఏఐ అధికారులు తనిఖీ చేయగా క్రిమిసంహారకాలు మోతాదుకు మించి ఉన్నట్టు తేలింది. ఎఫ్ఎస్ఎస్ఏఐ నుంచి ఆదేశాలు అందగానే మేం మా డిస్ట్రిబ్యూటర్లను అప్రమత్తం చేశాం. ఆ కారం పొడి స్టాక్‌ను మార్కెట్ నుంచి వెనక్కు తెప్పించుకుంటున్నాం. ఆ బ్యాచ్‌కు చెందిన కారం పొడిని కొన్న వినియోగదారులు, సంబంధిత స్టోర్‌లో వెనక్కి ఇచ్చి డబ్బులు తీసుకోవాలని సూచిస్తున్నాం." అని పతంజలి ఫుడ్స్ సీఈఓ సంజీవ్ అస్థాన ఓ ప్రకటనలో తెలిపారు. ఇకపై తాము ఎఫ్ఎస్ఎస్ఏఐ ప్రమాణాలకనుగుణంగా ఉండే మిర్చిని మాత్రమే కొనుగోలు చేస్తామని సంజీవ్ తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో పతంజలి ఫుడ్స్ రూ.8,198.52 కోట్ల ఆదాయం ఆర్జించగా.. 21 శాతం వృద్ధితో రూ.309 కోట్ల నికర లాభాలు సాధించింది. భారీ స్థాయిలో ఆదాయాలు, లాభాలపై దృష్టి కేంద్రీకరిస్తున్న పతంజలి సంస్థ వినియోగదారుల ఆహార భద్రతను మాత్రం గాలికి వదలడం గమనార్హం. ఎఫ్ఎస్ఎస్ఏఐ చర్యలతో శుక్రవారం బీఎస్ఈలో పతంజలి ఫుడ్స్ షేర్ ధర 1.90 శాతం నష్టంతో రూ.1,820కి పడిపోయింది.

అదానీకి భారీ ఝలక్

(మొదటిపేజి తరువాయి)

అదానీ సంస్థతో విద్యుత్ కొనుగోలు ఒప్పందాన్ని అధికారికంగా రద్దు చేసుకున్నట్టు శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిసానయకే సర్కార్ ప్రకటించింది. 2024 డిసెంబరులో గౌతమ్ అదానీ పవర్ పర్చేజ్ అగ్రిమెంట్లకు గాను అధికారులకు లంచం ఇచ్చారనే ఆరోపణల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్టు శ్రీలంక ఇంధన మంత్రిత్వ శాఖ అధికారిక వర్గాలు వెల్లడించాయి. దీంతో అదానీ గ్రూప్‌నకు ఊహించని భారీ ఎదురుదెబ్బ తగిలినట్లయ్యింది. 2024 మేలో వాయువ్య ప్రాంతంలో ఇప్పటికీ నిర్మించని అదానీ పవన విద్యుత్ కేంద్రం నుంచి కిలోవాట్‌కు 0.0826 డాలర్ల చొప్పున విద్యుత్తును కొనుగోలు చేయడానికి ఇదివరకటి రాజపక్స ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. కాగా.. అక్కడి నూతన దిసానయకే ప్రభుత్వం స్థానిక ప్రాజెక్టులపై దర్యాప్తు



ప్రారంభించింది. ఇందులో భాగంగా మొత్తం అదానీ ప్రాజెక్టును సమీక్షించడానికి ఒక కమిటీని ఏర్పాటు చేసింది. అదానీ ప్రతిపాదన ఖర్చులో దాదాపు మూడింట రెండు వంతుల ధరకే చిన్న పునరుత్పాదన ఇంధన సంస్థలు విద్యుత్తును అందిస్తున్నాయి. దీంతో అదానీ ఒప్పందంపై ఆ దేశంలో తీవ్ర వ్యతిరేకత నెలకొంది. ఈ క్రమంలో శ్రీలంకలో అవినీతిని నిర్మూలించి, దేశాన్ని వృద్ధి పథంలో నడిపిస్తాననే హామీతో దిసనాయకే గతేడాది సెప్టెంబర్‌లో అధికారం చేపట్టారు. అదే విధంగా మన్నార్-పూనెరిన్ తీర ప్రాంతాల్లో అదానీ 484 మెగావాట్ల పవన విద్యుత్ ప్లాంట్ నిర్మాణం కూడా పర్యావరణ సమస్యల కారణంగా సుప్రీంకోర్టులో సవాళ్లను ఎదుర్కొంటోంది. ఈ వివాద ప్రాజెక్టు విలువ 442 మిలియన్ డాలర్లు (దాదాపు రూ.3,800 కోట్లు)గా ఉంది. ఇది కోర్టులో ఉన్నందున దీనిపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని తెలుస్తోంది. లంచాలు ముట్టజెప్పి విద్యుత్ ఒప్పందాలు చేసుకుందని అదానీ గ్రూపుపై నవంబర్ 19న అమెరికాలో కేసు నమోదయిన విషయం తెలిసిందే. దీని ఆధారంగానే శ్రీలంక ప్రభుత్వం తాజా నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. ఈ ప్రభావంతో శుక్రవారం బీఎస్ఈలో అదానీ ఎనర్జీ షేర్ ధర 2.57 శాతం పతనమై రూ.789.95 వద్ద ముగిసింది.

ప్రయివేటు స్కూళ్లలో ఫీజుల నియంత్రణ

వసతులను బట్టి కేటగిరీలుగా విభజన

ముసాయిదా బిల్లు రూపొందించిన విద్యా కమిషన్

విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణాకు అందించిన చైర్మెన్ ఆకునూరి మురళి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ప్రయివేటు, కార్పొరేట్ స్కూళ్లలో ఫీజులను నియంత్రించాలని తెలంగాణ విద్యాకమిషన్ నిర్ణయించింది. వివిధ వర్గాలతో విస్తృతమైన చర్చలు, సమావేశాలు, సంప్రదింపులు జరిపి ఫీజు నియంత్రణ ముసాయిదా బిల్లును రూపొందించింది. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణాను విద్యాకమిషన్ చైర్మెన్ ఆకునూరి మురళి, సభ్యులు ప్రొఫెసర్ పీఎల్ విశ్వేశ్వరరావు, డాక్టర్ చారకొండ వెంకటేశ్, జ్యోత్స్న శివారెడ్డి కలిసి ముసాయిదా బిల్లును అందజేశారు. ఫీజుల నియంత్రణకు సంబంధించిన వివిధ అంశాలు ఈ ముసాయిదా బిల్లులో చేర్చామని విద్యాకమిషన్ తెలిపింది. ప్రయివేటు పాఠశాలల స్థితిని బట్టి శాస్త్రీయ పద్ధతిలో మౌలిక సదుపాయాలు, తరగతి గదులు, భూమి, లైబ్రరీ, ల్యాబోరేటరీలు, డిజిటల్ సాంకేతికత, ఉపాధ్యాయుల సంఖ్య, క్రీడలు మొదలైన వాటిని బట్టి వివిధ కేటగిరీలుగా విభజించడం జరుగుతుందని ప్రకటించింది.

బడ్జెట్ సమావేశాల్లో అసెంబ్లీలో బిల్లు

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ప్రయివేటు పాఠశాలల్లో ఫీజుల నియంత్రణకు సంబంధించిన ముసాయిదా బిల్లును రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే అవకాశమున్నది. వచ్చే విద్యాసంవత్సరంలో ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని



భావిస్తున్నది. అయితే విద్యాకమిషన్ నిర్ణయించిన ఫీజులనే ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలలు వసూలు చేయాల్సి ఉంటుంది. నిబంధనలను ఉల్లంఘిస్తే ఆ పాఠశాల యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవడం, లేదంటే ఆ పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని నిర్ణయించినట్టు తెలిసింది. ఇంజినీరింగ్‌తోపాటు ఇతర వృత్తి విద్యా కోర్సులను ఫీజులను మూడేండ్లకోసారి తెలంగాణ అడ్మిషన్ అండ్ ఫీజు రెగ్యులేటరీ కమిటీ (టీఏఎఫ్ఆర్సీ) నిర్ణయిస్తుంది. ఆదాయ, వ్యయాలతోపాటు మౌలిక వసతులు, ల్యాబోరేటరీలు, కంప్యూటర్ ల్యాబ్‌లు, విశ్వవిద్యాలయాలు, ఏఐసీటీఈ నిబంధనల అమలు, అర్హులైన అధ్యాపకులు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని ఫీజులను ఖరారు చేస్తుంది. వాటినే ప్రయివేటు ఇంజినీరింగ్ సహా వృత్తి విద్యా కాలేజీలు వసూలు చేయాల్సి ఉంటుంది. అదే విధానాన్ని విద్యాకమిషన్ ప్రయివేటు పాఠశాలలకూ వర్తింపజేయాలని సిఫారసు చేసినట్టు తెలిసింది.



క్షేత్రస్థాయికి వెళ్లండి

విద్యుత్ అధికారులకు డిప్యూటీ సీఎం భట్టి ఆదేశాలు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో


రాష్ట్రంలో విద్యుత్ సరఫరాలో అవాంతరాల నివారణ కోసం సీఎమ్‌డీలు మొదలు సూపరిటెండెంట్ ఇంజినీర్ల వరకు క్షేత్రస్థాయికి వెళ్లి పనిచేయాలని డిప్యూటీ సీఎం, ఆర్థిక, విద్యుత్‌శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశించారు. శుక్రవారంనాడాయన ప్రజాభవన్‌లో డిస్కంలు, ట్రాన్స్‌కో ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. వేసవిలో విద్యుత్ సరఫరా ప్రణాళికలపై క్షేత్రస్థాయి సిబ్బందికి అవగాహన కల్పించాలనీ, దీనికోసం జనవరి 27 నుంచి ఫిబ్రవరి 4వ తేదీ వరకు అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశాల్లో విద్యుత్‌శాఖ అధికారులు, సిబ్బందితోపాటు రైతులు, వినియోగదారులు, మీడియా ప్రతినిధులను కూడా భాగస్వాములను చేయాలని కోరారు. గత ఏడాది వేసవిలో ఎదురైన ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని, అవి పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జనవరి 29న నోడల్ అధికారులు ట్రాన్స్‌కో ఉన్నతాధికారులతో కలిసి జిల్లా, సబ్ డివిజన్ స్థాయిలో వేసవి కార్యాచరణపై సమీక్షా సమావేశాలు నిర్వహించాలని చెప్పారు. ఫిబ్రవరి 4న సూపరింటెండెంట్ ఇంజినీర్లు (ఎస్ఈ) డివిజన్ స్థాయిలో పూర్తి సిబ్బందితో కలిసి సమ్మర్ యాక్షన్‌ప్లాన్‌పై సమీక్షలు చేయాలని ఆదేశించారు. సబ్‌స్టేషన్లు, ఓవర్‌లోడ్ ఫీడర్లు, డీటీఆర్‌ల సమస్యల్ని చర్చించాలన్నారు. సమావేశంలో ఇంధనశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్‌కుమార్ సుల్తానియా, ట్రాన్స్‌కో సీఎమ్‌డీ కృష్ణభాస్కర్ డిస్కంల సీఎమ్‌డీలు ముషారఫ్ ఫరూఖీ, వరుణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ట్రంప్‌నకు విరాళాలిచ్చి..

అమెరికా శిలాజ ఇంధన పరిశ్రమ పెద్దలకు లబ్ధి

వాషింగ్టన్ : అధ్యక్షుడు ట్రంప్ ఎన్నికల ప్రచారానికి భారీగా విరాళాలు ఇచ్చిన సంపన్నులు, శిలాజ ఇంధన పరిశ్రమ పెద్దలు తాము పెట్టిన పెట్టుబడులకు ఫలితాలు అందుకోవడం ఆరంభించారు. చమురు, గ్యాస్, బొగ్గు పరిశ్రమలకు చెందిన వారిలో కొంతమందిని పర్యావరణం, ఇంధనం, ప్రభుత్వ భూముల పర్యవేక్షణలకు సంబంధించిన కీలక పదవుల్లో ట్రంప్ నియమించారు. వాతావరణ మార్పులపై పోరాటాలను, ప్రచారాలను వ్యతిరేకించే మాజీ రిపబ్లికన్ లీ జెల్డిన్‌కు పర్యావరణ పరిరక్షణ సంస్థను నిర్వహించే బాధ్యతలు అప్పచెప్పారు. లిబర్టీ ఎనర్జీ కంపెనీ సీఈఓ క్రిస్ రైట్‌ను ఇంధన శాఖ పర్యవేక్షణ అప్పచెప్పారు. ఈ దేశంలో ఇటువంటి పెత్తందార్ల ఆధిపత్యం బాగా పెరిగిపోతోందంటూ అధికారం నుండి వైదొలగే సమయంలో అప్పటి అధ్యక్షుడు బైడెన్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కేవలం కొద్దిమంది కుబేరులు, కార్పొరేషన్ల చేతిలో పెత్తనం పేరుకుపోతోందని ఆవేదన వెలిబుచ్చారు. గతేడాది ఏప్రిల్ నుంచి ఇప్పటికే శిలాజ ఇంధన పరిశ్రమలకు చెందిన 15మంది శతకోటీశ్వరులు తమ సంపదను 15.2శాతం మేరా అంటే 40బిలియన్ల డాలర్లకు పైగా పెంచుకున్నారని ఒక నివేదిక పేర్కొంది. గతేడాది ఏప్రిల్‌లో ట్రంప్‌తో జరిపిన సమావేశంలో వీరందరూ ఇంధన విధానం గురించి చర్చించారు. తమకు కావాల్సిన చర్యల గురించి మాట్లాడారు. కాగా, ట్రంప్ ఇప్పటికే ఆఫ్‌షోర్ డ్రిల్లింగ్‌ను విస్తరించే దిశగా చర్యలు చేపడుతున్నారు. పర్యావరణ నిబంధనలను బలహీనపరుస్తున్నారు. ఎలక్ట్రిక్ వాహనాలను రద్దు చేస్తున్నారు. కొత్త పవన విద్యుత్ ప్రాజెక్టులను నిలుపుచేస్తున్నారు. చమురు పరిశ్రమ పెద్దలు వ్యతిరేకించిన చర్యలన్నింటినీ ఎత్తివేస్తున్నారు.

హైలెస్సో.. హైలెస్సా..



సాయి పల్లవి, నాగ చైతన్య

నాగ చైతన్య నటిస్తున్న మోస్ట్ ఎవైటెడ్ లవ్, యాక్షన్ ఎంటర్‌టైనర్ 'తండేల్'. చందూ మొండేటి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై బన్నీ వాసు నిర్మించారు. మొదటి రెండు పాటలు 'బుజ్జి తల్లి, నమో నమః శివాయకు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చిన తర్వాత మేకర్స్ దేవి శ్రీ ప్రసాద్ స్వరపరిచిన థర్డ్ సింగిల్ 'హైలెస్సో హైలెస్సా..'ను విడుదల చేశారు.

ఈ సాంగ్ లాంగ్ డిస్టెన్స్ రిలేషన్స్ షిప్‌ని, ఎదురుచూపులని, నాగ చైతన్య, సాయి పల్లవి మధ్య ఉన్న అనుబంధాన్ని, అనురాగాన్ని అద్భుతంగా ప్రజెంట్ చేసిది. వండర్ ఫుల్ మోలోడీస్‌ని కంపోజ్ చేయడంలో మాస్టర్ అయిన దేవి శ్రీ ప్రసాద్ హృదయాన్ని తాకే మరొక లవ్ మెలోడీని కంపోజ్ చేశారు. శ్రేయ ఘోషల్, నకాష్ అజీజ్ వోకల్స్ మెలోడీని మరింత ఎలివేట్ చేశాయి. శ్రీమణి లిరిక్స్ విడదీయరాని ప్రేమని చాలా గొప్పగా ప్రజెంట్ చేశాయి. సాయి పల్లవి, నాగ చైతన్య కెమిస్ట్రీ బ్యూటీఫుల్‌గా ఉంది. అద్భుతమైన విజువల్స్, వోకల్స్, కంపోజిషన్‌తో ఈ పాట బ్లాక్‌బస్టర్ లవ్ సాంగ్‌గా నిలిచింది అని చిత్ర యూనిట్ తెలిపింది. ఈ సినిమా ఫిబ్రవరి 7న విడుదల కానుంది.

ఈ చిత్రానికి రచన, దర్శకత్వం: చందూ మొండేటి, సమర్పణ: అల్లు అరవింద్, నిర్మాత: బన్నీ వాసు, సంగీతం: దేవి శ్రీ ప్రసాద్, డిఓపీ: శ్యామ్‌దత్, ఎడిటర్: నవీన్ నూలి, ఆర్ట్: శ్రీనాగేంద్ర తంగల.



సాహు గారపాటి, విశ్వక్‌సేన్, రామ్ నారాయణ్

క్లీన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్

విశ్వక్‌సేన్, ఆకాంక్ష శర్మ జంటగా రామ్ నారాయణ్ దర్శకత్వంలో షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి నిర్మిస్తున్న చిత్రం 'లైలా'. తాజాగా మేకర్స్ సెకండ్ సింగిల్ 'ఇచ్చుకుందాం బేబీ..'ని లాంచ్ చేశారు. లియోన్ జేమ్స్ స్వరపరిచిన ఈ ట్రాక్ అప్ బీట్ మోడ్రన్ స్టయిల్ బ్లెండ్‌తో ఆకట్టుకుంది.

ఈ పాటని ఆదిత్య ఆర్కే, ఎంఎం మానసి ఎనర్జిటిక్ వోకల్స్ ఆలపించారు. పూర్ణాచారి అందించిన సాహిత్యం లీడ్ పెయిర్ కెమిస్ట్రీని ప్రెజెంట్ చేసింది. ఫస్ట్ సింగిల్ 'సోను మోడల్..' లాగానే, 'ఇచ్చుకుందాం బేబీ..' కూడా సూపర్ హిట్ అవుతుంది అని చిత్ర బృందం తెలిపింది. ఈ సినిమా ఫిబ్రవరి 14న థియేటర్లలో విడుదల కానుంది.

హీరో విశ్వక్‌సేన్ మాట్లాడుతూ, 'యాక్టర్‌గా నా విష్‌లో ఉన్న సినిమా ఇది. ఇలాంటి కథ, క్యారెక్టర్ చేయాలని ఎప్పటినుంచో ఉండేది. డైరెక్టర్ రామ్ నారాయణ్ కథ చెప్పగానే, నేను చేస్తానని చెప్పాను. ఈ సినిమా చేసే అవకాశం ఇచ్చిన నిర్మాత సాహుకి థ్యాంక్స్. ఫిబ్రవరి 14న వస్తున్నాం. వాలెంటైన్స్ డేకి సింగిల్స్ తమకు ఎవరూ లేరని బాధపడుతుంటారు. ఈ వాలెంటైన్స్ డేకి మీకు లైలా ఉంది. అమ్మాయిలు సింగిల్ అని అనుకుంటే మీకు సోను మోడల్ ఉన్నాడు(నవ్వుతూ). నా కెరీర్‌లో యాక్షన్ టచ్‌తో అవుట్ అండ్ అవుట్ కామెడీ ఫిల్మ్ ఇదే. న్యూ ఏజ్ ఫిలిం. మీరంతా ఎంజాయ్ చేస్తారు. ఇది పక్కా క్లీన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్. 'లైలా' మీకు నచ్చుతుంది. ఫిబ్రవరి 1న రాయలసీయ మాస్ సాంగ్ 'ఓహో రత్తమ్మ..' రిలీజ్ చేస్తున్నాం' అని తెలిపారు. 'ఇలాంటి సబ్జెక్ట్ చేయడం ఒక ఛాలెంజ్. ఇలాంటి సబ్జెక్ట్‌ని ఒప్పుకున్నందుకు సాహుకి చాలా థ్యాంక్స్. లేడీ గెటప్ వేయడం అంత ఈజీ కాదు. సినిమా అంటే పిచ్చి ఉన్నోడే చేయాలి. అలాంటి పిచ్చి ఉన్న విశ్వక్ నాకు దొరికారు. తనకు లైఫ్ లాంగ్ రుణపడి వుంటాను' అని డైరెక్టర్ రామ్ నారాయణ్ చెప్పారు. నిర్మాత సాహు గారపాటి మాట్లాడుతూ, 'విశ్వక్‌సేన్‌కి మంచి క్యారెక్టర్‌గా తన కెరీర్‌లో నిలిచిపోతుంది. తప్పకుండా ఈ సినిమా మీ అందరికీ నచ్చుతుంది' అని అన్నారు.

ఆస్కార్ బరిలో 'అనూజ'



ప్రతిష్టాత్మక ఆస్కార్ అవార్డు కోసం ఈ ఏడాది మన దేశం నుంచి 'అనూజ' అనే లఘు చిత్రం పోటీ పడుతోంది.

ఆడమ్ జే గ్రేవ్స్ తెరకెక్కించిన ఈ సినిమా ఆస్కార్ పురస్కారాల్లో లైవ్ యాక్షన్ విభాగంలో బరిలోకి దిగింది.

గునీత్ మోంగా నిర్మించిన ఈచిత్రానికి బాలీవుడ్ కథానాయిక ప్రియాంక చోప్రా ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరించారు.

ఒక గార్మెంట్ ఫ్యాక్టరీలో పని చేసే అనూజ అనే 9 ఏండ్ల అమ్మాయి జీవితం చుట్టూ ఈ సినిమా కథ తిరుగుతుంది. తన భవిష్యత్ కోసం అన్వేషించే మార్గంలో ఆమె సమాజంలో ఎలాంటి సవాళ్ళు ఎదుర్కొందనే అంశాలను ఇందులో ఆద్యంతం భావోద్వేగభరితంగా, సందేశాత్మకంగానూ చూపించారు.

97వ ఆస్కార్ అవార్డుల బరిలో ఈ లఘు చిత్రం నిలవడం సంతోషదాయకం. మార్చి 2న ఆస్కార్ అవార్డుల ప్రదానోత్సవం జరుగనుంది.

ఎవరీ గునీత్ మోంగా..?

గత ఏడాది ఆస్కార్ పురస్కారాన్ని దక్కించుకున్న 'ది ఎలిఫెంట్ విష్పర్స్' డాక్యుమెంటరీని నిర్మించారు గునీత్ మోంగా. అంతేకాదు 2019లో రూపొందించిన 'పీరియడ్ ఎండ్ ఆఫ్ సెన్‌టెన్స్' లఘు చిత్రానికి కూడా ఆస్కార్ పురస్కారాన్ని దక్కించుకున్నారు. అలాగే 'సే సలామ్ ఇండియా', 'గ్యాంగ్స్ ఆఫ్ వాసేపూర్' సిరీస్, 'మసాన్' తదితర చిత్రాలను బాలీవుడ్‌లో ఆమె నిర్మించారు.

పొట్టి ఫార్మాట్‌లో పరుగుల వరదతో రికార్డులు ఎగిరిపోతాయని ఎదురు చూస్తే.. స్పిన్ మాయజాలంతో ఇంగ్లాండ్ పరుగుల వేటలో పడిపోయింది. మాయకు ఈడెన్‌లోనే ఇంగ్లాండ్‌కు మతిపోగా.. నేడు చెపాక్‌లో మ్యాజిక్‌ను ఏ విధంగా ఎదుర్కొంటుందో చూడాలి. వరుణ్ చక్రవర్తి, అక్షర్ పటేల్‌తో పాటు ఆదిల్ రషీద్ మాయజాలం ప్రదర్శించేందుకు ఎదురుచూస్తున్నారు. భారత్, ఇంగ్లాండ్ రెండో టీ20 నేడు.

స్పిన్ సవాల్

- చెపాక్‌లో బట్లర్ సేనకు కఠిన పరీక్ష
- 2-0 ఆధిక్యంపై టీమ్ ఇండియా గురి
- భారత్, ఇంగ్లాండ్ రెండో టీ20 నేడు
- రాత్రి 7 నుంచి స్టార్‌స్పోర్ట్స్‌లో...

నవతెలంగాణ-చెన్నై

భారత్, ఇంగ్లాండ్ టీ20 సమరం చెపాక్‌కు చేరుకుంది. ఈడెన్‌లో ఇంగ్లాండ్‌పై ఏకపక్ష విజయం సాధించిన టీమ్ ఇండియా నేడు 2-0 ఆధిక్యంపై కన్నేసి బరిలోకి దిగుతోంది. భారీ హిట్టర్లతో బరిలోకి దిగిన ఇంగ్లాండ్ చెపాక్‌లో స్పిన్ సవాల్‌ను ఎదుర్కోవటంపై దృష్టి సారించింది. బ్యాట్‌తో, బంతితో సూపర్ షో చేసిన సూర్యకుమార్ సేన చెపాక్‌లో ఆ ప్రదర్శన పునరావృతం చేయాలని చూస్తోంది. చెన్నైలో భారత్, ఇంగ్లాండ్ రెండో టీ20 నేడు.

ఎదురుందా?

ఈడెన్‌లో భారత్ అదరగొట్టింది. యువ ఓపెనర్ అభిషేక్ శర్మ దంచికొట్టాడు. ఇంగ్లాండ్ బౌలర్లను చితకబాదాడు. సంజు శాంసన్, తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్ సైతం ధనాధన్ ఇన్నింగ్స్‌లు బాకీ పడ్డారు. అభిషేక్ శర్మ వన్‌మ్యాన్ షోతో లోయర్ మిడిల్ ఆర్డర్‌లో రింకు సింగ్, నితీశ్ కుమార్ రెడ్డిలకు బ్యాటింగ్ అవకాశం దక్కలేదు. ఆసీస్‌లో బ్యాట్‌తో అదరగొట్టిన నితీశ్ కుమార్ రెడ్డి.. పొట్టి ఫార్మాట్‌లో ధనాధన్ మెరుపులు చూపించాలని తపిస్తున్నాడు. స్పిన్ పిచ్‌లు కావటంతో నితీశ్‌కు బౌలింగ్ చేసే అవకాశం సైతం దక్కటం లేదు. హార్దిక్ పాండ్య ఆల్‌రౌండ్ ప్రదర్శన చేయాలని



ఎదురుచూస్తున్నాడు. బంతితో భారత్ మరింత బలంగా కనిపిస్తోంది. హార్దిక్ పాండ్యతో కలిసి అర్షదీప్ సింగ్ పేస్ బాధ్యతలు పంచుకుంటున్నాడు. ముగ్గురు స్పిన్నర్లతో ఆడుతున్న టీమ్ ఇండియా.. బట్లర్ సేనకు చుక్కలు చూపిస్తోంది. వరుణ్ చక్రవర్తి, అక్షర్ పటేల్, రవి బిష్ణోయ్ మాయజాలం ముంగిట ఇంగ్లాండ్ బ్యాటర్లు తేలిపోతున్నారు. చెపాక్‌లో నల్ల మట్టి పిచ్‌పై మన స్పిన్ త్రయాన్ని ఎదుర్కోవటం ప్రత్యర్థికి కఠిన పరీక్షగా నిలువనుంది.

పుంజుకుంటారా?

ఇంగ్లాండ్ బలంగా ఉంది. కానీ భారత్ స్పిన్ అస్త్రంతో ఎదురుదాడి చేయటంతో బట్లర్‌సేన ఉక్కిరిబిక్కిరి అవుతోంది. ఫిల్ సాల్ట్, బెన్ డకెట్, హ్యారీ బ్రూక్ సహా జాకబ్ బెతెల్ రూపంలో భారీ హిట్టర్లు ఆ జట్టులో ఉన్నారు. జోశ్ బట్లర్‌కు స్పిన్, పేస్‌పై మంచి రికార్డుంది. అయినా, నాణ్యమైన భారత స్పిన్నర్లపై బౌండరీలు బాదటం ఇంగ్లాండ్‌కు కత్తిమీద సాముగా తయారైంది. బౌలర్లు సైతం ఆశించిన ప్రదర్శన చేయటం లేదు. మార్క్‌వుడ్, గస్ అటిక్సన్‌లు ఈడెన్‌లో ఏమాత్రం ప్రభావం చూపించలేదు. ఆర్చర్, రషీద్‌లపై వికెట్ల వేట భారం పడింది. బంతితో, బ్యాట్‌తో సమిష్టిగా మెరిస్తేనే నేడు ఇంగ్లాండ్ సిరీస్‌లో లెక్క సమం చేసేందుకు వీలుంటుంది.

తుది జట్లు (అంచనా) :

భారత్ : సంజు శాంసన్, అభిషేక్ శర్మ, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), తిలక్ వర్మ, హార్దిక్ పాండ్య, రింకు సింగ్, నితీశ్ కుమార్ రెడ్డి, అక్షర్ పటేల్, రవి బిష్ణోయ్, అర్షదీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి.

ఇంగ్లాండ్ : ఫిల్ సాల్ట్, బెన్ డకెట్, జోశ్ బట్లర్, హ్యారీ బ్రూక్, లియాం లివింగ్‌స్టోన్, జాకబ్ బెతెల్, జేమీ ఓవర్టన్, గస్ అటిక్సన్, జోఫ్రా ఆర్చర్, ఆదిల్ రషీద్, మార్క్‌వుడ్.

హైదరాబాద్ 565

తన్మయ్, అభిరాత్, హిమతేజ మెరుపుల్

నవతెలంగాణ-హైదరాబాద్ : హైదరాబాద్ బ్యాటర్లు రెచ్చిపోయారు. ఓపెనర్ తన్మయ్ అగర్వాల్ (177, 327 బంతుల్లో 19 ఫోర్లు) భారీ సెంచరీతో కదం తొక్కగా.. కొడిమెల హిమతేజ (76, 106 బంతుల్లో 5 ఫోర్లు, 5 సిక్స్‌లు), రాహుల్ (52), అభిరాత్ రెడ్డి (73), నిశాంత్ (71, 93 బంతుల్లో 10 ఫోర్లు, 1 సిక్స్), రక్షణ్ రెడ్డి (42 నాటౌట్, 135 బంతుల్లో 2 ఫోర్లు) అదరగొట్టారు. టాప్ ఆర్డర్, టెయిలెండర్లు మెరుపులతో రంజీ ట్రోఫీ గ్రూప్-బిలో ఉప్పల్ స్టేడియంలో జరుగుతున్న మ్యాచ్‌లో హిమాచల్ ప్రదేశ్‌పై తొలి ఇన్నింగ్స్‌లో హైదరాబాద్ 565 పరుగుల భారీ స్కోరు సాధించింది. మిడిల్ ఆర్డర్‌లో రాహుల్ (10), తనయ్ త్యాగరాజన్ (0), చామ మిలింద్ (4), అనికెత్ రెడ్డి (4) నిరాశపరిచినా.. చివరి రెండు వికెట్లకు భారీ భాగస్వామ్యాలు నమోదు అయ్యాయి. 399/8తో నిలిచిన



హైదరాబాద్‌కు రక్షణ్ రెడ్డి, శరణు నిశాంత్‌లు భారీ స్కోరు అందించారు. హిమాచల్‌ప్రదేశ్ తొలి ఇన్నింగ్స్‌లో 33/1తో ఎదురీదుతోంది. శరణు నిశాంత్ (1/17) బంతితోనూ హిమాచల్‌ను దెబ్బకొట్టాడు. హిమాచల్ ప్రదేశ్ తొలి ఇన్నింగ్స్‌లో 532 పరుగుల భారీ వెనుకంజలో కొనసాగుతుంది.

హస్తినలో ఉచితాల జోరు !

బడ్జెట్ రూ. కేవలం 78,800 కోట్లే


పోటీ పడి వాగ్దానాలు కుమ్మరిస్తున్న పార్టీలు

నగదు పథకాలతో మహిళా ఓటర్లకు ఎర

న్యూఢిల్లీ : గతంలో ఎన్నికలు సిద్ధాంతాల ప్రాతిపదికన జరిగేవి. కానీ ఇప్పుడో ? ఉచితాలు, సబ్సిడీల ఆధారంగా ప్రజలు తమ ప్రతినిధులను ఎన్నుకుంటున్నారు. దేశ రాజధాని ఢిల్లీలో వచ్చే నెల ఐదవ తేదీన శాసనసభ ఎన్నికలు జరగబోతున్నాయి. అన్ని పార్టీలు ప్రచారంలో తలమునకలై పోయాయి. అయితే ఈ ప్రచారమంతా 'ఉచితాల' చుట్టూ తిరుగుతుండడం విశేషం. ఢిల్లీ ఎన్నికల గోదాలో తలపడుతున్న ప్రధాన పార్టీలు ఆప్, బీజేపీ, కాంగ్రెస్ ఇప్పటి వరకూ అక్షరాలా 21 వేల కోట్ల రూపాయల విలువైన హామీలను కుమ్మరించాయి. కానీ ఢిల్లీ బడ్జెట్ మాత్రం రూ.78,800 కోట్లు మాత్రమే. మరి ఈ హామీల అమలుకు నిధులెలా వస్తాయి ?

ఢిల్లీ ఎన్నికల్లో వివిధ పార్టీలు ఇస్తున్న హామీల అమలుకే పాతిక వేల కోట్ల రూపాయల బడ్జెట్ అవసరమవుతుంది. ఎన్నికలకు బదులుగా ఓట్ల కోసం రాజకీయ పార్టీలు వేలం పాడుతున్నాయి. గతంలో ఎన్నికల మ్యానిఫెస్టోలో విడుదల చేసి, ఆ తర్వాత తమ అభివృద్ధి ప్రణాళికలతో ఓటర్ల ముందుకు వెళ్లిన పార్టీలు ఇప్పుడు వాటిని పూర్తిగా గాలికి వదిలేశాయి. అప్పుడు ఎన్నికల మ్యానిఫెస్టోల్లోనే హామీలు అంతర్భాగమై ఉండేవి. కానీ ఇప్పుడు ఢిల్లీలో అన్ని పార్టీలు విడతల వారీగా హామీల వర్షం కురిపిస్తున్నాయి. ఒకరిని చూసి మరొకరు హామీలు గుప్పిస్తున్నారు. అవి అమలవుతాయా లేదా అనేది మాత్రం ఎవరికీ పట్టదు.

రూ. 21 వేల కోట్లు దాటేసిన హామీల విలువ



పోటీ పడుతూ హామీల వరద

ఆప్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ప్రతి రోజూ మధ్యాహ్నం 12 గంటలకు విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి కొన్ని కొత్త ప్రకటనలు చేస్తుంటారు. తానేమీ తీసిపోలేదంటూ బీజేపీ రెండు భాగాలుగా సంకల్ప పత్రాలను తీసుకొచ్చింది. కేజ్రీవాల్ విద్యార్థులకు ఉచిత బస్సు రవాణా సౌకర్యాన్ని ప్రకటిస్తే నిరుద్యోగ యువతకు నెలకు రూ.8,500 చొప్పున అప్రెంటీస్ స్టయిఫండ్ ఇస్తామని కాంగ్రెస్ చెబుతోంది. నేనేం తక్కువ తిన్నానా అంటూ బీజేపీ కూడా ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఉచిత కేజీ టూ పీజీ విద్యను అందిస్తానని అంటోంది. వివిధ పార్టీలు ప్రకటించిన ఉచితాలను పరిశీలిస్తే ఆనందంతో ఉబ్బి తబ్బిబ్బవ్వాల్సిందే.పోటీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు రూ.15,000 ఆర్థిక సాయం, పరీక్షలకు హాజరయ్యేందుకు రెండుసార్లు ఉచిత బస్సు ప్రయాణం, రెండు పరీక్షల కోసం దరఖాస్తులు పూర్తి చేసేందుకు అవసరమైన డబ్బు...ఇవి బీజేపీ హామీలు. అమ్ ఆద్మీ పార్టీ మరోసారి అధికారంలోకి వస్తే రజకుల కోసం దోభీ సమాజ్ కల్యాణ్ బోర్డును ఏర్పాటు చేస్తామని, రజకులకు గృహ ఛార్జీలకే విద్యుత్, నీరు అందిస్తామని, బట్టలు ఇస్త్రీ చేసేందుకు షాపులు పెట్టుకుంటే వాటిని క్రమబద్ధీకరిస్తామని కేజ్రీవాల్ హామీ ఇచ్చారు. ఇంటి పనులకు సాయపడే వారి కోసం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేస్తామని, ఆటో డ్రైవర్లకు జీవిత, ప్రమాద బీమా సౌకర్యాలు కల్పిస్తామని, పిల్లలకు స్కాలర్‌షిప్పులు ఇస్తామని బీజేపీ చెబుతోంది. అంతేకాదు...గర్భిణులకు రూ.21 వేలు, ఆరు నెలల పాటు వేతనంతో కూడిన సెలవు కూడా ఇస్తామని అంటోంది.

పెరిగిపోతున్న సబ్సిడీ భారం

ఢిల్లీలో ఉచిత పథకాలు అమలు చేయడం, వాటి ద్వారా ప్రజలను ఆకర్షించడం చాలా తేలిక. అమ్ ఆద్మీ పార్టీ ఇచ్చిన హామీలు ఢిల్లీలో అమలైనా పంజాబ్‌లో కాలేదు. ఎందుకంటే పంజాబ్‌లో జనాభా ఎక్కువ. ఖర్చు అధికమే. అదే విధంగా ఢిల్లీలో బీజేపీ ఇచ్చిన హామీలను ఉత్తరప్రదేశ్‌లో అమలు చేయలేదు. 2014-15 వరకూ ఢిల్లీలో సబ్సిడీలపై పెట్టిన ఖర్చు కేవలం రూ.1,155 కోట్లు మాత్రమే. అమ్‌ఆద్మీ పార్టీ ఏర్పడి, ఉచిత పథకాలను అమలు చేయడంతో సబ్సిడీ వ్యయం 2015-16 నాటికి రూ.3,018 కోట్లకు పెరిగింది. 2024-25 నాటికి సబ్సిడీ బడ్జెట్ రూ.11,000 కోట్లకు చేరింది. అంటే పది సంవత్సరాల కాలంలో సబ్సిడీ ఏకంగా 607 శాతం పెరిగిందన్న మాట. 2014-15లో విద్యుత్ సబ్సిడీకి రూ.292 కోట్లు ఖర్చయితే 2024-25లో అది రూ.3,600 కోట్లకు పెరిగింది. లబ్ధిదారుల సంఖ్య పెరుగుతుంటే సబ్సిడీ మొత్తం కూడా పెరుగుతోంది. 300 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ సౌకర్యాన్ని కల్పిస్తామని కాంగ్రెస్ చెబుతోంది. దానిని అమలు చేయాలంటే మరో వెయ్యి కోట్ల రూపాయలు అవసరమవుతాయి. సబ్సిడీ బడ్జెట్ రూ.4,600 కోట్లకు చేరుతుంది. రాష్ట్రంలో తాగునీటిపై ఇస్తున్న సబ్సిడీ కూడా భారీగా పెరిగిపోతోంది. 2015-16లో రూ.190 కోట్లుగా ఉన్న నీటి సబ్సిడీ ఇప్పుడు రూ.500 కోట్లకు చేరింది.

నగదు పథకాల అమలే సాధికారతా?

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం ఇస్తున్న సబ్సిడీ సైతం రూ.44 కోట్ల (2019-20) నుండి ఇప్పుడు రూ.200 కోట్లకు పెరిగింది. మహిళలకు నగదు అందజేస్తామంటూ పార్టీలు హామీలు ఇస్తున్నాయి. నగరంలో నివసిస్తున్న ప్రతి మహిళకు ప్రస్తుతం అందజేస్తున్న విధంగా నెలకు వెయ్యి రూపాయల చొప్పున ఇస్తే ఏటా రూ.4,560 కోట్లు అవసరమవుతాయని అంచనా. అయితే నెలకు రూ.2,100 ఇస్తామని కేజ్రీవాల్ చెబుతున్నారు. ఈ హామీని అమలు చేయాలంటే రాష్ట్ర ఖజానాపై ఏటా రూ.9,500 కోట్ల భారం పడుతుంది. బీజేపీ, కాంగ్రెస్ పోటీ పడుతూ నెలకు రెండున్నర వేల రూపాయలు ఇస్తామని ప్రకటించాయి. అలా ఇవ్వాలంటే ఏటా రూ.11,400 కోట్లు అవసరమవుతాయి.

ప్రస్తుత ఢిల్లీ బడ్జెట్ రూ.78,800 కోట్లు. ఇప్పటి వరకూ వివిధ రాజకీయ పార్టీలు ఇచ్చిన ఉచితాల హామీల అమలుకు రూ.21 వేల కోట్లు కావాల్సి ఉంటుంది. ఇవి కాకుండా జీతాలు, పెన్షన్లు, ఇతరత్రా ఖర్చుల నిమిత్తం మరో రూ.45,000 కోట్లు అవసరమవుతాయి. మరి అభివృద్ధి కార్యక్రమాల అమలు కోసం డబ్బు ఎక్కడి నుండి వస్తుందనే ప్రశ్నకు ఏ పార్టీ వద్ద సమాధానం లేదు. కేవలం ఆర్థిక సాయంతోనే మహిళల ఓట్లు పొందాలని రాజకీయ పార్టీలు భావిస్తున్నాయి. రాజకీయాల్లో సమాన ప్రాతినిధ్యం కల్పించేందుకు మాత్రం అవి వెనకాడుతున్నాయి. 70 మంది సభ్యులు ఉన్న ఢిల్లీ శాసనసభ ఎన్నికల కోసం అమ్‌ఆద్మీ పార్టీ 9 మంది మహిళల్ని పోటీకి దింపగా కాంగ్రెస్ ఏడుగురికే టిక్కెట్లు ఇచ్చింది. బీజేపీ 68 స్థానాలకు పోటీ పడుతూ తొమ్మిది మంది మహిళల్ని రంగంలో దించింది. ఈ మూడు పార్టీలు పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లును సమర్థించాయి. కానీ వారికి సాధికారత కల్పించే విషయంలో మాత్రం నగదు పథకాలను ప్రాతిపదికగా తీసుకుంటున్నాయి.

నగరాభివృద్ధిలో కీలకం కానున్న మెట్రో రైల్

పాతనగరంలో వడివడిగా విస్తరణ పనులు

- 170 మందికి ఇప్పటికే నష్టపరిహారం చెల్లింపు : మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి వెల్లడి
- ఈవీ జిప్ సంస్థ ప్రవేశపెట్టిన ఎలక్ట్రిక్ బైక్స్, క్యాబ్‌ల ప్రారంభం



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ ప్రపంచంలోని ప్రముఖ నగరాలతో పోటీపడాలన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంకల్పానికి అనుగుణంగా మెట్రో రైల్ వ్యవస్థను నగరం నలువైపులా విస్తరిస్తున్నట్టు హెచ్‌ఏఎంఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. 69 కిలోమీటర్ల తొలి అడుగుతో ప్రారంభమైన హైదరాబాద్ మెట్రోని దాదాపు 200 కిలో మీటర్లకుపైగా విస్తరించడానికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు. ఈవీ జిప్ సంస్థ హైదరాబాద్‌లో 'మొదటి - చివరి మైల్ కనెక్టివిటీ'లో భాగంగా ప్రవేశపెట్టిన ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు, క్యాబ్‌లను శుక్రవారం ఎల్‌ఎండ్‌టీ మెట్రో ఎండీ కేవీబీ రెడ్డితో కలిసి ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్వీఎస్ రెడ్డి మాట్లాడుతూ.. ఈవీ జిప్ సహా ఇప్పటివరకు 9 సంస్థలు 'మొదటి-చివరి మైల్ కనెక్టివిటీ' కింద తమ సేవలు అందిస్తున్నాయని చెప్పారు. ప్రతిరోజూ మెట్రోలో జర్నీ చేస్తున్న సుమారు 5 లక్షల మందిలో 1.25 లక్షల మందిని ఈ సంస్థల వాహనాలు గమ్యాలకు చేరుస్తున్నాయని తెలిపారు. వీటిలో మహిళా ప్రయాణికుల కోసం ప్రత్యేకంగా మహిళలే నడిపే ద్విచక్ర ఎలక్ట్రిక్ వాహనాలను ఇప్పుడు తొలిసారిగా 'ఈవీ జిప్ ఈషా' పేరున ప్రవేశపెట్టారన్నారు. ఈ వాహనాలను వందకుపైగా పరేడ్ గ్రౌండ్స్, సికింద్రాబాద్ ఈస్ట్ స్టేషన్‌ల నుంచి మల్కాజిగిరి, సైనిక్‌పురి, ఈసీఐఎల్ వంటి ప్రాంతాలకు ఎక్కువగా నడపనున్నారని తెలిపారు. వీటిని త్వరలోనే ఇతర స్టేషన్లకు, ప్రాంతాలకు విస్తరిస్తారని చెప్పారు.

ఇప్పటికే పాత నగరంలో ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు ప్రారంభించిన రహదారి విస్తరణ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని తెలిపారు. మొత్తం ప్రభావిత 1100 ఆస్తులకుగాను 170 ఆస్తులకు నష్టపరిహారం రూ.80 కోట్లు చెల్లించామన్నారు. కొద్ది రోజుల్లో మరో రూ.80 కోట్ల పరిహారం చెల్లించేలా ప్రభావిత ఆస్తుల ఓనర్‌షిప్ డాక్యుమెంట్ల పరిశీలన జరుగుతుందన్నారు. మొత్తం 270 మంది యజమానులు ఇప్పటికే స్వచ్ఛందంగా వారి ఆస్తులను మెట్రో రైల్ నిర్మాణం కోసం ఇవ్వడానికి ముందుకొచ్చారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎల్‌అండ్‌టీ మెట్రో రైల్ సీనియర్ అధికారులు మురళీ వరదరాజన్, రిషి వర్మ, కియోలిస్ మెట్రో ఎండీ ఎస్.సి.మిశ్రా, ఈవీ జిప్ సంస్థ వ్యవస్థాపకులు శ్రీధర్ శివలెంక, సీతారాం చెరుకుపల్లి పాల్గొన్నారు.

ఢిల్లీ ఆర్ట్ గ్యాలరీపై ఎఫ్ఐఆర్‌కు నో

- ఎం.ఎఫ్ హుస్సేన్ పెయింటింగ్స్ ప్రదర్శనపై కోర్టు

న్యూఢిల్లీ : ప్రముఖ చిత్రకారుడు ఎం.ఎఫ్ హుస్సేన్ రూపొందించిన 'అభ్యంతరకర' పెయింటింగ్స్‌ను ప్రదర్శించిన విషయంలో ఢిల్లీ ఆర్ట్ గ్యాలరీ (డీఏజీ)పై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలంటూ పోలీసులను ఆదేశించలేమని ఢిల్లీ కోర్టు తెలిపింది. ఫిర్యాదుదారు అయిన ఢిల్లీకి చెందిన న్యాయవాది అమిత సచ్‌దేవా వద్ద తన ఆరోపణలను నిరూపించటానికి అవసరమైన అన్ని ఆధారాలు ఇప్పటికే ఉన్నాయని పేర్కొన్నది. ఈ మేరకు ఫిర్యాదు కేసుగా కొనసాగాలని పాటియాల హౌజ్ కోర్టు జ్యుడీషియల్ మేజిస్ట్రేటు సాహిల్ మోంగా ఆదేశించారు. "ప్రస్తుత కేసులో కేసు అన్ని వాస్తవాలు, పరిస్థితులు ఫిర్యాదుదారునికి తెలుసు. ఢిల్లీ ఆర్ట్ గ్యాలరీ సీసీటీవీ ఫుటేజీ, ప్రశ్నార్థకమైన పెయింటింగ్‌లు ఇప్పటికే సీజ్ అయ్యాయి. ఈ దశలో, దర్యాప్తు సంస్థ వైపు నుంచి తదుపరి దర్యాప్తు, ఆధారాల సేకరణ అవసరం లేదు" అని న్యాయస్థానం తెలిపింది. తర్వాతి దశలో ఎఫ్ఐఆర్ అవసరమైతే, భారతీయ నాగరిక సురక్షా సంహిత (బీఎన్ఎస్ఎస్)లోని సెక్షన్ 225ను ఆశ్రయించొచ్చని చెప్పింది. గత డిసెంబర్‌లో డీఏజీని ఫిర్యాదుదారు సందర్శించారు. ఆ సమయంలో 'అభ్యంతరకరమైన' పెయింటింగ్స్‌ను గుర్తించారు. దీనిపై ఫిర్యాదు చేయటానికి పోలీసులను ఆమె ఆశ్రయించారు. అయినప్పటికీ.. ఎఫ్ఐఆర్ నమోదు కాలేదు. ఆ తర్వాత ఆమె డీఏజీని సందర్శించినపుడు ఆ పెయింటింగ్స్‌ను తొలగించారు. తాము అభ్యంతరకరమైన పెయింటింగ్స్‌ను ప్రదర్శించామన్న ఆరోపణను గ్యాలరీ అధికారులు తోసిపుచ్చారు. దీంతో ఈ విషయంలో భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)లోని సెక్షన్ 299 కింద డీఏజీ ఓనర్లకు వ్యతిరేకంగా ఎఫ్ఐఆర్ నమోదు చేసేలా పోలీసులను ఆదేశించాలని కోరుతూ ఆమె న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.



(ఫైల్)

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

బిజినెస్

బీఎస్ఎన్ఎల్ మరో మైలురాయి

- 65వేల టవర్లు 4జీగా అప్‌గ్రేడ్



న్యూఢిల్లీ : చౌక ఛార్జీలతో ప్రయివేటు టెల్కోల ఖాతాదారులను ఆకర్షిస్తున్న ప్రభుత్వ రంగ టెల్కో బీఎస్ఎన్ఎల్ మరో మైలురాయిని సాధించింది. దేశ వ్యాప్తంగా 65,000 టవర్లను 4జీ మొబైల్ టవర్స్‌గా ఆధునీకరించింది. దీంతో 2100 ఎంహెచ్‌జడ్, 700 ఎంహెచ్‌జడ్ బాండ్ స్పెక్ట్రమ్‌ల సామర్థ్యాన్ని ఉపయోగించుకోనుంది. తద్వారా తన వినియోగదారులకు ఇంటిలోపల కూడా మెరుగైన నెట్‌వర్క్‌ను అందించనుంది. వాణిజ్యపరంగా ఇది ఆ సంస్థకు మరింత బలాన్ని చేకూర్చనుంది. దేశంలోనే నాలుగో అతిపెద్ద టెలికం ఆపరేటర్‌గా ఉన్న బీఎస్ఎన్ఎల్ ఈ ఏడాది మధ్య నాటికి 5జీ వాణిజ్య సర్వీసుల్లోకి ప్రవేశించాలని లక్ష్యంగా పెట్టుకుంది. గతేడాది ఎన్ఎఎస్ విధానంలో ఢిల్లీలో 5జీ సర్వీసులను పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించింది.

మార్కెట్‌లో ఒప్పోకు 13.9 శాతం వాటా

- రెనో 13 సిరీస్ ఆవిష్కరణలో అసీమ్ మథూర్



నవ తెలంగాణ - హైదరాబాద్


భారత స్మార్ట్‌ఫోన్ మార్కెట్‌లో ఐడీసీ గణంకాల ప్రకారం ఒప్పోకు 13.9 శాతం వాటా ఉందని ఒప్పో ఇండియా ప్రొడక్ట్ మార్కెటింగ్ మేనేజర్ అసీమ్ మాథూర్ తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఆయన ఒప్పో రెనో 13 సిరీస్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. గతేడాది స్మార్ట్‌ఫోన్ అమ్మకాల్లో 47 శాతం వృద్ధిని సాధించామన్నారు. గ్లోబల్ మార్కెట్‌లో 10 కోట్ల రెనో మోడళ్లను విక్రయించామన్నారు. రెనో13 సిరీస్‌కు మంచి మద్దతు లభిస్తుందన్నారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో అందుబాటులోకి తెచ్చిన రెనో 13 సిరీస్ ఫోన్ల ప్రారంభ ధరను రూ.37,999గా నిర్ణయించామన్నారు. మీడియాటెక్ డైమెన్సిటీ 8350 చిప్‌సెట్, ఎఐ రెడీ కెమెరాలతో దీన్ని అందుబాటులోకి తెచ్చామన్నారు. 50ఎంపీ ప్రైమరీ కెమెరా, 8ఎంపీ అల్ట్రావైడ్, 2ఎంపీ మోనోక్రోమో కెమెరాలతో రూపొందించామన్నారు.

అమూల్ పాల ధరల తగ్గింపు

న్యూఢిల్లీ: గుజరాత్ కేంద్రంగా పని చేస్తోన్న డెయిరీ బ్రాండ్ అమూల్ తన పాల ధరల్ని తగ్గించినట్టు తెలిపింది. అమూల్ గోల్డ్, అమూల్ తాజా, అమూల్ టీ స్పెషల్ పాలపై లీటరుకు రూపాయి చొప్పున తగ్గించినట్టు ఆ సంస్థ మెడ్ జయేన్ మెహతా తెలిపారు. దీంతో లీటర్‌కు అమూల్ గోల్డ్ ధర రూ.65, అమూల్ టీ స్పెషల్ ధర రూ.61, అమూల్ తాజా ధర రూ.53గా ప్రకటించింది.

రూ.60 కోట్లతో ఎన్‌కోర్-ఆల్కమ్ ప్లాంట్

- హైటెక్స్‌లో వినూత్న ఉత్పత్తుల ప్రదర్శన
- ఫౌండర్ అవుతు శివ కోటి రెడ్డి వెల్లడి



నవ తెలంగాణ - హైదరాబాద్

అల్యూమినియం డోర్స్, విండోస్ తయారీ రంగంలో ఉన్న హైదరాబాద్ సంస్థ ఎన్‌కోర్-ఆల్కమ్ సూరత్‌లో నెలకొల్పిన అత్యాధునిక కొత్త ప్లాంటులో కార్యకలాపాలను ప్రారంభించినట్లు తెలిపింది. 1,84,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో దీన్ని అందుబాటు లోకి తెచ్చినట్లు ఎన్‌కోర్ ఉడ్‌క్రాఫ్ట్స్ ఫౌండర్, సిఎండి శివ కోటి రెడ్డి తెలిపారు. ఈ రంగంలో దేశంలోనే ఇది తొలి ఆటో రోబోటిక్ ఫెసిలిటీ అన్నారు. ఈ ప్లాంటుకు దశలవారీగా రూ.60 కోట్ల పెట్టుబడుల వ్యయం చేయనున్నామన్నారు. "హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో జనవరి 24 నుంచి జరిగే ఏస్‌టెక్ ట్రేడ్ ఫెయిర్‌లో అత్యాధునిక, వినూత్న ఉత్పత్తులను ప్రదర్శించాము. ఇప్పటికే అమెరికా, బ్రిటన్, దుబాయ్, ఈయూలో ప్రాజెక్టులను విజయవంతంగా పూర్తి చేసి సత్తా చాటాం. ప్రపంచ దిగ్గజ కంపెనీలకు ధీటుగా సొంత ఆర్అండ్‌డీతో, ఇటలీ డిజైనర్ల సహకారంతో ఉత్పత్తులను తయారు చేస్తున్నాం. 3,500లకు పైగా ప్రాజెక్టులు పూర్తి చేశాం. ఆస్ట్రేలియా, మధ్యప్రాచ్య దేశాల్లో త్వరలో అడుగుపెట్టనున్నాం.' అని కోటి రెడ్డి తెలిపారు. ఎత్తు, వెడల్పు పరంగా ఎన్‌కోర్ - ఆల్కమ్ తయారు చేసిన 20 అడుగుల స్లైడింగ్ డోర్ భారత్‌లో అతిపెద్దదని ఆల్కమ్ డైరెక్టర్ జయంతి భాయ్ పటోలా తెలిపారు.

అధునాతన హెమలాటజీ ఎనలైజర్ ఆవిష్కరణ

- తెలుగు రాష్ట్రాల్లో ఎర్బా ట్రాన్సాసియా గ్రూప్

హైదరాబాద్ : తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో అధునాతన హెమటాలజీ ఎనలైజర్‌ను పరిచయం చేసినట్టు ఎర్బా ట్రాన్సాసియా గ్రూప్ తెలిపింది. హైదరాబాద్‌లో జరిగిన క్లినికల్ సింపోజియంలో ఎర్బా హెచ్7100 ఆవిష్కరించినట్లు పేర్కొంది. క్లినికల్ లాబోరేటరీలు ప్రస్తుతం ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించడానికి హై-ఎండ్ హెమటాలజీ ఎనలైజర్స్ ఆవశ్యకత' అనే అంశంపై ఈ సదస్సు జరిగింది. దీనికి మణిపాల్ హాస్పిటల్ కన్సల్టెంట్ హెమటోపాథాలజిస్ట్ డాక్టర్ స్వాతి పాయ్, పలు హాస్పిటళ్లకు చెందిన సీనియర్ డాక్లర్లు సుశీల కోదండపాణి, పరాగ్ పాటిల్, ఫైక్ అహ్మద్, శ్రీకాంత్ పంకంటి తదితరులు హాజరయ్యారు.

హెరిటేజ్ ఫుడ్స్‌కు రూ.43 కోట్ల లాభాలు

హైదరాబాద్ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం అక్టోబర్ నుంచి డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)లో హెరిటేజ్ ఫుడ్స్ నికర లాభాలు 60 శాతం పెరిగి రూ.43.1 కోట్లకు చేరాయి. ఇంతక్రితం ఏడాది ఇదే క్యూ3లో రూ.26.9 కోట్ల లాభాలు నమోదు చేసింది. ఇదే సమయంలో రూ.941 కోట్లుగా ఉన్న రెవెన్యూ.. గడిచిన క్యూ3లో రూ.10 శాతం పెరిగి రూ.1,034 కోట్లకు చేరింది.

తుది దశకు బడ్జెట్ రూపకల్పన..



హల్వా వేడుకలో నిర్మలా సీతారామన్

న్యూఢిల్లీ: ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టబోయే కేంద్ర బడ్జెట్‌కు సంబంధించిన పనులు తుది దశకు చేరుకున్నాయి. ఇందులో భాగంగా ఏటా నిర్వహించే హల్వా వేడుకను నార్త్ బ్లాక్‌లో (ఆర్థిక శాఖ కార్యాలయం) శుక్రవారం సాయంత్రం నిర్వహించారు. ఈ వేడుకలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో పాటు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. బడ్జెట్ తయారీ ప్రక్రియలో పాల్గొన్న అధికారులకు, సిబ్బందికి హల్వాను నిర్మలా సీతారామన్ స్వయంగా పంచిపెట్టారు. కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌధరి, ఉన్నతాధికారులు తుహిన్‌కాంత్ పాండే, అజయ్ సేథ్ తదితరులు ఈ వేడుకలో పాలుపంచుకున్నారు. నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెట్టడం ఇది వరుసగా ఎనిమిదోసారి. ఓ వైపు జీడీపీ వృద్ధి మందగించిన వేళ (6.4 శాతం నమోదు కావొచ్చని అంచనా) 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఆమె బడ్జెట్ ప్రతిపాదించనున్నారు. ఈ సారి కూడా డిజిటల్ రూపంలోనే బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. గడిచిన నాలుగు బడ్జెట్‌లుగా ఇదే పద్ధతిని అనుసరిస్తున్నారు.

వారికి లాక్-ఇన్

హల్వా వేడుకతో బడ్జెట్ లాక్-ఇన్‌పీరియడ్ ప్రారంభం అవుతుంది. అంటే బడ్జెట్ తయారీలో ప్రత్యక్షంగా పాల్గొనే అధికారులు, సిబ్బంది - పార్లమెంట్‌లో దానిని ప్రవేశపెట్టేవరకు ఆ నార్త్ బ్లాక్‌లోనే ఉంటారు. వారు బయటకు వెళ్లడానికి వీలుండదు.

వారు ఎల్లప్పుడూ సీసీటీవీ కెమెరాలు, భద్రతా సిబ్బంది నిఘాలో ఉంటారు. కనీసం వారు ఫోన్ చేయడానికి కూడా వీలుండదు. ఒకసారి పార్లమెంట్‌లో నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగం పూర్తయిన తర్వాతే వీరు బయటకు వస్తారు. అంటే దాదాపు మరో వారం రోజుల పాటు వీరికి బాహ్య ప్రపంచంతో సంబంధాలు ఉండవన్నమాట. 1950లో బడ్జెట్లోని ముద్రణ ప్రక్రియ కొనసాగుతున్న సమయంలో లీక్ అవ్వడంతో ఈ లాక్-ఇన్ నిర్ణయం తీసుకున్నారు.

ట్రంప్‌తో ఫోన్లో మాట్లాడేందుకు పుతిన్ సిద్ధం

- వైట్‌హౌస్ ఆమోదం కోసం వేచి వున్నామన్న క్రెమ్లిన్



మాస్కో : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ఫోన్‌లో మాట్లాడేందుకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సిద్ధంగా వున్నారు. వైట్‌హౌస్ నుండి ఆమోదం కోసం ఎదురుచూస్తున్నట్లు క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ శుక్రవారం తెలిపారు. ఉక్రెయిన్‌లో యుద్ధాన్ని ఆపేలా చూసేందుకు సాధ్యమైనంత త్వరలో పుతిన్‌తో భేటీ కావాలని భావిస్తున్నట్లు గురువారం దావోస్ సమావేశాల్లో మాట్లాడుతూ ట్రంప్ తెలిపారు. అణ్వాయుధాలను తగ్గించే దిశగా కృషి చేయాలన్న ఆకాంక్షను వ్యక్తం చేశారు. రష్యా, చైనాలు కూడా తమ అణ్వాయుధ సామర్థ్యాలను తగ్గించుకోవడానికి చర్యలు తీసుకుంటాయని భావిస్తున్నట్లు చెప్పారు. కాగా, పుతిన్ కూడా ఇదే ఆలోచనతో వున్నారని క్రెమ్లిన్ పేర్కొంది. ట్రంప్ ప్రమాణ స్వీకారానికి ముందుగానే పుతిన్ అభినందనలు తెలియచేస్తూ, ఉక్రెయిన్‌పై, అణ్వాయుధాలపై చర్చలకు సిద్ధమని తెలిపారు. ఇరువురు నేతలు ముఖాముఖి సమావేశం కావడానికి ముందుగా ఈ వారాంతంలో ట్రంప్, పుతిన్‌లు మాట్లాడుకునే అవకాశం వుందా అని ప్రశ్నించగా పెస్కోవ్ పై రీతిలో స్పందించారు. 'పుతిన్ సిద్ధంగా వున్నారు, వాషింగ్టన్ నుండి సంకేతాలు కోసం ఎదురుచూస్తున్నామన్నారు. సాధ్యమైనంత త్వరలో అణు నిరాయుధీకరణపై చర్చలు పునరుద్ధరించాలని పుతిన్ కోరుకుంటున్నారని పెస్కోవ్ తెలిపారు. అయితే ఇటువంటి చర్చల పరిధి గతంలో కన్నా మరింత విస్తరించాలని, ఫ్రాన్స్, బ్రిటన్ వంటి ఇతర అణ్వాయుధ దేశాలను కూడా కలుపుకోవాల్సి వుంటుందన్నారు. కాబట్టి ముందు మాట్లాడుకోవాల్సిన అవసరం వుంది. ఇప్పటికే అనేక రకాలుగా కాలం వృధా అయిందని పెస్కోవ్ వ్యాఖ్యానించారు.

పింఛన్ డబ్బులు రుణానికి జమ చేయడమేంటి..?

దొంతియూనియన్‌బ్యాంకు ముందు పింఛన్‌దారుల ఆందోళన
మెదక్ జిల్లా శివ్వంపేటలో ఘటన



నవతెలంగాణ-శివ్వంపేట

ఆధారం లేని వృద్ధులకు ఆసరాగా ప్రభుత్వం ప్రతి నెలా అందిస్తున్న ఆసరా పింఛన్ డబ్బులు రుణ ఖాతాలోకి జమ చేసుకోవడమేంటని పింఛన్ దారులు బ్యాంకు ఎదుట ఆందోళన చేపట్టిన సంఘటన దొంతి గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలోని దొంతిలో ఉన్న యూనియన్ బ్యాంకులో గుండ్లపల్లి రైతులకు క్రాప్ లోన్లు ఉన్నాయి. ప్రభుత్వం రుణమాఫీ చేస్తుందని ఆశపడ్డ రైతులకు నిరాశ మిగిలింది. ఈ సమయంలో లబ్దిదారుల ఖాతాల్లో పడుతున్న ప్రభుత్వం అందిస్తున్న ఆసరా పింఛన్ డబ్బులను బ్యాంకు వాళ్లు క్రాప్‌లోన్ కింద జమ చేసుకోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. దొంతిలోని యూనియన్ బ్యాంకు ఎదుట బాధిత 126 మంది రైతులు, పింఛన్ దారులు ఆందోళన చేపట్టి, బ్యాంకు అధికారులను నిలదీశారు.

పింఛన్ డబ్బులు మీరు జమ చేసుకుంటే మేమెట్లా బతకాలని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు మాజీ సర్పంచులు గొర్రె వెంకట్ రెడ్డి, తాటి కిష్టయ్య, పెంజర్ల శ్రీనివాస్ యాదవ్, నాయకులు వంచ సత్యనారాయణ రెడ్డి, మల్లారెడ్డి, ఉప్పునూతల సత్యనారాయణ గౌడ్, బోల్ల సదానందం, ఎల్కంటి వినోద్ కుమార్ సంఘీభావం తెలిపి పింఛన్ డబ్బులు తిరిగి రైతులకు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నర్సిములు యాదవ్, కృష్ణ, శ్రీనివాస్, రవి, శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏపీలో ఖరీఫ్ రైతులకు నిరాశ

వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు కాని ధరలు
తేమ శాతం నెపంతో ధాన్యం రైతులకు దక్కని మద్దతు
దిగుమతులతో శనగ, కంది సాగుకు దెబ్బ :
వ్యవసాయ విశ్వవిద్యాలయం అధ్యయనంలో వెల్లడి

గుంటూరు : రాష్ట్రంలో 2024 ఖరీఫ్ సీజన్లో పలు ప్రధాన పంటల విస్తీర్ణం మేరకు సాగు జరగలేదని వ్యవసాయ విశ్వవిద్యాలయం నిర్వహించిన అధ్యయనంలో వెల్లడైంది. అయితే, నూతన సాంకేతిక పద్ధతుల వల్ల ఉత్పత్తిలో గణనీయమైన తగ్గుదల రాలేదని, కానీ, ధరల విషయంలో రైతులు కొంత అసంతృప్తితో ఉన్నారని వ్యవసాయ విశ్వవిద్యాలయం అధికారులు నిర్వహించిన అంతర్గత అధ్యయనంలో తేలింది. గత ఖరీఫ్ పంట కాలానికి సంబంధించిన ప్రధాన పంటలు ప్రస్తుతం కోత పూర్తై మార్కెట్లో అమ్మకానికి సిద్ధంగా ఉన్నాయి. నానాటికీ పెరిగిపోతున్న సాగు వ్యయం వల్ల ప్రస్తుత పంటల ధరలు రైతులకు నిరాశ కలిగిస్తున్నాయి. ప్రధానంగా వరి కోతలకు యంత్రాలను వినియోగించడం వల్ల గింజలో తేమ శాతం అధికంగా ఉందనే పేరుతో దళారులు మార్కెట్ ధర కంటే తక్కువకు కొనుగోలు చేస్తున్నారు. అయినా, ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. దీంతో, రైతులు అయినకాడికి అమ్ముకోవాల్సి వస్తోంది. ముఖ్యంగా వాణిజ్య పంటలైన పత్తి, మిరపలకు మార్కెట్ బెంచ్‌మార్కు ధరల కంటే ఐదు శాతం తక్కువగా రైతులకు దక్కాయని అధ్యయనంలో తేలింది. ఉత్పత్తులు ఆశాజనకంగా ఉన్నా అధిక వర్షాల వల్ల పంట నాణ్యత దెబ్బతిందని గుర్తించారు. గిడ్డంగుల్లో ఇప్పటికే నిల్వలు అధికంగా ఉండడం వల్ల ధరలు పడిపోతున్నాయని నిర్ధారించారు. మిర్చికి కనీస మద్దతు ధరలు లేకపోవడం, అంతర్జాతీయ మార్కెట్‌పై ఆధారపడి ఎగుమతులు, ఉండడం వల్ల ఈ ఏడాది మిర్చి ధరలు తగ్గుతున్నాయి. కంది, పెసర విస్తీర్ణం పెరిగింది. శనగ, మినుముల విస్తీర్ణం తగ్గింది. గత నవంబరులో వచ్చిన ఫెంగల్ తుఫాను వల్ల వరి, అపరాల కోతలకు ఆటకం ఏర్పడి ఉత్పత్తులు దెబ్బతిన్నాయి. అయితే, ఈ వర్షాలు శనగ పంటకు సానుకూలంగా మారి దిగుబడులు ఆశాజనకంగా ఉన్నాయి. ఆస్ట్రేలియా నుండి పెరుగుతున్న శనగ దిగుమతులు, మయన్మార్ నుండి కందుల దిగుమతి వల్ల రాష్ట్రంలో ఈ పంటలను సాగు చేసిన రైతులకు నష్టాలు మిగిల్చాయి. క్వింటాలుకు సగటున రూ.3 వేల వరకు నష్టం వాటిల్లింది. కేంద్ర ప్రభుత్వం 2026 మార్చి వరకు దిగుమతులకు అవకాశం కల్పించడం వల్ల పప్పు ధాన్యాల ధరలు మరింత తగ్గే అవకాశం ఉందని వ్యవసాయ విశ్వవిద్యాలయం అంచనా వేసినట్లు లాంలోని ఆచార్య ఎన్‌జీ.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రిన్సిపల్ సైంటిస్ట్ వై.రాధ తెలిపారు.

మెడికల్ ఎడ్యుకేషన్ రెగ్యులర్ డైరెక్టర్‌గా డాక్టర్ నరేంద్ర కుమార్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మెడికల్ ఎడ్యుకేషన్ రెగ్యులర్ డైరెక్టర్‌గా డాక్టర్ నరేంద్ర కుమార్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన ప్రస్తుతం ఉస్మానియా మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్‌గా పని చేస్తున్నారు. మెడికల్ ఎడ్యుకేషన్ అకాడమిక్ డైరెక్టర్‌గా డాక్టర్ శివరామ్ ప్రసాద్‌ను నియమించారు. ఆయన ప్రస్తుతం జగిత్యాల మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్‌గా, అకాడమిక్ ఇన్‌చార్జి డైరెక్టర్‌గా పని చేస్తున్నారు. గత ప్రభుత్వం రాష్ట్ర విభజన తర్వాత ఉద్యోగాల పంపకంలో డీఎంఈ పోస్ట్ ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లింది. పోస్ట్ క్రియేట్ చేయకుండా, ఇన్‌చార్జి ఏర్పాట్లతోనే నెట్టుకొచ్చింది. పదేండ్ల తర్వాత పోస్టును క్రియేట్ చేసి, సీనియర్ అడిషనల్ డీఎంఈని రెగ్యులర్ డీఎంఈగా ప్రస్తుత ప్రభుత్వం నియమించింది.

ప్రభుత్వానికి కృతజ్ఞతలు :డాక్టర్ రాజీవ్


రెగ్యులర్ డీఎంఈని నియమించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ మెడికల్ కౌన్సిల్ సభ్యులు, జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ మాజీ అధికార ప్రతినిధి డాక్టర్ రాజీవ్ కృతజ్ఞతలు తెలిపారు. గతంలో ఇన్‌చార్జి డీఎంఈల ఆధ్వర్యంలో వ్యవహారాలు నడపడంతో పరిపాలనా సమస్యలు ఉత్పన్నమయ్యాయని గుర్తుచేశారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతూ అర్హతలు, సీనియారిటీ ఆధారంగా ప్రథమ స్థానంలో ఉన్న నరేంద్ర కుమార్ నియామకం ప్రభుత్వ నిబద్ధత, వైద్యారోగ్య శాఖలో పారదర్శకత, సమర్థత, స్థిరత్వం పెంచే దిశగా ఉందని కొనియాడారు. ఈ చర్య వైద్యరంగంలో నాణ్యతను మెరుగుపరిచేందుకు, ఉద్యోగుల్లో నమ్మకాన్ని పెంచేందుకు ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. డాక్టర్ నరేంద్రకుమార్‌కు అభినందనలు తెలిపారు.

అభినందనలు...కృతజ్ఞతలు

తెలంగాణలో తొలిసారిగా రెగ్యులర్ డీఎంఈగా నియమితులైన డాక్టర్ నరేంద్ర కుమార్‌ను తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం అభినందించింది. సీఎం రేవంత్ రెడ్డి, వైద్యారోగ్య శాఖ మంత్రికి కృతజ్ఞతలు తెలిపింది. డాక్టర్ శివరాం ప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలిపింది. ఈ మేరకు ఆ సంఘం అధ్యక్షులు డాక్టర్ నరహరి, సెక్రెటరీ జనరల్ డాక్టర్ లాలు ప్రసాద్ రాథోడ్, కోశాధికారి డాక్టర్ ఎం.కె.రవూఫ్ తదితరులు నరేంద్రకుమా ర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.

కాగ్ నివేదికల కోసం అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలకు ఢిల్లీ హైకోర్టు నో

బీజేపీ ఎమ్మెల్యే పిటీషన్ తిరస్కరణ



న్యూఢిల్లీ : కాగ్ నివేదికలను ప్రవేశపెట్టడం కోసం అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలను ఏర్పాటు చేయాలనే పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు శుక్రవారం తిరస్కరించింది. కొంత మంది బీజేపీ ఎమ్మెల్యేలు ఈ పిటీషన్‌ను దాఖలు చేశారు. 14 కాగ్ నివేదికల కోసం ప్రత్యేక సమావేశాలను హైకోర్టు తిరస్కరించినా, ఏది ఏమైనా.. కాగ్ నివేదిక విషయంలో ఢిల్లీ ప్రభుత్వం 'తీవ్ర జ్యాపం' చేస్తోందని జస్టిస్ సచిన్ దత్తా పేర్కొన్నారు. రాజ్యాంగం ప్రకారం అడిట్ రిపోర్టులను సభలో ప్రవేశపెట్టడం తప్పనిసరిని స్పష్టం చేశారు. ఢిల్లీ అసెంబ్లీలో ప్రతిపక్ష నేత విజేందర్ గుప్తా, బీజేపీ ఎమ్మెల్యేలు మోహన్ సింగ్ బిస్తా, ఓం ప్రకాశ్ శర్మ, అజయ్ కుమార్ మహవార్, అభయ్ వర్మ, అనిల్ కుమార్ బాజ్‌పేయ్, జితేంద్ర మహజన్ గత ఏడాదిలో ఈ పిటీషన్‌ను దాఖలు చేశారు. కాగ్ నివేదికలను ప్రవేశపెట్టడం కోసం అసెంబ్లీ సమావేశాలను నిర్వహించాలని స్పీకర్‌ను ఆదేశించాలని పిటిషన్‌లో హైకోర్టును కోరారు. ఢిల్లీ ప్రభుత్వం, స్పీకర్ తరుపున న్యాయవాది తన వాదనలు వినిపిస్తూ ఇటు వంటి ఆదేశాలు అవసరం లేదని, త్వరలోనే అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయని తెలిపారు.

దయచేసి గవర్నర్‌ను మార్చకండి!

ఆయన వల్ల మా పార్టీ మరింత ఎదుగుతోంది
ఆర్ఎన్ రవి తీరుపై స్టాలిన్ వ్యంగ్యాస్త్రాలు !



చెన్నై : తమిళనాడు గవర్నర్‌గా ఆర్ఎన్ రవిని మార్చకుండా ఆ పదవిలోనే కొనసాగించాలంటూ డిఎంకె అధ్యక్షులు, తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ శుక్రవారం ప్రధాని మోడీని, కేంద్ర హోం మంత్రి అమిత్ షాను ఉద్దేశించి వ్యంగంగా వ్యాఖ్యలు చేశారు. గవర్నర్‌ను ఆ పదవిలోనే కొనసాగించడం రాష్ట్రంలో డిఎంకె మరింతగా వృద్ధి చెందడానికి సాయపడుతోందని వ్యాఖ్యానించారు. రవికి వ్యతిరేకంగా డిఎంకెకు చాలా అభ్యంతరాలు వున్నాయని, అయినా ఆయనను కొనసాగించడంతో తమ పార్టీ రాష్ట్రంలో అభివృద్ధి చెందడానికి దోహదపడుతోందని స్టాలిన్ అన్నారు. "గవర్నర్‌ను మార్చాలని కోరుతూ అసెంబ్లీలో ఎన్నడైనా మేం తీర్మానాన్ని ఆమోదించామా? లేదు, అలాంటి తీర్మానాన్ని మేం ఎన్నడూ తీసుకురాలేదు. ఆయన ఆ పదవిలోనే కొనసాగాలి. ఆయన వల్లే డిఎంకె బాగా ఎదుగుతోందని స్టాలిన్ వ్యంగాస్త్రాలు విసిరారు. చెన్నైలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో కార్యకర్తలనుద్దేశించి ఆయన ప్రసంగించారు. త్వరలో జరగబోయే అసెంబ్లీ సమావేశాల గురించి మాట్లాడుతూ, "సభ నుద్దేశించి గవర్నర్ సాంప్రదాయానుసారం ప్రసంగించాలి. ఆయన సభకు వస్తారు. మేం ముందుగా సిద్ధం చేసిన ప్రసంగం కాపీని ఆయనకు ఇస్తాం. ఆయన దాన్ని చదవరు, వాకౌట్ చేస్తారు. అదంతా ప్రజలు చూస్తూ వుంటారు." అని స్టాలిన్ వ్యాఖ్యలు చేశారు.



ఆదివాసీలను అడవికి దూరం చేసేందుకే ఎన్‌కౌంటర్లు

- ఖనిజ సంపదపై కేంద్రం కుట్ర : పౌర హక్కుల సంఘం నేత, ప్రొఫెసర్ జి.హరగోపాల్

నవతెలంగాణ-హిమాయత్ నగర్

ఆదివాసీలను అడవి నుంచి దూరం చేసేందుకే కేంద్రం బూటకపు ఎన్‌కౌంటర్లు చేస్తున్నదని పౌర హక్కుల సంఘం నేత, ప్రొఫెసర్ జి.హరగోపాల్ అన్నారు. ప్రకృతిని దోపిడీ చేసి, ఖనిజ సంపదను కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని ఆరోపించారు. ఛత్తీస్‌గఢ్ బస్తర్‌లో జరుగుతున్న ఎన్‌కౌంటర్లపై హైదరాబాద్ హైదర్‌గూడలోని ఎన్ఎస్ఎస్‌లో శుక్రవారం ప్రజా సంఘాలు నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో ఆపరేషన్ కగార్ పేరిట బూటకపు ఎన్‌కౌంటర్లు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసీలకు భూమిపై హక్కును రాజ్యాంగం కల్పించిందని, ఆ హక్కును కేంద్ర ప్రభుత్వం, ఛత్తీస్‌గఢ్ బీజేపీ ప్రభుత్వం కాలరాస్తున్నాయని విమర్శించారు. మావోయిస్టు రహిత దేశంగా మారుస్తామని కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్‌షా మాట్లాడుతున్నారని, ఇది ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి విఘాతమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆదివాసీలతో చర్చలు జరపాలని, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించాలని సూచించారు. ఇప్పటివరకు జరిగిన ఎన్‌కౌంటర్లు అన్నీ ప్రభుత్వ హత్యలేనని, ఆపరేషన్ కగార్ హత్యాకాండను వెంటనే నిలిపివేసి చర్చలు జరపాలని కోరారు. ఆదివాసీ ప్రజలకు సంఘీభావంగా పౌర సమాజం అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డం లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి నారాయణరావు, పీయూసీఎల్ అధ్యక్షులు బాలకిషన్ రావు, ప్రధాన కార్యదర్శి జయ వింధ్యాల తదితరులు పాల్గొన్నారు.

యోగిపై సమాజ్ వాదీ పార్టీ ఆగ్రహం

లక్నో : యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌పై సమాజ్ వాది పార్టీ (ఎస్పీ) విరుచుకుపడింది. లక్నోలోని గోమతి నదిలో కాలుష్యాన్ని ఎత్తిచూపుతూ యమునా నది పరిశుభ్రతపై ఆప్ కన్వీనర్ కేజ్రీవాల్‌పై యోగి చేసిన విమర్శలను తిప్పికొట్టింది. బీజేపీ కేవలం ప్రశ్నలు మాత్రమే సంధిస్తుందని, సమాధానం ఇవ్వదని ఎస్పీ నేత ఫక్రుల్ హసన్ చాంద్ ధ్వజమెత్తారు. 2014లో గంగానది సహా దేశంలోని నదులన్నింటినీ ప్రక్షాళన చేస్తామని బీజేపీ హామీ ఇచ్చిందని, యుపి ముఖ్యమంత్రి యోగి యమునా నది పరిశుభ్రతపై సంధించిన ప్రశ్నకు వారే సమాధానమివ్వాలని అన్నారు. ఈవిధంగా బీజేపీ హామీలను వారే నిలదీస్తున్నారని అన్నారు. మురికి కాలువల డంప్‌కు లక్నోలోని గోమతి నది అపరిశుభ్రతకు సాక్ష్యంగా నిలిచిందని ఎద్దేవా చేశారు. కాన్పూర్, లక్నోల్లోని నదుల్లో చేపలే మనుగడ సాధించలేకపోయాయని దుయ్యబట్టారు.

ఆర్ఎస్ఎస్‌లో చేరాలంటూ లెక్చరర్‌ను బెదిరించిన యాజమాన్యం

కేసు కొట్టివేసిన మధ్యప్రదేశ్ హైకోర్టు

భోపాల్ : ఆర్ఎస్ఎస్‌లో చేరాల్సిందేనని కాలేజీ యాజమాన్యం తనను తీవ్రంగా కొట్టి, హింసించారంటూ ఓ లెక్చరర్ మధ్యప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ అంశాన్ని పరిశీలిస్తామని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిందంటూ హైకోర్టు పిటిషన్‌ను కొట్టివేసింది. జస్టిస్ వివేక్ అగర్వాల్‌తో కూడిన ఏకసభ్య ధర్మాసనం బుధవారం ఈ పిటిషన్‌ను కొట్టివేసింది. ఫిర్యాదును పరిశీలించాల్సిందిగా సిధి సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఎస్పీ)ని ఆదేశిస్తామని ప్రభుత్వ తరపు న్యాయవాది వి.ఎస్. చౌదరి కోర్టుకు తెలిపారని ధర్మాసనం పేర్కొంది.ఒకవేళ బెదిరింపులకు దిగినట్టు నిర్ధారణైతే.. ఆర్డర్ కాపీని స్వీకరించిన ఏడు రోజుల్లోగా చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశిస్తామని ఆయన తెలిపారని వెల్లడించింది. పిటిషన్‌దారు సిధి జిల్లా మఝౌలీలోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ కామర్స్ కాలేజీలో గెస్ట్ లెక్చరర్‌గా పనిచేస్తున్నారు. ఆర్ఎస్ఎస్ భావజాలంతో తన భావజాలం సరిపోలదని తాను చేరనని నిరాకరించడంతో తీవ్రంగా కొట్టడంతో పాటు బెదిరించారని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఇప్పటికే ఎస్పికి, సంబంధిత పట్టణ ఇన్‌స్పెక్టర్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోలేదని అన్నారు.

200 మంది క్వారంటైన్‌కు ..

శ్రీనగర్ : బుధాల్ గ్రామానికి చెందిన 200 మందిని రాజౌరీ జిల్లాలోని క్వారంటైన్ సెంటర్స్‌కు తరలించినట్లు జమ్ముకాశ్మీర్ యంత్రాంగం శుక్రవారం తెలిపింది. ప్రస్తుతం బుధాల్ గ్రామానికి చెందిన ఆరుగురు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని రాజౌరీ ప్రభుత్వ వైద్య కళాశాల (జీఎంసీ) ప్రిన్సిపల్ డా.ఎ.ఎస్.భాటియా తెలిపారు. అత్యవసర పరిస్థితిని ఎదుర్కొనేందుకు అధునాతన సాంకేతికతతో కూడిన అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. డిసెంబర్ 7 నుండి వైద్యుల కొరత ఉందని, సిబ్బందిని భర్తీ చేయాల్సిందిగా హెల్త్ సెక్రటరీని అభ్యర్థించామని అన్నారు. ఐదుగురు పీడియాట్రిషన్‌లు, ఐదుగురు అనస్తీషియన్‌లను కేటాయించారని అన్నారు.

అంతుచిక్కని వ్యాధితో రాజౌరీ జిల్లాలోని బుధాల్ గ్రామంలో నెలన్నర వ్యవధిలో 17 మంది అనూహ్యరీతిలో ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. వీరిలో 14 మంది చిన్నారులున్నారు. వారంతా 15 ఏండ్ల వయస్సులోపు వారే. ఈ గ్రామాన్ని కంటైన్‌మెంట్ జోన్‌గా ప్రకటించినట్టు జిల్లా కలెక్టరేట్ తెలిపింది.

వైసీపీ నేత గౌతం రెడ్డికి ఊరట

- ముందస్తు బెయిల్ ఇచ్చిన సుప్రీంకోర్టు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

వైసీపీ నేత గౌతం రెడ్డికి ఊరట లభించింది. ఆయనకు ముందస్తు బెయిల్‌ను సుప్రీంకోర్టు ఇచ్చింది. హత్యాయత్నం కేసులో ముందస్తు బెయిల్ కోరుతూ ఫైబర్ మాజీ చైర్మన్ గౌతమ్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను శుక్రవారం సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పార్థివాలా, జస్టిస్ మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం విచారించింది. గౌతమ్ రెడ్డికి ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. దర్యాప్తునకు పూర్తిగా సహకరించాలనీ, దర్యాప్తు అధికారి ఎప్పుడు పిలిస్తే అప్పుడు హాజరు కావాలని సూచించింది. ఆధారాలు చేరిపి వేయడం, సాక్షులను బెదిరించడం వంటివి చేయరాదని తెలిపింది. ఇతర షరతులు అన్ని దర్యాప్తు అధికారి నిర్ణయిస్తారని ఆదేశాల్లో పేర్కొన్నది. ఈ పిటిషన్ విచారణలో పిటిషనర్ గౌతంరెడ్డి తరపున సీనియర్ న్యాయవాది సిద్ధార్థదవే, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున సిద్ధార్థ లూత్రా వాదనలు వినిపించారు.